ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
18-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 77, పేజీలు : 10+6 వెల : 6.50

కరోనా తాజా కేసులు తొమ్మిదివేలు పైనే 2లో

తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక 13లో



సోమవారం విజయవాడలో ఇఫ్తార్ విందు ప్రార్థనల్లో సిఎం జగన్, డిప్యూటీ సిఎం అంజాద్‌భాషా తదితరులు

## మైనార్టీల సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు

ఇఫ్తార్ విందులో సిఎం జగన్ 2లో

# చిరుధాన్యాలకు ప్రత్యేక బోర్డు

### ఇక వేగంగా కొనుగోళ్లు
### మిల్లెట్ల ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి
### జిల్లాకో ఆహారశుద్ధి కేంద్రం ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్ 17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా చిరుధాన్యాలను ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వరి,వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా ప్రభుత్వం నిలుస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్) బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది.ఇందుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టాలని అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు.సన్న,చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.నియోజకవర్గాల వారిగా తొలివిడతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు,మలివిడతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేస్తామన్నారు.వీటిలో హార్వేస్టర్లు, 85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు. 535 హార్వేస్టర్లు,85 హబ్స్ ఏర్పాటు చేస్తారు.మొత్తంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ. 14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి, చీనీ, టమోటా,ఉల్లి, నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తోపాటుగా,మిల్లెట్‌ప్రాసెసింగ్‌పైనదృష్టి పెట్టాలన్నారు. ≫2



సోమవారం ఎర్రగుంట్లలో మీడియాతో మాట్లాడుతున్న దస్తగిరి

## అవినాష్, వైఎస్సార్సీ నేతల నుంచి ప్రాణహాని

### అప్రూవర్ దస్తగిరి ఆందోళన

**కడప క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు, ఆ పార్టీ అధిష్టానంతో తనకు ప్రాణ హాని ఉందని వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన అతని మాజీ కారు డ్రైవర్ దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎర్రగుంట్లలో దస్తగిరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ తాను అప్రూవర్‌గా మారడాన్ని అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు విమర్శిస్తున్నారని అప్రూవర్‌గా మారిన సందర్భంలో ఎందుకు విమర్శించలేదని, అప్పుడు ఎందుకు వారు మాట్లాడలేదని ఈ సందర్భంగా దస్తగిరి ప్రశ్నించారు. సునితమ్మ వద్ద నుంచి తాను రూ.70వేలు తీసుకొని అప్రూవర్‌గా మారినట్లు ఆరోపిస్తున్న అవినాష్ ఆమె వద్ద నుంచి నాకు ఏ అకౌంట్‌కు డబ్బులు వేసిందో నిరూపిస్తే నేను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని లేకుంటే మీరు రాజకీయాల నుంచి వైదొలుగుతారా అని ప్రశ్నించారు. వివేకాను హత్య చేస్తే తన జీవితం బాగు ≫2

### బాలికపై అత్యాచారం కేసు

## ఇద్దరికి జీవితఖైదు

### బాలికకు రూ.7లక్షల పరిహారం

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** స్థానిక శారదాకాలనీకి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసి,గర్భవతిని చేసిన సంగడిగుంటకు చెందిన వ్యక్తికి,అతనికి సహకరించిన మరో మహిళకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతా రామకృష్ణారావు సోమవారం తీర్పు చెప్పారు. బాధితురాలైన బాలికకు ప్రభుత్వం రూ.7లక్షలు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం శారదా కాలనీ,ఆర్చిసెంటర్‌కు చెందిన, తల్లి దండ్రుల్లేని 16సంవత్సరాల మైనర్ బాలికను కూలి పనులు అదే ప్రాంతానికి చెందిన కడియం కోటేశ్వరీ తనవెంట, నిత్యం తీసుకెళ్ళేది.లాలాపేట హోల్‌సేల్ మామిడి పండ్ల దుకాణం వద్ద పనిచేస్తుండగా, కోటేశ్వరీ ద్వారా పరిచయమైన బత్తుల అర్జున్‌రావు,బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడు.2017మే 15వ తేదిన బాలిక అనారోగ్యానికి గురవ్వగా పరీక్షించిన డాక్టర్లు గర్భవతిగా తేల్చారు.దీంతో అర్జున్,కోటేశ్వరీలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, డిఎస్పీ సీతారామయ్య దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు.అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారుమంచి శ్యామల నిందితులిద్దరిపై నేరం రుజువు చేయడంతో వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ, బాలికకు పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి సీతారామ కృష్ణారావు ఆదేశించారు.

### విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా..

# సంక్షేమ పథకాలు ఆగవు

### వైవిఎస్, సజ్జల, చెవిరెడ్డితో సిఎం జగన్ కీలకభేటీ

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలకు అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అందజేస్తూ ముందుకు సాగిపోవడమే మన పనిగా పట్టుకోవాలని ఏపీ సీ ఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలకు నాలుగేళ్ళగా మంచే చేస్తున్నాం,అదే మన పట్ల వారిలో విశ్వాసం పెంచిందన్నారు.జగనన్న మనకు చేస్తానన్న సంక్షేమాన్ని అందిస్తాడన్న నమ్మకం వాళ్ళలో ఉందన్నారు. వారికి మన పట్ల నమ్మకం ఉందన్నారు.విషప్రచారాలు, కట్టుకథలు ప్రజలతో మనం మమైకమై చేస్తున్న మంచిని అడ్డుకోలేవన్నారు.రాష్ట్రంలో తాజా పరిణామాలపై సీఎం జగన్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలతో సోమవారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.సీఎం జగన్ అనంతపురం పర్యటన రద్దు, అధికారిక సమీక్షలను రద్దు చేసుకున్న క్రమంలో ఈ బేటీ జరిగింది.సాంకేతికంశాలు ఇతర కారణాల రీత్యా అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నట్లు ఈ బేటీలో ప్రస్తావించారు.

ఈ నెల26న అనంతపురం పర్యటన సాగుతుందని తెలిపారు.ఆయా సంక్షేమ పథకాలకు సంబంధించి మన తీసుకుంటున్న చర్యలు మంచిఫలితాలను ఇస్తున్నాయని సీఎం జగన్ ఈ బేటీలో వ్యాఖ్యానించారు.జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై సీఎం జగన్ మాట్లాడారు.మంచిగా ఈ కార్యక్రమానికి ప్రజామద్దతు లభిస్తున్నట్లు సజ్జల సీఎం జగన్ వివరించారు.ఈ సందర్భంట ప్రజలే ప్రభుత్వంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ,రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం మనం నడుపుతున్నామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.సంక్షేమ పథకాలు ఎంత మేరకు ప్రజలకు అందుతున్నాయి.ఎవ్వరికైనా పెన్షనులు వంటి ఆగితే వాటి కారణాలను అన్వేషించి,తక్షణం వారికి ఆ సాయం ఇచ్చేదిశలో చర్యలు తీసుకోవాలని భావిస్తున్నామన్నారు.7లక్షలమంది జగన్న సైన్యం జనం మధ్యకు ధైర్యంగా వెళ్తున్నారు.మనం చేసిన పనులు ఆత్మస్థయిర్యంతో,నమ్మకంతో చెబుతున్నారు.

ఇది మన అన్న చేసాడు.ఇంకా చేస్తాడని తెలుపుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు,ఇన్‌చార్జీలు, సమన్వయకర్తలు, కన్వీనర్లు, గృహసారధులు,వలంటీర్లు కలిసికట్టుగా ఇంటింటికి వెళ్తున్నారని తెలిపారు. జగనన్న ప్రతినిధులుగా వచ్చిన వీరందరిని,తమ ఇంటికి బంధువులొచ్చినంత సంబరంగా ప్రజలు చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నా రన్నారు. తమ ఇళ్ళ వద్దకు ఎప్పుడొస్తారా అని ఎదురు చూస్తున్నట్లు ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు.

ఇంచుమించు 75లక్షల కుటుంబాల మేగా సర్వేను జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు కలుసుకున్నట్లు ఈ బేటీలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రస్తావించారు.దాదాపు 60లక్షల మంది కుటుంబాలకు చెందిన వారి నుంచి మిస్ట్‌కాల్స్ వచ్చాయని తెలిపారు.ఈ బేటీలో తన బాబాయి వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ భాస్కరరెడ్డి అరెస్ట్, ఎంపీ అవినాష్‌రెడ్డి సిబిఐ విచారణ,నేటి నుంచి రేపటి వాయిదా తదితరంశాలను ప్రస్తావించారు.

అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో తెలంగాణా హైకోర్టు విచారణ వాఇదా తదితరంశాలు వచ్చా యంటున్నారు.ఈ విషయంలో విపక్షాల విమర్శలపై గట్టిగా తిప్పి కొట్టేదిశలో నాయకులు,కార్యకర్తలు వ్యవహరించాల్సిన అంశాలపైన ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం!



సోమవారం విజయవాడలో న్యాయవాదులు నిరసన దీక్షను నిర్వహిస్తున్న దృశ్యం

## సిఐడి నోటీసులపై లాయర్ల ఆగ్రహం

### రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

### సిఐడి, న్యాయవాదులకు మధ్య ముదురుతున్న 'వార్'

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** సిఐడి పనితీరుపై ఒక ప్రైవేటు రౌండ్ టేబుల్ సమావేశంలో విమర్శించారని ఆరోపిస్తూ,సిఐడి పోలీసులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,బెజవాడ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్,న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్,హైకోర్టు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ తదితరులకు తమ ముందు హాజరుకావాలని, వారి వద్ద ఉన్న మెటీరియల్‌ను సమర్పించాలని నోటీసులివ్వడానికి నిరసనగా బెజవాడ బార్‌లో న్యాయవాదులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. బార్ అధ్యక్షులు,తదితర వక్తలు మాట్లాడుతూ ముక్తకంఠంతో సిఐడి వారు చేస్తున్న అధికార దుర్వినియోగంపై తమతమ అభిప్రాయాలను వివరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుకూలంగా పనిచేయాలని, సిఐడి పరిధి దాటి వ్యవహరిస్తున్న తీరుపై కోర్టులో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేము రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన దానికి ఆధారాలు చూపించమంటూ నోటీసులు ఇవ్వడం వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాయడమేనన్నారు.వారిరికార్డులో పేర్కొన్న వాటినే తాము మాట్లాడామన్నారు. ≫2



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రైల్వే జిఎం ఎకె జైన్

## 18వేల కోట్లు దాటిన ద.మ.రైల్వే ఆదాయం

### అసాధారణ వృద్ధి సాధించిన ద.మ.రైల్వే: జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచి రూ.18973.14 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందని జనరల్ మేనజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, కీలక విభాగాలకు చెందిన సంబంధిత ప్రిన్సిపల్ ఉన్నతాధికారులు బి.నాగ్యా, కెఆర్‌కె.రెడ్డి, పిడి మిశ్రా, నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారి నిరజ్ అగర్వాల్, పౌరసంబంధాల విభాగం ముఖ్య నిర్వహణ అధికారి సిహెచ్ రాకేష్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ గత ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి వివరాలను వివరించారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సోమవారం రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోన్ ప్రారంభమైనప్పటి నుంచి అత్యుత్తమ పనితీరును నమోదుచేయడం ద్వారా వివిధ రంగాలలో విభిన్న విభాగాలలో అసాధారణమైన పనితీరును కొనసాగిస్తూనే ఉందని తెలిపారు. క్రియాశీలకమైన ప్రణాళిక, వాటి నిర్వహణ ద్వారా అన్ని విభాగాలలో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అంకితభావంతో చేసిన ప్రయత్నాల సహకారంతో జోన్ 2022-23లో రూ.18,973.14 కోట్ల అత్యుత్తమమైన స్థూల ఆదాయాన్ని నమోదు చేసింది. మునుపటి అత్యుత్తమ ఆదాయాన్ని 2018-19లో 15,708.88 కోట్లు నమోదు చేసింది. 2021-22లో జోన్ రూ.14,266 కోట్లు ఆదాయం చేకూరుంది. ముఖ్యంగా, జోన్ యొక్క నిర్వహణ నిష్పత్తి కూడా 2021-22లో 98.25శాతం నుంచి 2022-23లో 88.23శాతంకి మెరుగుపడింది. గూడ్స్ షెడ్ అభివృద్ధి, టారిఫ్, నాన్-టారిఫ్ ప్రోత్సాహక చర్యల అమలు చేయడంవలన సరుకు రవాణా వినియోగదా ≫2

# హారీష్‌కు పవన్ వత్తాసా?

### దిగజారుడు రాజకీయాలు పవన్ మానుకోవాలి

### ఆంధ్ర ప్రజలను అవమానించిన హారీష్‌రావును ఏమీ అనకూడదా?: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చవకబారు.దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) హితవు చెప్పారు. తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఆంధ్రా ప్రజలను అవమానిస్తుంటే ఆయనకు వత్తాసు పలికేరీతిలో పవన్ కల్యాణ్ మాట్లాడటం, తనకు ఏదో జరిగిపోయినట్లు బాధపడటం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు.తెలంగాణా మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలపై పవన్ ఎందుకు మాట్లాడలేదన్నారు. పైగా హరీష్‌రావు వ్యాఖ్యలను ఘాటు ఖండించిన మంత్రులను పవన్ తప్పుపడుతున్నారన్నారు.వారిని హరీష్‌రావుకు క్షమాపణ చెప్పాలంటున్నారన్నారు.ఏపీ మంత్రులు మాట్లాడటంపై పవన్ తెగ బాధపడుతున్నా రన్నారు. కన్నతల్లి లాంటి మన రాష్ట్రాన్ని గురించి అనుచితంగా మాట్లాడితే ప్రతిస్పందించకూడదా అని పవన్‌ను సూటిగా ప్రశ్నించారు.తెలంగాణా ప్రజలపైగాని, అక్కడి ప్రభుత్వంపైనగానీ తమకు ఏలాంటి కోం లేదన్నారు.వారితో కలిసిమెలసి ఉంటామన్నారు.పవన్ కల్యాణ్‌కు హఠత్తుగా వారిపై ప్రేమ ఎందుకు పుట్టుకు వచ్చిందని ప్రశ్నించారు.ఏపీ మంత్రులకు,వైఎస్సార్సీపీకి వార్నింగ్ ఇస్తాడా? అంటే పవన్ కల్యాణ్ ఎవరికి వకాలా పుచ్చుకున్నాడు,హరీష్‌రావుకా!, ఎవరి పక్షాన మాట్లాడుతున్నాడన్నారు.అసలు తన పరిస్థితి ఏమిటో అద్దంలో చూసుకున్నాడా! అని ప్రశ్నించారు.పవన్ కల్యాణ్ ఈ రోజు ఉదయాన్నే ఒక వీడియోలో తెలంగాణా మంత్రి మీద వైకాంగ్రెస్ పార్టీ నేతలంటూ స్పందించాడన్నారు. ఇందుకు రెండు కారణాలు కన్పిస్తున్నాయి. వాటిలో మొదటి ఏంటంటే పవన్ ఒక అమాయకుడు రూ.50లక్షల్లో /రూ.కోటితో ఒక పెద్ద వ్యాన్ కొనిచ్చాడన్నారు,దాంతో యాత్రకు సిద్దమగుతుండగా మరో పక్క చంద్రబాబేమో వద్ద అంటున్నాడు.నా కొడుకు పాదయాత్ర చేస్తున్నందున.నీ యాత్ర ఆపు అన్నాడేమో ,అందుకని వారాహి వ్యాన్ కదలడం లేదన్నారు. మొదట్లో మాత్రం వారాహి వ్యాన్‌కు అటుఇటూ తలపాగాలు పెట్టుకుని వ్యక్తుల్ని పెట్టి సినిమా స్టైల్‌లో టీజర్‌ను రిలీజ్ చేసుకున్నారు.తీరా బండి బయల్దేరే ముందు బాబు పర్మిషన్ లేకపోవడంతో వారాహి ఆరంభ శూరత్వమైందన్నారు.రెండో కారణాన్ని పరిశీలిస్తే,తెలంగాణపై పవన్ కల్యాణ్‌కు ఎనలేని స్వామి భక్తి పెరిగిందన్నారు. తెలంగాణలో ఒక మంత్రి ఏ సందర్భంలో ఏం మాట్లాడారో నాకు తెలియదు ఆంధ్ర వైఎస్సార్సీపీ మంత్రులు,నేతలు మాట్లాడకూడదని పవన్ స్పందించాడన్నారు. మూడు, నాలుగురోజుల దాటిన విషయాన్ని ఆయన ఈ రోజు తెరమీదకు తీసుకొచ్చారన్నారు.విషయాలపై కనీస స్పృహ లేకుండా, అవగాహనా రాహిత్యంగా పవన్ ఏదిబడితే అది మాట్లాడితే నమ్మేయడానికి ఆంధ్రా ప్రజలు పిచ్చోళ్ళు కాదన్నారు.హరీష్‌రావు ఆంధ్ర పట్ల చులకన వైఖరిని మానుకోకుంటే తీవ్ర స్థాయిలో బదులిస్తామన్నారు.

## కోడికత్తి కేసు 20కి వాయిదా

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విపక్షనేతగా ఉన్న సమయంలో ఆయనపై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో హత్యయత్నం చేసిన ఘటనపై విచారణను ఎన్ఐఏ కోర్టు ఈ నెల 20వ తేదికి వాయిదా వేసింది.సోమవారం ఈ కేసులో పలు కీలకంశాలను విచారణ సంస్థ ఎన్ఐఏ దర్యాప్తులో పరిధిలోకి తీసుకుని చార్జ్‌షీట్ దాఖలు చేసిందని సీఎం జగన్ తరపు న్యాయవాది ఇనకోల్లు వెంకటేశ్వర్లు ఎన్ఐఏ కోర్టుకు తీసుకుని వెళ్లారు. ఈ కేసులో కుట్రకోణం లేదంటూ ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసిందని ఆరోపించారు. ≫2

18-04Pg2exHMNWJQE:Layout 1 4/18/23 12:59 AM Page 1






సోమవారం న్యూఢిల్లీలో కంప్రెస్డ్ బయోగ్యాస్‌పై జరిగిన సమావేశంలో కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌పురి తదితరులు

# మైనార్టీల సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ముస్లిం,మైనార్టీ వర్గాల సంక్షేమానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.విజయవాడ విద్యాధరపురంలోని మినీ స్టేడియంలో ఏపీ ప్రభుత్వం ముస్లిమ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది.సంప్రదాయ రీతిలో ముస్లిం టోపీ,ఇతర వస్త్రాలను ఆయనకు ముస్లిం పెద్దలు అందజేసారు.ముస్లింలందరితో కలిసి ఇస్లాం మతాచారాలకు అనుగుణంగా సీఎం జగన్ ముస్లింలందరితో కలిసి నమాజ్ చేసారు.రాష్ట్ర ప్రభుత్వ అభ్యున్నతి,సీఎం జగన్,ఆయన కుటుంబ సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ముస్లింలు ప్రార్థనలను చేసారు.ఈ సందర్భంగా సీఎం జగన్ ముస్లింలు ఆయనకు అభినందనలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రాభివృద్ధి కోసం,మనందరి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని వారంతా ప్రార్థించడం సంతోషంగా ఉందన్నారు.వారందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.దేవుని ఆశీస్సులతో అందరు బాగుండాలని కోరుకుంటున్నట్లు వివరించారు. ముస్లిమైనార్టీలకు సంక్షేమపథకాల్లో ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.స్థానిక సంస్థల్లో,నామినేటెడ్ పదవులను ఇచ్చామన్నారు. డిప్యూటీ సీఎం.శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవులు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మాట్లాడుతూ ముస్లిమ సంక్షేమం కోసం అంకితభావంతో అండగా నిలిచిన ఘనత సీఎం జగన్‌దన్నారు.ఒక కుటుంబ సభ్యునిగా ఆయన ముస్లిములకు అండగా నిలిచారన్నారు.ప్రభుత్వంలో ఏకంగా డిప్యూటీ సీఎంగా తనకు అవకాశం కల్పించారన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ముస్లిం మహిళను నియమించారన్నారు.నలుగురు ఎంఎల్సీలకు అవకాశం కల్పించారన్నారు.గత ప్రభుత్వ ముస్లిములకు అన్యాయం చేసిందన్నారు.మంత్రివర్గంలో కనీసం స్థానం కల్పించలేదన్నారు.ముస్లిములకు రిజర్వేషనులతో సహా మజీదులు,మదరసాలకు సహకరిస్తున్నామన్నారు. మసీదుల్లో మత గురువులకు వేతనాలు అందిస్తున్నారన్నారు.షాదీతోఫా అమలులో ముస్లిమ యువతులకు సహకరించడమే కాకుండా వారు విద్యావంతులు కావాలనే నిబంధన పెట్టామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తున్నామన్నారు.మంత్రులు జోగిరమేష్, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పలువురు ముస్లిమ్ పెద్దలు.ప్రజా ప్రతినిధులు,వైఎస్సార్‌సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఐడి నోటీసులపై లాయర్ల ఆగ్రహం

గొల్లపూడి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు.ప్రాథమిక హక్కులను సిఐడి పోలీసులు కాలరాస్తున్నారన్నారు. పలువురు నేతలు వచ్చి సంఘీభావాన్ని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్లలో న్యాయవాదులు సిఐడి నోటీసులకు నిరసనగా తమ విధులను బహిష్కరించారు. కొన్ని చోట్ల ధర్నాలకు దిగారు. మొత్తం మీద న్యాయవాదులందరూ సంఘటితంగా ఒక్కటవడంతో సిఐడికి న్యాయవాదులకు మధ్యలో వార్ ముదురుతున్నట్లు కనిపిస్తోంది. నిరసన కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్‌కుమార్,సూరాబత్తుల మల్లేశ్వరరావు తదితరులు కూడ సంఘీభావాన్ని ప్రకటించారు. సీనియర్ న్యాయవాదులు చేకూరి శ్రీపతిరావు తదితరులు మాట్లాడుతూ సిఐడి పోలీసుల వైఖరిని ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు సిఐడి పోలీసులు నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ న్యాయవాదులను విధులను బహిష్కరించడమే కాక పలు చోట్ల ధర్నా కార్యక్రమాలను,నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. సైబర్ నెట్ వర్క్ చైర్మన్, సీనియర్ న్యాయవాది పూనూరి గౌతంరెడ్డి కూడా నిరసన శిబిరాన్ని సందర్శించారు.

# చిరుధాన్యాలకు ప్రత్యేక బోర్డు

ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో జిల్లాకు ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటలను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు.వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.ఆదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు.ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. టమోటా ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటాలు నిత్యావసర వినియోగంతో పాటు,ప్రాసెసింగ్ వీలుగా కూడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికి మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి,చీనీ,,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు,మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్,స్ప్రింక్లర్ల సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి ముందు వర్షాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్దతుల్లోను,విత్తనాలు,ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్ధక ప్రయోజన (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సివుందన్నారు.ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. డ్రైయింగ్ ప్లాట్ ఫాం,గోడౌన్లు,హార్టికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు, ఈ- మార్కెటింగ్, జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు.

# కోడికత్తి కేసు 20కివాయిదా

సీఎం జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో2018 జనవరి1 ఎన్ఐఏ దర్యాప్తును ప్రారంభించిందని తెలిపారు.సాక్షులనువ విచారించిందన్నారు.సీఎం జగన్ అనేక విషయాలను ఎన్ఐఏ ఎదుట ఉంచారన్నారు.ఈ విషయాల్లో ఎలాంటి విచారణ జరపకుండా 23 జనవరి2019 ఛార్జీషీటు దాఖలు చేసారన్నారు.10మే2019నాడికి ఉపయోగించిన వస్తువులు అప్పగించారన్నారు.దాడి జరిగిన ఆరు నెలల ముందు శ్రీను ఈ పనిని చేసారన్నారు.నిందితుడు అప్పటి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సిఫార్సుతో తానుండే గ్రామంలో ఇంటి స్థలం తీసుకున్నారని న్యాయవాది కోర్టుకు తెలిపారన్నారు. నిందితుడు శ్రీను పథకం ప్రకారమే హార్డవర్డ్ రెస్టారెంట్‌కి వెళ్లారన్నారు.నిందితే శ్రీను తన గ్రామంలో ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీ పై ఓకినిపేజులు ముందుగా చెప్పిన గరుడ ఫోటో ఎందుకు వచ్చిందని అం కంపైన,ఇతర విషయాలపై ఎన్ఐఏ ఇప్పటివరకు ఎలాంటివేమీ దైరి ఇవ్వలేదని కోర్టు దృష్టికి విన్నంచలేదన్నారు.కేసులో విచారణలోతుగా జరగాలన్నారు. ఈ క్రమంలో ఎన్ఐఏ న్యాయవాది తమకు ఈ కేసుల వాదనలు విన్పించడానికి గడువు కావాలని కోరారు.దీంతో కోర్టు విచారణను ఈ నెల20కి వాయిదా వేసింది.

# కరోనా తాజా కేసులు తొమ్మిదివేలు పైనే

## మరో 24 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్‌లో కరోనా కేసులు గత 24 గంటల్లో స్వల్పంగా తగ్గాయి. 9111 కొత్తకేసులు నమోదుకాగా 24 మంది చనిపోయారు. ముందురోజు 10,093 కేసులతోపోలిస్తే కొంతమేర తగ్గాయి. ప్రస్తుతం క్రియాశీలకేసుల సంఖ్య 60,313కి పెరిగింది. మొత్తం కరోనా కేసుల్లో క్రియాశీల కేసులు 0.13శాతంగా ఉన్నాయి. మరణాలు కూడా 24 మందిచనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 5,31,141కి పెరిగింది. గత 24 గంటల్లో 6313 మంది రోగులు రికవరీ అయ్యారు. మొత్తం రికవరీ రోగులు సంఖ్య 4.42కోట్లకు పెరిగాయి. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.68శాతంగా ఉంది. మరణాలు 1.19శాతంగా ఉన్నట్లుఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇక రోజువారి పాజిటివిటీ రేటు 8.40 శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 4.94 శాతంగా ఉంది. 220.66 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వివరించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 645849
2nd Prize Rs.7000/- 18367
3rd Prize Rs.3500/-
00254 01836 19318 55797 64758
82320 83501 87705 90431 91056
4th Prize Rs.200/-
0954 1354 2610 3286 4347 4707 5390
6971 8136 8917
5th Prize Rs.100/-
1171 2208 2403 3662 4075 4151 7807
7810 8360 8925
6th Prize Rs.50/-
0153 2057 2833 4111 6224 7683 9026
0216 2090 2919 4371 6319 7772 9178
0365 2131 2939 4450 6359 7961 9179
0471 2216 3066 4638 6364 8155 9432
0731 2245 3133 4641 6570 8161 9582
0860 2266 3308 4708 6807 8236 9607
0873 2267 3343 4819 6966 8432 9862
0914 2518 3545 4938 7001 8520 9868
1020 2521 3632 5062 7060 8586 9875
1245 2625 3650 5143 7109 8662 9879
1365 2635 3721 5202 7253 8679
1407 2686 3873 5250 7326 8681
1591 2721 3930 5354 7373 8783
1600 2788 3962 5913 7467 8815
1765 2821 4010 6215 7548 8966

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 143563
2nd Prize Rs.7000/- 99444
3rd Prize Rs.3500/-
05214 12312 14418 18713 20730
30580 55697 66187 80676 99429
4th Prize Rs.200/-
0674 0990 2007 2539 3970 4203 4211
5929 7637 7747
5th Prize Rs.100/-
1253 1282 2305 4669 4736 5753 8283
8360 9098 9879
6th Prize Rs.50/-
0021 1055 3156 4503 5552 7371 8893
0074 1206 3172 4706 5653 7427 8912
0119 1495 3370 4820 5762 7479 9195
0145 1529 3375 4835 5863 7604 9601
0236 1536 3469 4887 5881 7726 9630
0270 1807 3480 4915 5949 7784 9792
0297 2116 3557 4952 6117 7821 9832
0353 2164 3671 4975 6233 7872 9906
0372 2390 3848 5092 6495 7913 9907
0540 2489 4114 5332 6517 8039 9956
0566 2581 4157 5341 6548 8057
0627 2823 4189 5425 6653 8250
0856 3018 4338 5506 6853 8398
0964 3033 4452 5530 6964 8493
0972 3078 4453 5534 7290 8648

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 589952
2nd Prize Rs.7000/- 64777
3rd Prize Rs.3500/-
03913 05669 22710 47331 69767
79080 84887 87308 89921 92307
4th Prize Rs.200/-
3866 4074 4724 5111 5422 5841 6927
7546 8644 8795
5th Prize Rs.100/-
0233 1053 1180 3347 3721 4305 4510
6960 8264 8524
6th Prize Rs.50/-
0018 1390 3452 4257 5529 7138 8377
0059 2068 3471 4313 5648 7166 8421
0083 2109 3571 4532 5719 7279 8711
0208 2122 3623 4538 5867 7317 9050
0332 2131 3630 4766 5869 7326 9163
0342 2137 3800 4773 5966 7376 9428
0344 2224 3821 4901 6457 7419 9457
0366 2228 3845 5038 6466 7445 9593
0375 2570 3900 5072 6554 7620 9597
0467 2844 3998 5102 6619 7722 9815
0489 2952 4031 5125 6726 7860
0556 3187 4039 5273 6846 8029
0732 3205 4123 5277 6894 8196
1181 3260 4181 5364 6943 8204
1364 3300 4184 5487 7100 8359

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 675287
2nd Prize Rs.7000/- 79537
3rd Prize Rs.3500/-
16512 27776 33554 41457 43819
46702 47496 55308 66438 70454
4th Prize Rs.200/-
1149 1481 1820 3461 4098 5015 5774
9437 9691 9872
5th Prize Rs.100/-
0318 0374 0499 0925 3281 4004 5553
6761 7378 8245
6th Prize Rs.50/-
0068 1163 2209 3075 5033 7107 9119
0152 1295 2245 3131 5292 7322 9182
0180 1341 2249 3468 5746 7529 9261
0233 1370 2356 3540 5787 7578 9306
0278 1394 2413 3689 5802 7598 9419
0416 1486 2440 3745 6048 7632 9454
0502 1571 2446 3813 6290 7682 9666
0508 1643 2468 3908 6595 7954 9686
0594 1660 2501 4153 6655 8000 9767
0629 1856 2544 4158 6658 8017 9917
0753 1862 2581 4427 6713 8361
0954 1899 2687 4438 6715 8495
1036 1918 2747 4624 6776 8938
1063 2018 2920 4971 6938 8952
1105 2148 3065 5005 7027 9080

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 476421
2nd Prize Rs.7000/- 91374
3rd Prize Rs.3500/-
00893 20213 54633 68028 71912
80549 87917 95735 98462 99469
4th Prize Rs.200/-
1731 4325 4768 6405 7319 7567 7781
8559 8686 9216
5th Prize Rs.100/-
0115 0697 0711 2184 2204 2624 3588
4029 5445 7454
6th Prize Rs.50/-
0065 1470 2928 4396 6236 7685 8608
0097 1479 2960 4447 6381 7753 8610
0216 1539 3107 4551 6383 7756 9006
0246 1596 3117 4585 6408 7910 9610
0282 1774 3241 4682 6475 7957 9632
0490 2210 3545 4694 6518 8030 9645
0646 2252 3594 4729 6649 8115 9702
0847 2416 3686 4837 6680 8203 9772
0853 2448 3694 4930 6767 8257 9869
0920 2488 4169 5139 6919 8417 9994
0976 2564 4224 5185 7055 8497
1048 2614 4233 5199 7296 8505
1145 2732 4278 5217 7344 8523
1206 2734 4319 5587 7433 8550
1243 2765 4321 6097 7671 8572

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 328264
2nd Prize Rs.7000/- 66369
3rd Prize Rs.3500/-
01936 35231 40760 55614 59795
61062 62405 66018 74341 87603
4th Prize Rs.200/-
0427 0516 1696 4480 5968 6139 6540
8603 9689 9706
5th Prize Rs.100/-
1011 2668 2691 3560 4831 4997 8026
8702 9390 9969
6th Prize Rs.50/-
0019 1805 3382 4660 6311 7662 8621
0087 1840 3421 4716 6391 7756 8926
0120 1869 3549 4776 6473 7769 8946
0268 2013 3595 4905 6569 7816 9063
0349 2030 3604 4923 6576 7934 9202
0354 2577 3895 4942 6715 7953 9353
0572 2659 3905 5008 6790 7984 9362
0631 2725 4011 5294 6837 8248 9363
0685 2777 4159 5331 6843 8258 9393
0814 2788 4272 5354 6957 8328 9803
1003 2968 4298 5678 7172 8346
1101 3006 4400 6008 7285 8466
1312 3107 4403 6010 7384 8476
1439 3139 4571 6115 7415 8568
1454 3252 4647 6305 7429 8610

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 117860
2nd Prize Rs.7000/- 95707
3rd Prize Rs.3500/-
15613 33065 46243 56949 69426
70729 79931 88449 92712 98174
4th Prize Rs.200/-
0884 1290 2344 2735 3629 3641 4939
7131 7232 8948
5th Prize Rs.100/-
1723 2212 2316 3714 3887 4406 5497
6110 6198 9108
6th Prize Rs.50/-
0002 1259 2670 4025 5434 6937 8516
0068 1295 2804 4194 5529 6953 8640
0089 1395 2927 4225 5607 7046 8708
0099 1633 2986 4227 5798 7353 9188
0248 1636 3134 4342 5810 7428 9309
0320 1701 3162 4373 5928 7759 9314
0341 1844 3362 4411 5964 7813 9656
0343 2006 3368 4544 6181 7829 9801
0402 2103 3559 4555 6255 7850 9849
0454 2232 3570 4835 6282 7924 9876
0479 2249 3572 5175 6296 7943
0555 2357 3680 5207 6314 7945
0709 2526 3849 5266 6377 8001
0770 2557 3893 5305 6655 8314
1054 2620 3954 5328 6813 8482

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 435767
2nd Prize Rs.7000/- 42073
3rd Prize Rs.3500/-
04730 05118 10302 17537 21024
46144 48654 52056 65745 95186
4th Prize Rs.200/-
0490 1132 2647 2698 3523 4116 4601
7267 8606 9024
5th Prize Rs.100/-
0054 0823 1640 3388 4194 5719 6009
8093 8284 8574
6th Prize Rs.50/-
0019 1290 2677 4325 5402 7379 9040
0061 1638 2804 4549 5423 7386 9146
0150 1728 3049 4565 5479 7583 9373
0381 1843 3070 4646 5490 7684 9478
0502 1927 3114 4722 5794 7844 9610
0503 1977 3146 4837 5858 7919 9629
0581 2036 3193 4857 6062 7959 9646
0630 2124 3210 4895 6350 8127 9695
0637 2143 3281 4907 6585 8184 9710
0935 2234 3644 4945 6591 8331 9987
0946 2388 3736 5123 6954 8333
0980 2416 3835 5129 7002 8412
1082 2442 3950 5153 7033 8677
1099 2446 4261 5161 7122 8769
1199 2660 4320 5294 7202 8779

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 538124
2nd Prize Rs.7000/- 26655
3rd Prize Rs.3500/-
40749 53080 54186 56502 80759
81239 88016 88242 97492 99279
4th Prize Rs.200/-
1179 2114 2186 3120 6374 6900 7323
7422 9755 9758
5th Prize Rs.100/-
0887 1495 2497 4026 4089 4219 4754
4979 6985 8320
6th Prize Rs.50/-
0160 1557 2491 4117 5358 6701 8639
0212 1652 2515 4184 5449 6975 8938
0362 1700 2549 4437 5479 7102 9164
0414 1841 2651 4463 5555 7111 9176
0473 1842 2751 4484 5767 7298 9341
0490 1938 2916 4502 5772 7493 9509
0585 1977 3091 4508 5997 7519 9592
0663 2004 3106 4604 6101 7526 9609
0693 2039 3264 4861 6116 7644 9644
0770 2072 3275 4921 6143 7740 9802
0861 2188 3280 4926 6162 7824
1025 2235 3342 4974 6409 7931
1269 2277 3370 5225 6431 8120
1464 2315 3967 5249 6472 8481
1478 2330 4061 5348 6626 8532

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 647720
2nd Prize Rs.7000/- 37305
3rd Prize Rs.3500/-
02013 05627 15515 16602 29853
32974 32994 51086 81091 91313
4th Prize Rs.200/-
0082 0145 0646 3458 4238 4622 5068
7191 8615 9464
5th Prize Rs.100/-
0603 1537 2473 4605 4671 7587 8029
8430 8627 9319
6th Prize Rs.50/-
0006 1534 2996 4613 5874 7410 8944
0069 1717 3062 4625 5887 7555 9059
0085 1773 3230 4759 6258 7591 9100
0216 1784 3329 4805 6395 7637 9230
0238 1788 3363 4835 6544 7862 9394
0251 1805 3364 4939 6591 8055 9402
0453 1883 3377 5039 6617 8114 9811
0458 1927 3564 5041 6728 8132 9942
0486 1981 3579 5059 6738 8154 9946
0494 2103 4139 5102 6941 8225 9950
0620 2166 4143 5148 7101 8236
0948 2171 4274 5163 7190 8333
1069 2185 4360 5189 7289 8352
1197 2262 4466 5534 7313 8752
1322 2381 4577 5870 7372 8917

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 139811
2nd Prize Rs.7000/- 63343
3rd Prize Rs.3500/-
17715 28346 39588 41413 52234
52619 63821 74722 85139 96207
4th Prize Rs.200/-
1214 2026 2061 2556 4840 7716 8525
8925 9515 9903
5th Prize Rs.100/-
0855 1297 2121 3130 4053 5294 5338
6413 7591 7703
6th Prize Rs.50/-
0259 1404 3342 4762 6533 7739 9239
0294 1448 3344 4799 6549 7990 9377
0311 1583 3430 4895 6555 8065 9384
0442 1734 3668 5143 6572 8194 9397
0546 1825 3750 5210 6610 8205 9463
0642 1929 3761 5263 6753 8467 9507
0646 1998 3789 5539 6801 8485 9741
0673 2089 4110 5724 7070 8610 9932
0746 2137 4125 5979 7073 8722 9956
0756 2207 4203 6164 7191 8758 9964
0764 2535 4312 6352 7219 8802
0903 2848 4377 6488 7371 8911
0951 3022 4389 6502 7425 8945
0982 3194 4429 6516 7495 9085
1388 3318 4692 6529 7731 9166

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 638788
2nd Prize Rs.7000/- 73942
3rd Prize Rs.3500/-
16166 16993 27942 38225 49307
51223 51907 62945 84411 95201
4th Prize Rs.200/-
0551 1581 3994 4371 4925 6340 6420
6895 8635 9441
5th Prize Rs.100/-
0469 0751 2482 3181 3305 3702 7361
7519 8351 9628
6th Prize Rs.50/-
0075 1407 2782 3757 5278 6971 8867
0172 1411 2858 3921 5533 7011 8903
0215 1442 2920 4053 5658 7190 8943
0439 1471 2922 4195 5708 7406 9347
0520 1563 3033 4269 5771 7442 9677
0656 1644 3050 4277 5858 7474 9702
0724 2071 3135 4312 5873 7475 9784
0746 2182 3167 4350 5916 7481 9785
0958 2262 3363 4402 5938 7817 9890
0965 2351 3508 4412 5968 7826 9936
1016 2365 3537 4506 5973 8019
1042 2427 3557 4780 6142 8423
1126 2436 3654 4862 6674 8815
1227 2508 3707 4864 6772 8817
1382 2708 3738 5043 6898 8855

## స్వలింగ వివాహాల అంశం చట్టసభలకే వదిలేయండి: కేంద్రం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** స్వలింగ వివాహాలకు చట్ట బద్ధత కల్పించాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను కేంద్ర ప్రభుత్వం మరోసారి వ్యతిరేకించింది. ఈ పిటిషన్ల విచారణ అర్హతను ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. తమను తాము ఉన్నత నాగరికులుగా భావించుకునే కొందరు,వారి అభిప్రాయాలను సమాజం ఆమోదించాలనే ఉద్దేశంతో ఈ పిటిషన్లు వేశారని కేంద్రం అభిప్రాయపడింది. ఇలాంటి బంధాలను ప్రస్తుతమున్న వివాహ వ్యవస్థతో సమానంగా పరిగణిస్తే అది ప్రతి పౌరుడిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని కేంద్రం అభిప్రాయపడింది. అంతేకాకుండా వివాహాలను గుర్తించడం పూర్తిగా చట్టపరమైన అంశమని, దీనికి కోర్టులు దూరంగా ఉండాలని కోరింది. వివాహం చట్టబద్ధత అనేది ఒక సామాజిక-చట్టపరమైన వ్యవస్థ. రాజ్యాంగం ప్రకారం, దీన్ని చట్టసభలు సృష్టించాయి.

# 18వేల కోట్లు దాటిన ద.మ.రైల్వే ఆదాయం

రుల అవసరాలను పరిష్కరించడానికి జోన్ విభిన్నమైన కార్యక్రమాలను చేపట్టింది. దీని ఫలితంగా కొత్తగా రైల్వేల ద్వారా రవాణా చేసేందుకు వినియోగదారులు మొగ్గుచూపడం జరిగింది. దీని ఫలితంగా దక్షిణ మధ్య రైల్వే 131.854 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణా, రూ.13,051.10 కోట్ల అత్యుత్తమ సరుకు రవాణా ఆదాయాన్ని సాధించింది. మునుపటి అత్యుత్తమ పనితీరు 2018-19లో సాధించబడింది. ఇందులో సరుకు రవాణా, ఆదాయం వరుసగా 122.5 మిలియన్ టన్నులు, రూ.10,954.69 కోట్లు. ప్రయాణికుల రైళ్ల విభాగంలో, దక్షిణ మధ్య రైల్వే తన పరిధిలో 100 శాతం మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి ప్రవేశ పెట్టిన మొదటి రైల్వేగా నిలిచింది. ప్రత్యేక రైళ్లను నిరంతరం ప్రవేశ పెట్టడం, డిమాండ్ ఉన్న రైళ్లలో తాత్కాలిక, శాశ్వత కోచ్‌ల పెంపుదల, రోజువారీ ప్రాతిపదికన అదనపు కోచ్‌లను జోడించడం వంటి చర్యల వలన దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల రవాణాల్లో అత్యుత్తమ ఆదాయాన్ని సాధజంచడంలో దోఓహదపడింది. రూ.2022-23లో 5,140.70 కోట్లు (గతంలో 2018-19లో అత్యుత్తమ రూ.4089.78 కోట్లకు పోల్చితే ).ప్రయాణికుల విషయానికొస్తే.. 2021-22లో 127.4 మిలియన్లతో పోలిస్తే 2022-23లో 255-59 మిలియన్ల మంది ప్రయాణికులు దక్షిణ మధ్య రైల్వే ద్వారా ప్రయాణించారు. ట్రాక్ జోడింపు పరంగా, సరైన ప్రణాళిక, వేగవంతమైన అమలు ఫలితంగా జోన్ తన రైలు నెట్‌వర్క్‌కు అత్యుత్తమంగా ట్రాక్‌ను జోడించగలిగింది. 2021-22లోమునుపటి అత్యుత్తమ 344 కిమీలతో పోలిస్తే 2022-23లో రికార్డు స్థాయిలో 384.42 కిమీలు జోడించబడ్డాయి. 2022-23 ఆర్థిక సంవతసరంలో 50.015 కి.మీ. కొత్త లైన్లు జత చేయగా, 151.486 కి.మీ. డబుల్ లైన్, 182.915 కి.మీ. మూడో లైన్లు రైలు నెట్‌వర్క్‌కు జోడించబడ్డాయి. **విద్యుద్దీకరణ :** 2022-23లో దక్షిణ మధ్య రైల్వేలో రికార్డు స్థాయిలో 1,016.9 రూట్ కి.మీలు విద్యుదీకరణ చేయడంతో జోన్ విద్యుదీకరణలో మునుపెన్నడూ చూడని వేగవంతమైన అమలువలన. ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా జోన్ సాధించిన అత్యధిక విద్యుదీకరణ మాత్రమే కాదు, భారతీయ రైల్వేలో గత ఆర్థిక సంవత్సరంలో అన్ని జోన్లలో కెల్లా అత్యధిక విద్యుదీకరణ కూడా. ఇంకా, జోన్‌లో రికార్డు స్థాయిలో 1,743.42 రూట్ కి.మీలు రైలు ట్రాక్ గరిష్టంగా గంటకు 130 కి.మీ వేగంతో రైళ్లను నడిపేందుకు అప్‌గ్రేడ్ చేయబడింది. భారతీయ రైల్వేలో గత ఆర్థిక సంవత్సరంలో అన్ని జోన్లలోకెల్లా అత్యధికం ఇదే. రైలు నిర్వహణ యొక్క సామర్థ్యాన్ని, భద్రతను పెంచడానికి, దక్షిణమధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరంలో జోన్ చరిత్రలో అత్యధికంగా 66 ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్‌లను కూడా ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ పిఓహెచ్ అవుట్ టర్న్‌ని అందించిన వర్క్‌షాప్‌ల ద్వారా ప్యాసింజర్, ఫ్రైట్ విభాగాలు రెండింటిలోనూ జోన్ సాధించిన విజయానికి సహకారం లభించింది. లాలాగూడ, తిరుపతి వర్క్‌షాపులు 3,046 కోచ్‌లను సాధించగా, రాయనపాడు వర్క్‌షాపు 2022-23లో 6,300 వ్యాగన్‌ల పిఓహెచ్ అవుట్ టర్న్‌ను సాధజంచింది. 2019-20లో 2,966 కోచ్‌లతో అత్యుత్తమ పనితీరు కాగా, 2018-19లో 6,018 వ్యాగన్‌లు అవుట్ టర్న్ సాధించాయి. భారతీయ రైల్వేలలో మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో జోన్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఇదే పంథాను కొనసాగిస్తూ, దక్షిణమధ్య రైల్వే స్క్రాప్ అమ్మకాలను రూ.2022-23లో 391 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించింది. ఇది 2014-15లో రూ.354.83 కోట్లు మునుపటి కంటే అధికం.




సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ బుద్ధిస్ట్ సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తదితరులు

# నేడు కడపకు చంద్రబాబు

## జోన్ 5 సదస్సుకు హాజరు

**కడప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కడపకు రానున్నారు. కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ నందు జరిగే ఆ పార్టీ జోన్-5 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. జోన్-5 పరిధిలోని 35 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, ముఖ్యనేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, కమలాపురం, కడప ఇన్‌చార్జిలు పుత్తా నరసింహారెడ్డి, అమీర్ బాబు ఇతర ఆ పార్టీ నేతలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సదస్సు అనంతరం చంద్రబాబు కడపలోని అమీన్‌పీర్ దర్గాను సందర్శించి అక్కడే ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. అనంతరం రాత్రి బద్వేలులో బసచేసి మరిసటి రోజు ప్రకాశం జిల్లాకు వెళ్ళనున్నారు.

# 'ప్రజాస్వామిక వ్యవస్థలో భారత రాజ్యాంగానికి తూట్లు'

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామిక వ్యవస్థలో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అంబేద్కర్ ఆశయాలను నెలబెడుతున్నామంటూ ప్రగల్భాలు పలికే నేతలు ఆత్మవంచకులను పలువురు వక్తలు వ్యాఖ్యానించారు.మహాత్మాగాంధీ సమస్త జన సంక్షేమాన్ని కాంక్షించారన్నారు.వారి ఆశయాలకు ప్రస్తుత రాజకీయ నేతలు.పాలకులకు ఉద్దేశపూర్తితంగా తిలోదకాలను ఇచ్చి, వారి బొమ్మలతో ప్రజలను ఆకట్టుకునే గారడీ ఆటగాళ్ళ మాదిరిగా మారారన్నారు. రాహుల్‌గాంధీ,పార్లమెంట్‌లో ప్రధానిని ప్రశ్నిస్తే ఏకంగా ఆయన ఎంపీ అర్హత వేసారన్నారు.విజయవాడ హోటల్ ఐలాపురంలో గాంధీ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఆర్ఆర్ గాంధీ నాగరాజ్ మాట్లాడుతూ దేశంలో గాంధే సిద్దాంతాలకు,అంబేద్కర కల్పించిన హక్కులపై కుటిల నీతి కుట్రపన్ను తున్నప్పుడు ప్రజాస్వామ్యవాదులు ఏకంగా కావాలన్నారు,చీకటి నుంచి వెలుగుకు అని గాంధీ అంటే,మోడీ వెలుగు నుంచి చీకట్లో అంటున్నాడన్నారు.వామపక్ష, ప్రజాతంత్ర,దళిత,బహుజనులు సంఘ టితంగా ఉద్యమించాలన్నారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరహరశెట్ట నరసింహారావు,మాట్లాడుతూ సమ స్యాత్మక విధానాలపై విశ్లేషణ, అభిప్రాయం పటిష్టంగా ఉండాలన్నారు. యువతులు,ఇతర ఆసక్తి కలిగిన వారిలో ప్రాచీన చిత్రకళల్లో మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.విజయవాడ రాజధాని ప్రాంతంలోని వారికి ఈ శిక్షణ ఏర్పాటు చేసామన్నారు.అయితే ఆసక్తి వున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారైత తమ వ్యక్తిగత శ్రద్ధను బట్టి శిక్షణ తీసుకోవచ్చని తెలిపారు.విజయవాడ మెగల్‌రాజ్‌పురంలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి ప్రాంగణంలో గాంధీ ట్రస్టు మహిళా అధ్యక్షురాలు ఆర్ఎన్ శివరంజని.ట్రస్టు అధ్యక్షురాలు బాపతి భారతీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గన్నారు.

# అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు షురూ..

## భక్తులకు ఈ సారి కొత్త రూల్స్!

**శ్రీనగర్, ఏప్రిల్ 17:** అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనే భక్తుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. జమ్మూకశ్మీర్‌లో జులై 1 నుంచి ఆగస్టు 31వరకు 62 రోజులపాటు ఈ యాత్ర సాగనుంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ట్రాక్, గాందర్బల్ జిల్లాలోని బాల్టాల్ ట్రాక్‌లకు సోమవారమే రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా భక్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 542 బ్యాంకు శాఖల్లో రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఎస్‌బిఐ బ్యాంకులు ఈ సేవలు అందిస్తున్నాయి. అయితే అధికారులు ఈ యేడాది రిజిస్ట్రేషన్‌లో కొత్త రూల్‌ను తీసుకొచ్చారు. యాత్రలో పాల్గొనబోయే భక్తులు కచ్చితంగా ఆధార్‌తో రిజిస్ట్రేషన్ చేయించి వేలిముద్ర స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఈ యాత్రకు సంబంధించి జారీచేసిన మార్గదర్శకాలు.. 13-70యేళ్ల భక్తులే ఈ యాత్రలో పాల్గొనేందుకు అర్హులు. అందుకూ కచ్చితంగా ఆరోగ్య ధ్రువ పత్రాన్ని పొందుపర్చాలి. ఆరు వారాలకు పైబడిన గర్భిణీలు యాత్రలో పాల్గొనడానికి అనుమతి లేదు.అమర్‌నాథ్ గుహలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు ఏటా లక్షలాది మంది భక్తులు దేశ నలుమూల నుంచి తరలివెళ్తుంటారు. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రాణహాని

పడుతుందని ఆ సమయంలో చెప్పి ప్రస్తుతం జైలులో ఉన్న నిందితులందరూ ఈనాడు ఎందుకు విమర్శిస్తున్నారో తెలపాలన్నారు. తన వరకు వచ్చే సరికి అవినాష్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వీరి వద్ద నుంచి తనకు ప్రాణ హాని ఉందని దస్తగిరి తెలిపారు. నా ప్రాణానికి ఏమి జరిగినా వీరందరూ బాధ్యత వహించాలని దస్తగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## వారం - వర్జ్యం

**18-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని
త్రయోదశి మ.12-45; ఉత్తరాభాద్ర రా.12-37
వర్జ్యం ఉ.10-55 ల 12-26
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ధన యోగం.

**మిథునం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు పని వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథంగా ఉంటుంది.

**తుల:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. విద్యార్థులకు విజయం.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులను నియంత్రించండి మంచిది.

**మకరం:** ఉద్యోగాల్లో పరిస్థితి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దాతల సహకారంతో తిరుమలలో మరిన్ని అతిథిగృహాలు!

## వేగవంతంగా జరుగుతున్న పునర్నిర్మాణం పనులు



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలకు ప్రతిరోజూ దేశవిదేశాల నుండి వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో వసతి కల్పన మరింత మెరుగుపరిచే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కూడా అందుకు తగ్గట్లు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తిరుమలలో ఉన్న దాదాపు 7,400 గదులు,నాలుగు యాత్రికుల వసతి సముదాయాలతో కలిపి 40వేలమందికి వసతి కల్పించే వీలుంది. 85శాతం గదులు సామాన్యభక్తులకే కేటాయిస్తున్నారు. ఇంకా 2వేల గదులు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్‌చేసుకున్న యాత్రికులకు రోజువారీగా కేటాయిస్తున్నారు. ఈ వసతి కల్పన మరో 20వేలమందికి అదనంగా కల్పించాలనే యోచనతో పలు అతిథిగృహాలను పునర్నించేందుకు దాతల సహకారం తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో మైహోమ్, ఆప్కాన్స్, కెవిఆర్ వంటి పారిశ్రామికవేత్తలూ పునర్నించిన అతిథిగృహాలు ప్రారంభమయ్యాయి. తిరుమలలో నిర్మాణంలో ఉన్న ప్రతి అతిథిగృహం, విశ్రాంతి భవనంలో 12గదులకు తక్కువ లేకుండా నిర్మిస్తున్నారు. ఒక్కో అతిథిగృహంలో 50నుండి 60మంది వరకు యాత్రికులు బసచేసే దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయి. పద్మావతి అతిథిగృహం విచారణ కార్యాలయం ప్రాంతంలో పునర్నిర్మాణ అతిథిగృహాలు పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ పనులన్నీ నెలాఖరుకుగానీ, మేనెల 15లోపు పూర్తిచేసి తాత్కాలికంగా భక్తులకు అందు బాటులోకి తీసుకువచ్చే దిశగా అడుగులేస్తున్నారు. సామాన్యభక్తులకు గదులు అందుబాటులో ఉండే విధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యా చరణ చక్కగా ఉపయోగపడుతోంది.ఆ దిశగా టిటిడి కూడా కాటేజీ డొనేషన్ పథకంక్రింద దాతల నుంచి విరాళాలను, సహకారాన్ని కోరుతోంది. ఇటీవల తమిళనాడు చెన్నైకి చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ జీస్క్వేర్ యాజమాన్యం భారీ మొత్తంలో 25.77కోట్ల రూపాయలతో హెచ్‌వీడిసి కాటేజీల నిర్మాణం చేపట్టి, ఆ కాటేజీలను టిటిడికి అప్పగించనున్నారు. ఇక సామాన్యభక్తులకు నూతనంగా యాత్రికుల వసతి సముదాయం(పిఎసి)-5నిర్మాణం పనులు కూడా మొదలై 15వేలమంది వరకు భక్తులకు వసతిని అందుబాటులోకి తీసుకురానున్నారు. లక్షమందివరకు భక్తులు వెంకన్న దర్శనానికి రోజూ తిరుమలకు వస్తున్నారు. కొండపైకి వచ్చిన భక్తులు దరికి వసతికల్పించడం గతంలోనూ,ఇప్పుడు, రానున్న రోజుల్లో కష్టమే.ఉన్నంతలో భక్తులకు ఇబ్బందిని గదులను మరింత నిర్ణీత సమయంలోపే ఖాళీచేస్తే వెనుకవచ్చిన భక్తులకు కేటాయించే వీలుంటుంది. వసతి కల్పన విభాగంకు సంబంధించి ఆదాయపరంగా మార్చి 2022లో 19.79లక్షలు రూపాయలు అద్దె గదుల ద్వారా ఆదాయం రాగా, 2023 మార్చినెలలో 22,55,750 రూపాయలు ఆదాయం చేకూరింది.



## వివేకా హత్యలో దోషులెవరున్నా శిక్షించాల్సిందే!

### 2024 ఎన్నికల తరువాత చంద్రబాబు, లోకేష్ తోకలు కట్‌చేస్తాం

### వార్డుకౌన్సిలర్‌గా గెలిచి లోకేష్ విమర్శలు చేయాలి

### మాచర్ల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంపి,మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యను రాజకీయం చేయడం బాధాకరమని, ఆయన హత్యలో దోషులు ఎవరున్నా శిక్షించాల్సిందేనని మాచర్ల వైసిపి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసుపై సిబిఐ దర్యాప్తు జరుగుతుండగానే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల తరువాత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ తోకలు కట్‌చేస్తామని పిన్నెల్లి హెచ్చరించారు. వార్డుకౌన్సిలర్‌గా గెలిచి ఆ తరువాత 151 సీట్లు గెలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై లోకేష్ విమర్శలు చేయాలని ఆయన విరుచుకుపడ్డారు. చంద్రబాబుకు వయసైపోయిందని ఎద్దేవా చేశారు. ఆయన కారణంగానే రాష్ట్రానికి రాజధాని సమస్య వచ్చిందని విమర్శించారు. పల్నాడులో రాజకీయం ఎప్పుడూ వేడిగానే ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో పల్నాడులోని 7స్థానాలను వైసిపి కైవసం చేసుకుంటుందని పిన్నెల్లి ధీమా వ్యక్తం చేశారు. 2024లో తిరిగి వైసిపిదే అధికారమన్నారు. టిటిడిఇఒగా ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత దళారీవ్యవస్థను కట్టడిచేశారన్నారు. సైరదలు చేసేవారే లేరన్నారు. సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. అటు సామాన్యులకు ఇటు విఐపిలకు ఇబ్బంది లేకుండా ధర్మారెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. సోమవారంఉదయం అనుచరులతో కలిసి మాచర్లఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకే శిక్షణలు

### ఎపిఎస్ఐ ఆర్‌డి డైరెక్టర్ జె.మురళి

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకే రాష్ట్రంలో ఉన్న ఆపదమిత్రలకు శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామని విశ్రాంత ఐఎఎస్ అధికారి, రాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డైరెక్టర్ జె.మురళీ అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కాసా గార్డెన్ సమీపంలో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రం(ఇటిసి)లో అనంతపురం, సత్యసాయిజిల్లా, నంద్యాల, కడప, అన్న మయ్య, ప్రకాశం జిల్లాలకు చెందిన 98మంది ఆపదమిత్రలకు శిక్షణా కార్యక్ర మాన్ని ఇస్తున్నారు.





ఆపదమిత్ర వాలంటీర్లకు అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ మురళీ

చివరిరోజు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఇటిసి ప్రిన్సిపల్ ఎం.నాగపద్మజ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. చివరిరోజు శిక్షణ కార్యక్రమంలో ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్ర మంలో పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు వచ్చినపుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలో సమగ్రంగా వివరించారు. ప్రకృతి విపత్తులైన భూకంపాలు నుంచి భద్రత, కొండచరియలు విరిగిపడడం, వరదలు, సునామీలు, తుఫాన్లు, భారీ వర్షాలు పిడుగులు, వడగాడ్పులు, వడగాలులు, చలిగాలులు, రక్తస్రావనియంత్రణ, పాముకాటు మరియు జంతువుల నుంచి రక్షించడం, రోప్ రెస్క్యూ, అడవులలో మంటలను ఆర్పడం అణుధార్మిక ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రజల ప్రాణాలు కాపాడాలో తెలుసుకునేందుకు ప్రత్యేక పుస్తకాలైన ఆపదమిత్ర కరదీపిక'లను ఆవిష్కరించి పంపిణీచేశారు. విపత్తు అనేది ఒక్క కమ్యూనిటీ లేదా సమాజం యొక్క పనితీరుకు తీవ్రమైన అంతరాయం కలిగించడంతో పాటు పర్యావరణం, సమాజం, సామాన్య ప్రజలకు భౌతికంగా, ఆర్థికంగా నష్టం కలిగించడాన్ని విపత్తు అంటారని తెలిపారు. అంతర్జాతీయ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ప్రకారం హానికి ఎక్కువగురయ్యే వ్యక్తులపై ప్రమాదం తీవ్ర ప్రభావం చూపినపుడు విపత్తు అనేది సంభవిస్తుందన్నారు. రాష్ట్రంలో 5400మంది ఆపదమిత్రలకు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నామని ప్రతి బ్యాచ్‌కు 50మంది చొప్పున ఇప్పటికి 108 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో ప్రతిరోజు ఉదయం 'హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్' కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని అప్పుడే మనసు ప్రశాంతంగా ఉండి శిక్షణా కార్యక్రమాలు అర్థమవుతాయన్నారు. 12రోజుల శిక్షణలో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయి ప్రదర్శనలు ఉంటాయన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలను ఆపదమిత్రలు వారివారి పరిధిలో ఏదైనా ప్రమాదాలు సంభవించినపుడు ఎన్‌డిఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు చేయాల్సిన పనులను వివరించారు. ఈటిసి ప్రిన్సిపల్ ఎం.నాగపద్మజ మాట్లాడుతూ 12రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆపదమిత్రలకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలను ఇచ్చామన్నారు. తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న ఎస్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఉంటారన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ర క్తదాతలకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. నేడు ప్రమాదాల సమయంలో సకాలంలో రక్తం దొరక్క ఎంతో మంది మృతిచెందుతున్నారని ఇలా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసిన ఆపదమిత్రల ను అభినందించారు. అనంతరం డైరెక్టర్ మురళీని దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఈటిసి సిబ్బంది ఎం.విద్యారామ, వై.సమత మరియు రెడ్ క్రాస్ టెక్నిషియన్లు, ఇటిసి సిబ్బంది పాల్గొన్నారు.

## మృత్యుంజయునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్ర



మైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.కాగా సోమవారం స్వామి వారికి ప్రతిపాత్రమైనరోజు కాబట్టి ఉదయంనుంచి ఆలయంలో భక్తుల తాకిడి పెరిగింది. హరనామస్మరణతో పునీతమైంది. రాహుకాల సమయంలో భక్తులు అభిషేకాలకు నిరీక్షించారు.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకా భిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతిరోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.

# వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీదే విజయం

### రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం పెద్దారవీడు మండలం చట్లమీట్ట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వేజగనన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్లు గృహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.గృహ యజమానుల అనుమతితో తలుపులకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వచ్చే నెల 7నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. రానున్న కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమ పూర్తి మద్దతు తెలుపుతామంటూ ప్రజలు చెబుతున్నారని మంత్రి సురేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల,మత, ప్రాంతీయ విభేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఆయనకు మనమంతా అండగా నిలవాలని అన్నారు. ప్రజల కోసం కష్టపడే వారిని ముఖ్యమంత్రిని చేసుకుంటే మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు ఒం టరిగా పోరాడలేక జగనన్నను ఎదుర్కొనే దమ్ము లేక ఇతర పార్టీలతో పొత్తుకు టిడిపి ప్రయత్నిస్తుందని అన్నారు. చంద్రబాబు తన జీవితంలో పొత్తులేకుండా ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లాడా అంటూ ప్రశ్నించారు గ్రామంలోని లబ్ధిదారులతో మాట్లాడడానికి వెళ్ళగా వారు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ తమ కష్టాలను తీర్చిన జగనన్నకు ఓటు వేస్తామని తెలిపారు. అనంతరం



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటిస్తున్న మంత్రి సురేష్

వారి ఫోన్ నుంచి నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి ఇం టికి స్టిక్కరును అంటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రచగొర్ల వెంకట సుశీల, పిచ్చయ్య యాదవ్, సర్పంచ్ ఏరువ అల్లూరమ్మ, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వరంరెడ్డి, ఎంపిటిసి గొదాపు సుబ్బమ్మ, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగరాజు, మూల రమణారెడ్డి, ఎంపీటీసీ గొదాపు సుబ్బమ్మ సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగరాజు, మూల రమణారెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు, సచివాలయకన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

### సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేస్తాం

### గిట్టుబాటు ధరలను కల్పించి రైతులను ఆదుకుంటాం

### కర్నూలు జిల్లా పాదయాత్రలో లోకేష్



గుండ్లకొండలో క్రేన్ ద్వారా లోకేష్‌కు గజమాల వేస్తున్న దృశ్యం

**దేవనకొండ,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** వైసిపి నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. సోమవారం యువగళం పాదయాత్ర ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో మండలంలోని ఎంకె కొట్టాల గ్రామం నుండి గుండ్ల కొండ, గుడిమిరాళ్ల,బుర్రకుంట,వెంకటాపురం గ్రామాల మీదుగా పల్లెదొడ్డి గ్రామ సమీపాన రాత్రి బసస్థావరం వరకు సాగింది. ఆయా గ్రామాల్లో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు జననీరాజనం హోరెత్తింది. గుండ్లకొండ గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకులు నీలకంఠం,రాందాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో గజమాలను లోకేష్,కోట్ల సుజాతమ్మకు వేశారు. గుడిమిరాళ్ల గ్రామస్తులు హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా పి కోటకొండ వరకు పిల్ల కాలువల నిర్మాణాలను చేపట్టి సాగునీరు ఇవ్వాలని వినతిపత్రం ఆ గ్రామ నాయకుడు రమణారెడ్డి ఆధ్వర్యంలో సమర్పించారు. సబ్సీడీ ద్వారా గొర్రెల పెంపకదారులకు గొర్రెల యూనిట్లు,మందులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేస్తామన్నారు. బుర్రకుంట గ్రామ సమీపంలో ఆలూరు నియోజకవర్గ పరిధిలోని రైతులతో ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాల రైతులు రైతాంగ సమస్యలను విన్నవించారు. ఆస్పరి,దేవనకొండ ప్రాంతాల రైతులు అధిక విస్తీర్ణంలో టమోటా పంటను సాగు చేస్తారని జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయా మండలాల రైతులు విన్నవించారు. అందుకు స్పందించిన ఆయన జ్యూస్ ఫ్యాక్టరీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. తెర్నేకల్ గ్రామ రైతు ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు చెల్లిస్తున్న వేతనాల్లో కోత విధించారని,హంద్రీనీవా పంట కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే వాటిని పూర్తి చేయించాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగులకు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారన్నారు. పొట్లపాడు రైతు లక్ష్మన్న మాట్లాడుతూ ఉల్లి పంటకు గిట్టుబాటు ధర గత రెండేళ్లుగా లేకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని దీంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అందుకు స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న వేదావతి,నగరడోన, హంద్రీనీవా,ఎల్ఎల్‌సి,ఆర్‌డిఎస్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులను ఆదుకుంటామన్నారు. గత నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి పరిశ్రమలు స్థాపించలేకపోయారని టిడిపి ప్రభుత్వం వస్తే కర్నూలు జిల్లాకు పరిశ్రమలు పెట్టడానికి పెద్దఎత్తున పెట్టుబడులు వ్యాపార వర్గాల నుండి తెప్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేసి పండ్ల తోటల పెంపకాన్ని రైతులతో చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు గైకొనకపోవడంతో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడోస్థానంలో,కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందన్నారు. మిగులు గోదావరి జలాలను రాయలసీమకు తరలిస్తామన్నారు. టిడిపి హయాంలో 72శాతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయ్యాయని వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సబ్సీడీని వైసిపి ప్రభుత్వం ఎత్తేసిందని,సబ్సీడీ రైతు రథాలు,వ్యక్తిగత వ్యవసాయ స్ప్రేయర్లు,పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు ప్రతి ఇంటికి మంచినీటిని అందించే భాద్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా వైసిపి ప్రభుత్వం అప్పులు తెచ్చుకునేందుకు వారు ఏ విధంగా చెబితే ఆ విధంగా పాలన చేస్తుందని మీటర్లు బిగించడానికి వస్తే తిరుగుబాటు చేయాలని సూచించారు. పాలన అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఒక్కసారి అవకాశం ఇవ్వండని పదవిలోకి వచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అందుకే పాలన గాడి తప్పి పేద,మధ్య తరగతి ప్రజలపై ఆర్టీసి బస్సు చార్జీలు,కరెంటు చార్జీల రూపంలో పెనుభారం మోపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఆలూరు,మంత్రాలయం, ఆత్మకూరు టిడిపి ఇంచార్జ్‌లు కోట్ల సుజాతమ్మ, తిక్కారెడ్డి,ఏరాసు ప్రతాప్ రెడ్డి,ఎమ్మెల్సీ బిటి నాయుడు,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, ఆలూరు టిడిపి మాజీ ఇంచార్ జ్‌లు వీరభద్రగౌడ్, వైకుంఠం మల్లికార్జున చౌదరి,టిడిపి పారిశ్రామికవేత్త,మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ ఆయన భార్య జ్యోతి,మసాల పద్మజ,ఆస్పరి మాజీ జడ్‌పిటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు,న ాయకులు బడిగింజల రంగన్న, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, వెంకటస్వామిగౌడ్, రాజశేఖ ర్‌గౌడ్, బండ్లయ్య,మాలిక్ భాషా,రాజాసాబ్,సర్పంచ్‌లు శేషిరెడ్డి,భాస్కర్, మహే శ్వర్‌రెడ్డి,ఎంపిటిసి తిమ్మప్ప, లక్ష్మన్న, రామాంజనేయులు, శివన్న,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇంటింటా సంక్షేమాల వెల్లువ

### ప్రభుత్వవిప్, ఎంఎల్ఎ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేటలో ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు వెల్లువెత్తుతున్నాయని, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి దేశంలో ఏరాష్ట్రంలో ఎన్నడూ చేయని సంక్షేమ పథకాల విప్లవాన్ని సృష్టించారని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలోని కొత్తబంగారుపేటలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ముఖ్యానాయకులతో కలిసి సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ ఉదయభాను పాల్గొన్నారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకంరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, అనుబంధ విభాగాల అధ్యక్షులు ముసిని రాజ్యలక్ష్మి, ఆవాల భవానీప్రసాదు, షేక్ మొహిద్దీన్, చారుగుండ్ల కొండ, సచివాలయ కన్వీనర్ షేక్ జాన్‌బాషా, సంగిశెట్టి రంగమ్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్ గోలి రామేశ్వరి శ్రీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో లోకల్ ఉచిత అంబులెన్స్ ఐ సర్వీస్‌ను ఉదయభాను ప్రారంభించారు. బాల సైదా సేవా సమితి ఆధ్వర్యంలో డ్రిల్లింగ్ ఖాజా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితన అంబులెన్స్ సర్వీస్‌ను ఏర్పాటుచేయటం హర్షనీయమంటూ నిర్వాహకులను ఆయన అభినందించారు. కొత్తబంగారు పేటకు చెందిన కె వీరభద్రం, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సిఎం జగన్మోహనరెడ్డి పరిపాలన పట్ల ఆకర్షితులై ఉదయభాను సమక్షంలో వైఎస్ఆర్‌సిపిలో చేరారు. కొత్త బంగారుపేట నివాశితులు నివాసాల వద్ద విపరీతంగా పెరిగిపోయిన కంపచెట్ల సమస్య గురించి విన్నవించగా అప్పటికప్పుడే జెసిబిని రప్పించి కంపచెట్ల తొలగింపు పనులు ప్రారంభించారు.

## 500 సంవత్సరాలైనా భావితరాలకు తాళపత్ర గ్రంధాలు భద్రపరచాలి

### వేదవిశ్వవిద్యాలయంలో ప్రత్యేక భవనం: ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భద్రపరచిన ఎంతో విలువైన,విశిష్టత ఉన్న తాళపత్ర గ్రంథాలను భావితరాలకుఅందించే దిశగా 500 ఏళ్ళ వరకు సురక్షితంగా ఉం డేలా భద్రపరచాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి ఆధ్వ ర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఇందుకు ప్రత్యేకంగా ఒక గదిని నిర్మించాలని సూచించారు. తాళపత్ర గ్రంథాలను భద్రపరచడానికి జీవన్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో దీన్ని ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం తిరు పతిలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు ప్రగతిపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి,సనాతన జీవనట్రస్ట్‌అధ్యక్షుడు శశిధర్, మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు డిప్యూటీ ఇఒ విజయలక్ష్మి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్ సమీక్షలో పాల్గొన్నారు. టిటిడిఆధ్వర్యంలో నడుస్తున్న మ్యాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టులో స్కాన్‌చేసిన తాళపత్ర గ్రంధాలు 500 ఏళ్ళు గడిచినా చెక్కుచెదరని విధంగా భద్రపరచాలని,అందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు ఇఒ సూచించారు. తాళపత్ర గ్రంధాలను భద్రపరచడం, గ్రంధీకరణచేయడం లాంటి పనుల్లో వారి సహకారం తీసుకోవాలన్నారు. పురావస్తుశాఖ, ఎస్వీయూనివర్సిటీ, జాతీయ సంస్కృత యూనివర్సిటీల నుంచి తెచ్చిన వేలాది తాళపత్ర గ్రంధాల ను స్కాన్‌చేసి వాటిని స్కాలర్స్ ద్వారా గ్రంధీకరణ చేయాలన్నారు. ఇందులో సమాజానికి బాగా ఉపయోగపడే వాటిని ఎంపికచేసి పుస్తకరూపంలో అందు బాటులోకి తేవాలని ధర్మారెడ్డి సూచించారు. తాళపత్ర గ్రంధాలలకు సంబం ధించిన వివరణాత్మక క్యాటలాగ్స్ తయారుచేయాలన్నారు. స్కాన్‌చేసిన తాళపత్ర గ్రంధాలను మరింత సురక్షితం చేయాలన్నారు. వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ఇకపై ఈ ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

## సురక్షిత ప్రయాణానికే ప్రాధాన్యం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి 18కిలోమీటర్లు పొడవునా సుమారు నాలుగుదశాబ్దాల క్రిందట నిర్మించిన తిరుమల రెండోఘాట్‌పై యాత్రికుల సురక్షిత ప్రయాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఘాట్‌లో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకోవడానికి చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా,యాత్రికులు వాహనాల్లో కొండపైకి చేరుకునేసమయంలో ఎలాంటి అవాంతరాలు కలగకుండా అవసరమైన చోట్ల ఘాట్‌కు ఆనుకునేవున్న కొండలను తవ్వి చిన్నచిన్న బండరాళ్ళను తొలగించే పనులు మొదలుపెట్టారు. ఆ స్థానంలో కాంక్రీట్‌తో బండరాళ్ళతో గోడలను పటిష్టంగా నిర్మించనున్నారు. వాటిపై అవసరమైతేమళ్ళీ ఇనుపకంచెను ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటారు. 2014 సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్- డిసెంబర్‌నెలల్లో భారీ వరదలతో శేషాచలంలో వరదనీటి ఉధృతికి తిరుమల కొండలపై నుంచి వరదనీటి ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటి ఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించాయి. ఈ కారణంగా అప్పట్లోనే ఘాట్‌లో ప్రయాణం ప్రమాదకరమని చెన్నై ఐఐటి నిపుణులతోబాటు జెఎన్‌టియు ,కేరళ ఇంజనీరింగ్ బృందం ఘాట్‌రోడ్లను పరిశీలించింది. వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ చోట్ల చెట్లు,బండరాళ్ళను తొలగించి ధృడమైన రాతికట్టడం నిర్మించాలని సూచించారు.ఇందుకు రెండోఘాట్‌లో సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో ఆర్‌సిసి క్రాష్‌బారియర్స్,సిసికెడ్స్‌వాల్స్ పటిష్టంగా నిర్మించే అదనపు పనులు మొదలుపెట్టారు. తిరుమలకు రెండవ ఘాట్‌రోడ్డుపై ప్రయాణం సురక్షితంగా ఉండేలా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు అభివృద్ధి పనులు మొదలుపెట్టింది.ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఈ పనులు త్వరగా పూర్తిచేసే వీలు కలుగుతుంది. ఇప్పటికే తిరుమలకు ఉన్న లింకురోడ్డు నుండి జిఎన్‌సి వరకు పూర్తిగా ఘాట్‌లో కొండచరియలు పడకుండా రక్షణగోడలు, ఇనుపకంచెలు వేశారు. ఇంకా మిగిలిన కొన్ని ప్రమాదకర చోట్ల రెండోఘాట్‌లో భక్తుల ప్రయాణానికి వీలుగా వాహనాల భద్రతకు చర్యలు చేపట్టాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రాధాన్యతనిస్తున్నారు. ఘాట్‌రోడ్డుపై ప్రయాణానికి అడ్డంకులు కలగకుండా చూసేందుకు కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న చోట్ల ముందుచూపుతోనే జాగ్రత్తపడుతున్నారు. తుఫాన్ల కారణంగా, రుతుపవనాల ప్రభావంతో ప్రకృతి వైపరీత్యాలు తలెత్తిన ఘాట్‌లో రక్షణ గోడల నిర్మాణం, సైడ్‌కాలువల పటిష్టం చేసే పనులు మొదలుపెట్టారు. ఈ అభివృద్ధి పనుల్లో ఘాట్‌లో 20కిలోమీటర్ల వేగం మించరాదని సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.



వార్త

పొగడ్తలకు పొంగిపోయేవాడు
అవమానాలకు సులభంగా
కుంగిపోతాడు.
-బార్బడోస్ అడ్వకేట్

# ముప్పుతెస్తున్న కల్తీ మందులు!


జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఇప్పటివరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు చేకూర లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందనిచెప్పొచ్చు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఈనాటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చులో దాదాపు డెబ్భైశాతం పైగా వైద్యం ఖర్చులకే వెచ్చిస్తున్నారు. మందుల్లో నాసి రకం, నకిలీ జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకోవడమే కాక ఆర్థికంగా కోలుకోలేకుండా చేస్తున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతు న్నాయి. భారత్‌లో ఈ నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా ఉండొచ్చని అంచనా. నకిలీ మందులు యేటా అమ్మకాల్లో ఇరవై శాతం ఉండవచ్చునని ఏనాడో 'అసోచామ్' వెల్లడించింది. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులు మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయి లోని ఒక ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపు వ్యాధికివాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నా లుగు మంది మరణించారు. అప్పుడు దేశంలో పెద్దఎత్తున నిరసనలు ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను విచారణకు నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలుకొని దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అన్నిం టిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను, సిఫార్సులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే మందుల ఉత్పత్తుల్లో, చికిత్సలో భారతదేశం ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చుకున్నదనే చెప్పొచ్చు. కానీ అదే సమయంలో ఈ నకిలీ, నాసిరకం మందుల ఉత్పత్తులు చేయడమేకాక విదేశాలకు ఎగుమ తులు చేస్తుండడంతో దేశప్రతిష్టకు కూడా దెబ్బతగులు తున్నది. ఇటీవల తమిళనాడుకు చెందిన ఫార్మసీకంపెనీ ఒకటి ఎగుమతి చేసిన కంటిచుక్కల మందు కల్తీయో, లేక నాసిరకమో కావడంతో ఆ మందును కళ్లల్లో వేసు కున్నవారిలో ఒకరు మరణించగా, మరో యాభై నాలుగు మందికి కంటి సమస్యలు వచ్చి అందులో కొందరికి చూపుపోయింది. దీంతో అమెరికా ఆ మందును మార్కెట్ నుంచి ఉపసంహరించింది. గతయేడాది ఉజ్బి కిస్థాన్, గాంబియా దేశాల్లో భారతీయ కంపెనీలు విక్ర యించిన దగ్గుమందుల కారణంగా ఉజ్బికిస్థాన్‌లో పంతొమ్మిది మంది, గాంబియాలో అరవైతొమ్మిది మంది చిన్నారులు మరణించారు. మృతుల్లో గాంబియా ఆరోగ్య శాఖామంత్రి సమీప బంధువులు కూడా ఉండడంతో చర్చకు దారితీసి చర్యలకు శ్రీకారం చుట్టారు. హర్యానాకు చెందిన ఒక ఫార్మాసుటికల్‌సంస్థ గాంబియాకు దగ్గు మందు ఎగుమతి చేయగా ఢిల్లీ సమీపంలో ఉన్న మరొక బయోటెక్ కంపెనీ ఉజ్బికిస్థాన్‌లో అమ్ముకున్నది. ఈ రెండు మందుల్లో డైఇథలిన్ గైకాల్, ఇథలిన్ గ్లైకాల్‌తో కలుషితమైనట్లు ఆ దేశాల పరిశోధనల్లో వెల్లడయింది. ఈకేసుకు సంబంధించి ఆ కంపెనీలకు చెందిన ముగ్గురు అధికారులను పోలీసులు అరెస్టు కూడాచేశారు. గాంబి యాకు దగ్గుమందు సరఫరాచేసిన ఫార్మసీకంపెనీ ఉత్ప త్తులను నిలిపివేయాలని ఆదేశించారు. ఆఫ్రికా దేశాలకు ఎగుమతి అవుతున్న జనరిక్ మందుల్లో సగానికిపైగా భారత్ నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఆఫ్రికా మార్కెట్లో భారతీయ ఔషధాల నాణ్యత రానురాను ప్రశ్నార్థకం కావ డంతో పరిశ్రమకు రాబోయేరోజుల్లో దెబ్బతగిలే అవకాశం ఉన్నట్లు ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆఫ్రికాలోనే కాదు అమెరికాలోనూ భారతీయ మందులను పదేపదే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తున్నారు. పలు చర్మవ్యాధుల నియంత్రణకు వాడే ఆయింట్‌మెంట్‌ను అమెరికా ఇటీవల ఉపసంహరించింది. మధ్యప్రదేశ్‌లో తయారవుతున్న ఈ మందులు అంత ప్రభావవంతమైనవి కావని, అమెరికా ఆహార ఔషధ నియంత్రణ సంస్థ నిర్ధారించింది. క్షయ చికిత్సకు వాడే రిఫాంపిన్ మందులో మలినాలున్నాయంటూ మొన్న జనవరిలో పదహారువేలకు పైగా సీసాలను వెనక్కి తీసుకోవాల్సినపరిస్థితి ఏర్పడింది. చివరకు మధుమేహం నియంత్రణకు వినియోగించే మం దుల్లో నకిలీవి ఉన్నాయని బయటపడడంతో ఆ కంపెనీ అంగీకరించి యాభైకోట్లడాలర్ల నష్టపరిహారం చెల్లించేం దుకు అమెరికా న్యాయశాఖతో ఒప్పందం కుదుర్చుకు న్నది. ఇటీవల కాలంలో దేశంలో అనేక ప్రాంతాల్లో నకిలీ, నాసిరకం మందులు భారీఎత్తున పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. నకిలీ మందులవల్ల కలిగే దుష్ప్రభావాల గురించి జబ్బు తగ్గకపోగా వైద్యుల వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక రోగులు మళ్లీ పరీక్షల మీదపరీక్షలు చేయించుకుంటూ ఇతర మందులతో ప్రయో గాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ప్రజలఆరోగ్యం, ప్రాణా లతో చెలగాటమాడుతున్న ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారంపై ఉక్కుపాదం మోపాల్సిన సమయమిది.

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



### కట్టిన పన్నులు తిరిగిస్తారా?

పథకాల డబ్బులు తిరిగిస్తే రోడ్లు బాగు చేస్తామని చింతలపూడి శాసనసభ్యులు ఎలీజా గారు తేల్చి చెప్పారు. మరి రాష్ట్ర ప్రజ లందరూ కడుతున్న పన్నులుమాటేమిటి? పథకాలు ఇస్తున్నది కొంత మందికే కదా? గత ప్రభుత్వంలో కూడా సంక్షేమ పథ కాలు అమలు జరిగాయి. అప్పుడు రోడ్ల పరిస్థితి ఇంత దయ నీయంగా లేదు. అధికార పార్టీ నేతలు దురహంకారంతో తమ చేతకాని తనాన్ని బయట పెట్టుకుంటున్నారు. ప్రజలు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారు. ప్రజలు పన్నులు కడుతుంటే పథకాలు అమలు చేయగలుగుతున్నారు. వారి భాషలో చెప్పా లంటే ఎవడబ్బ సొమ్ము ఇస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తే మొహం ఎక్కడ పెట్టుకుంటారు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### మంత్రి తీరు బాధ్యతారాహిత్యం!

ఎండిపోతున్న పంటలకు నీరు అడిగితే రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు రైతులను పంటలు వేసుకోమని చెప్పలేదని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. రైతులు పంటలు వేసే తరుణంలో జలాశయాల్లో పూర్తిస్థాయిలో నీటి మట్టాలు ఉన్నాయి. నీరంతా విద్యుత్ ఉత్పత్తికి వినియోగించి రైతుల నోట్లో మట్టి కొట్టారు. పోనీ రైతులను పంటలు వేసుకో వద్దని చెప్పారా? గత ప్రభుత్వం ఇలాంటి సమస్య వచ్చిన సందర్భంలో పక్క రాష్ట్రం వారిని ఒప్పించి నీటిని అందించిన సందర్భాలు ఉన్నాయి. చేతగాని వారి మాటలతో రైతులను మరింత క్షోభకు గురి చేయడం ఈ పాలకులకే చెల్లింది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఇతిహాసాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

ఇటీవల కాలంలో మనదేశంలో ప్రజల్లో పాపభీతి, దైవభక్తి లేకుండా తిరుగుతున్నారు. ప్రజల్లో నేరశాతం పెరగడానికి ఇదొక కారణం. మన ప్రాచీన భారతావని కర్మసిద్ధాంతముతో ముడి వేసుకున్నది. పురాణాలు, ఇతిహాసాలు మనదేశ ఔన త్యాన్ని పెంపొందింప చేస్తున్నాయి. మన పౌరులకు బాల్యం నుంచే ఉన్నత విలువలు నేర్పవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉంది. మన తెలుగు పాఠ్యాంశాలలో మహాభారత, రామాయణ గాథలకు సంబంధించిన పాఠ్యాంశాలను చేర్చాలి. అలాగే యోగి వేమన నీతి పద్యాలను విధిగా బోధించాలి. యువతను సన్మార్గంలో ప్రయాణింపచేసినప్పుడే మనదేశం అభివృద్ధి చెందు తుంది. కావున పాలకులు వీలైనంత వరకు పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టి అమలు చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు,సూర్యాపేట జిల్లా

### మొదటికే మోసం!

లోకేష్ వ్యాఖ్యలపై అధికార వైకాపాకుచెందిన సోషల్ మీడియా కార్యకర్తలు మార్ఫింగ్ చేసిన వీడియోలు ప్రచారం చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన తెలుగుదేశం పార్టీ వారు అసలు వీడియో ని ప్రసార మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతున్నారు. లోకేష్, జగన్మోహన్‌రెడ్డి దళితులకు చేసింది ఏమీ లేదని అంటే వైకాపా వాళ్లు లోకేష్ దళితులను కించపరిచినట్లు మార్ఫింగ్ చేసి ప్రచారం చేయడం దుర్మార్గం. గతంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలతో లబ్ధిపొం దారు. కానీ ఇప్పుడు బెడిసి కొడుతుంది. ఇప్పుడు వైకాపా వాళ్లు నిజం చెప్పినా జనం నమ్మే పరిస్థితి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దళితులు సమిధలు!

రాష్ట్రంలో గత ఎన్నికల్లో దళితులంతా ఏకపక్షంగా వైకాపాకి ఓట్లువేసి వైకాపా అధికారంలోకి రావడానికి ఎంతగానో తోడ్ప డ్డారు. మరి వారికి ఒనగూరిన ప్రయోజనాలు ఏమీ లేకపోగా పలు విధాలవివక్షకు గురవుతున్నారు. మాస్క్ అడిగిన పాపానికి సుధాకరరావు ఉదంతం నుంచి కోడికత్తి శీను వరకు పాలకుల దుర్మార్గం బయటపడింది. అభిమానంతో కోడికత్తి డ్రామా ఆడితే బెయిల్ లభ్యంకాక నాలుగు సంవత్సరాలుగా జైల్లో మగ్గటం చూస్తున్నాం. ఇంకా ఆకేసును సాగదీయాలని కుయుక్తులు దేనికో సామాన్యులకు అర్థంకాదు. మరోవైపు ఓ దళిత డ్రైవరును హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అధికార పార్టీ నాయకునికి బెయిల్ లభ్యమవటం, భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలకడం చూశాం. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కూడా నిందితులు చట్టానికి దొరక్కుండా ఆడిన విన్యాసాలు చివరకు న్యాయస్థానం ఒత్తిడితో సిబిఐ దర్యాప్తు వేగవంతం చేసి అరెస్ట్‌చేస్తే మరల అరెస్ట్‌కు వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అసలు సిబిఐ దర్యాప్తుకుఅడుగడుగునా ఆటంకాలు కల్పించారు. ఏమి ఆశించి ఓట్లు వేశారు దళితులంతా ఓసారి సమీక్షించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలి

వేసవి రద్దీ దృష్ట్యా ప్రధాన నగరాల మధ్య ప్రత్యేక రైళ్లు తిరిగే విధంగా ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉంది. కానీ ఇవి కేవలం వారం రోజులముందు మాత్రమే రైల్వే అధికారులు ప్రకటిస్తున్న కారణంగా కొంత మందికి మాత్రమే తెలియడం వలన బెర్తులు పూర్తిగా నిండకుండానే ప్రయాణిస్తున్నాయి. కావున సంబంధిత అధికారులు నెల రోజుల ముందే ప్రత్యేక రైళ్ల వివరాలు ప్రకటించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

# ఉపాధ్యాయులు నూతన నైపుణ్యాలను ఒడిసిపట్టాలి!

**ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపాధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధనను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనే అంశం ఒక ప్రధాన భూమిక వహిస్తుంది. ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విషయాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసుకోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం.**

మల్లాడి శ్రీనగేష్

విద్యార్థులు 21వ శతాబ్దాన్ని అనుకరించేలా అవసరమైన సామర్థ్యాలను తదనుగుణమైన నైపుణ్యాలను పొందడా నికి పాఠశాలలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయ శిక్షణ నిర్వహించే గురువుల నైపుణ్యాలు తప్పక పెరగా లని, మారుతున్న కాలం, విద్యార్థుల అవసరాలు, ప్రపంచీకరణతో ఎదురొడ్డి పోరాడాల్సిన విద్యానైపుణ్యాల అవశ్యకతను గుర్తెరిగి ఉపాధ్యాయులు తమ బోధనా పటిమను పెంచుకోవాలన్నదేనూతన విద్యావిధానం ప్రధాన భూమిక. నూతన విద్యావిధానం ఉపాధ్యా యులను విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల సాధనలో ప్రధాన కర్తగా అభివర్ణించింది. వారి వృత్తి విద్యానైపుణ్యాలను మెరుగుపరచి నిరంతర వృత్తి విద్యానైపుణ్యాల మెరుగుదల కోసం ప్రత్యేక సిపిడి (కంటిన్యూస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్) అనగా నిరంతరం వృత్తి విద్యా శిక్షణల ద్వారా ఉపాధ్యాయులను ఒక పరిపూర్ణ నైపుణ్య వేత్తలుగా తయారుచేసి విద్యావ్యవస్థలో ఒక సమూలమైన సంస్క రణలు తీసుకురావడానికి 21వ శతాబ్దపు నైపుణ్యాలతో నాణ్యమైన విద్యా ఫలాలను అందరికీ అందించాలని నూతన విద్యావిధాన రూపకర్తలు, ప్రభుత్వం భావించి ఈ విధాన అమలుకు వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుల వృత్తి నైపు ణ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం 50 గంటల నిడివి గల నిరంతర వృత్తి విద్యా అభివృద్ధికి ఒక ప్రణాళిక ద్వారా ఎన్.సి.ఆర్.టి ద్వారా ప్రత్యేక శిక్షణలు అందించడానికి విద్యా విధానంలో వెలుసుబాటు కల్పించింది. ఈ విధానం ద్వారా ఉపా ధ్యాయుల్లో ఒక నూతన ఉత్సాహాన్ని నింపడానికి, అభ్యసనఅనేది నిరంతర ప్రక్రిగా అందరిలోనూ చొచ్చుకునేలా చేయడం కూడా సిపిడి ప్రధాన ఉద్దేశ్యం. 21వ శతాబ్దపు నైపుణ్యాలలో ప్రధానంగా వినూత్న బోధనా పద్ధతులు, కృత్యాధార బోధన, కళల ద్వారా, ఆటలు పాటలు, కథలు వల్లించడం వంటి వివిధ ప్రక్రియలను బోధనలో జోడించి విద్యార్థుల అవసరాలను, ఆసక్తిని స్థానికతను, ప్రాంతీయంగా ఉన్న సాంఘిక విషయాలను జోడించి బోధనా ప్రక్రియలుండాలని నూతన విద్యావిధానం నొక్కి వక్కాణించింది. అంతేగాక ఈ రంగాల ద్వారా విద్యాబోధన జరగడానికి ఉపా ధ్యాయులకు తగిన శిక్షణ, ఉపాధ్యాయులు అవసరాలను, ఆసక్తిని పరిశీలించి శిక్షణా కార్యక్రమాలు రూపొందించబడేలా విధాన కల్పన జరిగింది. ఈ దిశగా ఎన్.సి.ఆర్.టి ఒక ప్రత్యేక మార్గదర్శ కాన్ని తయారు చేసి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శకాల ద్వారా ఉపాధ్యాయులందరికీ బ్లెండెడ్ పద్ధతిలో అనగా ప్రత్యక్ష, ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా నిరంతర శిక్షణా తరగతులను నిర్వహించి విద్యావ్యవస్థకు ఆయు వుపట్టు అయిన ఉపాధ్యాయులను అత్యంత శక్తివంతంగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ ప్రక్రియలో ప్రధానోపా ధ్యాయుల, సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక శిక్షణ తప్పనిసరి గనుక ప్రస్తుతం పిల్లలు ఎదుర్కొంటున్న అభ్య సనా సామర్థ్యలోపాలను సరిదిద్దడం రాబోవు విద్యాసంవత్సరానికి మరిన్ని వ్యూహాలతో ముందుకు సాగడానికి ఉపాధ్యాయులకు ఓ సువర్ణావకాశమని చెప్పొచ్చు. ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనగా ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపా ధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధ నను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫె షనల్ డెవలప్మెంట్ అనే అంశంఒక ప్రధాన భూమిక వహిస్తుంది.



ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విష యాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసు కోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం. అందుకే ఒకఅంశం ఉపాధ్యాయుల గురించి ఎప్పుడూ చాలామంది ప్రస్తావిస్తారు. 'నేను బోధించను నా విద్యార్థులను ఆలోచింపచేస్తా ను' అని ఉపాధ్యాయుల తమ బోధనాప్రక్రియలతో నిరూపించేలా ప్రయత్నించాలనేది ప్రధాన నినాదం. ఉపాధ్యాయ వృత్తి ఒక నోబెల్ వృత్తియని అందరికీ తెలుసు. ఎందుకనగా ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తారు. నవసమాజ నిర్మాణానికి కావ లసిన ప్రతిభాపాటవాలు కలిగిన భావితరాలను నిర్మించే విద్యార్థు లను ఒక ఉపాధ్యాయుడే తయారు చేయగలరు. అందుకు ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు తమకుతాము తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రణాళిక ప్రకారం తమ బాధ్యతలను తాము నిర్వహిస్తూనే ప్రొఫెషనల్‌గా ఎదగడా నికినిర్వి రామకృషి చేయాలి. తద్వారా తాను ఎదుగుతూ తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి వారు సాధించే విజయాలతో పొంగిపోవడం ఉత్తమ ఉపాధ్యాయుని సహజతత్వ మని అందరికీ విదితమే. ఉపాధ్యాయులు తమ వృత్తిలో పరిణతి సాధించాలంటే ప్రధానంగా విద్యార్థుల నేపథ్యాలను గ్రహించి ఆయా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి సరిపడు బోధనా పద్ధతులను సమీకరించుకోవడం తప్పనిసరి. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తాను ఉద్యోగ బాధ్యతలను నిర్వహించే ప్రాంతంలో అందరితో మంచి సత్సంబంధాలను ఏర్ప రచుకొని విద్యార్థుల కుటుంబ నేపథ్యాలను అవగాహన చేసుకోవా లి. తద్వారా తాను పనిచేయు ప్రాంత సాంఘిక పరిస్థితులను పూర్తిఅవగతం చేసుకో వడం, విద్యార్థుల నేపథ్యాలకనుగుణంగా తన బోధనా వ్యూహాలు రచించి అమలుచేయడానికి వెసులుబాటు కలుగుతుంది. ఎందుకనగా పాఠశాల యాజమాన్యం పాఠశాల నిర్వహణలో బహుళ పాత్రలను కనబరచి పనిచేయాల్సి ఉంటుంది. అనగా పాఠశాల నాణ్యమైన, సమ్మిళిత విద్యాలక్ష్యంతో ఉపాధ్యా యుడు తనబాధ్యతలను నిబద్ధతతో ఆయా పాత్రలను ఒకదానికొ కటి పరస్పరం అనుసంధానం చేసుకుంటూ పనిచేయాల్సిన సంద ర్భాలెన్నో గోచ రిస్తాయి. అంతేకాక పాఠశాల ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి చేయాల్సిన అవశ్యకత చాలాఉన్నది. అనగా అక్కడఉన్న సంస్కృతి, అలవాట్లు, భాష, ఆచారాలు, వారి సాంఘిక, ఆర్థిక నేపథ్యాలను అవగాహ నతో తన అనుభవాలను పోల్చుకుంటూ ఆ ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో మమేకమై వృత్తినిర్వహించాల్సి ఉంటుం ది. పాఠశాల అనేది సామాజికతను నేర్పించే ఒకసంస్థగా విద్యార్థు లకు పాఠ్యపుస్తక విషయాలే కాకుండా స్థానికతను నేర్పించే నేప థ్యంతో పాఠశాలఉపాధ్యాయుడు తోటివిద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో అభ్యసనను నిర్వహిస్తూ తమ పాఠశాలను ఓ స్థానిక సంస్కృతీ సారస్వత కేంద్రంగా రూపొందించడం ఓప్రధాన లక్ష్యమని చెప్పవచ్చు. ఈ దిశగా ఉపాధ్యాయులు తమవంతు కృషి తో అనేక పాఠశాలలను మెరుగుపరచడమే కాదు కరోనా లాంటి కష్ట సమయాల్లో కూడా తమ విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలు సైతం అడ్డుపెట్టి ఇంటింటికి తిరిగి విద్యార్థులకు చదువు ఆటంకం లేకుండా కృషిచేసిన గురువులెందరినో మనం ప్రత్యక్షంగా చూశాం, విన్నాం. ఈ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అనే వ్యత్యాసంలేకుండా విద్యార్థులపట్ల ఎటువంటి వివక్ష లేకుండా విద్యార్థుల నేపథ్యాలను బట్టికొత్త నైపుణ్యాలను అలవరచుకుంటూ విద్యార్థుల ప్రతిభాపాటవాలను, అభ్యసనాల సామర్థ్యాలను పెం పొందించడమేకాకుండా ఒక ఉత్తమ పౌరుడిగా ప్రతి విద్యార్థిని చక్కదిద్దడం నూతన విద్యావిధాన లక్ష్యంగా మనం వింటూనే ఉన్నాం. దీనికి ఉపాధ్యాయుడు తనవంతు ప్రయత్నాన్ని నిరంతర ప్రక్రియగా గుర్తించి తగినకృషి చేపట్టడం వలన నూతన విద్యా లక్ష్యాలు ఉపాధ్యాయుల నిరంతర వృత్తి నైపుణ్యాల ప్రణాళికలకు ఒకకొత్త ఊపిరి పోసినట్టవుతుంది. బాలలకు 21వ శతాబ్దపు నైపు ణ్యాలనుఅందించడంలో కృతకృత్యులు కావడానికిఈ ప్రక్రియలు ఒచక్కని తార్కాణమై ఎందరికో స్ఫూర్తిదాయకమవుతుంది.●

# జలవనరులే ఆహార ఉత్పత్తి కేంద్రాలు!

బి.మధుసూదన్‌రెడ్డి

ప్రకృతికి సవినయ ప్రణతులు. ప్రకృతి ప్రసాధించిన సహజ వనరులతోనే ప్రాణికోటి మనుగడ సుసాధ్యం అయింది. ఏమీ ఆడగకుండా అన్నీ అందుబాటులో ఉంచింది భూమాత. గాలి, నేల, నీరు అనే మూడు అత్యుత్తమ వనరు లను దేవతలుగా పూజించే సంస్కృతి మనది. నేలతల్లి, వాయు దేవుడు, గంగామాతలను ఆరాధిస్తూ మానవ జీవితాలు సుసం పన్నం అవుతున్నాయి. నీరు ప్రాణాధారమయింది. నీటి నిల్వల్లో సాగరాలు, సరస్సులు, చెరువులు, ఆనకట్టలు, భూగర్భజలాలు, ఉపరితల జలాలు, మంచు కొండలు, గ్లేసియర్లు, లాంటివి ప్రముఖంగా వస్తాయి. ఉపరితల జలనిధులు, భూగర్భజల సంపదలతోనే సకల జీవరాశులు మనుగడను సాగిస్తున్నాయన డంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భూ ఉపరితల జలాలతో పాటు భూగర్భజల వనరులను కాపాడుకోవడానికి వేర్వేరు మార్గాలను అనుసరించాల్సి ఉంటుంది. ఉపరితల జల నిధులు పెరిగితే భూగర్భజలాలు సమృద్ధిగా లభిస్తాయనే విషయం మనకు తెలుసు. ఊరి చెరువు మత్తడి దునికితే ఆ ఊరి వ్యవ సాయ బావుల్లో భూగర్భజలవనరులు పొంగిపొర్లుతూ గ్రామ దేవత సస్యశ్యామలంగా హరిత తివాచీలను పరిచినట్లు ఆనం దాల విందును చేస్తుంది. కానీ నానాటికీ తరిగిపోతున్న ఉపరితల జలరాసులను కళ్లారా చూస్తున్న మానవ సమాజం తగుముందు జాగ్రత్తలను తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పారిశుద్ధ్య వ్యవస్థలు, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ మార్పులకు భూగర్భ ఉపరితల జలాలు ఆధారమని తెలుసుకోవాలి. భూగర్భజలనిధులు తరిగిన కొలదీ నీటి కొరత, నీటి నాణ్యతకు తూట్లుపడటం జరుగుతున్నది. మే 2022లో నిర్వహించిన 'గ్రౌండ్ వాటర్ కీ టు ది సస్టేనబుల్ డెవలప్ మెంట్ గోల్స్' అనబడే అంతర్జాతీయ సదస్సుతోపాటు 08 డిసెంబరు 2022న జరిగిన 'యూయన్-వాటర్ సమ్మిట్ ఆన్ గ్రౌండ్ వాటర్'తోపాటు మార్చి 23-24లో నిర్వహించిన యూయన్ వాటర్ కాన్ఫరెన్స్ 2023 నేపథ్యంలో భూగర్భజల అంశానికి మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నది. ప్రపంచ దేశాల్లో భూగర్భజలాల మీద ఇండియా అత్యధికంగా ఆధారపడి ఉన్నది. 2017లో 248.69 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అందుబాటులో ఉండగా, ఇండియాలో వాడబడే భూగర్భ నీటి



నిధుల్లో 89శాతం వ్యవసాయ రంగానికి, 9శాతం గృహ అవస రాలకు, రెండు శాతం పారిశ్రామిక అవసరాలకు వాడుతున్నాం. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు అంచనాల ప్రకారం వార్షికంగా అందుబాటులోఉండే భూగర్భజలాల్లో 70శాతం వరకు మాత్రమే వాడుకోవచ్చని నిర్ణయించారు. భారతదేశం 2004లో 58శాతం, 2017లో 63 శాతం వరకు భూగర్భజలాలను వినియోగించడం గమనించారు. దేశంలోని పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలుదాదాపు 70శాతం వరకు వాడడం జరిగింది. భారతంలోని 22 రాష్ట్రాలు యూటీల్లోని 534 జిల్లాల్లోని 202 జిల్లాలు దాదాపు 71నుంచి 385 శాతం వరకు వినియోగించుకోవడం మరింత భయానికి కారణమవుతున్నది. 2030నాటికి దేశంలోని అన్ని జిల్లాలు 70 శాతంవరకు మాత్రమే వాడుకునేలా చర్యలు తీసుకోవడం ప్రారం భమైంది. భూగర్భజలాలను అధికంగా తోడినప్పుడు జలంలో ప్రమాదకర ఫ్లోరైడ్, ఐరన్, లవణ ధర్మం, నైట్రేట్స్, ఆర్సెనిక్ పరిమాణాలు పెరిగి ప్రజారోగ్యం సంక్షోభంలో పడవచ్చని హెచ్చ రిస్తున్నారు. 2006లోనే 109 జిల్లాల్లో నైట్రేట్ సమస్యలను ఎదుర్కోగా నేడు 335 జిల్లాల నీటి నాణ్యతలు ప్రమాదపు అంచున నిలబడడం గమనించారు. ప్రస్తుత సెంట్రల్ వాటర్ కమిషన్‌తోపాటు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులను ఏకంచేస్తూ భూగర్భ, ఉపరితల జలాల నియంత్రణకు నడుం బిగించాలని 2016లోనే మిహిర్ షా కమిటీ సిఫార్సు చేయడం కూడా గుర్తు చేసుకోవాలి. స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకొని వర్షం నీరు, ఉపరితల జలం, నేలలో నీరు (సాయిల్ వాటర్), భూగర్భజల లభ్యతలను పరిగణనలోకి తీసుకొని అవసరప్రణాళికలు రూపొం దించాల్సి ఉంటుంది. భూగర్భజలాలతో ఉపరితల జలాలను అనుసంధానం చేయడానికి ప్రాంతాల వారీగా చొరవ తీసుకోవా లి. ఉపరితల, భూగర్భజలాల లభ్యతల ఆధారంగానే వ్యవసాయ పంటలను, పంటల సాంద్రతలను నిర్ణయించుకోవాలి. నేడు పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత కరెంట్ అందుబాటులో ఉంచడంతో రైతులు విచక్షణారహితంగా వేయి మీటర్లలోతు వరకు బోర్లను వేసి భూగర్భజలాలను పాతాళంలోంచి పైకి లాగడంతో భవి ష్యత్తుతరాలు ప్రమాదంలో పడనున్నాయని గమనించాలి. భూగర్భజలాలతో నీటిఎద్దడి, శుష్క భూములు, పాక్షిక శుష్క ప్రాంతాల అవసరాలు తీరడానికి ప్రభుత్వ చట్టాలకు మరింత పదును పెట్టాల్సిన అగత్యం ఏర్పడుతున్నది. భూగర్భ జలాల లభ్యతతో సామాజిక, పర్యావరణ సవాళ్లు ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వాలు సాంకేతిక, ఆర్థిక, న్యాయపరమైన, పాలన పరమైన మధ్యవర్తిత్వాలు సకాలంలో జరిగితేరాబోయే తరాలకు నీటిలభ్య త సమస్యలు ఉండవని గమనించాలి. జలంతో జీవనం, జీవనం తోనేఆరోగ్యం సిద్ధిస్తాయని ఆశిద్దాం. భూగర్భ, ఉపరితల జల వనరులను అమూల్యజాతి సంపదగాగుర్తించి కాపాడుకోవాలి.●

# ప్రపంచ ఆరోగ్యసంస్థ ముందు ఎన్నో సవాళ్లు!

కనుమ ఎల్లారెడ్డి

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) 1948 ఏప్రిల్ ఏడున ప్రారంభమైనది. వివిధ దేశాలలో ప్రజలకు ఆరోగ్యమే లక్ష్యంగా, అంటువ్యాధుల నిరోధానికి, ప్రపంచ దేశాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం దాని లక్ష్యం, ఆశయంగా ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఏర్పడి దాదాపు 75 సంవత్సరాలు అవుతోంది. ఇటీవలే 75వ వార్షికోత్సవం కూడా జరుపుకుంది. కేవలం వార్షికోత్సవం జరుపుకోవడమే కాదు ఆ దిశలో ఎన్నో చర్యలుచేపట్టి ప్రజలకు ఆరోగ్యం అందించింది. ముఖ్యంగా అంతు పట్టని వ్యాధుల నుంచి ప్రజలను కాపాడటం, వాటి నుంచి ప్రజ లను బయట పడవేయడం, వ్యాధుల నుంచి ప్రజలకు అవగాహన కల్పించడం ప్రపంచ ఆరోగ్య సంస్థ సాధించిన పురోగతి. ఇవే కాకుండా అనేక వ్యాధుల నిర్మూలనకు తీవ్రమైన కృషి సల్పింది. దానితో ముఖ్యంగా 99 శాతం పోలీయో నిర్మూలన, స్మాల్ ఫాక్స్ నిరోధం వీటి మహమ్మారి నుంచి బయట పడి సంపూర్ణ ఆరోగ్యం సాధించడం గొప్ప సంగతి. గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందిం చడం, ఇందులో భాగంగా ప్రసూతి మరణాలు తగ్గించడం ముఖ్య పరిణామం. ప్రతి గర్భిణీ స్త్రీకి బలవర్ధకమైన ఆహారం అందించ డం ముఖ్య లక్ష్యంగా పెట్టుకుంది. గత మూడు సంవత్సరాల నుంచి ప్రపంచ ప్రజలను పీడించిన కొవిడ్, దానిని అంతం చేయ డానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్ వ్యాక్సిన్ విశ్వంలోని అన్ని దేశాలకు వ్యాక్సిన్ అందించి సహకరించింది. ప్రజల ప్రాణాలు కాపాడింది. కొవిడ్‌తో ప్రజలు భయాందోళనలు పడుతున్న దృష్ట్యా అపోహలు, భయాలు తొలగించి ప్రపంచ ఆరోగ్యసంస్థ దాని విశ్వ సనీయతను చాటుకుంది. ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రతి ఒక్క రికి సంపూర్ణ ఆరోగ్యం కోసం తీవ్రమైన కృషి చేస్తోంది. ఆరోగ్య సేవలో అసమానతలు ఉండకూడదు. అందరికీ ఆరోగ్యం ఇవ్వడమే దీని ప్రధాన లక్ష్యం. ఆరోగ్యంలో అసమానతలు పాటిస్తే దానికి విలువ ఉండదు. సంస్థ పేరు దెబ్బతింటుంది. దానికి మను గడ కూడా ఉండదు. మానవ వికాసానికి హాని కలిగించే వాటిని నిర్మూలన చేయడం, వాటి ఉత్పత్తులను నిషేధించడం, వాతావర ణాన్ని కాపాడటం దీని ప్రథమ కర్తవ్యం. వాతావరణంలో వస్తున్న మార్పులు కూడా హాని కలిగించేవే. అధిక ఎండ వేడిమి నుంచి





ప్రజలను కాపాడుకోవాలి. కొన్ని దేశాల్లో తీవ్రమైన ఎండవేడిమి వల్ల ప్రజలకు ముప్పు వాటిల్లుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో ఓ పెద్ద కొండశిల తీవ్రమైన వేడిమికి పెద్ద శబ్దం తో పగుళ్లు వచ్చింది. ఆ కొండ శిలనుంచి పొగ రావడం రాళ్లు చిన్నచిన్న తునకలుగా ఉండటం అక్కడి ప్రజలకు ఆందోళన, ఒకింత భయం కలిగించింది. ఇటువంటివి ఎందుకు సంభవిస్తు న్నాయో తెలుసుకొని వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ బాధ్యత. వర్షాలు సకాలంలో కురవక, పశువులకు గ్రాసం లభించక సంక్షోభం ఏర్పడినప్పుడు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ ట్రెడోస్ అధనోమ్ ఘెబ్రె మెసెన్ మాట్లాడుతూ నేడు విశ్వంలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందిం చడానికి మేము ఎప్పుడూ ముందు ఉంటాం. అయితే కొన్ని సవాళ్లు ముందున్నాయి. ఇంకా పరిష్కారం కాని సమస్యలున్నాయి. దానికి తగిన కార్యాచరణ రూపొందించుకోవాలి. ఒక విధానంతో పనిచేస్తే ఇవన్నీ సరిదిద్దుకోవచ్చు ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఆరోగ్య కార్యకర్తల కొరత తీవ్రంగాఉంది. అందునిమిత్తం ఆరోగ్యసిబ్బందిని పెంచుకోవడం, వారికి ఉత్తమ శిక్షణ ఇవ్వడం చేయాలి. 2030 నాటికి అంతర్జాతీయపరంగా ఆరోగ్య కార్యకర్తల కొరత అధిగమించాలి. అందరికీ నాణ్యమైన ఆరోగ్యం అందించ డమే ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆశయం కావాలి అని ట్రెడోస్ పేర్కొ న్నారు. పేద, వర్తమాన దేశాలలో నర్సుల కొరత వేధిస్తోంది. 2025 నాటికి ఈ నర్సులకు ప్రాథమిక అత్యవసర సంరక్షణపై ఒక అవగాహన ఉండాలి. అందుకు ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలి. ఆ దిశలోనే గ్లోబల్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ శ్రీకారం చుట్టింది. ఇది నెరవేరితే విశ్వంలోని అన్ని దేశాల ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అనే ఆశయం నెరవేరినట్లు అవుతుంది. ఒక సంస్థ ఏర్పడి 75 ఏళ్ల పూర్తి అయిన దరిమిలా ఎంతవరకు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాం అని మన నం చేసుకుంటే చేయవలసినది ఇంకా చాలా ఉందనిపిస్తోంది. కేవలం ప్రపంచ ప్రజల ఆరోగ్యం కోసమే ఈసంస్థ పాటుపడు తుంది. ఎన్ని వైరస్‌లు వచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టినా సంస్థ అందించిన సహకారంతో చాలావరకు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి బయటపడి తన ఉనికిని కాపాడుకుంది. 75 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలు వచ్చాయి. దానికి వివిధ దేశాధినేతల ప్రోత్సహం ఉంది. అదే స్ఫూర్తితోనే ప్రపంచ దేశాల ప్రజలకు ఎప్పుడు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య దర్శిగా ఉంటుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

మంగళవారం 18 ఏప్రిల్ 2023






# దక్షిణాసియాలో ప్రగతిపథంలో సాగుతున్న ప్రజాస్వామ్య దేశం ఇండియా!

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మొన్న ఫిబ్రవరి 4న స్వతంత్ర శ్రీలంకకు 75 ఏళ్లు నిండాయి గాని ఈ దేశం చివరికి విఫల రాజ్యంగా మారిందని దేశ మాజీ అధ్యక్షురాలు చంద్రికా బండారనాయకే కుమారతుంగ వ్యాఖ్యానించారు. యునెస్కో సౌహార్ద్ర రాయబారి మదన్ జీత్ సింగ్ స్మారక ఉపన్యాసాన్ని చంద్రిక ఆన్‌లైన్ ద్వారా ఇస్తూ ఈ వ్యాఖ్య చేశారు. ఇటీవల ఆర్థిక సంక్షోభం ఫలితంగా రాజకీయ సుస్థిరత కోల్పోయిన దేశంగా శ్రీలంక వార్తల్లో నిలిచింది. రాజ్యాంగబద్ధ పాలన సాగని దేశాన్ని సాధారణంగా విఫల రాజ్యం (ఫెయిల్డ్ స్టేట్) అని పిలుస్తారు. మొదట చంద్రిక తండ్రి సాలమన్ డబ్ల్యూ ఆర్డీ బండారనాయకే (1956–59) తర్వాత కొన్నాళ్లకు తల్లి సిరిమావో బండారనాయకే (1960–65, 1970–77 అధికారాలు లేని నామమాత్ర ప్రధానిగా 1994–2000) శ్రీలంకను పరిపాలించారు. చంద్రిక కూడా 1994–2005 మధ్య దేశాధ్యక్షురాలిగా ఉన్నారు. అందుకే ఆమె తన దేశ ప్రస్తుత స్థితిపై ఉపన్యాసంలో తీవ్రంగా స్పందించారు. శ్రీలంకలో 1978లో జేఆర్ జయవర్ధనే ప్రభుత్వ హయంలో రూపొంది ఒచిన ప్రస్తుత రాజ్యాంగం ప్రజాస్వామ్యబద్ధంగా లేదని కూడా చంద్రిక విమర్శించారు. 1948 ఫిబ్రవరిలో స్వాతంత్రదేశంగా అవతరించిన శ్రీలంకలో మొదటి గణతంత్ర రాజ్యాంగం 1972లో అమలులోకి వచ్చింది ఈ లెక్కన ప్రస్తుత లంక రాజ్యాంగం రెండోది. మరో పొరుగు దేశం పాకిస్తాన్ కూడా దురదృష్టవశాత్తూ ఇప్పుడు ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయి ఉంది. ఇండియా వంటి ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోల్చితే అత్యధిక కాలం సైనిక నియంతల పాలనలో కునారిల్లిన పాకిస్తాన్ అనుసరించే ప్రజాతంత్ర పంథా కూడా నాణ్యమైనదిమిగతా11లో

# విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా అక్కరమాని విజయనిర్మల నిర్ణయం

**- విశాఖ ఎంపీ అభ్యర్థిగా తిరిగి ఎంవివి సత్యనారాయణ కన్‌ఫర్మ్- తాడేపల్లి సీఎం కార్యాలయం నుంచి వెల్లడి**

విశాఖపట్నం , ఏప్రిల్ 17, ప్రభాతవార్త

విశాఖ తూర్పు వైసీపీ ఎమ్మెల్యే సీటు యాదవ సామజిక వర్గానికి కేటాయింపులో వైఎస్సార్ సీపీలో ముందునుంచి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న నేపధ్యంలో వైఎస్సార్సీపీ వీఎంఆర్డీఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల రేసులో వున్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరవేయడంలో అక్కరమాని విజయనిర్మల విజయం సాధించారు. గడప





గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా ఆమె తన సత్తాను చాటారు. అందరిని కలుపుకునే మంచి మనస్సుతో ఆమె వున్నారని ప్రజలు అంటుంటారు. ఇటు పార్టీ శ్రేణులలోను కార్యకర్తలను ఆధరించే విధానంలో ఆమె సక్సెస్ అయ్యారు. ఆమె చేసిన సేవా కార్యక్రమలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే సీటు తూర్పు నియోజకవర్గంలో ఆమెకు కన్‌ఫర్మ్ చేసినట్టుగా వినికిడి, విశాఖపట్నం ఎంపీగా వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎంపీ ఎంవివి మిగతా11లో

# విశాఖ తూర్పు ఎమ్మెల్యే సీటు యాదవ సామాజిక వర్గానికి కేటాయింపు

**-గెలిపించవలసిన బాధ్యత మీదే**

**- హామీ ఇచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డి**

**: విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు కలిశారు. సోమవారం మేయర్ దంపతులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ వీఎంఆర్డీఏ ఛైర్మన్ అక్రమాని విజయనిర్మలతో కలిసి తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అలాగే ముఖ్యమంత్రి విశాఖ మిగతా11లో



# 10వ రోజు మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమంలో ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



పోతిన శ్రీను ఆధ్వర్యంలో గణేష్‌నగర్‌లో ఘనంగా మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం నిర్వ హించారు. భీమిలి నియోజకవర్గంలో ప్రారంభం అయిన మా నమ్మకం నేవే జగనన్న కార్యక్రమం సోమవారం నాటికి 90 శాతం వరకూ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానిక నాయకులు సచివాలయం కన్వీనర్లు గడపగడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. 7వ వార్డు గణేష్‌నగర్‌లో మా నమ్మకం నీవే జగనన్న కార్య క్రమంలకు ప్రజలు నుంచి సంపూర్ణ మద్దతు రావడంతో గణేష్ నగర్ వైసీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. జై జగన్ జై ముత్తంశెట్టి అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# కోడూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు విందులో డిప్యూటీ సీఎం

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ అనుకున్నది సాధించి ఉన్నత స్థాయికి ప్రతిఒక్కరు చేరుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు విద్యార్థుల ఉద్దేశించి అన్నారు. మండలంలోని





ఏ.కోడూరు జిల్లాపరిషత్ ఉన్న పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు విందులో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, జెడ్పీటీసీ అనురాధ పాల్గొని పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు.

# జీవీఎంసీలో స్పందనకు 56 వినతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు స్పందన కార్యక్రమంను జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వర్మ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించామని వాటిలో రెండవ జోన్‌కు 7, మూడవ జోన్‌కు 7, నాల్గవ జోన్‌కు 3, ఐదవ జోన్‌కు 7 ఆరువ జోనుకు 10, ఎనిమిదివ జోన్‌కు 10, జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి 12 ఫిర్యాదులు స్వీకరించామని ఫిర్యాదులు మొత్తం 56వ వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన అకౌంట్స్‌కు 4 రెవెన్యూనకు 6, ప్రజారోగ్యానికి 2 టౌన్ ప్లానింగ్‌కు 25, ఇంజినీరింగ్‌కు 15, హార్టికల్చర్‌కు 2, యుసిడికి 2 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిస్కరించేందుకు చర్యలు తీసికోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు ప్రతి వారం జివిఎంసీ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరిస్తున్న వినతలు సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేప్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో ఆ తరువాత వారం వచ్చే స్పందన కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని తెలిపారు. ఆయా వివరాలను తరువాత





వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతూన్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి సన్యాసిరావు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ వి సునీత, డిసి (రెవెన్యూ) ఫణిరాం, సెక్రటరీ పి నల్లనయ్య, ఎఫ్.ఎ ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పి.ఓ (యుసిడి) సూర్యకళ, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, డిసిపిలు, ఎసిపిలు, పర్యవేక్షక ఇంజనీర్లు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో భారీ దొంగతనం

**- మురళీనగర్‌లోని విశ్రాంతి ఉద్యోగి ఇంటిని కొల్లగొట్టిన దొంగలు**

**- 37 తులాల బంగారం, 2 కేజీల వెండి అపహారణ**

**- రంగంలోకి దిగిన ప్రత్యేక పోలీస్ బృందాలు**

**- అంతరాష్ట్ర దొంగల ముఠా పనిగా అనుమానం...?**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో మరోసారి దొంగలు విజృంభించారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని పగడ్బంధీగా రెక్కీ నిర్వహించి ఓ ఇంటిని కొల్లగొట్టారు. ఇంటి ముందు బాగానే ప్రయత్నించి విఫలం చెందగా వెనుక నుంచి గ్రిల్స్ తొలగించి మరీ దొంగతనానికి పాల్పడ్డారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ భారీ దొంగతనంతో ఒక్కసారిగా విశాఖ వాసులు భయాందోళన వ్యక్_ం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే కంచరపాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మురళీనగర్, పట్టాబిరెడ్డి గార్డెన్స్‌లో నివాసం ఉండే విశ్రాంత ఉద్యోగి కొన్ని రోజుల క్రితం కుటుంబంతో ఊరుకువెళ్ళాడు. తిరిగి సోమవారం వచ్చి చూసేసరికి ఇంట్లో ఉన్న బంగారం, వెండిని దొంగలు కొల్లగొట్టినట్టు గ్రహించి లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు క్లూస్ టీమ్ ఆధారాలు



సేకరించారు. ముందు బాగానే ఉన్న తలుపులు పగులగొట్టేందుకు ప్రయత్నించగా సెంట్రల్ లాక్ కారణంగా రాకపోవడంతో దొంగలు వెనుక మార్గాన ప్రవేశించి దొ ంగతనానికి పాల్పడినట్టు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ భారీ దొంగతనం అంతరాష్ట్ర దొంగల ముఠా పనిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అంటున్న ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 14వ వార్డు మొదటిరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గడప గడపకు తిరిగి నాలుగేళ్ళు నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలుకోసం మహిళలకు విరించడం జరిగింది. మహిళలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కేవలం అధికార కోసం పని చేస్త వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మన మంతా ప్రజాసేవకులం అనేలా సంక్షేమ పాలన అందిస్తూ పేద మద్య తరగతి బడుగు బలహీన వర్గాల వారి కళ్ళళ్ళో ఆనందం చూస్తుందని ఇది పేదల ప్రభుత్వం అని ప్రజలకు మంచి సేవలు అందించడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది ఒక్క జగన్‌కే ఉందని రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న యుద్ధం పేదవారిఇక పెత్తందారులకు మద్య జగన్ ప్రభుత్వంలో పేదలు సంతోషంతో నవ్వుతుంటే ధనికులు ఏడుస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల లో జగనే ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని సంతోషంతో మహిళలు చెప్పడం జరిగింది. బిలాల్ కాలనీలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా ముత్తంశెట్టి దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు గత 40 సంవత్సరాలు 250 కుటుంబాలు కొండ ప్రాంతంలో స్థానికంగా నివసిస్తున్నారు. అది ప్రైవేటు స్థలం కావడం చేత వారికి సొంత పట్టాలు లేవు హైకోర్టులో కేసు ఉంది. కోర్టు సమస్య పరిష్కరం చేసి పట్టాలు ఇప్పించాలని కోరారు. తాగునీరు 45 నిమిషాల పాటు ఇస్తున్నారని దాని వలన ఇబ్ంది ఏర్పాటుతుందన్నారు కొంచెం పెంచాలని కోరారు. ఉమ్మడి కుటుంబంగా 30 జీవిస్తున్నారు. అందరికి కలిపి ఒకటే కరెంట్ మీటర్ ఉండటం వలన సమస్యగా ఉంది సెపరేట్ మీటర్ లు ఇపి ్ంచాలని కోరారు సమస్యలు విన్న భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిస్కారం చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వార్డు కార్పొరేటర్లు వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా ఆయా పదవుల్లో వున్న ముఖ్యనాయకులు సచివాలయం సిబ్బంది గృహ సారథులు సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమూల్యం

**- విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ - ట్రాఫిక్ పోలీసులకు మజ్జిగ, అరటిపళ్ళు, ప్రసాదం పంపిణీ**

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త

నగరంలో కొద్దిరోజులుగా ఎండ తీవ్రత అధికమవుతున్న నేపధ్యంలో మండుటెండల్లో విధులను నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అందిస్తున్న ఉచిత మజ్జిగ, అరటిపళ్ళు, ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్.వి.రెడ్డితో కలిసి విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ ప్రారంభించారు. ఆర్కేబీచ్ వద్ద జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది తీవ్రమైన ఎండలో కూడా వారి డ్యూటీ పాయింట్‌ను వదలకుండా నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ట్రాఫిక్ పోలీసులు ఎదుర్కొంటున్న కష్టాన్ని గుర్తించి ఎండాకాలం మొత్తం మజ్జిగ, అరటిపళ్ళు, టమాటో రైస్‌ను అందించడానికి ముందుకొచ్చిన శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ సహకారం అమూల్యమైనదన్నారు. ఈ సందర్భంగా శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్‌కు నగర పోలీసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, ప్రజలు తమవంతు సహకారం అందిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని చెప్పారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడంతో పాటు దుమ్ము ధూళిల నుంచి ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్‌వి రెడ్డి మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖ నగర పరిధిలో ఉన్న 20 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి ప్రతి ఏడాది ఎండాకాలం మజ్జి, అరటిపళ్ళతో పాటుగా సాయిబాబా ప్రసాదం పంపిణీ చేస్తున్నామన్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెండు కార్లు, రెండు మోటార్ సైకిళ్ల సహాయంతో మజ్జిగ, అరటిపళ్ళతో పాటుగా సాయిబాబా మిగతా11లో





## డా.ఔసఫ్ సయీద్ నేతృత్వంతో విశాఖపట్నాన్ని సందర్శించనున్న ప్రతినిధి బృందం




11లో

## అనకాపల్లి జనసేన పార్టీ ఎంపీ టికెట్ బరిలో గెడ్డం బుజ్జి?

వార్త 6లో

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 61 ఫిర్యాదులు

**స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ్ వర్మ**




12లో

# 49 మంది వృద్ధులకు ఆపరేషన్లు



## 70 మందికి నేత్ర పరీక్షలు

నక్కపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం నక్కపల్లి సిహెచ్‌సినందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కంటిశస్త్రచికిత్స శిబిరం నుండి 49మంది వృద్ధులను ఆపరేషన్ల కొరకు విశాఖపట్నం ప్రభుత్వ ప్రాంతీయ నేత్రవైద్యశాలకు తరలించారు. నక్కపల్లి ఆసుపత్రి నేత్రవైద్యనిపుణులు ఇషాక్ మహమ్మద్ వైద్యపర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 70మందికి నేత్రపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ నక్కపల్లిలో సిహెచ్‌సిలో ప్రతిరోజు నేత్రవైద్యసేవలుఅందుబాటులో ఉంటాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇక్కడనుండి అత్యధిక సంఖ్యలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి విశాఖపట్నం ప్రభుత్వప్రాంతీయ కంటి ఆసుపత్రులకు శస్త్రచికిత్సల కొరకు వృద్ధులను తరలిస్తున్నట్లు తెలిపారు. గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆప్టాల్మిక్ అధికారి మజ్జి గణపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలువిజన్‌సెంటర్ సిబ్బంది కన్నూరివంటి, వైద్యసిబ్బంది తమ సేవలను అందించారు.

# ఇచ్చిన ఇంటిస్థలాలు అప్పగించాలి

## వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి

నక్కపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



నక్కపల్లిలో ఇచ్చిన ఇంటిస్థలాలు ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు అప్పగించాలని నక్కపల్లి, ఉపమాకగ్రామాలకు చెందిన నిరుపేద దళితులు తహశీల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. 1984 ఏడాది అప్పటి విశాఖపట్నం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఎస్సీ కార్పోరేషన్‌ద్వారా మమ్మల్ని ఎంపికచేసి నక్కపల్లిలో నిర్మించిన పెంకుల ఫ్యాక్టరీలో శిక్షణ ఇచ్చి కార్మికులుగా నియమించినట్టు తెలిపారు. అంతేకాక అదా రైతులవద్ద ఎస్సీకార్పొరేషన్ వారు భూమలును కొనుగోలుచేసి నక్కపల్లిలో తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదురుగా గల సర్వే నెంబరు322 నందు తామందరకు ఇళ్లస్థలాలు ఇప్పించినట్లు తెలిపారు. అప్పటినుండి తామంతా ఇక్కడే నివాసం ఉంటూ ఈ పెంకుల ఫ్యాక్టరీలో పనిచేసుకుంటూ జీవనం చేసేవారమని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎటువంటి మౌళికసౌకర్యాలు లేవన్నారు. తాగునీరు కోసందూరప్రాంతాలకు వెళ్ళి తెచ్చుకునే ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొన్నట్టు తెలిపారు. వీటితో పాటు దొంగలు వచ్చి సామానులు పట్టుకుపోయేవారని అదుపులేక చంపేస్తామని బెదిరించేవారని తెలిపారు. ఇది ఇలా ఉంటే ఫ్యాక్టరీని కొంతమంది దుండగులనసాపాలతో కూలదోయడం జరిగిందన్నారు. మీకు సౌకర్యాలు కల్పించేవరకూ తాత్కాలికంగా మీగ్రామాలకు వెళ్లండని మాయొక్క సొంతగ్రామాలకు పంపించివేసినట్లు అప్పట్లో జరిగిన వృత్తాంతాన్ని వివరించారు. అప్పటినుండి మాకు ఇప్పించండంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ను స్పందనలో ఫిర్యాదుచేయగా నక్కపల్లి రెవెన్యూ అధికారులచేవిచారణ చేయించారన్నారు. ఆ స్థలం ఎస్సీకార్పొరేషన్ వారి ఆధీనంలో ఉందని చెప్పినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. ఇచ్చిన ఇంటిస్థలాలు అప్పగించాలంటూ అధికారులను ఈసందర్భంగా వీరు కోరారు.

# వెంకటనగరం గ్రామంలో మానమ్మకం నువ్వే జగనన్న



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామంలో వైకాపా శ్రేణుల ఆదేశాలమేరకు సోమవారం మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందచేస్తున్నసంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాల పట్ల తెలియజేశారు. ఈ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదో అన్న విషయమై లబ్దిదారులు అందరితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారకార్పొరేషన్ డైరెక్టర్ వోడిపల్లి శ్రీనివాస్, కన్వీనర్లు అంజలి జగన్నాథం, నాగేశ్వరరావు, మండల కన్వీనర్లు, గృహసారథులు, గ్రామవాలంటీర్లు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోకులాలు నిధులు పక్కదారిపై విచారణ చేపట్టాలి



మాకవరపాలెం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మినిగోకులాలు (పశువులపెడ్లు) నిర్మాణ నిధులు అధికారులు ప్రవేటు ఏజెన్సీకి కట్టబెట్టి రైతులకు అన్యాయం చేశారంటూ మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించి నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా జరిగిన రైతుల ఆందోళన కార్య క్రమం ఉద్దేశించి టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లూరిమనుసాయుడు మాట్లాడుతూ మాకవరపాలెం మండలానికి గత తెలుగుదేశం పార్టీ పాయాంలో 150 మంది రైతులకు మిని గోకు లాలు సంబంధించి సుమారు రూ.కోటి 80 లక్షలు నిధులు దుర్వినియోగ మయినట్లు తెలిపారు. రైతుల చేత నిర్మాణం చేయి ంచిన అధికారులు నిధులు రైతులకు చెల్లించకపోవడం పట్ల మాజీ ముఖ్యమ ంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు కోర్టును ఆ శ్రయించడం జరిగిందన్నారు. దీంతో రైతులు సొమ్ము వెంటనే చెల్లించాలని కోర్టు ఆదేశించిందని అధికారులు మా త్రం ప్రవేటు ఏజెన్సీ సాయిబాలాజీ ఎంటర్‌ప్రైజెస్ ఖాతానికి జమ చేసినట్లు నాయుడు ఆరోపించారు. రైతులు షెడ్లు నిర్మాణానికి ముందు ప్రైవేటుగామా సొమ్ము పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ పేరున డి.డి.రూపంలో చెల్లించారని, నిధులు మంజూరయితే ప్రవేటు ఏజన్సీ ఖాతాకు ఎలా జమచేసారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. మాకవరపాలెం మండలంలోనే ఈ స్థాయిలో అవినీతి జరిగితే రాష్ట్రంలో కోట్లాది రూపాయలు రైతుల సొమ్మును కాజేసిన అధికారుల అవినీతి వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేసారు. తక్షణమే దీనిపై విచారణ చేపట్టి రైతులకు న్యాయం చే యాలంటూ తహశీల్దార్ ప్రసాద్‌రావుకు రైతులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండ లంలోని గోకులాలు నిర్మించిన రైతులు మండల టిడిపి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్నిదుర్గాలమ్మ కాలువ వారంలో శుభ్రపరచండి

## జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ

ఆరిలోవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ఆరిలోవలో ఎర్రి దుర్గాలమ్మ కాలువను వారం రోజుల్లో శుభ్రపరచాలని జీవియంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రెండవ జోన్, 13వ వారుపరిధిలోని దుర్గానగర్, ఆరిలోవ డంపింగ్ యార్డు, కాపులుప్పాడ జిందాల్ విద్యుత్ ప్లాంట్‌సంగివలస తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతవార్డు కార్పొరేటర్ కెల్ల సునీ విన్నపం మేరకు ఎర్రి దుర్గాలమ్మ డ్రైను శుభ్రపరచాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డు పరిధిలో సచివాలయాలు ఎన్ని ఉన్నాయి, వావిధులు, వారు హాజర్ వేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారులను స్వీపింగ్‌చేసే విధానం, డోర్ టు డోర్ చెత్త ఏ విధంగా సేకరిస్తున్నారు, సేకరించిన చెత్తను ఏ విధంగా వేరుచేస్తున్నారు..క్లాప్ వాహనాలు ఎన్ని ఉన్నాయి.. వారు ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. చెత్త సేరకరణను ప్రరోజు వాహనాలు వస్తున్నాయా అని స్థానిక ప్రజలను అడుగగా... వస్తున్నారని, స్థానికులు తెలిపారు. ఆరిలోవ డంపింగ్‌యార్డును సందర్శించి యార్డు నుంచి చెత్తను తరలించే విధానాన్ని పరిశీలించి, సింద్రీయ ఎరువు ఏ విధంగా తాయారు చేస్తున్నపరిశీలించారు. అనంతరం కాపలుప్పాడ జిందాల్ విద్యుత్ ప్లాంటును సందర్శించారు. విద్యుత్ కు సంబంధించిన మిషనరీ పనిచేసేవిధానాన్ని, జివియంసి నుండి ఎన్ని టన్నులు చెత్త వస్తుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సంగివలస ప్రధాన రహదారిపై నుండపొంగుతున్న నీటికి శాశ్వత పరిష్కారం కొరకు స్థానిక తహశీల్దార్, జోనల్ కమిషనర్లతో చర్చించి రెండు రకములైన అంచనాలను తయారుచేసి చూపించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్‌కమిషన్లు కనక మహాలక్ష్మి, బొడ్డేపల్లి రాము, పర్యవేక్షక ఇంజినీరు శ్యాంసన్ రాజు, ఎంఎంఒహెచ్ డాక్టర్ ఎన్. కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీరు వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ మద్దిల



ఆరిలోవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జీవీయంసీ నూతన కమిషనర్ సాయికాంత్ వర్మను స్థానిక 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వార్డులో ఉన్న సమస్యలను, మౌలిక వసతుల కల్పనకు కృషిచేయాలని, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి వినతిపత్రం అందజేశారు.దీంతో సానుకూలంగా స్పందించిన కమిషనర్ సాయికాంత్ వర్మ వార్డులో ఉన్నట్టువంటసంబంధిత సమస్యల పరిష్కరించి, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

# తరలిస్తున్న 34 కిలోల గంజాయి పట్టివేత

## ఐదుగురు నిందితుల అరెస్టు-ఆటో, బైక్, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం

కొయ్యూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త



ముందస్తు సమాచారంమేరకు మాటువేసిన పోలీసులు చాకచక్యంగా ఆటోపై తరలిస్తున్న గంజాయిని పట్టుకుని, ఐదుగురు నిందితులను అరెస్టుచేసిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. ముందుగా అందు కున్న సమాచారంమేరకు సోమవారం మండలంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం కూడలిలో కొయ్యూరు సిఐ స్వామినాయుడు ఆదేశాలతో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, సిబ్బంది వాహనతనిఖీలు చేస్తుండగా, చింతపల్లి మార్గంనుండి కాకరపాడు మీదుగా కత్తిపూడిహైవే వైపువెళ్లే ఉద్దేశ్యంతో అటుగా అటోపైవస్తున్న ముగ్గురువ్యక్తులు, ఒక పల్సర్‌బైక్‌పై వస్తున్న ఇద్దరువ్యక్తులు పోలీసులనుచూసి వెనక్కివాహనాలను తిప్పి పారిపోయే ప్రయత్నంచేస్తుండగా, కొయ్యూరు ఎస్ఐ రాజారావు ఇదిగమనించి వారి సిబ్బందితో వెంబడించి ఆటోను, బైక్‌ను పట్టుకుని తనిఖీచేయగా, ఆటో క్రిందిభాగాన 34కిలోల గంజాయి ఉన్నట్టు గుర్తించారు. దీనితో నిందితులైన తిరుపతికి చెందిన కావిడివెంకటేష్, గూడెంకొత్తవీధి మండలానికిచెందిన మువ్వలగణేష్, కృష్ణబాబు, చింతపల్లి మండలానికిచెందిన కించెసన్యాసిపడాల్, పాంగినాగేంద్రబాబులను అదుపులోనికి తీసుకుని వారివద్దనుండి గంజాయితోపాటు ఆటో, పల్సర్‌బైక్, నాలుగుమొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ వివరించారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా సిఐ స్వామినాయుడు నేతృత్వంలో గంజాయి నిర్మూలనకు కృషిచేస్తున్నట్టు ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ రాజారావు వివరించారు. గంజాయిసాగు, అక్రమరవాణాకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని కొయ్యూరు సిఐ స్వామినాయుడు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మితభాషి, మృధుస్వభావి.. ఎటిడబ్ల్యుఓ శ్రీనివాస్

## ప్రథమ వర్ధంతిలో నివాళులర్పించిన అధికారులు, హెచ్‌డబ్ల్యుఓలు



కొయ్యూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త

దివంగత ఎటిడబ్ల్యుఓ శ్రీనివాస్ మితభాషి, మృధుస్వభావి, స్నేహశీలి, పరోపకారి అంటూ పలువురు వక్తలు అభిప్రాయడుతూ కన్నీటిపర్యం తమయ్యారు. మండల పూర్వ ఎటిడబ్ల్యుఓ శ్రీనివాస్ ప్రథమవర్ధంతి సోమవారం విశాఖపట్నం సుజాతనగర్‌లో కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ ప్రథమవర్ధంతి కార్యక్రమానికి అనకాపల్లి డిఎస్‌టిడబ్ల్యుఓ శిరీష, హెచ్‌డబ్ల్యుఓల యూనియన్ అధ్యక్షులు టి.మల్లేసు, ఈశ్వర్రావు, జలుమూరి గణబాబు, నర్సింగ్, ప్రశాంత్, వాసు, పిఇటిగోపాల్, వెంకటేష్, జూ. అసిస్టెంటు తదితరులు పాల్గొని దివంగత ఎటిడబ్ల్యుఓ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఎటిడబ్ల్యుఓ లేనిలోటు తమకు తీరనిలోటని విచారం వ్యక్తంచేసారు. ఎటిడబ్ల్యుఓ కుటుంబసభ్యులను ఓదార్చేప్రయత్నం చేసారు.

# గ్రామాల్లో 'జగనన్నే భవిష్యత్.. ఇంటింటా 'మా నమ్మకం జగన్

## మండలంలో ముమ్మరంగా నిర్వహిస్తున్న వైసిపి ప్రజాప్రతినిధులు

కొయ్యూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త



వైసిపిరాష్ట్రనాయకత్వం పిలుపుమేరకు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి ఆదేశాలమేరకు మండలంలో 'జగనన్నే మా భవిష్యత్', 'మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను ఆపార్టీ ప్రజాప్రతి నిధులు, నేతలు మండలంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గతకొద్దిరోజులుగా మండలంలోని పలుగ్రామాల్లో ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిసీనియర్‌నేత గాడిసత్యనారాయణ, రాష్ట్రబిసిడైరెక్టర్ గాడినాగమణి తదితరుల నేతృత్వంలో స్థానికనేతలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గృమసారధులు, కన్వీనర్లు 'జగనన్నే మా భవిష్యత్', మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను ఆడంబరంగా నిర్వహిస్తున్నారు. ఎవరికివారుగా వేర్వేరుగా వేర్వేరుగ్రామాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతిగ్రామంలో ఇంటింటికివెళ్లి వైసిపిప్రభుత్వంచేస్తున్న సంక్షేమ,అభివృద్ధిపాలనను వివరిస్తూ, గత టిడిపిప్రభుత్వం చేసిన అరాచకాలను గుర్తుచేస్తున్నారు. మరలా రాష్ట్రంలో సిఎంగా జగన్‌నే ఆశీర్వదించాలని కోరుతూ, పాలనపై అభిప్రాయాలను తెలియజేయాలని కోరుతూ ఫోన్‌నెంబర్‌తో కూడిన స్టిక్కర్‌ను ప్రతిఇంటిలో అంటిస్తున్నారు. ఇందులోభాగంగా సోమవారం మండలంలోని ఆడాకులలో వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, సచివాలయకన్వీనర్ గాడిఅచ్చిరాజు, పిఎసిఎస్ చైర్మన్ అప్పనగజ్జయదొర నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించగా, మండలంలోని రావణాపల్లిలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, డైరెక్టర్ అచ్యుత్, అంతాడ సర్పంచ్ సుర్లచంద్రరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, ప్రజలకు ప్రభుత్వంపై మరింత నమ్మకం కలిగించే ప్రయత్నంచేసారు.




# సమకాలీన జీవనసరళికి బెల్లిటా

ఆరిలోవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

రేసనవానిపాలెం స్వర్ణభారతి స్టేడియం సమీపంలో మాడ్యులర్ కిచెన్స్, వార్డ్ రోబ్స్,ఫర్నీచర్ కోసం ప్రత్యేక షోరూం బెల్లిలా ప్రారంభించారు. సమకాలీన జీవన విధానలకు అనువైన అధునిక డిజైన్‌లలో మాడ్యులర్ కిచెన అయింటలు, వార్డు రోబ్స్ అన్ని రకాల ఫర్నిచర్‌లకుబెల్లిటా విశాఖ వాసులకు ఒక సరికొత్త గమ్యస్థానం కాగలదని, విశాఖలో ఈతరహా షోరూం ప్రారంభించటంతమకు చాల సంతోషంగా ఉందని, అతితక్కువ బడ్జెట్ ధరలలో అందిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోనిమొదటి షోరూం బెల్లిటా అని నిర్వాహకులు తెలిపారు. అన్ని గృహాలకు అనువైన ఫర్నీచర్ లభిస్తాయియని,ఖాతాదారులు తమకు కావల్సిన సైజులను ఎంపిక చేసుకోవచ్చు, వారి ఇంటికి కావల్సిన రీతిలో సైజులను సవరించిందించు అవకాశం ఉందని తెలిపారు.

# దేవస్థాన అధికారులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమీక్షా సమావేశం

సింహాచలం, ప్రభాతవార్త



23న సింహాచలం దేవస్థానంలో జరగనున్న చందనోత్సవంలో భాగంగా వేలాదిమంది పిల్లలు వారి కుటుంబ సభ్యులుతో దర్శించుకోనున్న నేపథ్యంలో దేవస్థానం సోమవారం సింహాచలం కొండపైన ఆనంద నిలయంలో దేవదాయ శాఖ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, 1098 చైల్డ్ లైన్ ప్రతినిధులు, దేవస్థానానికి చెందిన వివిధ విభాగపు అధికారులు సిబ్బందితో చందనోత్సవంలో బాలల కోసం ప్రత్యేకంగా చేపడుతున్న ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 3 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలు బాల, బాలికలకు ఎటువంటి ఇబ్బంది కలగగూడదు అని బాల్య వివాహాలు కానీ బాల కార్మికులుగాని ఉన్నట్లుఅయితే ఆ సంభదిత అధికారి పై మరియు వారిని ప్రోత్సమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అని సమితి తెలియపరిచింది. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి త్రినాథరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు సీతారాం సూచించిన ప్రతి అంశాన్ని పరిశీలనలోకి తీసుకొని బాలలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నూటికి నూరుశాతం ఉపయుక్త సదుపాయాలతో చందనోత్సవంను దిగ్విజయంగా నిర్వర్తిస్తామని అన్నారు. ఈ సమీక్షలో దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, శ్రీనివాసరావు, నర్సింహ రాజు, జంగం శ్రీనివాసరావు 1098 చైల్డ్ లైన్ జిల్లా కో. ఆర్డినేటర్ జి. డేవిడ్ రాజు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్. రాధ దేవస్థానం పిఆర్‌ఓ నాయుడు, సిడిపిఓ. నీలవేణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, ఐ.సి.పి.ఎల్. ప్రతినిధి ఆనంద్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



ఆరిలోవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

విశాఖ మరియా మార్క్స్, సేవా స్ఫూర్తి అసోషియేషన్ ఆధ్వర్యంలోమహాత్మాగాంధీ కేన్సర్ హాస్పటల్స్ అండ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారిసహాకారంతో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆరిలోపోలీసుస్టేషన్ దగ్గర ఎస్‌టీ అన్నస్ నావజీవన్ హెల్త్ సెంటర్‌లో 186 మంది మహిళలకు దీర్ఘకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్ మరియు ఇతర కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలుచేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ మరియా మార్క్స్ ఆరిలోవ మేనేజింగ్‌డైరెక్టర్ సిస్టర్ ఏంజెల్ మేరీ , మార్క్స్ సభ్యులు, మహాత్మా గాంధీ కేన్సర్‌హాస్పటల్స్ మేనేజర్ దినేష్, గైనకాలజిస్ట్ డా॥ సుభద్ర, డా॥ బాంటీన,సేవా స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చందనోత్సవం టికెట్ల విక్రయం



సింహాచలం, ప్రభాతవార్త

శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి వారి 23వ తేదీన జరిగే నిజరూప దర్శనంకు దేవస్థానం నేటి నుండి 18 ఏప్రిల్ 300 రూపాయల టికెట్లు, 1000 రూపాయల టికెట్లు సింహాచలం స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ నందు మరియు యూనియన్ బ్యాంక్ సింహాచలం బ్రాంచ్ నందు విక్రయించడం జరుగుతుంది అని, ఆన్లైన్లో 300 రూపాయల టికెట్లు 1000 రూ॥ విక్రయించడం జరుగుతున్నది కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా దేవస్థానం అధికారులు తెలిపారు.

# అనకాపల్లి జనసేనపార్టీ ఎంపీ టికెట్ బరిలో గెడ్డం బుజ్జి?

పాయకరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



నటుడు పవన్‌కళ్యాణ్ అన్న చిరంజీవి ఆశీస్సులతో జనసేన అనకాపల్లి పార్లమెంట్ రీజనల్ కోఆర్డినేటర్ గెడ్డంబుజ్జికి అనకాపల్లి పార్లమెంట్ టికెట్ దక్కేందుకు అవకాశాలు ఉన్నట్లు విస్తృతస్థాయిలో పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రచారం జరుగుతోంది. దాదాపు గెడ్డం బుజ్జికి టికెట్ ఖాయమని పెద్దఎత్తున పార్టీలో చర్చ జరుగుతున్నట్లు తెలిసింది. గెడ్డం బుజ్జి మొదట్నుంచి జనసేన పార్టీ అధిష్టానంతో మంచి సంబంధాలుకలిగి ఉన్నట్లు తెలిసిందే. అనకాపల్లి ఎంపి టికెట్ జనసేన పార్టీకి ఇచ్చి కాపుసామాజిక వర్గానికి చెందిన బుజ్జిని అభ్యర్థిగా నిలబెడితే పాయకరావుపేట నియోజకవర్గం గుంటపల్లికి చెందిన గెడ్డం బుజ్జి విజయం సాధించడం ఖాయమని తెలుగుదేశంపార్టీ అధిష్టానానికి సూచించినట్లు పార్టీ వర్గాలద్వారా అంచనాలు చెప్పినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి సినీనటులు చిరంజీవితగెడ్డంబుజ్జికి సాన్నిహిత్యసంభందం ఉంది. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీఅభ్యరికేవలం 12వందల ఓట్లు తేడాతో స్వల్ప ఓటమి చెందారు. ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి గెలుపుకు గెడ్డంబుజ్జి ఎంతగానో కృషిచేశారు. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి చిరంజీవికి గెడ్డంబుజ్జి అంటే చాలాఇష్టం. వీరిద్దరిమద్య ఉన్న మంచిస్నేహం ఇప్పటికీ కొనసాగుతుంది. అయితే పాయకరావుపేట నియోజకవర్గంలో గెడ్డంబుజ్జి తరకంటూ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ నియోజకవర్గం ఎస్సీరిజర్వుడు కావడంతో గెడ్డంబుజ్జికి పోటీచేసే అవకాశం లేక ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన అభ్యర్థి విజయానికి వీరవిధేయుడుగా పనిచేస్తూ ఉంటారు. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచిఆయన చిరంజీవి కుటుంబీకులతోనే ఉన్నారు. మళ్ళీజనసేన పార్టీ ఆవిర్భావం తర్వాతపవన్‌కళ్యాణ్ పార్టీకి అండగా ఉంటున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో గుడి, బడిసాగునీరు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసహాయం చేయడమే కాక వాటినిర్మాణకోసం భూములను కూడా దానంచేసిన చరిత్ర గెడ్డంబుజ్జి కుటుంబీకులకు ఉంది. గెడ్డంబుజిస్వగ్రామం పాయకరావుపేట మండలం గుంటపల్లిగ్రామం. ఆయన గ్రామంతో పాటుగా నియోజకవర్గంలోని అన్నిగ్రామాలలో ప్రజలతో సత్సంభందాలు ఉన్నాయి. గుడి, బడి అనేపేరు చేపితే ఆయన ఇచ్చే ఆర్థిక సహాయానికి అడ్డూఅదుపూ ఉండదు. ఇది ఇలా ఉండగఅనకాపల్లిపార్లమెంటు నియోజకవర్గంలో అనకాపల్లి, చోడవరం, ఎలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాలు కాపుసామాజిక వర్గం చక్రం తిప్పే నియోజకవర్గాలు. ఈనియోజకవర్గాలలోకాపుసామాజికవర్గం నేతలే రాజకీయాల్లో చక్రం త్రిప్పుతుంటారు. వీరి అడుగుజాడల్లోనడవడానికి మిగిలిన బీసీ సామాజికవర్గంలో కూడా కొంతమంది ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు.గతంలో కాపుసామాజిక వర్గానికి చెందిన గంటాశ్రీనివాసరావు, అవంతిశ్రీనివాస్ తదితంకాపునాయకులు అనకాపల్లి ఎంపీలుగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం జనసేన పార్టీకిబహిర్గతంగా ఇంకా పొత్తు ఖరారుకానప్పటికీ అంతర్గతంగా ఇంచుమించు పొత్తు ఖరారైనట్లే.ఇందులో భాగంగా జనసేన పార్టీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్దుల జాబితానసిద్ధంచేస్తుంది. అనకాపల్లి సీటు ఖచ్చితంగా జనసేన పార్టీకి కేటాయించాలని గెడ్డంబుజ్జిని అనకాపల్లి ఎంపీ స్థానంనుంచి పోటీచేయించాలని జనసేన పారీఅధిష్టానం దాదాపుగా నిర్ణయించుకున్నట్లు ఆపార్టీవర్గాలద్వారా సూచనప్రాయంగా తెలిసింది. గెడ్డంబుజ్జికి ఎంపీ టికెట్ ఇవ్వాలని గంటా గట్టిగా టిడిపితో చెప్పినట్లు సమాచారం. అదేవిధంగా సినీనటుడు చిరంజీవికూడా గెడ్డంబుజ్జి పేరును తన తమ్ముడు పవన్‌కళ్యాణ్‌కు సూచించినట్లుభోగట్టా. కాగా టిడిపి జనసేన పొత్తు ఖాయం అయితే జనసేనకు అనకాపల్లి పార్లమెంటసీటు కేటాయిస్తారనే ఆశాభావంతో జనసేన పార్టీ అభిమానులు ఉన్నారు. ఇంకా ఎన్నికలుఏడాది ఉన్న నేపథ్యంలో భవిష్యత్‌లో ఏంజరుగుతుందో వేచిచూద్దాం.

# జీవీఎంసీ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.



సింహాచలం ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ కొత్తగా నియమితులు ఆయన సాయి క్రాంత్ వర్మను 98వ వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహం మర్యాద పూర్వకంగా కలిసి పూలపుష్పం ఇచ్చి అభినందనలు తెలియపరిచారు. వార్డ్‌లో పలు సమస్యలు తెలియపరిచారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారు. అని కార్పొరేటర్ తెలిపారు.

# టైర్ల కంపెనీలో ఉద్యోగాలు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ, శిక్షణ శాఖ వారి సహకారంతో యోకోహామా ఆఫ్ హైవే టైర్స్ కంపెనీలో ఉద్యోగాలు కొరకు దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఇంటర్, డిప్లొమో, ఐటిఐ, గ్రాడ్యుయేట్‌లో ఉత్తీర్ణత కలిగి ఉండాలని, 3 నెలల శిక్షణ కాలం తరువాత 15వేల వేతనం ఉంటుందని 18 నుండి 24సం. లోపు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పాలిటెక్నిక్ కాలేజీ, పాడేరులో ఇంటర్వ్యూలు ఈ నెల 27న జరుగుతాయని ఉద్యోగం అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లాలో చేయాల్సి ఉంటుందని శిక్షణ కాలంలో భోజనం, వసతి ఉచితమని ఇతర వివరాలకు 9014767230, 9398338105 సంప్రదించవచ్చని తెలిపారు.

# రీ-సర్వేపై అభ్యంతరాలను గ్రామ సభలో వినిపించండి : జిల్లా కలెక్టర్

పాడేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



రెవెన్యూ అధికారులు భూముల రీ సర్వేకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రీ సర్వే ఖరారు చేసేముందు రీసర్వేపై అభ్యంతరాలను గ్రామ సభలో చదివి వినిపించాలని, అభ్యంతరాలు ఉంటే తగు చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఖరారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ సభలు జరపకుండా, ప్రజల సంతకాలు తీసుకుని గ్రామ సభలు నిర్వహించినట్లు తన దృష్టికి వచ్చిందని, అలా చేస్తే సహిం చేది లేదని, అంతా పారదర్శకంగా జరగాలని కలక్టర్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో చేపట్టిన భూముల రీసర్వే, పివిటిజి ఓటర్ల నమోదుపై సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఐటిడిఏ పిఓలు, సబ్ కలెక్టర్లు, 22 మండలాల తహశీల్దారులు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముందుగా ఫారం.13 నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశిం చారు. ముసాయిదా భూముల రిజిష్టరు తయారీపై తహశీల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. సర్వేలో లోపాలు లేకుండా తగిన నాణ్యతలు పాటించాలని చెప్పారు. నోడల్ అధికారులు రీ సర్వేపై సమీక్షలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చైర్మన్‌గా గల కమిటీలో ఆమోదం పొందాలన్నారు. విఆర్‌ఓలు, గ్రామ సర్వేయర్లు బృందాలుగా సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. సర్వే పూర్తి చేసిన చోట సర్వే నంబర్లు, ఎల్‌పిఎం నెంబర్లు సక్రమంగా నమోదు చేయాలన్నారు. భూమిపై ఉన్న గిరిజనుల పేరుపై రిసర్వే చేయాలని, ప్రభుత్వ భూములలో గిరిజనులు ఉంటే అసైనింగ్ కమిటీ ద్వారా వారికి పట్టాలు ఇప్పించటానికి చర్యలు తీసుకోవాలన్నారు.

## పక్కాగా పివిటిజి ఓటర్ల నమోదు

పివిటిజి ఓటర్ల నమోదు ప్రక్రియ పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఇతర పనులు ఉన్నాయన్న కారణంగా ఎన్నికలకు సంబంధించిన పనులు వెనుకకు నేట్టవద్దని, ఎన్నికల కమిషన్ ఆదేశించిన పనులు ముఖ్యమని కలక్టర్ స్పష్టం చేశారు. తొలగింపులపై తహశీల్దార్లు ప్రత్యేకంగా విచారణ జరిపి తగు ఆధారాలు నమోదు చేసి, సంబంధిత డాక్యుమెంట్లను సేకరించి మాత్రమే తొలగించాలన్నారు. అదే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తొలగింపుల జాబితాను అందజేయాలన్నారు. మ్యూటేషన్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. డి-ఫారం పట్టాలు పంపిణీకి సర్వం సిద్ధం చేయాలన్నారు. పౌర సేవల్లో జాప్యం చేయకూడదన్నారు. మ్యూటేషన్లకు నోటరీ అడగటం సరికాదని, కొన్ని భూములను డిస్ప్యూటేడ్‌గా నమోదు చేస్తున్నారని, అనవసరంగా డిస్ప్యూటేడ్‌గా నమోదు చేస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు. రీ సర్వే ఆలయంపై రంపచోడవరం ఉప తహశీల్దార్‌పై కలక్టర్ ఆగ్రహం వ్యక్త పరిచారు. అదే విధంగా మూడు సంవత్సరాల పైబడి ఒకే గ్రామంలో పని చేస్తున్న వి.ఆర్.ఓ.ల జాబితా సమర్పించాలని కలక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓలు వి.అభిషేక్, సూరజ్ గనోరే సబ్ కలెక్టర్ శుభం బన్సాల్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ, డిఆర్‌ఓ పి.అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, 22 మండలాల తహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులలో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు

## పాఠశాలల సెలవుల్లో పనులు పూర్తి చేయండి - నాణ్యత పాటించండి : జిల్లా కలెక్టర్



పాడేరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త

మన బడి నాడు- నేడు రెండవ విడత పనులలో అక్రమాలు జరిగినా, ప్రధానోపాధ్యాయులు సహకరించకపోయినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. సోమవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో విద్యా శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన నాడు-నేడు సమీక్షలో కలక్టర్ మాట్లాడుతూ గత నాడు-నేడు పనులలో అనేక ఫిర్యాదులు అందాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని ఈ సారి పనులపై గట్టి నిఘా ఏర్పాటు చేసామని కలక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పనులు చేపట్టడానికి కొంతమంది ప్రధానోపాధ్యాయులు సహకరించటం లేదని, డబ్బులు కూడా అడుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అటువంటి వారిని గుర్తించి కూనవరం లాంటి మారుమూల ప్రాంతాలకు బదిలీ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. కొయ్యూరు, చింతపల్లి మండలాలలో నాలుగు పాఠశాలల ప్రదానోపాధ్యాయులు సహకారం అందించటం లేదని ఫిర్యాదులు న్నందున వారికీ జూన్ 12వ తేదీ పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పనులు పూర్తీ చేయించక పోతే బదిలీ చేస్తూ అడ్వాన్స్‌డ్ నోటీస్ జారీ చేయాలని డి.ఇ.ఓ సలీం బాషాను ఆదేశించారు. నాడు -నేడు కింద చేపట్టిన పనులు ఈ వేసవి సెలవుల్లోగా పూర్తి చేయాలని, నాణ్యతలో లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ తదితరులు అందిస్తున్న సహకారం, సమస్యలపై కలక్టర్ ఆరా తీశారు. తదుపరి సమావేశంకు ఎ.టి.డబ్ల్యు.ఓలు, ఎం.ఇ.ఓలు హాజరవుతారని, వారితో సమస్యలుంటే అక్కడే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. దుంబ్రిగుడ మండలంలో నది నుండి అప్రోచ్ రోడ్డు లేనందున మండలంలో కొన్ని పనులకు ఆటంకం కలుగుతుందని కలక్టర్ దృష్టికి తీసుకు రాగా కలక్టర్ స్పందిస్తూ రూ.1.50లక్షలు మంజూరు చేస్తామని వెంటనే అప్రోచ్ రోడ్డు పూర్తి చేసి నాడు -నాడు పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి మండలానికి 25 సిమెంట్ బస్తాలు పంపించాలని, వాటితో మైనర్ రిపేర్లు, చిన్న చిన్న పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సిమెంట్ సరఫరా దారులతో మాట్లాడి సిమెంట్ పంపేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిని ఆదేశించారు. నాడు-నేడు కింద చేపట్టిన పనులలో పది కాంపొనెంట్లలో అదనపు తరగతి గదుల నిర్మాణం తీసివేసినందున దాని పునరుద్ధరణకు, అదేవిధంగా రివాల్వింగ్ ఫండ్ మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిఇఓను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం భాషా, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ అధికారి పాత్రుడు, పాడేరు డివిజన్‌లోని 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

18-04Pg6exHMNWJQE :Layout 1 4/18/23 12:54 AM Page 1



# జన హితం కోరే ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి

## - సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన
## - రావిగుంటపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుర్రా మధుసూదన్‌యాదవ్

**పామూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** రాష్ట్రాన్ని పరిపాలించిన అనేక మంది ముఖ్యమంత్రులు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పాలన, ఆయన ఆశయ సాధన కోసం జనహితమే అభిమతంగా పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కనిగిరి ఎమ్మెల్యే, టీడీపీ పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని రావిగుంటపల్లి పరిధిలోని కొత్తపల్లి, ఎస్టీకాలనీల్లో సోమవారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సచివాలయాలు, గృహసారధుల మండల కన్వీనర్‌షేక్ ఖాదర్‌భాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ పైడాల వెంకటరెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, యువనేత చప్పిడి అజయ్, తదితరులు ఆధ్వర్యంలో ప్రజల అపూర్వ స్వాగతం నడుమ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అవి ఏ విధంగా లబ్ధి దారులకు అందుతున్న విషయాలను గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించారు. మహిళా సాధికారిత, ప్రతి పేద వారి వ్యక్తిగత అభివృద్ధి సాధించింది వైసీపీ అని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు జరుపుతున్న ఉపాధి హామీ పథకం కూలీలకు గిట్టు బాటు కూలీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. 14 సంవత్సరాలు సీనియార్టి కలిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన పబ్లిసిటి కోసం అమాయక ప్రజల ప్రాణాలను పనంగా పెట్టడం పరిపాటిగా జరుగుతుందన్నారు. డ్రోన్ కెమెరాల్లో విశేష జనవాహిని హాజరైనట్లు చిత్రీకరించేందుకు అనుమతులు లేని ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజల ప్రాణాలను నిలువునా బలి తీసుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రజా రంజక పాలన వైసీపీకే సాధ్యమన్నారు. పేదలు ఆర్థిక పరిస్థితుల కారణంగా విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో అనేక పథకాలను రూపొందించి నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.
చేసిన మేలును, అందిన సహాయాన్ని రాష్ట్ర ప్రజలు మరువరని, వాటి గురించి తెలలియజేసేందుకే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజల స్వాగత సత్కారాల నడుమ జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఏ ముఖం పెట్టుకుని టీడీపీ నాయకులు ప్రజల వద్దకు వెళ్ళగలరో తేల్చి చెప్పాలని అన్నారు. ఎస్సీలను, బీసీలను, అట్టడుగు వర్గాలను వారిని అణచివేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు.
రాష్ట్రంలోని వివిధ కులాలు, వర్గాల వారికి వివిధకార్పొరేషన్లు ఏర్పాటు చేసి తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తుందన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడం జగన్‌మోహాన్‌రెడ్డి లక్ష్యమన్నారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం బీజేపీ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందాయని గుర్తు చేశారు.



## దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి కారుబోల్తా
## ఒకరు మృతి

**బుక్కరాయసముద్రం ఎప్రిల్ 17 ప్రభాతవార్త** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సోమవారం దేవరకొండ పై వెలసిన శ్రీ కొండమీదరాయుడుస్వామి దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదశాత్తువగా కారు అదుపు తప్పి బోల్తా పడడంతో కారులో ఉన్న ఉమాపతి(56) అక్కడికి అక్కడే మృతిచెందారు. పోలీసులు లకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు వారు అందించిన విరాలు ఇలా ఉన్నాయి. మృతుడు అనంతపురం నగరంలోని లక్ష్మన్న కుమారుడు ఉమాపతి వేణు గోపాల్‌నగర్‌లోని శ్రీ విద్యానికేతన్ సూల్క్ కరస్పాండెంట్ గా గుర్తించారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్డర్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి గల కారణాలు ఆత్మహత్య లేక ప్రమాదశాత్తువగా జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేయుచున్నారు.



ఏఎన్‌యు పీజీ కోర్సుల బ్రోచర్‌ను వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

## ఏఎన్‌యు పిజి కోర్సుల ప్రవేశాలపై ప్రత్యేక సమావేశాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్17, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో పీజీ కోర్సులలో ప్రవేశాలకు సంబందించి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత తెలిపారు. ఇందులోభాగంగా సోమవారం పీజీ కోర్సులతో ముద్రించిన ప్రత్యేక పోస్టర్, గోడపత్రికలను వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ ఏడాది పీజీ అడ్మిషన్లకు సంబందించిన నోటిఫికేషన్‌ను ఉన్నతవిద్యామండలి విడుదల చేసిందన్నారు. ఇందులో ఏఎన్‌యుకు సంబందించిన కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని సూచించారు. వర్సిటీలో 45కోర్సులను అందిస్తుందని ఈ ఏడాది నూతనంగా ఎంబిఏ మీడియా మేనేజ్‌మెంట్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఎంఎస్సీ ఫారెస్ట్రీ, ఎంఎస్సీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎంఏ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎంఏ డాన్స్, ఎంఏ మ్యూజిక్, లింగ్విస్టిక్స్, ఎంటెక్ ఇరిగేషన్ టెక్నాలజీ, బి.డిజైన్, బి.ప్లాన్ వంటి కోర్సులు వస్తున్నాయన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను మే నెల11వ తేదీలోగా ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాల్లో ఆచార్య త్రిమూర్తిరావు, డా॥బ్రహ్మాజీరావు, డా॥అనిత, డా॥పూర్ణచంద్రరరావులు పాల్గొన్న విద్యార్థుల సందేహాలను నివృత్తిచేశారు.

## విజయవాడలో పిచ్వాయి. తంజోర్, గోండు చిత్రలేఖనంపై శిక్షణా తరగతులు ప్రారంభం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాచీన చిత్రలేఖనం,రంగుల రద్దకం పనులపై విజయవాడ నగరంలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి,ఈ నెల23వ తేది వరకు ఈప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయి. మా లక్ష్మి గ్రూపు సీఈవో సందీప్ మండవ ఈ శిక్షణా కార్యక్రమాన్ని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ,అమరావతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రజలు కళలకు ఎప్పుడు ప్రోత్సహంగా ఉంటారన్నారు. కళల పట్ల ఆసక్తి వున్న యువతకు క్రియేటివ్ సోల్ వ్యవస్థాపకులు సుమన్‌మీనా, నేహాజైన్ సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారన్నారు. యువతులు,ఇతర ఆసక్తి కలిగిన వారిలో ప్రాచీన చిత్రకళల్లో మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణాలయంలో ఇప్పటికి ఆసక్తి వున్నవారు చేరవచ్చునన్నారు. తాము ముందుగా ప్రకటించినట్లు విజయవాడ రాజధాని ప్రాంతంలోని వారికి ఈ శిక్షణ ఏర్పాటు చేసామన్నారు. అయితే ఆసక్తి వున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారైతే తమ వ్యక్తిగత శ్రద్ధను బట్టి శిక్షణ తీసుకొవచ్చని తెలిపారు. విజయవాడ మెగల్‌రాజ్‌పురంలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి ప్రాంగణంలో ఈ మడే రకాల పెయింటింగ్‌లపై వేర్వేరు సమయాల్లో కార్యశాల నిర్వహిస్తామని తెలిపారు. గోండు చిత్రలేఖనంపై ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు, తంజోర్‌పై మధ్యాహ్నం మూడు నుండి ఐదు గంటల వరకు, పిచ్వాయి చిత్రలేఖనంపై సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు అభ్యాసం ఉంటుందన్నారు. శిక్షణకు అవసరం అయిన పూర్తి సామాగ్రిని క్రియేటివ్ సోల్ సమకూర్చుతుందని తెలిపారు.

## అనంతపురం రైల్వే స్టేషన్‌ని సందర్శించిన ఎంపి రంగయ్య

### - సమస్యలపై అధికారులతో చర్చలు
### - బోగీలు ఎక్కడ ఆగుతున్నది డిస్ప్లే బోర్డు పెట్టండి
### - మూడు వారాల్లో పరిష్కరిస్తామని అధికారులు హామీ



**అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారిరంగయ్య సోమవారం సందర్శించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరాతీశారు. రైల్వే స్టేషన్ పరిసరాలు తిరిగి సమస్యలు పరిష్కరించాలని అధికారులని ఆదేశించారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అధికారులతో ప్రత్యేక సమావేశం అనంతపురం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తలారి రంగయ్య నిర్వహించి చర్చించారు. రైలు బోగీ ఎక్కడ ఆగుతుంది అనే సమాచారం ప్రయాణికులకు తెలిపే విధంగా డిస్ప్లే స్క్రీన్ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులని ఆదేశించారు. అలాగే వయో వృద్దులు, వికలాంగులకు వేరే ప్లాట్ ఫారంకి వెళ్లడానికి వీలుగా లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత సెక్షన్ అధికారులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపి చెప్పిన సమసమస్యలని మూడు వారాల్లో పరిష్కరిస్తామని అధికారులు ఎంపి తలారి రంగయ్యకి విచారణ ఇచ్చారు. ఎంపి రంగయ్యతోపాటు రిటైర్డ్ రైల్వే స్టేషన్ మాస్టర్ అశ్వర్థనాయక్, మొదటి రోడ్ శివాలయం దేవాలయం, మాజీ చైర్మన్ జయ చంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలే కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయి

### - పల్నాడు జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు

**నరసరావుపేట టౌన్ (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మస్తాన్‌వలి, అలెగ్జాండర్ సుధాకర్, రాధ, యల్లమందారెడ్డి, రామచంద్రారెడ్డి, చుక్కా చంద్రపాల్, నాగేశ్వరరావు, భాష, కృష్ణ పాల్గొని మాట్లాడారు. దేశానికి, ప్రజలకు మంచి జరగాలంటే తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కొరకు క్షేత్రస్థాయి నుండి కృషి జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేస్తోందన్నారు. రాహుల్‌గాంధీపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. ఖచ్చితంగా ప్రజలు రాబోయే ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బిసిలపై కపట ప్రేమ - లోకేష్‌పై ఎమ్మెల్సీ కుడుపూడి ఫైర్

**అమలాపురం, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త):** ఎసీ్స, ఎస్టీట అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తా_మని తెలుగుదేశం పార్టీట ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించడం బీసీలను మభ్య పెట్ట_డమేనని వైసిపి నేత, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు తీవ్రంగా ఖండించారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసినప్పుడు చేయని చట్టాలు ఈ రోజు గుర్తుకొస్తు_న్నాయని బీసీలపై ఇది కపట ప్రేమగా ఎలక్షన్ స్టంట్గా ఆయన అభివర్ణించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సూర్యనారాయణ రావు మాటా_డుతూ ఎస్సి, ఎస్టీట అట్రాసిటీ వలే బీసీలకూ చట్టం తెస్తామనడం కేవలం మోసగించడమేనని ఇది సత్య దూరమని ఆరోపించారు. రాజ్యాంగంలో ఇదెక్కడా పొందుపర్చలేదని, నీతండ్రి కనీసం ముఖ్యమంత్రి అవ్వడం కూడా జరిగే పనికాదని, నీ పార్టీ ఎంపి లెందరో కూడా మర్చిపోయి మాట్లాడుతున్నారంటూ నారా లోకేష్‌పై ఎమ్మెల్సీ కుడిపూడి తీవ్రంగా దుమ్మెత్తి పోశారు. బీసీలను మోసం చేయాలని చూస్తే బీసీ శక్తి అమలాపురం నుంచి కౌంటర్ ఎటాక్ చేస్తా_మని హెచ్చరించారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మంత్రి మండలిలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయం ఈ సందర్భంగా వివరించారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 11 మంది బీసీలను, ఎప్పుడు రాజ్యసభకి వెళ్ళని బీసీ కులస్తులతో నలుగురిని రాజ్యసభకు పంపిన ఘనత జగనకే దక్కుతుందన్నారు.

# వైఎస్సార్సీ మార్ఫింగ్ కంపెనీలా తయారైంది

## అంబాజీపేటలో టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశంలో నాయకులు



టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న హరీష్ మాధూర్

**అంబాజీపేట,ఏప్రిల్ 17, ప్రభాతవార్త..** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మార్ఫింగ్ కంపెనీలా తయారయ్యిందని,టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మాటలను వక్రీకరించి పేటీఎం బ్యాచ్‌తో సత్యాలను అసత్యాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదారి పటింటస్తుందని అంబేడ్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి,పిగన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్‌మాధూర్,రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్‌లు ఆరోపించారు. అంబాజీపేటలో వెంకట్రాజు ఫ్లోర్ అండ్ ఆయిల్‌మిల్ ఆవరణలో పి.గన్నవరం నియోజకవర్గ కో-కన్వీనర్ నామన రాంబాబు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్బంగా వీరు మాట్లాడుతూ టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన రావడంతో ఉలిక్కిపడుతున్న వైసీపీ తన సోషల్ మీడియా పేటీఎం బ్యాచ్‌తో లోకేష్ మాటలను మార్ఫింగ్ చేయించి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఆరోపించారు. నాలుగేళ్ళ వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని,పోలవరం ప్రాజెక్ట నిర్మాణాన్ని గాలికొదిలేసారని,ఏపీ రాజధాని అమరావతిని అభివృద్ధి చేయలేక మూడు రాజధానుల డ్రామాకు తెరలేపిందన్నారు. అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పేరొస్తుందని, ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపించినా నిజనిర్థారణ చేయలేకపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్ధేశించిన ఇదేంఖర్మ,హౌస్ మ్యాపింగ్, బాదుడే-బాదుడు,ఓటర్ వెరిఫికేషన్, పార్టీసభ్యత్వ నమోదు వంటి కార్యక్రమాలను త్వరతిగతిన పూర్తి చేయాలన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో 12 క్లస్టర్‌ల ద్వారా క్లస్టర్ ఇన్‌చార్జిలు,బూత్‌ల కన్వీనర్‌లు బాధ్యతతో పార్టీ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఈనెల 25,26,27 తేదీలలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నరసాపురం, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలలో జరిగే ఇదేంఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని వారు తెలిపారు. పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్‌గా గంటి హరీష్‌మాధూర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం కావడంతో సమావేశం హర్షం వ్యక్తం చేసింది. నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు,కార్యకర్తలుకు నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డీ సభ్యులు నేదునూరి వీర్రాజు,క్లస్టర్ ఇన్‌చార్జి సుదా బాబ్జి, టీడీపీ మండలశాఖల అధ్యక్షులు దంతులూరి శ్రీనురాజు,మొల్లేటి శ్రీనివాస్,తోలేటి సత్తిబాబు, చిట్టూరి శ్రీనివాస్,పి.గన్నవరం ఎంపీపీ అంబటి భూలక్ష్మి,నాయకులు ఉంద్రు శేషారత్నం,గణపతి వీరరాఘవులు బొంతు పెదబాబు, డి.వి.వి.సత్య నారాయణ,అరిగెల బలరామమూర్తి, చిన్నం బాల విజయారావు,వ ందపాటి కిరణ్‌కుమార్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,రవణం రాము తదితరులు పాల్గొన్నారు.




సిఐడి పోలీసుల తీరుపై సోమవారం నిరసన వ్యక్త చేస్తున్న గుంటూరు న్యాయవాదులు

## సిఐడి పోలీసుల తీరుపై గుంటూరులో న్యాయవాదుల నిరసన

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** బెజవాడ బార్ అసోసియేషన్‌కు చెందిన పలువురు న్యాయవాదులకు విజయవాడ సిఐడి పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ గుంటూరు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. సోమవారం మధ్యాహ్నం జిల్లా కోర్టు ప్రధానద్వారం ఎదుట న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించిన న్యాయవాదులు సిఐడి తీరు పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయవ్యవస్థను కాపాడాలనుకునే న్యాయవాదుల ప్రాధమిక హాక్కులు ప్రమాదంలో పడతాయని గుంటూరు బార్ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్ ఆందోళన వ్యక్తంచేశారు. బార్ ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, షేక్ నైనా,జి, విజయ రాజకుమార్, పర్చూరి నంద, జి. శ్రీలక్ష్మి, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రమేష్, న్యాయవాదులు కట్టా కాళీదాసు, షేక్ సుభాని, అశ్విన్, గురజాల అనురాధ,పి.రాజేష్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమమే వైఎస్సార్సీ ప్రభుత్వ ధ్యేయం

**.పీలేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పీలేరు పట్టణంలో సోమవారం ఎంపీ, ఎమ్మెల్యేలు పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం వైకాపాతోనే సాధ్యమని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి , ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ముస్లీం మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌లు అన్నారు. సోమవారం పీలేరు పట్టణంలోని నూతన షాదీమహల్‌ను ఎంపీ, ఎమ్మెల్యే,మైనారిటీ కమిషన్‌ఛైర్మన్‌తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం మైనారిటీల సంక్షేమం అభివద్ది వైకాపా అధికారం చేపట్టినప్పటి నుంచి శరవేగంగా జరుగుతుందన్నారు. దీనికి ఉదాహరణగా రాజంపేట పార్లమెంటు నియోకవర్గంలోని రాజంపేట, కలికిరి , ఎపుంగనూరు, పీలేరు తదితర ప్రాంతాలలో మసీదుల పున:నిర్మాణం, షాదీమహల్ ఏర్పాటు అన్నారు. సీఎం జగన్‌మోహాన్‌రెడ్డి నవరత్నాలతో పాటు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. 2024లో మళ్లీ సీఎం జగన్‌మోహాన్‌రెడ్డి కొనసాగాలని రంజాన్ మాసం ముస్లీంమతపెద్దలు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. స్థానిక ముతవల్లీల ఆధ్వర్యంలో వైకాపా అధికారంలోకి రావాలని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తదితరులు క్షేమంగా ఉండాలని కోరారు. పీలేరు పట్టణంలో సోమవారం రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి షాదీమహల్ శంఖుస్థాపన, తిరుపతి మార్గంలోని ఆర్‌ఓ ప్లాంటు , ఒంటిల్లు ఆర్‌ఓ ప్లాంటు, ముదుపులవేముల వాటర్‌ప్లాంటు , మేళ్లచెరువు ఆర్ ఓ ప్లాంట్లును గూడరేవుపల్లె ఆర్‌ఓ ప్లాంటులను ప్రారంభించారు. ప్రజలు ఆర్‌ఓ ప్లాంటులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా ప్రజలందరికి మినరల్ వాటర్ అందించాలన్న ఉద్దేశ్యంతో వాటర్‌ప్లాంటులనుప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం గూడరేవుపల్లెలోని సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు, ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి , ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ భాస్కర్‌నాయుడు, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి , సర్పంచి హబీబ్‌బాషా,జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పోరేషన్‌ల ఛైర్మన్లు, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పల్గొన్నారు.

## కరోనా వారియర్స్‌కి పౌర సన్మానం



**అయినవిల్లి, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త) :** ప్రజా సేవకు పదవితో పనిలేదని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల మాజీ జడ్పిటిసి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. సామాజిక సేవకురాలు మాజీ జడ్పిటీసీ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతుల పుట్టి_నరోజు వేడుకలు సోమవారం కె.జగన్నాధపురం గ్రామంలో కోఆప్షన్ సభ్యులు షేక్ వల్లీ అధ్యక్షతన జరగగా జిఎంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ మండల కనీ_్వనర్ అక్కిశెట్టి దుర్గారావు బర్త్_డే కేక్ కట్ చేసి గజమాలతో గంగుమళ్ళ దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. నేటి యువతరం గంగుమళ్ళ దంపతులను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కరోనా ఉధృతంగా తాండవిస్తున్న సమయంలో పీడితులకు తమ ఇంటినే క్వారంటైన్‌గా తీర్చిదిద్ది తమ నాయకతా_్వన్ని నిరూపించుకున్నారని, కరోనా మృత కళేబరాలకు వారి కులమతాల సాంప్రదాయలాను పాటిస్తూ అంతిమ సంస్కారాలు నిర్వహించి ఆయా కుటుంబాలకు అండగా నిలవడం గొప్ప సాహసమే చేశారని కొనియాడారు. పరోక్షంగా ప్రభుత్వానికి సహకరించారని తెలిపారు. కోనసీమ ప్రాంతంలో ఆపద వచ్చిందంటే గంగుమళ్ళ దంపతులు గుర్తొ_స్తున్నారంటే అతిశయోక్తి కాదన్నారు. ఈ నేపథ్యంలో అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆపద సమయంలో ఒకరికొకరు సహాయ పడేలా ఉండాలని సూచించారు. ఇలాంటి సంక్షోభాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలపై పూర్తిగా ఆధారపడకుండా సాటి వారికి సహాయపడే గుణం కలిగేలా ప్రతీ ఒక్కరూ ఉండాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తా_మన్నారు. ఎన్ని ఉన్నత పదవులు చేసినా సామాజిక సేవలే సంతృప్తిని ఇస్తాయని, ఆపద సమయంలో ఉన్న వారికి సమాజంలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అత్యవసరమన్నారు. ఈ పౌర సన్మాన సత్కారాలు కరోనాలో ప్రభుత్వ విభాగాలు వైద్యాధికారులు, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశావర్కర్లు, మరీ ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు చెందాలని ఈ పురస్కారం వారికే అంకితమన్నారు.

## హీరో కృష్ణ ఆత్మీయ-రంగస్థల పురస్కారాల ప్రదానం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** స్థానిక ఎల్‌విఆర్ అండ్ సన్స్‌క్లబ్,రీడింగ్‌రూమ్ కళావేదికగా కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్,కళావిపంచి,అధ్యక్ష,గౌరవాధ్యక్షుడు బొప్పన నరసింహారావు,రామరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి చతుర్థ సంబరాల్లో భాగంగా సోమవారం హీరో కృష్ణ స్మారక సాంస్కృతిక కార్యక్రమంలో హీరో కృష్ణ ఆత్మీయ, రంగస్థల పురస్కారాలను ఘనంగా అందజేశారు. కార్యక్రమంలో ఇంద్రధనుస్సు సినిమా నిర్మాత నన్నపనేని సుధాకర్‌రావు,ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్ అండ్ రీడింగ్‌రూమ్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్,తారకరామా ఫిలిమ్స్ అనుమోలు జగన్మోహనరావు,లక్ష్మీఫిలిమ్స్ విఎస్‌వి బోస్,సినీ నిర్మాత వడ్లమూడి శివసుబ్బారావు లు పాల్గొని హీరో కృష్ణ ఆత్మీయ,రంగస్థల పురస్కారాలను రూపశిల్పి సి.మాధవరావు,హైదరాబాద్ రంగస్థల నటులు,దర్శకులు మరియు నంది అవార్డు గ్రహీత మొహమ్మద్ ఖాజావలీ లకు అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో అతిథులు పలువురు సినీ నిర్మాతలు,దర్శకులు,డిస్ట్రిబ్యూటర్స్ ఎన్టీఆర్ కళాపరిషత్ చేస్తున్న సేవలను,ప్రత్యేకంగా కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్ కృషిని అభినందించారు. సభానంతరం ఆర్.ఎస్.ఈవెంట్స్ మునిపల్లె రమణి నిర్వహణలో హీరో కృష్ణ ' వస్తాడు నా రాజు ఈరోజు' మ్యూజికల్ నైట్ ప్రేక్షకులను అలరించింది. జి.మల్లికార్జునరావు,డి.తిరుమలేశ్వరరావు,జివిజి శంకర్‌ల నిర్వహణలో అతిథులను,కళాకారులను ఘనంగా సత్కరించారు.



పురస్కారాలను అందజేస్తున్న అతిథులు రాయపాటి శ్రీనివాస్, నన్నపనేని సుధాకర్, సినీప్రముఖులు తుమ్మలపల్లి ప్రసన్నకుమార్ తదితరులు

## మహిళా వివక్ష గ్లోబల్ సమస్య

### -కేంద్ర విశ్వ విద్యాలయ విద్యార్థి నాగిళ్ల పరమేష్



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మహిళల పట్ల వివక్ష అనేది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది మహిళలను ప్రభా వితం చేసే ప్రపంచ సమస్య. అనేక రంగాలలో పురోగతి ఉన్నప్పటికీ, విద్య, ఉపాధి, రాజకీయాలు సామాజిక సాంస్కృతిక రంగాలతో సహా వారి జీవితం లోని అనేక అంశాలలో సమానమైన అవకాశాల కోసం మహిళలు ఇప్పటికీ అనేక అంకులు, అడ్డం కులను ఎదుర్కొంటున్నారని కేంద్ర విశ్వ విద్యాలయ విద్యార్థి నాగిళ్ల పరమేష్ అన్నారు. మరికొన్ని దేశాల్లో, మహిళలు తమ హక్కులు, స్వేచ్ఛ కు చట్టపరమైన అడ్డంకులను ఎదుర్కొంటున్నారని అన్నిని కలిగి ఉండటం, ప్రయాణించడం లేదా వారి స్వంత జీవితాల గురించి నిర్ణయాలు తీసుకోవడం వంటి వాటిపై వాళ్ళ ఇష్ట పూర్వకంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని మహిళలు కూడా తరచుగా హింస, వేధింపులు ఇతర రకాల అవమానాలకు గురవుతున్నారని ఇది తీవ్రమైన శారీరక, భావోద్వేగ మానసిక పరిణామాలకు దారితీస్తుందని సంఘటిత, అసంఘటిత రంగాలలో పురుషుల కంటే మహిళలకు తక్కువ వేతనం లభిస్తుందని నాయకత్వ స్థానాలకు పదోన్నతి పొందే అవకాశం తక్కువగా వుంటుందని తక్కువ జీతం, అభద్రత మధ్య కొట్టుమిట్టాడుతున్నారని, మహిళలపై వివక్షను పరిష్కరించే ప్రయత్నాలు అనేక రంగాల్లో పురోగతి కనబడుతోందని అయితే ఇంకా చాలా పని చేయాల్సి ఉందన్నారు. ప్రభు త్వాలు, పౌర సమాజ సంస్థలు, వ్యక్తులు అందరూ లింగ సమానత్వాన్ని ప్రోత్సహించ డంలో మహిళలపై వివక్షను పరిష్కరించడంలో పాత్ర పోషించాలని మహిళలపై వివక్ష అనేది ప్రపంచ సమస్యగా మారిం దని ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో స్త్రీల వివక్షకు కొన్ని ఉదాహరణలున్నాయని కార్యాలయ వివక్ష, తక్కువ వేతనం, ప్రమోషన్ కోసం తక్కువ అవకాశాలు అలాగే కొన్ని ఉద్యోగాలు లేదా పరి శ్రమ లకు ప్రాప్యత లేకపోవడంతో సహా కార్యాలయంలో మహిళలు తరచుగా వివక్షను ఎదుర్కొంటున్నారన్నారు. మహిళలపై హింస అనేది ప్రపంచ సమస్య, ప్రతి సంవత్సరం లక్షలాది మంది మహిళలు శారీ రక, లైంగిక లేదా మానసిక వేధింపులను ఎదుర్కొంటున్నారని ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో, బాలికలు త్వరగా వివాహం చేసుకోవాలని భావిస్తున్నందున లేదా వారి కుటుంబా లు బాలికలకు విద్యను అందించ డంలో విలువను చూడనందున విద్యకు ప్రాప్యతను నిరాకరించబడిందని, ఎన్నుకోబడిన స్థానాల్లో సివిల్ సర్వీస్‌లో రాజకీయాలు నిర్ణయం తీసుకునే పాత్రలలో మహిళలు తరచుగా తక్కువగా ప్రాతినిధ్యం వహిస్తారని న్యాయాన్ని పొందడం, ఆస్తిని సొంతం చేసుకోవడం లేదా మగ సంరక్షకుడు లేకుండా ఇంటిని విడిచిపెట్టడం వంటి వారి సామర్థ్యాన్ని ప్రభావితం చేసే వివక్షా పూరిత చట్టాలు విధానాలతో మహిళలు తరచుగా పట్టం ప్రకారం అసమానమైన చికిత్సను ఎదుర్కొంటా రని మహిళలు తరచుగా హానికరమైన మూస పద్ధతులు సాంస్కృతిక వైఖరులకు లోబడి తమ అవకాశా లను పరిమితం చేసి వివక్షను శాశ్వతం చేస్తాయని ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాల వివక్షలకు ఇవి కొన్ని ఉదాహరణ లు మాత్రమేనని ఈ సమస్యలను పరిష్కరించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సాహం చడానికి వ్యక్తులు, ప్రభుత్వాలు సంస్థలు కలిసి పనిచేయడం చాలా ముఖ్యమన్నారు.

## దళితులపై దాడి చేసిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



సర్వేపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా పుంగనూరులో అన్యాయంగా, అక్ర మంగా దళితులపై దాడికి పాల్పడిన ఎస్సై మోహ నుమాన్ని కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సర్వేపల్లి మండలం చెట్టు పల్లి గ్రామ సచివాలయ మహిళా పోలీసుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలాగే ఎస్సైను విధుల నుండి సస్పెండ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఎస్సైపై రౌడీషీట్ కూడా నమోదు చేయాలన్నారు. ఎందుకంటే రక్షణ కల్పించవలసిన పోలీసులే ఈ విధంగా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. దళితులపై ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు కఠిన చర్య లు చేపట్టకపోతే ఇదే విధంగా దళితులపై దాడులకు పాల్పడుతూనే ఉంటారన్నారు. కావున తక్షణమే స్పందించి ఎస్సైపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వార్డు మెంబర్ యర్రంశెట్టి పెదరాజు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న 30 కుటుంబాలు



సర్వేపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర సమక్షం లో సోమవారం సర్వేపల్లి ఎస్సీ హెబ్బి జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి తెగల హక్కుల పోరాట సమితి ఉపా ధ్యక్షులు డా.నారాయణరావు ఆధ్వర్యంలో గొలుగొండకు చెందిన రెల్లి సామాజికవర్గానికి చెందిన 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సూర్య చంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరార న్నారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు ప్రజాసమస్యలపై నిత్యం పోరాటాలు చేయాలన్నారు. ప్రజల్లో జనసేనకు మంచి ఆదరణ ఉందని, ఓటు బ్యాంక్ గణనీ యంగా పెరిగిందన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ అనేది కులానికో మతానికో కాదని ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించారన్నారు. ఆయన ఆదుగుజాడల్లోనే మరింత కష్టపడి పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి తెగల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు డా.నారా యణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలోని రెల్లి ప్రజానీకాన్ని మోసం చేశారన్నారు. ఎస్సీ నిధు లన్ని దళితుల సముగ్రాభివృద్ధికి కేటాయించాలని, ఆ విధంగా కేటాయించలేదన్నారు. గొలుగొండలో 1986 ఏర్పాటు చేసిన రెల్లి కాలనీలో సిసి రోడ్డు లేని పరిస్థితి ఉందన్నారు. జనసేన సిద్ధాంతాలను రెల్లి కులస్తులందరికి వివరించి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు శాయ శక్తులా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబిల్లి శివ, నాయకులు వీసం వెంకటేష్, గొలుగొండ ఎంపిటిసి బోయిన బాలకుమారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, చిరంజీవి శ్రీను, రమణరాజు, ఉప సర్పంచ్ లక్ష సత్యనారాయణ, లంక పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్‌లో ప్రవేశపరీక్ష



పీఎం పాలెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2013-24 విద్యా సంవత్సరానికి విశాఖపట్నం జిల్లా పరిధిలో గల 3 గురుకులాల్లో, అనకాపల్లి జిల్లా పరిధిలో గల 8 గురుకులాల్లో 5వ తరగతిలో, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈ నెల 23న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఈ రెం డు జిల్లాల గురుకులాల సమన్వయకర్త ఎస్.రూపవతి తెలిపారు. ఈ రెండు జిల్లాల్లో 5వ తరగతికి 880 సీట్ల కొరకు 3496 విద్యార్థులు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 880 సీట్ల కొరకు 1969 విద్యార్థులు దరఖాస్తు చేసుకు న్నారు. ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం ఈ నెల 23న ఆయా ప్రాంతాలలో 5వ తరగతికి, ఇంట ర్మీడియట్ ప్రథమ సంవత్సరంకు ఒకేరోజు పరీక్ష నిర్వహిస్తారని ఐదో తరగతిలో ప్రవేశం కోసం ఉద యం 10గం.ల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం మధ్యాహ్నం 2గం.ల నుంచి సాయంత్రం 4.30గం.ల వరకు పరీక్ష జరుగుతుందని ప్రశ్నాపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఐదో తరగతిలో చేరాలనుకొనే వారికి 50 మార్కులకుగాను నాలుగో తరగతి సిలబస్ నుంచి తెలుగు, ఆంగ్లం, గణితం, ఈవీఎస్ నుంచి ప్రశ్నలిస్తారన్నారు. ఇంటర్మీడియట్ లో చేరాలనుకొనే వారికి 10వ తరగతి స్థాయిలో గణితం, ఫిజికల్ సైన్సు, బయాలజీ, సామాజిక అధ్యయనాలు, ఆంగ్లం, లాజికల్ రీజనింగ్ నుంచి 100 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుందని శాఖ వర్గాలు తెలిపారు. ఈ పరీక్ష ఓ.ఎం.ఆర్ షీట్ విధానంలో తెలుగు ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని 5వ తరగతి విద్యార్థులు హెచ్‌టిటిపి://ఏపిబిఏసెట్.ఏపిసిఎఫ్‌ఎస్‌ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా, ఇంటర్ విద్యా ర్థులు హెచ్‌టిటిపి://ఏపిఆర్‌జెసెట్.ఏపిసిఎఫ్‌ఎస్‌ఎస్.ఇన్/ఇంటర్ వెబ్ సైట్ ద్వారా ఈనెల 17 నుండి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని వారికి కేటాయించిన పరీక్షా కేంద్రానికి మాత్రమే హాజరు కావాలని సూచించారు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేయడంలో ఇబ్బందులు ఎదురైన విద్యార్థులు వారు ఆన్‌లైన్ అప్లికేషన్‌లో పొందుపరచిన పరీక్షా కేంద్రానికి ముందుగా వెళ్లి నామినల్ రోల్స్‌లో వారి, పేర్లను సరి చూసుకొని పరీక్షకు సకాలంలో హాజరుకావలెనని ఈ రెండు జిల్లాల కలెక్టర్ వారి సహకారం తో పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, పోలీస్ భద్రతా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యా ర్థులు హాల్‌టికెట్‌తో పాటు ఆధార్ కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 0891-2799641, 7207000723 మొబైల్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల గ్రామాల్లో సుజనకోట సచి వాలయం పరిధిలో సుజనకోట, కర్రిముక్కిపుట్టు సచి వాలయం పరిధిలో మెరక చింత జర్రిపడ కర్రి ముక్కి పుట్టు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర మం వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మల్లికార్జున, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, నూతనంగా నియమితులైన వైసీపీ గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వార్డు వాలంటీర్లు, వైసిపి నాయకులతో కలిసి పాల్గొని గడపగడప వద్దకు వెళ్లి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పనితీరుల కొరకు వారు పొందినటువంటి లబ్ధిలను వారి అభిప్రాయాలను తెలుసుకొని వారి ఆసక్తితోనే వారి గడపలకు జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను అంటించారు సరదా కుటుంబాల మొబైల్‌ఫోన్లతో వారి ద్వారా గానే 8296082960 నెంబర్‌కు మిస్ట్ కాల్ ఇప్పు వారి మద్దతులను నేటి కార్యక్రమం ద్వారా స్వీకరించారన్నారు. మండల అధ్యక్షులు మల్లికార్జున, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, సచివాలయ కన్వీనర్ ఎం.రాం ప్రసాద్, జి.రాంప్రసాద్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ పాంగి పులిరాజు గృహసారథులు, అభిమానులు, సుబ్బారావు, జగన్, వాలంటీర్స్, జయరాం పాల్గొన్నారు.

## మంచి నీరు ట్యాంక్ ప్రారంభం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి సహకారంతో 5 గ్రామాలలో నిర్మించిన మంచి నీరు ట్యాంక్‌ను లక్ష్మీపు రం పంచాయితీ సర్పంచ్ కొర్ర త్రినాధ్, ప్రాజెక్టు డైరెక్టర్ మణికంఠన్, డిజైన్ ఇంజినీరింగ్ వేణుగోపాల్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ పరిధిలో విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థులు శ్రమదానంతో జబడా, కోడపుట్, మోవులపుట్, దాబుగుడ, అత్తీకల్ 5 గ్రామాలలో మంచి నీరు ట్యాంక్, కుళాయిలు నిర్మాణం చేశారు. ఈ గ్రామాలలో మంచి నీరు సమస్య పరిష్కారం చేయాలని గత రెండు సం.గా స్పందనలో కలెక్టర్, పిఓ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పర్సన్‌లకు అనేక సార్లు వినతులు ఇచ్చిన స్పందన లేకుండా పోయిందని విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి ప్రతినిధులకు ఈ విషయంపై వ్రాత పూర్వకంగా తెలియజేసిన వెంటేనే స్పందించి కేవలం ఒక నెల రోజులలోనే 5 గ్రామాల్లో మంచి నీరు ట్యాంక్లు కుళాయిలు నిర్మించి మంచి నీరు సమస్య పరిష్కారం చేసిన సమితి ప్రతినిధులకు ప్రజలు తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇదే కాకుండా విద్య, ఆరోగ్యం మొదలైన అంశాలపై కృషి చేస్తున్నం దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో ఉప సర్పంచ్ అర్లాబు సత్యం, సీనియర్ మేనేజర్ అభిరామ్, కార్యదర్శులు సోమేష్, ప్రశాంత్, వార్డు సభ్యులు హరి, సొద, సమితి ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా.. గిరిజనులకు అండ

### కర్లపాదోర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్‌పర్సన్ పాచి పెంట శాంతకుమారి



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ కర్లపాదోర్ గ్రామంలో మండల అధ్యక్షుడు వెంగడ నీలకంఠం ఆహ్వానం మేరకు ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్‌పర్సన్, అరకు వ్యాలీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పాచి పెంట శాంతకుమారిని గ్రామస్తులు కలిసి గిరిజన సాంప్రదాయ బద్ధంగా గౌరవంగా బొట్టుపెట్టి పూలమాలతో గ్రామంలో ఘన స్వాగతం పలికారు. శాంత కుమారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి గ్రామంలో పండుగ వాతావరణం కల్పించారు. చిన్నలు, పెద్దలు అందరూ సంతోషంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణను తిలకించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా భారతదేశానికి ఒక అండ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జెండా గిరిజనులకు ఒక అండ అని ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లేకపోవడం వలన దేశ ప్రజలు అధోగతి పాలయ్యారని చిన్నభిన్నమైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్నంటాయని పెట్రోల్ డీజిల్ ధరలు భారీగా పెరిగిపోయాయని రాబోయే 2024వ సంవత్సరంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే గిరిజన హక్కులు చట్టాలు దేశ ప్రజల కష్టాలు తీరుతాయని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. పిసిసి డెలిగేట్ మెంబర్ పి.చిన్న స్వామి మండల అధ్యక్షుడు వేంగడ నీలకంఠం పెదబయలు మండల అధ్యక్షుడు కోర్ర కోమటి అరకు వేలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్‌చార్జి జంపారంగి వెంకటబాబు కోర్ర వాసు కోర్ర గణపతి వంతల బాలరాజు కొర్ర వరహాలమ్మ వంతల బలభద్రుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు

యలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

నేటి నుండి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో ధర్మవరం నుండి తిరిగి ప్రారంభమవుతున్న గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని విస్తృతంగా జరపడానికి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసేందుకు మున్సిపల్ అధికారులు, నాయకులు యలమంచిలి పట్టణంలో మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి ఎంపీపీ బోదుపు గోవిండ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, గుప్తా యలమంచిలి వైసిపి పట్టణ అధ్యక్షులు దొర, రూరల్ అధ్యక్షులు త్రినాథ్ పాల్గొన్నారు. వాలంటీర్లకు ముందస్తుగానే సమాచారం ఇవ్వాలని ఆ వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిపారు.

## రోడ్డుపైనే గృహ నిర్మాణ సామాగ్రి.. ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

యలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గృహ నిర్మాణదారులు రోడ్డుపైనే నిర్మాణ సామాగ్రి వేయడంతో రోడ్డు మీద వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే దాఖలాలు లేవని వాపోతున్నారు. యలమంచిలి పట్టణంలో చాలా ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేపడుతున్నారు. వారికి వారి నిర్మాణం చేపట్టిన కనీసం రోడ్డుపై మెటీరియల్ వెయ్యకూడదని నిబంధనలు ఉన్నాయి కానీ అవి ఎక్కడ పాటించడం లేదని ఒకపక్క మంచినీటి పైపులైన్ కోసం రోడ్డు పక్కన తవ్వుతున్నారు. మరోపక్క కొత్తగా గృహ నిర్మాణాలు చేస్తున్నవారు సామాగ్రి రోడ్డుపైన వేయడంతో చాలా వీధుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పట్టణ వాసులు కోరుతున్నారు.

## ఇంటర్నో ఫైనల్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



యలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన ఒలింపియాడ్ పరీక్షలో భాగంగా ఇంటర్నో ఫైనల్ ఫలితాలలో 294 మంది విద్యార్థులు విజయాన్ని సాధించి, తమ ప్రతిభను చాటారని పాఠశాల ప్రిన్సిపల్ రిషికేశ్ దాస్ తెలిపారు. ఈ విభాగంలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ఒకరు, తృతీయ బహుమతి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ఇద్దరు, నాలుగో బహుమతి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ఇద్దరు, ఐదవ బహుమతి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ఇద్దరు, కన్సోలేషన్ బహుమతులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ 26 మంది, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్స్ 63 మంది, గోల్డ్ మెడల్స్ 21 మంది, సర్టిఫికెట్స్ 173 మంది పొందారని తెలిపారు. విద్యార్థులు కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సంకల్పం వల్ల ఈ విజయాన్ని పొందారని తెలిపారు. కార్యక్రమానికి ఆర్ఐ రమణ, ఏసి ఓ వెంకటరమణ, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ లోవేశ్వరరావు, ఒలంపియాడ్ ఇన్‌చార్జ్ ఆనంద్, ఏవో ప్రకాష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న ప్రభుత్వాలను సాగనంపాలి

### అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు



హుకుంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న ప్రభుత్వాలను సాగనంపాలని అనంతగిరి జెడ్పిటిసి దీసర్ గంగరాజు పిలుపునిచ్చారు. హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూది పెల్లి కొండలరావు ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమం హుకుంపేట కొంతిలి ముల్యపుట్టు గూడ అడ్డుమండ జికే మండ బారమసి పంచాయితీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రజలను నాశనం చేసే విధంగా మార్చి 24న బోయవాల్మీకిలను బాగా అభివృద్ధి చెందిన వీరిని గిరిజన ఎస్టీ జాబితాలో చేర్చుతూ తీర్మానం చేయడం దురదృష్టకరమన్నారు. గిరిజనుల ఓట్లతో గెలిచిన ఏజెన్సీ గిరిజన ఏడు గురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ అందరూ కలిసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే 100% ఉద్యోగాలు జీవో నెంబర్ మూడును రద్దు చేయడం వలన ఉన్నత చదువులు చదివిన గిరిజన యువకులు ఉద్యోగాలు ఉపాధి కోల్పోయి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అదేకాక పెట్రోల్ డీజిల్ నిత్యావసరాలపై ధరలు పెంచి సామాన్య ప్రజలకు స్త్రీలు ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఏజెన్సీ గిరిజన ప్రాంతం అభివృద్ధి కుంటుపడిందని రహదారులు డ్రైనేజీలు తాగునీరు వైద్యం తదితర సమస్యలు పెచ్చు పెరిగిపోయిందని ఇటువంటి దగకూరు ప్రభుత్వాలను సాగనంపాలని ఆయన కోరారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వలసనేని లక్ష్మణ్, గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాపుల కృష్ణారావు, సిపిఎం పార్టీ మండల నాయకులు అప్పలకొండ, పడాల్ కొర్ర అప్పారావు, పాంగి బాలన్న, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

## సేతు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్



చింతపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మారుమూల గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులకు వారి సౌకర్యార్థం ఆధార్ నమోదు అప్‌డేట్స్, మొబైల్ లింక్ యాప్ల డ్రైవింగ్ లైసెన్స్ మేళ, లోన్ యాప్‌లతో రుణాలు అందించడానికి చింతపల్లి పోలీసుశాఖ సేతు అనే కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మ జాతరకు విచ్చేయుచున్న భక్త జనానికి సహకారం అందిస్తున్నామని స్థానిక సబ్ డివిజనల్ అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ సోమవారం తెలిపారు. సేతు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి పోలీసు ఆధార్ నమోదు అప్‌డేట్స్, మొబైల్ లింక్ యాప్‌లలో వ్యక్తులకు సహాయం అందించడానికి ముత్యాలమ్మ జాతరలో ఒక స్టాల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ, పిఎంఈజిపి ద్వారా రుణాలకు సంబంధించి అవసరమైన వాళ్ళు వారి పేర్లను ఈ స్టాల్ నందు నమోదు చేసుకోవచ్చునీ, ఇలా పేర్లు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్, త్వరలో ప్రకటించనున్న లోన్ మేళ జరుగు సమయంలో వారు ఎప్పుడు రావాలనేది పోలీసు వారు తెలియజేస్తారని, జాతర సందర్భంగా ఈ ఆధార్ నమోదు కార్యక్రమం ప్రారంభించబడినదని రాబోవు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతి వారపు సంతలలో, అదేవిధంగా గిరి గ్రామాలలో నివసించే గిరిజను లకు ఇటువంటి సౌకర్యాలు అందుబాటులో ఉండకపోవడంతో చింతపల్లి పోలీసు వారు ఈ కార్యక్రమం ద్వారా సహాయం అందించడానికి ముందుకు వచ్చి ఉన్నారని, ఇటువంటి కార్యక్రమాలకు వారధిగా వ్యవహరించి మారుమూల గిరిజనుల అవసరాలన్నింటికీ వన్ స్టాప్ పరిష్కారాన్ని అందించేలా ఈ కార్యక్రమం రూపొందించడం ద్వారా గతంలో కూడా ఒక మెగా సదరన్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని తద్వారా 2500 మందికి పైగా దివ్యాంగులకు సదరం ధృవీకరణ కోసం పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందించడం జరిగిందని ఇలా సహాయం పొందిన వారు ప్రస్తుతం ప్రతినెల రూ.3వేల పెన్షన్ పొందగలుగుతున్నారని ఆయన తెలిపారు.

## ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా : సర్పంచ్ పుష్పలత, జడ్పిటిసి బాలయ్య



చింతపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా ఉండేందుకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. నీటిపారుదల శాఖ ఏ ఈ గడుతూరి స్వర్ణలతతో కలిసి ట్యాంకర్ల ద్వారా ముఖ్య కూడలిలలో ప్రత్యేక త్రాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేసి నీరు నిలువ సరఫరా చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులు, అధికారులకు త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకొని ముఖ్య కూడలీలలో చలివేంద్రాలు మాదిరిగా త్రాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జాతరకు విచ్చేసే భక్తులు, ప్రజలు ఉపయోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను అధికారులు ఏర్పాటు చేసిన చెత్తబుట్టలలో వేయాలన్నారు. జాతర పరిసర ప్రాంతం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రేక్షకులు, భక్తులు, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు దురియ హేమంత్ కుమార్, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఈఓపిఆర్ డికె శ్రీనివాస్, లంబసింగి పంచాయితీ కార్యదర్శి గోవింద్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనను గడప గడపకు చేర్చిన సిఎం జగన్ మోహన్ రెడ్డి : ఎఎంసి చైర్‌పర్సన్ హలియారాణి



చింతపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రజలే ప్రభుత్వంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వాన్ని ప్రజలు గడప వద్దకు చేర్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు అపూర్వ రీతితో మద్దతు పలుకు తున్నారని చింతపల్లి మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ హలియారాణి అన్నారు. సోమవారం ఆమె అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌తో కలిసి మండలంలోని గడపరాయి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాలన ప్రజ ల గడప వద్దకు చేర్చిన సీఎం జగన్ లాంటి సాహసోపేత నిర్ణయం ఏ రాజకీయ పార్టీ తీసుకోలేదని తెలిపారు. గత ఎన్నికల్లో వచ్చిన హామీలు ఇప్పటికే 98శాతానికి నెరవేర్చిన సీఎం జగన్ పాలనపై ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తిగా ఉన్నారని, దానికి ఉదాహరణ ఈ కార్యక్రమానికి ప్రజలందరూ మద్దతు పలకడమేనని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ కార్యక్రమం



చోడవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణ బ్యాడ్మింటన్ చోడవరం వారి ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మానవ సేవయే మాధవ సేవ అనే సంకల్పంతో బాటసారిలకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు చలపతి మాట్లాడుతూ ఎండలు విపరీతంగా పెరుగుతూ ఉండడంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం కోసం భక్తులు ముందుకు రావాలని తెలిపారు. ఇప్పటివరకు 11 రోజులు దిగ్విజయంగా పూర్తి చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ బ్యాడ్మింటన్ ప్రతినిధులు కొడమంచిలి శ్రీనివాస్ ఆలయ సేవకురాలు పంచాయితీ నెంబరు దొంగలి లక్ష్మీ భక్తులు, పసుమతి బ్రదర్స్ పాల్గొన్నారు.

## డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి



గొలుగొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గొలుగొండ శాఖ గ్రంథాలయంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాధాకృష్ణన్ భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా పదవిని చేపట్టారన్నారు. రెండుసార్లు ఉపరాష్ట్రపతి పదవి ఒక పర్యాయం రాష్ట్రపతి పదవి చేపట్టి భారతదేశపు అత్యంత క్లిష్ట సమయంలో ప్రధానులకు మార్గ నిర్దేశమన్నారు. ఈ కార్యక్రమం నందు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి 18 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గొలుగొండ శాఖ గ్రంథాలయ అధికారి రాజబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెం గ్రామంలో సిపిఎం ప్రచార భేరి పోరుయాత్ర



వి.ఆర్.పురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడిని గద్దెదించి, దేశాన్ని కాపాడాలని పిలుపునిస్తూ ఈ నెల 14 నుండి 30వ తేది వరకు సిపిఐ, సిపిఎం పార్టీలు ఉమ్మడి కార్యా చరణతో చేపట్టిన ప్రచార భేరి యాత్ర నాల్గవ రోజుకు చేరింది. సోమవారం ప్రచార బృందం మండలంలోని మొద్దుల గూడెం గ్రామంలో మోడిని గద్దె దించండి - దేశాన్ని కాపాడండంటూ నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పునెం సత్యనారాయణ మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి మతోన్మాద విధా నాలతో, భారత దేశానికి ప్రమాదం పొంచిఉందన్నారు. మోడీని గద్దె దింపితే తప్ప, భారత దేశానికి భవిషత్ లేదన్నారు. ప్రజలు, ప్రజా స్వామ్యవాదులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య పౌరులు మోడిని గద్దె దించేందుకు సిద్దం కావాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, గుండె పూడి లక్ష్మణరావు, చల్ల హాజరత్, ఆత్మకూరి కాంతారావు, సోడే మల్లయ్య, పార్టీ కార్యాకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలతో సంపద సృష్టి..


## సిఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి : ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

విద్యార్థులు, రైతులు, మహిళలు తదితర అన్ని వర్గాల వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాల ఆర్థికాభివృద్ధి సాధించడమే కాకుండా పునరాగమన పద్ధతిలో సంపద సృష్టి జరుగుతుందని తద్వారా ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం గాలిపాడు, బుర్రగొంది గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 40 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఈ నాలుగేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పీపుల్స్ సర్వేలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థపై ప్రజలు అభిప్రాయాన్ని నేరుగా అడిగి తెలుసుకుంటున్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులను స్వయంగా వెళ్లి కలిసి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడప గడపకూ తిరిగుతూ ప్రభుత్వం వారికి అందించిన సంక్షేమ ఫలాలు, ఆర్థిక ప్రయోజనాలను తెలియచెబుతున్నామని అన్నారు. ప్రజల అనుమతితో వారిళ్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటిస్తున్నామని చెప్పారు. నాలుగేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలు నమ్మకాన్ని చూరగొన్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల్లోని పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా వాటిని సచివాల వ్యవస్థ ద్వారా పారదర్శకంగా గడపగడపకు చేరవేస్తున్న ఘనత సీఎం మోహన్ రెడ్డిదే అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. అందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర మంగమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూతంగి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచ్ కుర్రబోయిన సన్నిబాబు, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, మోద బాబురావు, మినుముల కన్నా పాత్రుడు, కొర్ర సూరిబాబు, దిప్పల చిన్న శంకర్, గెమ్మెలి పున్నలరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక విద్యపై దివీస్ వారి ఆధ్వర్యంలో ర్యాలీ



భీమునిపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

సమీప గ్రామాలలోని బాలికల విద్య ప్రోత్సహించడం కోసం, లింగ వివక్షతను అరికట్టాలనే ప్రధాన ఉద్దేశంతో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ బాలికలకు సైకిల్ అందించిందని దివిస్ డైరెక్టర్ మధుసూదన్ రావు దివి అన్నారు. సరైన రవాణా సదుపాయాలు లేక దూర ప్రాంతాలలో ఉన్న పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న బాలికలను దృష్టిలో పెట్టుకొని సమీపంలోని చిప్పాడ, అన్నవరం, పెద్దనాగమయ్యపాలెం, మూలకుదు, తూడెం పంచాయితీలకు చెందిన 190 మంది బాలికలకు రూ.12 లక్షల 79 వేలు విలువ చేసే సైకిళ్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమీప ప్రాంతాలలో విద్యాభివృద్ధికి దివీస్ యాజమాన్యం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ అనేక రకాల కార్యక్రమాలను రూపొందించి అమలు పరుస్తున్నామన్నారు. బాలికల విద్య ఆవశ్య కతపై ఏర్పాటు చేసిన సంతకాల మద్దతు కార్యక్రమంలో పాల్గొని మొదటి సంతకం చేశారు. బాలికల విద్య ఆవశ్యకతకు మద్దతుగా దివీస్ కర్మాగారం నుండి చిప్పాడలోని సుత్తమ్మ తల్లి గుడి వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు పర్యావరణ పరిరక్షణపై, భద్రతపై అవగాహన కలిగించట మైనది. ఈ కార్యక్రమంలో దివీస్ వైస్ ప్రెసిడెంట్ దేవేంద్రరావు, రమణ జనరల్ మేనేజర్లు ఎంఎస్ఎన్ రావు, వైఎస్ కోటేశ్వరరావు, ఈ.రామకృష్ణ, డీజిఎం బాలాజీ, భద్రత అధికారి చంద్రశేఖర్, సిఎస్ ఆర్ అధికారి నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

### ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య



గజపతినగరం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని పాతబగ్గాం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే తెలియజేయాలని చెప్పారు. గ్రామంలో పరిష్కారం కాని సమస్యలు ఇంకా ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఈ విధంగా సంక్షేమ పథకాలు వర్తింపు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తౌడు, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు ,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, జేసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రమణ్యం వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కర్రి బంగారునాయుడు, కర్రి తవుడు, సత్యనారాయణ, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత



గుర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : చంపావతి నదీ పరివహక ప్రాంత పరిధిలో గల కొత్తపేట జంక్షన్ వద్ద అక్రమ ఇసుకను లారీ తరలిస్తుండగా ఎస్ఐ హరి బాబునాయుడు తమ సిబ్బందితో సోమవారం పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో లారీ పట్టుకున్న లారీ పై కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా చంపావతి నదిలో అక్రమ ఇసుకను తరలిస్తున్నారని తెలుసుకుని గస్తీ జరిపినట్లు తెలిపారు. దీంతో తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఎటువంటి సమాచారం ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. చట్టవ్యతిరేక చర్యలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టీడీపీలో జోష్ నింపిన ఆత్మీయ సమావేశం



మక్కువ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండలంలో పనసభద్ర పంచాయితీ ఎర్ర సామంతవలసలో మాజీ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ పెంట తిరుపతిరావు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో తమ ఆయిల్ పామ్ తోటలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సాక్షాత్తు చంద్రబాబునాయుడు కందువా కప్పి తనని పార్టీలోకి ఆహ్వానించారని ఆ విషయం తెలిసి కూడా తను పార్టీలో లేనని ప్రచారం చేస్తున్నారని ఇది హాస్యాస్పదంగా వుందన్నారు. పెంట తిరుపతిరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఇప్పటినుండే కృషి చేయాలని కార్యకర్తలతో అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ వ్యక్తిని ఎంపికచేస్తే అదే అభ్యర్థి గెలుపునకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే తెలుగుదేశం పార్టీ టిక్కెట్లు నిర్ణయించిందని విజయనగరం బొబ్బిలి నియోజకవర్గం మాత్రమే అభ్యర్థులను ఖరారు చేసిందన్నారు. ఇంకా ఏ ఒక్క అభ్యర్థికి సీటు ఖరారు కాలేదని ఎవరికి వారే తానే అభ్యర్థినని చెప్పుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా పెంట అధ్యక్షతన తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు జరిగాయి. ఎ.వెంకంపేటకి చెందిన బిజెపి ఎంపిటిసి దొడ్డి సాయిబాబా కూడా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలంలో టిడిపి పేరు చెప్పుకుని పలువురు తిరుగుతున్నప్పటికీ పోటీకి పనికిరాని పోటీ చేయని వ్యక్తులే నాపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఏ ఒక్కరికి జన బలం లేదని లోపాయికారీగా వైసీపీ వాళ్లతో పొత్తు పెట్టుకుని పార్టీని దెబ్బతీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శంబర ఎంపీటీసీ తీళ్ళ పోలి నాయుడు, మార్కొండపుట్టి టిడిపి అభ్యర్థి చొక్కాపు బుచ్చినాయుడు, వెంకట బైరిపురం మాజీ సర్పంచ్ దాకేటి దేవకీ పరమ హంస, కన్నంపేట టిడిపి మాజీ సర్పంచ్ బలగ రామకృష్ణ, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## లోకేష్ మాటలను వక్రీకరించడం దారుణం

### – టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి



నెల్లిమర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఎస్సిల కోసం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలను వైసిపి నాయకులు వక్రీకరించి గోబెల్స్ ప్రచారం చేయడం దారుణమని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శించారు. ఆమె సోమవారం విలేకర్లతో మాట్లాడారు. అసత్యాలకు, అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి పార్టీ అని ఆమె ఆరోపించారు. గతంలోనూ వైసిపి నాయకులు,ఆ పార్టీకి చెందిన స్వంత మీడియా చంద్రబాబు,లోకేష్‌లపై తప్పుడు ప్రచారంచేసి దొరికిపోయిందని అన్నారు.వైసిపి పేటిఎం బ్యాచ్ అబద్దాల ఫ్యాక్టరీగా తయారయిందని అన్నారు. వైసిపి నాయకులు, ఆ పార్టీ మీడియా ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మబోరదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి వైసిపిని రాష్ట్రం నుంచి తరిమేందుకు ప్రజలందరూ సిద్దంగా ఉన్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా టిడిపిపై బురద చల్లడం పనిగా పెట్టుకున్నారని వనజాక్షి విమర్శించారు.

## అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



పార్వతీపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రజలు కృషి చేయాలని ఎస్ఎఫ్ఓ యు.సుధాకరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్స వాలు సందర్భంగా సోమవారం చాకలి బెలగాం ఏకలవ్య పాఠశాలలో అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాలైన అగ్ని ప్రమాదాలు సంభవించే వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఫైర్ డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటిని నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగినచో అగ్నిమాపక కేంద్రానికి సమాచారము అందించాలని ఆయన అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను గోడపత్రికలపై ముద్రించి, డెమోలో పాల్గొన్న వారికి అంద చేసారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఎల్.ఎఫ్ ఎ.రమేష్, ఎల్.ఎఫ్ బి.ప్రసాద రావు, డిఒపిఎల్ మోహన్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులు మనోభావాలకు ఆటంకం కలిగించొద్దు

### – అధికారులకు, స్థానిక పెద్దలకు క్రైస్తవ సంఘాలు వినతి



బొబ్బిలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : క్రైస్తవుల మనోభాలకు ఆటంకం కల్పించిన వారిపై చర్యలు తీసుకోవాలని బొబ్బిలి క్రైస్తవ సంఘాలు ఆర్డీఓ శేషశైలజకు ఫిర్యాదు చేశారు. బొబ్బిలిలో హిందూ, ముస్లిలు, క్రైస్తవులు అన్నదమ్ముల్లా ఉండేవారిమని ఇటీవల కొంతమంది బయట వ్యక్తుల మత సామరస్యాన్ని పాడు చేయాలని రకరకాల వ్యాఖ్యానాలు చేయడంతో క్రైస్తవ సంఘాలు స్థానిక పెద్దలకు అధికారులకు వినతి పత్రం అందజేసారు. బొబ్బిలి పాస్టర్ ఫెలోషిప్ అసోసియేసన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇటీవల రాధామనోహర్‌దాస్ అనే వ్యక్తి బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద కొంతమంది వ్యక్తులతో చేసిన వ్యాఖ్యానాలు క్రైస్తువులకు, యేసుక్రీస్తును కించపరిచేలా ఉన్నాయన్నారు. ఇది మంచి పరిణామం కాదన్నారు. దీనిపై ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడుకు, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్‌విఎస్‌కెకె రంగారావుకు, ఆర్‌డిఓ శేషశైలజకు, తహశీల్దార్ రాజారావుకు వినతిపత్రం అందజేసారు. అద్యక్షుడు జయరాజ్, అద్యక్షుడు అదృష్టకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

### – రెండు కార్లు స్వాధీనం.. ఐదుగురు అరెస్టు



శృంగవరపుకోట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా రెండు కార్లు స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేశామని సీఐ సింహాద్రినాయుడు తెలిపారు. సోమవారం ఉదయం ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అరుకు ప్రాంతం నుంచి వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా అందులో 124కేజీల గంజాయి బయట పడిందన్నారు.గంజాయిని తరలిస్తున్న మహ రాష్ట్రకు చెందిన తమన్నా జావేద్ షేక్(మహిళ),ముమిన్ సోఫియాన్,ముమిన్ అజీంలను అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద 71వేల రూపాయలను మూడుసెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మధ్యాహ్నం ఎస్.కోట పట్టణం పరిధిలో పందిరప్పన్న జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా అరుకు ప్రాంతం నుంచి వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా 170కేజీల గంజాయి బయటపడిందన్నారు. గంజాయిని తరలిస్తున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన బారులాల్, రోషన్ మలీలను అరెస్టు చేశామన్నారు.వీరి వద్ద రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. రెండు కారులలో పట్టు బడిన గంజాయి విలువ సుమారు 10లక్షల రూపాయల ఉంటుందని సిఐ సింహాద్రినాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ తారకేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలే ముఖ్యం

### – ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ప్రజలకు సంక్షేమ పథకాలే అందించడమే మా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. 177వ రోజు గడప గడపకు కార్యక్రమంలో బాగంగా కొత్తవలస 1వ గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే ప్రభుత్వం లక్ష్యమని గడప గడపకు మన ప్రభుత్వం, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత ప్రభుత్వం పాలన వ్యత్యాసాలు వివరించారు. ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకుని అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నారు. నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తున్నామన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలే ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గోరపల్లి శివ, జేసియస్ మండల ఇన్‌చార్జ్ బొంతల వెంకటరావు, మేలాస్త్రి అప్పారావు, గొరపల్లి రవి, స్టేట్ డైరెక్టర్ దమ్ము రమణ,వార్డు సభ్యులు సోషల్ మీడియా ప్రతినిధులు కర్రీ దేవుడు బాబు, అడిగర్ల సంతోష్, మండలంలో ఉన్న ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణపాడు-లాబేస్ వంతెన పనులు ప్రారంబించండి



కురుపాం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పూర్ణపాడు-లాబేస్ వంతెన పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిం చాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు కొల్లి సాంబమూర్తి పార్వతీపురం మాన్యం జిల్లా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిని విష్ణుచరణ్‌ను కోరారు. సోమవారం ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం అందించారు. దశాబ్దాల కాలం నుండి వంతెన పనులు అసంతృప్తిగా మిగిలిపోయాయిన్నారు. కోమరాడ మండల కేంద్రానికి వెళ్లాలంటి నాగావళి నదికి తూర్పు వైపు ఒడ్డున ఉన్న 9 గ్రామ పంచాయతీ ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని, వర్షకాలం వచ్చింది అంటే గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకొని మండల కేంద్రానికి వెళ్తున్నారన్నారు. అంతే కాకుండా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల ప్రజలు కోమరాడ వెళ్ళాలి అంటే ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా కోమరాడ మండల సమస్యలు వివరించారు.

## నిర్లక్ష్యంతో ఆటోలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దు



రామభద్రపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల కేంద్రంలో సోమవారం మండలంలో ఆటోడ్రైవర్లకు ప్రత్యేక సమావేశం ఎస్ఐ బి.సురేంద్రనాయుడు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రాంతంలో తరుచూ జరుగుతున్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రాణాలను కూడా పోగొట్టుకునే పరిస్థితి కూడా నెలకొం టుందన్నారు. అతివేగం, ఓవర్‌లోడ్ వల్ల అనేకమైన ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయన్నారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### పాచలవలస గ్రామంలో

## జగనే మా భవిష్యత్తు జగనే మా నమ్మకం



దత్తిరాజేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జగనే మా భవిష్యత్తు జగనే మా నమ్మకమని ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని సచివాలయం కన్వీనర్ వెంకటప్పలనాయుడు అన్నారు. మండలంలో పాచలవలస గ్రామంలో సోమవారం సాయంత్రం గడపగడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేసి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం అందించిందన్నారు. అర్హత ఉండి ఏ పథకం అందక పోయిన ఎమ్మెల్యే దృష్టికితీసుకెళ్లి మీకు న్యాయం జరిగేలా సాయం చేస్తానన్నారు జగన్మోహన్ రెడ్డి ఫోటోను ఇంటింటీ వెళ్లి గోడకు పెట్టడం జరిగిందిన్నారు. సీఎం జగన్ చేసిన మేలు మరువరాదని ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పాలూరి అప్పారావు గృహ సారథులు వాలంటరీలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే శంబంగి



రామభద్రపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండలంలో కొండకెంగువ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బెవర ప్రసాద్ మాతృమూర్తి బెవర సింహాచలమమ్మ ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సోమవారం ఆయన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు,జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్, మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం, వైసీపీ నాయకులు కనిమేరక అప్పారావు,పత్తిగుల్ల ఏకనాద్, మీసాల రామారావు,పెద్దింటి పైడిపు నాయుడు ఉన్నారు.

## అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన అవసరం



సాలూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా పట్టణ అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్ఎఫ్ఓ పి.పైడ్రాజు ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి బా పూలే ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. సోమవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అగ్ని త్రిభుజం అగ్ని ప్రమాద తరగతులపై వివరించారు. విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే గ్యాస్, ఎలక్ట్రికల్, ఆయిల్ మెటల్ వంటి ప్రమాదాల గురించి, రెస్క్యూ ఫస్ట్ ఎయిడ్ వంటి డెమోనిస్ట్రేషన్ ఫైర్ సిబ్బంది విన్యాసాలు చేసి చూపెట్టారు. స్కూల్ ప్రిన్సిపల్ పెంటయ్య, స్టాఫ్ ఇంకా ఫైర్ సిబ్బంది ప్రకాష్, సీతారాం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 18 ఏప్రిల్ 2023

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### – సచివాలయ కార్యదర్శులకు కమీషనర్ వార్నింగ్



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : బాధ్యతల నిర్వహణలో అలసత్వం వహించే కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు హెచ్చరించారు. ఇక నుంచి జాగ్రత్తగా పని చేయకపోతే ఊరుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. 'వార్డు సచివాలయాల్లో అంతులేని నిర్లక్ష్యం' అనే శీర్షికతో సోమవారం 'వార్త'లో వచ్చిన వార్తపై ఆయన స్పందించారు. ఈ మేరకు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతీ సోమవారం, బుధవారం ఐదు సచివాలయాల చొప్పున అన్ని విభాగాల కార్యదర్శులకు సమావేశాలు నిర్వహించి బాధ్యతల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై తెలియజేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా సోమవారం 5,6,7,8,9 సచివాలయాలకు చెందిన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదాసీనంగా వ్యవహరించే కార్యదర్శులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని స్పష్టం చేశారు. పౌరసేవలు సకాలంలో అందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మరోసారి కన్నెర్రజేశారు. అసిస్టెంట్ కమీషనర్ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఈఈ శ్రీనివాసరావు, అసిస్టెంట్ సిటీప్లానర్ సి.హెచ్.మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రక్షాళన చేయకపోతే ప్రమాదమే :**

ఇదిలా ఉండగా నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ సచివాలయాల కార్యదర్శుల పనితీరుపై వస్తున్న ఆరోపణలపై ప్రక్షాళనా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం నగర ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా శానిటేషన్, ఎమినిటీ కార్యదర్శుల పనితీరుపై అనేక విమర్శలు వస్తున్నాయి. కొంతమంది శానిటేషన్ కార్యదర్శులు గూడుపుఠాణిగా వ్యవహరిస్తున్నారని, విధులకు డుమ్మాకొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సుమారు 20 మంది వరకు కార్యదర్శులు రెగ్యులర్‌గా విధులకు హాజరు కావడం లేదని తెలుస్తోంది. అదేవిధంగా యూజర్‌చార్జీలను కూడా వసూలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలుస్తోంది. ఇక ఎమినిటీ సెక్రటరీల పనితీరు మరింత దారుణంగా ఉంది. వీరు పనితీరుపై విమర్శలు వస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. నగరంలోని అనేకచోట్ల పైపులైన్లు లీకులు అవుతున్నా సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

## కొటికిపెంట పంచాయతీలో విస్తృత ప్రచారం



పాచిపెంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : గోగడవలస, కూడికలవలస గ్రామాల్లో కోటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పల నాయుడు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం విస్తృతంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పలువురు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ఫోటో స్టిక్కర్లు ఇంటి గోడలకి అతికించారు. నాలుగు సంవత్సరాలలో వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరాలను వివరించారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రజా పతినిధులను అధికారులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునే ఆ సమస్యలు పరిష్కరించే దశగా అధికారులు కార్యచరణ చేసి సత్వర చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, ఒక్క జగనన్న ప్రభుత్వమే అని ఆయన అన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన అప్పటినుండి దశలవారీగా వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎంకు దక్కిందని అది గమనించి ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఆదరించి సీఎంను చేయాల్సిన బాధ్యత మీపై ఉందనే ఆయన ప్రజలను కోరారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు యువకులు అరెస్ట్

### బంగారం, బైకు స్వాధీనం



విజయనగరం క్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: స్థానిక బాబామెట్టలో ప్రభుత్వ బాలికల పాఠశాల వద్ద పిల్లలకు బిస్కెట్స్, చాక్లెట్స్ అమ్ముతున్న మహిళ మెడలో రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు ఒక పల్సర్ బైకును రికవరీ చేసినట్లు 2వ పట్టణ సిఐ సిహెచ్. లక్ష్మణరావు తెలిపారు.సోమవారం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఈ నెల 16న మధ్యాహ్నం 11.45 గంటల సమయంలో బాబామెట్ట ప్రభుత్వ బాలికల పాఠశాల వద్ద పిల్లలకు బిస్కెట్స్, చాక్లెట్స్ విక్రయించే మహిళ వద్దకు ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైకు మీద వచ్చి, ఆమెతో ఏదో కొనుగోలు చేసే విధంగా మాట్లాడుతూ, ఆమె మెడలోగల రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు తెంపుకుని పోయినట్లుగా విజయనగరం 2వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది.ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. సిఐ సిహెచ్. లక్ష్మణరావుకు ఇచ్చిన సమాచారంపై ఎస్ఐ షేక్ శంకర్ పోలీసు బృందం దాసన్నపేట వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా, నిందితులు పల్సర్ బైకు మీద వస్తూ, వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి, పారిపోయేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు బృందం పట్టుకుని, ప్రశ్నించగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుప్పిలి గ్రామానికి చెందిన అలుపున నిఖిల్ రెడ్డి, అలుపునరెడ్డిగా గుర్తించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి, బాబామెట్ట ప్రభుత్వ పాఠశాల వద్ద ఒక మహిళ మెడలో రెండున్నర తులాల బంగారు పుస్తుల త్రాడు తెంపుకుని పోయినట్లుగా నేరం అంగీకరించారు. ఈ కేసులో నిందితుల వద్ద నుండి రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు, పల్సర్ బైకును స్వాధీనం చేసి, వారిని రిమాండుకు తరలించినట్లు 2వ పట్టణ సిఐ సి. హెచ్. లక్ష్మణరావు తెలిపారు. ఈ కేసులో ఎస్ఐ షేక్ శంకర్, ఎఎస్ఐ వై. పైడితల్లి క్రియాశీలకంగా పని చేసినట్లుగా ఆయన తెలిపారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

వాత్సవాయి లేటు వెంకటపతిరాజుగారి కుమారుడు శ్రీహరిశర్మ, కుమార్తెయున్నూ, దాట్ల సత్యనారాయణ రాజు గారి భార్య వాత్సవాయి సూర్యకుమారిగార్లకు చెందిన ఖాళీ స్థలమును జామి మండలం కుమరాం గ్రామానికి చెందిన పొడుపురెడ్డి రవికుమార్ భార్య ఇంద్ర అను మేము కొనియున్నాము. వీటికి సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్ నెం.**1084/1993** సబ్ రిజిస్ట్రార్, ఎస్.కోటవారు జారీ చేసిన లింక్ డాక్యుమెంట్స్ కనబడుట లేదు. పోలీస్ కంప్లైంట్ ఇవ్వగా వారు జారీ చేసిన అప్లికేషన్ నెం. **12300302686**, తే.**15-04-23** యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ ఎవరికైన దొరికినచో ఈ నెం.కు **9010782209**కు తెలియపరచగలరని ప్రార్థన.

# పట్టాలిచ్చారు... మరి స్థలాలు ఏవీ?

**– టిడిపి నాయకురాలు లీలావతి ప్రశ్న**



**నెల్లిమర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని పేదలకు మంజూరు చేసిన ఇంటి స్థలాలను తక్షణమే చూపించాలని టిడిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు, లబ్దిదారులతో కలిసి సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి డిప్యూటీ తహసీల్దార్ డి.శైలజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ రెండేళ్ల క్రితం నెల్లిమర్లలోని వందలాది మంది పేదలకు ఇంటి స్థలాలు మంజూరు అయినట్లు రెవెన్యూ అధికారులు ప్రకటించి పట్టాలను పంపిణీ చేశారని అయితే ఇంత వరకు స్థలం ఎక్కడో చూపించకపోవడం దారుణమని విమర్శించారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ఇంటి స్థలాలను చూపించకపోతే టిడిపి ఆధ్వర్యంలో ఉద్యమానికి సైతం వెనుకాడబోమని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పదో వార్డు కౌన్సిలర్ నరవ రామలక్ష్మి, పార్టీ నాయకులు కలిశెట్టి కన్నంనాయుడు, కాళ్ల రాజశేఖర్, రాజగిరి వాసు, ఈపు మీనాక్షి, బయిరెడ్డి కళ్యాణ్, బొద్దూరి రామచంద్రరావు, మద్దిల శ్రీను, నందం సత్యనారాయణ, మాత గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాజాం పోలీస్ స్టేషన్‌లో చలివేంద్రం ఏర్పాటు




**రాజాం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** రాజాం పోలీస్ సర్కిల్ పరిధిలో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వాళ్లకు స్టేషన్ ఆవరణలో, ఎండ తీవ్రతకు గురవకుండా దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో స్థానిక సిఐ కె.రవికుమార్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

# అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**గజపతినగరం ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక అధికారి ఎం.ఎస్.వి.రవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ శాఖ సిబ్బంది సోమవారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా స్థానిక వివేకానంద స్కూల్ ఆవరణంలో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేక డెమో కార్యక్రమం చేపట్టారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక పరికరాల సాయంతో ప్రమాదాలను ఎలా నివారించవచ్చునో ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు . అలాగే నీటిలో మునిగిన వ్యక్తులను కాపాడే విధానాన్ని చేసి చూపారు. మాక్‌డ్రిల్ దృశ్యాలను చూసిన విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రచార భేరి



**సాలూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** సాలూరు మండలం నార్లవలస పంచాయతీలో ఉన్న పలు గిరిజన గ్రామాలలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపండి దేశాన్ని కాపాడండని సిపిఎం పార్టీ ఇతర వామ పక్షాలు ఆధ్వర్యంలో సోమవారం ప్రచారభేరి నిర్వహించాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మరి శ్రీనివాసరావు మాట్లాడుతు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలపై కార్మిక కర్షకులపై దాడులు చేస్తుందన్నారు. మతపరమైన, కులపరమైన విభజన తీసుకొచ్చి ఘర్షణలకు తెగబడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పోరేట్ వ్యక్తులకు అప్పజెప్పాలని చూస్తోందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకుని విశాఖ ఉక్కు కర్మాగారం కాపాడుకునే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఇలా పలు సమస్యలపై మాట్లాడారు. సీపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వంతల సుందర్రావు, తాడెం గాసి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో వచ్చే ఫిర్యాదులుపై స్పందించండి



**బొబ్బిలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** సచివాలయంలో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఎంపిడిఓ అల్లు భాస్కరరావు ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సచివాలయ అడ్మిన్లు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించి ప్రతీ సచివాలయం సమస్యలు పరిష్కరించాలని అన్నారు. మీవరకు ఆ సమస్య పరిష్కారం కాకపోతే మావద్దకు తెండి ఇక్కడ అవకపోతే జిల్లాస్థాయిలో పెడతామన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ, విద్యాశాఖ అధికారులు, వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీరాజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.




### గిరిజన సహకార సంస్థ అందిస్తున్న

# తేనెసీసాలో పంచదార?

**రాజాం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** ఆయుర్వేదంగా వాడే తేనెలో పంచదార ఉండటంతో వినియోగదారులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. స్థానిక మాధవ బజార్లో ఒక దుకాణంలో ఇలాంటి సీసాలు ఉన్నా యంటూ వినియోగదారులు చెబుతున్నారు. ఈ తేనె గిరిజన సహకార సంస్థ ద్వారా తయారు చేయబడింది. ఈ సంస్థ అందిస్తున్న పదార్థాలలో నాణ్యత లోపించిందని కొనుగోలుదారులు వాపోతున్నారు. కచ్చితత్వంగా, సరైన నాణ్యతతో కూడిన పదార్థాలను అందిస్తున్న సంస్థ ఈ రకంగా కొనుగోలుదారులను మోసం చేసి మార్కెట్లో విడుదల చేశారంటూ సంస్థపై విరుచుకుపడ్డారు. తక్షణమే గిరిజనశాఖ సంస్థ అధికారులు స్పందించి కల్తీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధి అవకతవకలపై బహిరంగ విచారణ చేయాలి

**– కలెక్టర్‌కు జనసేన రాష్ట్ర నాయకురాలు ఫిర్యాదు**

**నెల్లిమర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండలంలోని గుషిణి పంచాయితీ మదుర గ్రామం చనమల్లుపేట గోవింద చెరువులో ఉపాధి పనులు చెల్లింపుల్లో అవక తవకలు జరిగాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి జిల్లా కలెక్టర్‌కు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నకలను ఆ పార్టీ నాయకులు ఇక్కడి విలేకర్లకు అందజేశారు. గోవిందచెరువులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండానే తప్పుడు కొలతలు వేసి 2021-22 ఆర్థిక సంవత్సరంలో సుమారు 16 లక్షల రూపాయిల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే గతంలో ఉపాధి హామీ పథకం జిల్లా అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి చర్యలు చేపట్టలేదని ఆమె ఆరోపించారు. బహిరంగ విచారణ జరపాలని కోరినా నిర్వహించలేదని ఆమె తెలిపారు. బహిరంగ విచారణ చేపట్టడం ద్వారా వాస్తవాలను వెలికి తీసి స్వాహా చేసిన నిధులను రికవరీ చేయాలని, నిధులను దారి మళ్లించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆమె కలెక్టర్‌ను కోరారు.

# చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** నగరంలో ఎండతీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేసేందుకై స్వచ్ఛంద సంస్థలు, ఔత్సాహికులు ముందుకు రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే ఆయా కేంద్రాలకు అవసరమైన తాగునీటిని వాటర్ ట్యాంకర్ల ద్వారా తామే అందిస్తామని తెలిపారు. దాతలు, వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు నగరవాసులకు మరింత సౌకర్యార్థమై మజ్జిగ కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయా మజ్జిగ కేంద్రాలకు అవసరమైన తాగునీటిని తామే పంపిణీ చేస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు తమను సంప్రదించాలని కోరారు.

# విభిన్న ప్రతిభావంతులకు అండగా ప్రభుత్వం

**– ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బొత్స**



**గజపతినగరం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతులకు తమ ప్రభుత్వము అండగా నిలుస్తుందని విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ స్థానిక శాసన సభ్యులు బొత్స అప్పలనర్సయ్య అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి విభిన్న ప్రతిభావంతులకు ఉచిత పరికరాల పంపిణీ ప్రత్యేక కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల శిబిరాలు ఏర్పాటు చేస్తూ వారికి ఉచితంగా ఉపకరణాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎస్.కోట, రాజాం నియోజకవర్గాల్లో ఈ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఢిల్లీకి చెందిన ఆలింకో కృత్రిమ అవయవాల సంస్థ ఉపకరణాలను విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా అందజేస్తుందన్నారు. అనంతరం బ్యాటరీ ఆపరేటింగ్ మూడు చక్రాల బండిని గుర్తించిన విభిన్న ప్రతిభావంతులకు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. గుర్తించిన పదిమంది కి ఈ వాహనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తి రాజు, జడ్పీటీసీలు గారతౌడు ,వర్రీ నరసింహ మూర్తి, ఎంపీపీలు జ్ఞానదీపిక, చల్లా చల్లంనాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, ఎంపీడీవోలు పప్పు సుదర్శనం, సుబ్రమణ్యం, తహశీల్దార్ ఎం. అరుణ కుమారి, ఏడి జీవి జగదీష్ ,వైకాపా నాయకులు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ గేదెల ఈశ్వరరావు గేదెల జగదీష్, కనకల సుబ్రహ్మణ్యం, మండల లక్ష్మంనాయుడు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ వర్థంతి



**విజయనగరం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండలంలో గుండాలపేట గ్రామంలో స్వతంత్ర భారత దేశపు తొలి ఉప రాష్ట్రపతి, విద్యావేత, తత్వవేత సర్వేపల్లి రాధాకృష్ణ 48వ వర్ధంతిని తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడమైంది. ఫౌండేషన్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రామ కృష్ణారావు మాట్లాడుతూ దేశాభివృద్ధి విద్యతోనే సాధ్యమని, ఆధ్యాత్మికతతోనే మానవతా విలువలు పెంపొందించవచ్చని నిరంతరం కృషి చేసిన కృషివలుడని కొనియాడారు. అయన సేవలకుగాను భారత్ ప్రభుత్వం భారత రత్నతో సత్క రించారు. ఒక దౌత్యవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యావేత్తగా అయన సేవలు అమోఘమని, భారతీయుల గుండెల్లో చిర స్థానం పొందిన వ్యక్తని కొనియాడారు. కార్యక్రమంలో ఆశావర్కర్, పిసిని తులసి, లక్ష్మికాంతమ్మ, మహాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక మరుగుదొడ్ల నిర్వహణపై దృష్టి పెట్టాలి



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** నగరంలో సామాజిక మరుగుదొడ్ల సక్రమ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజారోగ్య అధికారులకు, సిబ్బందికి కమిషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ప్రజారోగ్య సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. నగరంలో సామాజిక మరుగుదొడ్ల పరిస్థితి పై సమగ్ర పరిశీలన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో వివిధ సంఘాల ద్వారా సామాజిక మరుగుదొడ్లు నిర్వహణ జరుగుతుందని అన్నారు. అయితే ఆయా సంఘాలలో కొన్ని సంస్థలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక మరుగుదొడ్ల సక్రమ నిర్వహణపై పరిశీలన జరిపి తగు విధమైన చర్యలు చేపడతామని అన్నారు. నగరంలో చిన్న చిన్న సందుల్లో ఆక్రమణలు పెరిగిపోయినట్లు స్థానికులు తమ దృష్టికి తీసుకు వచ్చారని, వాటిని తొలగించేందుకు నగర ప్రణాళిక అధికారులకు ఆదేశించామన్నారు. కాలువలపై ఆక్రమణలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఏసిపి అమ్మాజీ రావు, ప్రజారోగ్య అధికారి డా. సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఢిఫెండర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**లక్కవరపుకోట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఢిఫెండర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ ఆ సంస్థ ప్రతి నిధులు జామి అప్పలరాజు రావాడ నాయుడు ఆద్వర్యంలో ఎల్.కోట పోలీస్ స్టేషన్, మండల రెవిన్యూకార్యాలయం, ఎంపీడివో కార్యాలయం ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగింది. కార్యక్రమంలో రావాడ నాయుడు, జామి అప్పలరాజు మాట్లాడుతూ ఎక్కడైన మానవహక్కుల ఉల్లంఘన జరిగితే తమ సంస్థ సభ్యులకు తెలియజేయాలని అన్యాయానికి గురైనవారికి తగు న్యాయం జరిగేలా పోరాడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఎంఈఓ కూర్మారావు, ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



**వంగర, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండలంలోని అరసాడ గ్రామ పంచాయతీలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సోమవారం ఎంపీడీవో వి.శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం పని ప్రదేశంలో ఉన్న కూలీల సంఖ్య మస్తర్లను తనిఖీ చేశారు. అనంతరం వేతనదారులకు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పని ప్రదేశంలో మంచినీరు, హెల్త్ కిట్టు, ఎండ తీవ్రతకు ఇబ్బందులు కలగకుండా టెంట్లు వంటివి ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. వేతనదారులు రెండు పూటలా పనిచేసేలా చర్యలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ నిబంధన మేరకు కూలి గిట్టుబాటు అయ్యేలా చూడాలని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉండడం వలన ఉదయం సాయంత్రం ఎండల తీవ్రత లేకుండా పనులు జరిపేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

# సమస్య ఉంటే చెప్పండి.. పరిష్కరిస్తాం



**గుర్ల, ఏప్రిల్ 17 (ప్రభాత వార్త) :** సమస్య ఉంటే చెప్పండి అంటూ వైసిపి నేతలు పల్లెగండ్రేడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని వెల్లడించారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గం పరిశీలకులు. కె.వి.వి.సూర్యనారాయణ రాజు (పులిరాజు), జెడ్పీటీసీ సీర అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు పాల్గొని ప్రజలు వద్దకు వెళ్ళి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాడు ప్రతిపక్షంలో గడపగడపకు వచ్చి అధికారంలోకి వస్తే ఏం చేస్తామో వివరించామని, నేడు అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు పరిపాలన యొక్క పనితీరును పర్యవేక్షించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంతో ప్రతి గడపకి వస్తున్నామన్నారు. మీకు ఏదైనా సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లం బంగారునాయుడు, మండల కన్వీనర్ బోల్ల సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కెంగువ మధు, స్వామినాయుడు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్, గ్రామ ముఖ్య నాయకులు, మండల అధికారులు, ఎంపీడీవో కళ్యాణి, ఎంఈఓ భాను ప్రకాష్, తహశీల్దార్ పద్మావతి, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# వినతులు పరిష్కరిస్తున్న తీరును తనిఖీ చేయాలి

**– స్పందనకు జిల్లా అధికారుల హాజరు తప్పనిసరి**

**– వినతుల పరిష్కారంపై అధికారులకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి దిశానిర్దేశం**



**విజయనగరంటౌన్, ఏప్రిల్17 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన ప్రజా వినతుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందనలో భాగంగా జిల్లా కలెక్టర్ సోమవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో తొలిసారి స్పందనలో పాల్గొన్న కలెక్టర్ స్పందన కార్యక్రమంలో వినతుల పరిష్కారాన్ని అత్యంత ముఖ్యమైన అంశంగా భావించాలని అధికారులకు స్పష్టంచేశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. వారి కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని గ్రీవెన్స్‌కు పంపినట్లయితే అనుమతించేది లేదన్నారు. వారు తప్పనిసరి పరిస్థితుల్లో ఏదైనా ముఖ్యమైన సమావేశానికి వెళ్లాల్సి వస్తే ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. మండల, డివిజన్ స్థాయిల్లో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది వినతులు పరిష్కరిస్తున్న తీరుపై జిల్లా అధికారులు శాంపిల్‌గా కొన్ని వినతులు పరిష్కారం జరిగిన విధానాన్ని తనిఖీ చేయాలని సూచించారు. నిర్ణీత వ్యవధిలోనే వినతులు పరిష్కారం జరగాలని, ఈ విషయంలో జాప్యాన్ని సహించేది లేదన్నారు. సంబంధిత శాఖకు వినతులు వచ్చిన వెంటనే ఆ వినతిని పరిష్కరించే బాధ్యత ఒక అధికారికి అప్పగించాలన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారి లేదా ఉద్యోగి ఆ పిటిషన్‌పై విచారణకు వెళ్లినపుడు పిటిషనర్‌ను తప్పనిసరిగా విచారణకు పిలిచి అతని అభిప్రాయాన్ని తీసుకోవాలన్నారు. ఆయా పిటిషనర్‌ను సంప్రదించకుండా సంబంధిత పిటిషన్‌పై దర్యాప్తును ముగించి పరిష్కరించినట్లు పేర్కొన్నట్లయితే అంగీకరించేది లేదన్నారు. అదేవిధంగా సరైన రీతిలో పిటిషన్‌లపై దర్యాప్తు జరగకుండా ఆయా పిటిషన్లు మళ్లీ విచారణ కోసం ఓపెన్ చేసే పరిస్థితి రాకూడదన్నారు. లోకాయుక్త కేసులు, కోర్టు కేసుల్లో సకాలంలో ఆయా శాఖల నుంచి కౌంటర్‌లు దాఖలు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులంతా కొనసాగుతారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వారు ఇంతకు ముందు పనిచేసిన మండలాల్లోనే పర్యటించి కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు పద్మలీల, బి.సుదర్శన దొర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీవామృతంతో పంటకు మేలు




**విజయనగరంరూరల్, ఏప్రిల్17 (ప్రభాత వార్త) :** విజయనగరం మండలం, సారిక పంచాయతీలో ఉన్న రైతులకు ఒడిస్సా రాష్ట్రంలోని పర్లాకిముడికి చెందిన సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చరల్ బీఎస్సీ విద్యార్థులు జీవామృతం వాడడం వలన పంటలకు ఎంతో మేలు కలుగుతుందని అవగాహన కల్పించారు. పంట దిగుబడిలో ఎంతో సహకరిస్తుందని, దీనిపై దృష్టి పెట్టాలన్నారు. పంటలో వ్యాధులు, వాటి నివారణ అధిక దిగుబడులు తీసుకునే చర్యలను విద్యార్థులు వివరించారు.

# పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అందజేసిన పోలీసులు



**విజయనగరం క్రైం, ఏప్రిల్17 (ప్రభాత వార్త) :** జిల్లాలో పోయిన మొబైల్స్‌ను ట్రేస్ చేసేందుకు గత సంవత్సరం జిల్లా ఎస్పీ ప్రారంభించిన వెబ్ పోర్టల్ http://vzmmobiletracker.in/ కు, వాట్సాప్ నెంబరు 8977945606కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పోయిన మొబైల్స్‌ను ట్రేస్ చేసేందుకు సైబరు సెల్ పోలీసులు, సిబ్బంది నిరంతరం చర్యలు చేపట్టి, 20 స్మార్ట్ ఫోన్లును రికవరీ చెయ్యగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక మొబైల్స్ పోగొట్టుకున్న బాధితులకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ పోగొట్టుకున్న మొబైల్స్ గురించి పోలీసులకు సులువుగా ఫిర్యాదు చేసేందుకు జిల్లా పోలీసుశాఖ గత సంవత్సరంలో ప్రత్యేకంగా http://vzm-mobiletracker.in/ అనే ఒక వెబ్ పోర్టల్‌ను, వాట్సాప్ నెంబరు 8977945606ను ప్రారంభించామన్నారు. ఈ వెబ్ పోర్టల్, వాట్సాప్ నెంబరుకు వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మరో 20 స్మార్ట్ ఫోన్లును తిరిగి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, ఒడిసా, ఝార్కండ్, బీహార్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్న వారు పోయిన మొబైల్స్‌ను వినియోగిస్తున్నట్లుగా గుర్తించి, సైబరు సెల్ పోలీసులు మొబైల్స్ వినియోగిస్తున్న వారితో మాట్లాడి, ఆయా ప్రాంతాల నుండి వాటిని తిరిగి రికవరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సారి 20 మొబైల్స్‌ను వివిధ ప్రాంతాల నుండి తిరిగి స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొబైల్స్‌లో రియల్ మీ, ఒప్పో, రెడ్‌మీ కంపెనీలతోపాటు మరికొన్ని ఇతర కంపెనీలకు చెందిన మొబైల్ ఫోన్లు ఉన్నాయన్నారు. ఈ మొబైల్స్‌ను రికవరీ చేయుటలో ఎంతో శ్రమించి, పని చేసిన సైబరు సెల్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారు. రికవరీ చేసిన 20 మొబైల్స్‌ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక చేతుల మీదుగా తిరిగి బాధితులకు అందజేయడంతో వారిలో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో విజయనగరం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ఇ.నర్సింహమూర్తి, డిసిఆర్‌బి సిఐ జె.మురళీ, సైబర్ సెల్ ఎస్ఐ ప్రశాంత కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమానికి 166 వినతులు



**విజయనగరంటౌన్, ఏప్రిల్17 (ప్రభాత వార్త) :** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 166 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 105 ఉన్నాయి. హౌసింగ్‌కు 10, మున్సిపల్ శాఖకు 10, డిఆర్‌డిఏకు 10 కాగా మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు. పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెసి మయూర్ అశోక్, డిఆర్ఓ గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మలత, దొర, సూర్యనారాయణ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గంట్యాడ మండలం మదనాపురం గ్రామానికి చెందిన మహిళలు ఇళ్లస్థలాలు రాలేదని విన్నపం అందించగా కలెక్టర్ స్పందిస్తూ హౌసింగ్ పిడిని పిలిచి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పూసపాటిరేగా మండలం లంకాపల్లికి చెందిన హౌసింగ్ బిల్ రాలేదని విన్నవించగా బిల్లు వెంటనే పెట్టాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.

# పేదలకు నిత్యావసరాలు అందజేసిన అబ్దుల్ కలాం ట్రస్ట్



**లక్కవరపుకోట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండలంలోని రంగరాయపురం కేంద్రంగా పని చేస్తున్న అబుల్ కలాం హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో ప్రతి నెల సేవా కార్యక్రమాలలో భాగంగా ఏప్రిల్ మాసానికి గాను 16 మంది పేదలకు రోగులకు నిత్యవసర సరుకులు నగదు ట్రస్ట్ తరుపున అందజేసినట్లు ట్రస్ట్ ఆద్యక్షులు ఈశ్వర రాఘవ తెలిపారు. దాతలు యర్రా భవాని కానిస్టేబుల్ పెద్దాయన కోసూరి తాతారావు రంగరాయపురం సర్పంచ్ రామలక్ష్మి తదితరులు ప్రతి నెల చేస్తున్న ఆర్థిక సహాయం ద్వారా పేదలకు ఈ సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికి ట్రస్ట్ ద్వారా దాతలు నేరుగా సభ్యులు ద్వారా గడచిన ఐదేళ్లలో ఎంతో మంది పేదలకు రోగులకు సహాయం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సభ్యులు దాతలు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంవివి, జీవి

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



తాడేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ, గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు (జీవి) కలిశారు.

## సిరి వెంకటేశ్వర వారి కార్పొరేట్ బ్రాంచ్ వార్షికోత్సవం



విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

సిరి వెంకటేశ్వర డవలపర్స్ సంస్థ వారి సీతమ్మధార కార్పొరేట్ బ్రాంచ్ ప్రారంభించి 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె కె రాజు ఆధ్వర్యంలో వైజాగ్ సీతమ్మధారలో గల సంస్థమేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మా సంస్థ స్థాపించి 16 సంవత్సరాలలో ఇప్పటి వరకు 20 వెంచర్స్‌ను వేయడం జరిగిందని ఇటు ఆనందపురం, తగరపువలస, దాకమర్రి, భీమిలి, కొత్తవలస, పరవాడ ప్రాంతాలతో పాటు సబ్బవరం, అచ్చుతాపురంలో లేఅవుట్‌లను కస్టమర్లు అభిరుచికి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి వారి అభిమానాన్ని చూరగొనడం జరిగిందని ఇంతటి విజయానికి సహకరిస్తున్న కస్టమర్ దేవుళ్లకు మార్కెటింగ్ మిత్రులకు మిత్రులకు శ్రేహాభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటిజం వర్క్‌షాప్‌ను నిర్వహించిన కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



భారతదేశంలో అగ్రగామి ప్రైవేట్ యూనివర్సిటీలలో ఒకటైన కె ఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో ఒకటైన కె ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ తమ క్యాంపస్‌లో ఇటీవలనే ఆటిజంపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను ఏపీకాస్ట్ ఎస్‌బీఐ రీజనల్ ఆఫీస్, మంగళగిరి, ఇంటర్నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఐబీఆర్ఓ) ఫ్రాన్స్, అమృత విశ్వ విద్యా పీఠం సహకారంతో నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌కు జీ 20 సైతం ఇన్నోవేషన్స్ ఫ్రమ్ ఇంపెయిర్‌మెంట్ నేపథ్యంలో మద్దతు అందించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏప్రిల్ నెలను ఆటిజం అవగాహన మాసంగా ప్రకటించడంతో అంతర్జాతీయ సదస్సును ఆటిజంపై నిర్వహించింది. వికలాంగులందరికీ పూర్తిస్థాయిలో సమానమైన ఆస్వాదించతగిన మానవ హక్కులు అందించడంలో మానవ హక్కులు అందించడంతో పాటుగా గౌరవానికి భంగం వాటిల్లకుండా చేయడం ఈ ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లల ఆవిష్కరణలను అన్వేషించడం, విద్యార్థుల తల్లిదండ్రులు, విస్తృత శ్రేణిలో ప్రజలకు మానసిక ఆరోగ్య సమస్యల పట్ల సరికొత్త అంశాలను తెలపడం ఈ వర్క్‌షాప్ ద్వారా మూలకారణాలను తెలవడంతోపాటుగా ఆటిజంకు సంభావ్య కారణాలు పిల్లల్లో ఉత్తమమైన వాటిని వెలికి తీయడం లక్ష్యాంగా పెట్టుకుంది ఈ యూనివర్సిటీ తమ క్యాంపస్‌లో ఆటిజం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. వారికి అవసరమైన సేవలన్నింటిని అందిస్తుంది.

## ప్రభుత్వం మే డే ఉత్సవాలు నిర్వహించాలి, శ్రమశక్తి అవార్డులు ఇవ్వాలి



అగనంపూడి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

అగనంపూడి సిడబ్ల్యూసిలో జరిగిన టిఎన్‌టియుసి విస్తృత కార్యకర్తల సమావేశంలో బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సంఘటన అసంఘటిత కార్మికులు వేలాదిమంది ఉన్నప్పటికి సీఎం జగన్మోహన్‌రెడ్డి కార్మిక వర్గాన్ని విస్మరించడం జరిగింది. కార్మిక మంత్రి తన వ్యక్తిగత పనులు తప్ప కార్మిక సంక్షేమం ఏమి పట్టించుకోవడం లేదు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రతి ఏడాది మేడే ఉత్సవాలు నిర్వహించి కార్మిక శ్రేయస్సు గురించి అహర్నిశలు కృషి చేసిన కార్మిక నాయకులకు గుర్తించి శ్రమశక్తి అవార్డులు ప్రశంసపత్రం ఇచ్చి ఘనంగా సన్మానించేవారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడలు నిర్వహించి బహుమతులు ఇచ్చేవారు కార్మికుల్లో ప్రత్యేక ఉత్సవాన్ని ప్రోత్సహించేవారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మేడే ఉత్సవాలు నిర్వహించి శ్రమశక్తి అవార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం విశాఖ పార్లమెంటరీ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి కొర్రాయి నాగార్జునరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికమందికి కార్మికులు ఉన్న విశాఖలో మే డే ఉత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెయ నాయుడు టిఎన్ టియుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురాంరాజు ప్రకటించారని త్వరలో స్థలం సమయం ప్రకటిస్తారని కావున విశాఖ జిల్లాలో ఉన్న సంఘటన ఆశ గట్టిగా కార్మికులంతా మేడే ఉత్సవాల్లో పాల్గొని తెలుగుదేశం పార్టీకి వెన్నుముకలాగా ఉంటుందన్నారు. సీనియర్ టిఎన్‌టియుసీ నాయకులు డొక్కా రమేష్, సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా టిఎన్‌టియుసి ఆగో విభాగం నాయకులు సింగిడి సింహాచలంరాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ టిఎన్‌టియుసి నాయకులు విద్యుత్తు కార్మిక సంఘ నాయకులు ముతుర్తి నర్సింగ్ రావు, సంఘటిత అసంఘటిత టిఎన్‌టియూ ఈ నాయకులు విద్యుత్తు కార్మిక సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11వ వేతన ఒప్పందానికి యాజమానులు తక్షణమే చర్చలకు రావాలి

అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



11వ వేతన ఒప్పందం చర్చలకు క్వారీ క్రసర్స్ యాజమాన్యాలు తక్షణమే రావాలని కార్మికుల కూలీ రేట్లు జీతాభత్యాలు పెంచాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం క్వారీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్‌పండా మాట్లాడుతూ కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యాలు కార్మికులకు కూలీ రేట్లు పెంచకపోవడం దారుణమని, యాజమాన్యాలు తక్షణమే చర్చలకు వచ్చి వేతన ఒప్పందం కార్మికులు తమ హక్కులను సాధించుకొనేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘం నాయకులు ఎస్ నూకరాజు, సిహెచ్ చిన్నారావు, జి నాగేశ్వరరావు, కె సత్యనారాయణ, డి జగ్గారావు, సిహెచ్ రమేష్, ఈశ్వరరావు, ఎమ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా అక్కరమాని విజయనిర్మల నిర్ణయం

5వ పేజీ తరువాయి

సత్యనారాయణ రేసులో వున్నారని ఎంపీ ఎంవివి సత్యనారాయణ ను ఎంపీ అభ్యర్థిగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన విశాఖపట్నం అభివృద్ధికి కేంద్రంలో తన వాయిస్‌ను వినిపించిన ఎంపీ గా తన సత్తాను చాటారు. లోకల్‌గా కూడా వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు విశాఖ నగర అభివృద్ధికి పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ విధంగా నగర ముఖ్యమంత్రి వద్ద ఎంపీ ఎంవివి మంచి మార్కులు సంపాదించారు. విశాఖ తూర్పు నియోజకవర్గం రేపు జరిగే జనరల్ ఎన్నికలలో యాదవ కులానికి కేటాయిస్తున్నట్లు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ నేపథ్యంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మలతో కలిసి తాడేపల్లిలో సోమవారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో విశాఖ రాబోయే 2024 ఎన్నికల్లో విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ భుజస్కంధాలపై ముఖ్యమంత్రి వేసినట్టుగా తెలుస్తోంది. విశాఖ అన్ని నియోజకవర్గాలలో అభ్యర్థులను కేటాయిస్తున్నందుకు వైసీపీ నాయకులు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరినట్లు తెలుస్తోంది.

## విశాఖ తూర్పు ఎమ్మెల్యే సీటు యాదవ సామాజిక వర్గానికి కేటాయింపు

5వ పేజీ తరువాయి

నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారని, విశాఖ తూర్పు నియోజకవర్గంలో రేపు జరిగే జనరల్ ఎన్నికలలో యాదవ కులానికి కేటాయిస్తున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారని యాదవ కులానికి విశాఖ తూర్పు నియోజకవర్గాన్ని కేటాయిస్తున్నందుకు గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని అన్నారు. యాదవుల కులానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని ఇప్పటికే తూర్పు నియోజకవర్గంలో మేయర్ వీఎంఆర్డీఏ చైర్మన్‌తో పాటు ఒక ఎమ్మెల్సీ యాదవ కులానికి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## శ్రీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమూల్యం

5వ పేజీ తరువాయి

ప్రసాదమైన కరివేపాకు రైస్ లేదా టమాటో రైస్‌ను సిబ్బందికి అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి (క్రైమ్) జి.నాగన్న, ట్రాఫిక్ ఏడీసీపీ షేక్ ఆరిఫ్ ఉల్లా, ట్రాఫిక్ ఏసీపీ భీమారావు, ట్రాఫిక్ ఉన్నతాధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణాసియాలో ప్రగతిపథంలో సాగుతున్న ప్రజాస్వామ్య దేశం ఇండియా

5వ పేజీ తరువాయి

కాదు. ఎన్నికైన ప్రభుత్వాలను ఆర్మీ చీఫ్‌లు సైనిక తిరుగుబాటు ద్వారా రద్దు చేసి సైనిక పాలన విధించిన సందర్భాలు ఈ దేశంలో నాలుగుసార్లు ప్రజలు చూశారు. నిరంతర సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్‌ను కూడా విఫల రాజ్యంగా అంతర్జాతీయ నిపుణులు పరిగణిస్తారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇండియాలో మాదిరిగా పాకిస్తాన్‌లో ఒక రాజ్యాంగం అమలులో లేదు. ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రకటించిన పాకిస్తాన్‌లో మొదటి రాజ్యాంగాన్ని 1956లో అమలులోకి తీసుకొచ్చారు. కాని సైనిక తిరుగుబాటు ద్వారా దాన్ని 1958 రద్దు చేశారు. 1962 మరో రాజ్యాంగం రూపొందించారు. గాని దాని అమలును 1969 లో నిలిపి వేశారు. సైనిక పాలకులు, 1972లో పూర్తిగా దాన్ని రద్దు చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్నది 1973లో రూపొందించిన రాజ్యాంగం, దాన్ని సైతం తర్వాత సైనిక నియంతలు సస్పెండ్ చేసి పక్కన పెట్టిన సందర్భాలున్నాయి. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి గొప్ప ప్రజాస్వామ్య దేశంగా నిలబడిన దేశాలన్న దక్షిణాసియాలో లేదా భారత ఉపఖండంలో ఇండియా ఒక్కటే జయప్రదంగా నడుస్తున్న ప్రజాతంత్ర దేశం 73 ఏళ్ల క్రితం దేశాన్ని గణతంత్రరాజ్యంగా మలిచిన భారత రాజ్యాంగం ఒక్కటే ఇప్పటి వరకూ అమలులో ఉంది. అవసరమైనప్పుడు దానికి కొన్ని సవరణలు జరిగినా రాజ్యాంగాన్ని నిరంతరం అనుసరించే భారత ప్రభుత్వ వ్యవస్థ ముందుకు సాగుతోంది. [illegible]

## గౌరమ్మను దర్శించుకున్న విప్ ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ గైరమ్మ అమ్మవారి పండుగ ఘనంగా జరిగింది. ఈ పండగ మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ వారు ధర్మశ్రీని సత్కరించారు. అనంతరం జరిగిన గైరమ్మ సారి ఊరేగింపు కూడాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విజే పురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

మాడుగుల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మాడుగుల మండలం, విజే పురం గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇదేం ఖర్మ- మా రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవిజి కుమార్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హిందువులకు సంక్రాంతి పండుగకు సంక్రాంతి కానుక, క్రిష్టియన్స్‌కి క్రిస్మస్ కానుక, ముస్లిం సోదరులకు రంజాన్ తోపా ఇచ్చేవారు. అలాంటిది ఈ దుర్మార్గపు ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పథకాలను అన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రజలందరికీ అన్యాయం చేసిందిన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు పేదలందరి కడుపు నింపడానికి అన్నా క్యాంటిన్లు పెట్టి ఐదు రూపాయలకే భోజనం పెట్టారు. అలాంటిది ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎత్తివేశారు. అన్న క్యాంటీన్‌ను ఎత్తివేసి పేదలందరి కడుపు కొట్టింది ఈ ప్రభుత్వం అని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజలు ఈ ప్రభుత్వం చేస్తున్న పాలనలో అభివృద్ధి ఎక్కడ లేకపోవడం వల్ల ఇదేం కర్మ నా రాష్ట్రానికి పట్టింది అనే నినాదం అందరి నోట విని పిస్తుందన్నారు. ఈ రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించి సైకో పాలనకు గుడ్ బై చెప్పి, సైకిల్ పాలన తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి కుమార్ గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజలను కలిసి ప్రతి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మళ్లీ మన చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటే గానీ మనందరి కష్టాలు తీరుతాయని ముక్తకంఠంతో చెప్పారు. రాబోయే ఎలక్షన్స్‌లో మాడుగుల నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగురవేసి, తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, సర్పంచ్ చామంతుల జయరామ్, క్లస్టర్ ఇంచర్జెలు పుప్పాల రమేష్, గొల్లవెల్లి శ్రీ రామూర్తి, నియోజకవర్గం పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ జురెడ్డి రాము, యూనిట్ ఇన్‌చార్జ్‌లు మధ్య బాబ్జి, జెల్లి సూర్యప్రకాశరావు, సుంకర సింహాచలం నాయుడు, సేనాపతి వెంకట రమణ, యండపల్లి జగ్గారావు, కోలా రాము, చిన్న శ్రీను, పెంట దుర్గ రాజు, చంటి, కొండబాబు రాము, అప్పారావు, సంతోష్, బాలాజీ, శివ, రాజుబాబు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైకుల్లో పెట్రోల్ చోరీ.. తెలిసిన వారి పని అంటున్న బాధితులు

మాడుగుల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మాడుగుల గ్రామంలో మరల మోటార్ సైకిల్‌లో పెట్రోల్ చేసే సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి. మరల తాజాగా కదా రెండు రోజుల నుంచి కూడా బైకుల్లో పెట్రోల్ ధర చేస్తున్నారని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈనెల 16వ తేదీ రాత్రి మాడుగుల బొడ్డు వారి వీధి పెదకొమటి పేట ప్రాంతాల్లో పలు బైకుల్లో పెట్రోలు చోరీ చేశారు. పోలీసు వారు తగు నిఘా ఉంచి ఆగంతుకుల ఆట కట్టించాలని స్థానికులు కోరుతున్నారు. కోట్టేడ నానాజీ, ఉప్పుల్ రమేష్, పెద్దపల్లి రాము, రవి, తదితరుల వాహనాలు తోపాటు మరికొన్ని వాహనాల్లో పెట్రోల్ ధర జరిగిందని తెలిపారు.

## డా.ఔసఫ్ సయీద్ నేతృత్వంలోని విశాఖపట్నాన్ని సందర్శించనున్న ప్రతినిధి బృందం

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

సెక్రటరీ (సిపివి) అండ్ (ఓఐఎ), డా.ఔసఫ్ సయీద్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం బ్రహ్మకుమార్, జాయింట్ సెక్రటరీ (ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్) అండ్ ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ టి.ఆర్మ్ స్ట్రాంగ్ చాంగ్సన్, జాయింట్‌తో కలిసి వచ్చాయని సెక్రటరీ (పిఎస్పీ) అండ్ చీఫ్ పాస్‌పోర్ట్ ఆఫీసర్, ఈ నెల 18-20 తేదీలలో స్టేట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ కోసం విజయవాడ, విశాఖపట్నాన్ని సందర్శిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాల పనితీరును బలోపేతం చేయడం, చలనశీలత, వలసలకు సంబంధించిన అన్ని విషయాలను సమీక్షించడం, ఆంధ్ర ప్రదేశ్ నుండి శ్రామిక శక్తికి ఉపాధి అవకాశాలు, ఎన్‌ఆర్ఐ సమస్యలు, నైపుణ్యం, నైపుణ్యం సమస్యలు అలాగే చట్టవిరుద్ధమైన విషయాలపై సమీక్షించడం ఈ పర్యటన లక్ష్యమని గృహ కార్మికుల నియామకం, ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతంలో తదితర అంశాలపై సమీక్షిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగిశాక ప్రతినిధి బృందం 20న గురువారం విశాఖపట్నం ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రాంగణంలో మధ్యాహ్నం 12గం. కు ప్రెస్ మీట్‌ను నిర్వహించి ఈ పర్యటనకు సంబంధించిన విషయాలను వివరిస్తారని తెలిపారు.

## నాగులపల్లిలో జరిగిన ఘటన ఆధారంగా ఆ కుటుంబ సభ్యుల పరిస్థితిని ఆరా తీసిన ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



కొద్ది రోజుల క్రితం మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో జరిగిన ఘటనకు సంబంధించి వ్యవహారంపై ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు)ని విశాఖపట్నంలోని వారి ఇంటి వద్ద కలిసిన మల్ల శివాజీ, వాళ్ళ అన్నయ్య మల్ల సాయి కొందరు దుష్టశక్తులు చెప్పిన మాటలు విని తెలిసి తెలియని వయసులో ఆ విధంగా ప్రవర్తించినందుకు క్షమించమని కోరిన నేపథ్యంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు శివాజీని వారి కుటుంబ పరిస్థితుల గుర్చి అడిగి తెలుసుకున్నారు. శివాజీ ఎమ్మెల్యేతో వారికి సొంతిల్లు లేదని వాళ్ళ అన్నయ్యకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరడమైనది తక్షణమే స ్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఇల్లు మంజూరు చేయమని చెప్తూ అచ్చుతాపురం ఏపీఎస్ ఈజెడ్‌లో గల ఒక ప్రముఖ కంపెనీ నందు శివాజీ అన్నయ్యకు ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇవ్వడం అయినది.

## 25 వరకు ఏయూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ దరఖాస్తు గడువు

### - మే 3న రాష్ట్ర వ్యాప్తంగా 6 నగరాలలో పరీక్ష నిర్వహణ-రూ. 750 అపరాధ రుసుముతో 30 వరకు దరఖాస్తు గడువు



విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే ఆఈట్ 2023 దరఖాస్తు గడువు ఈనెల 25తో ముగియనుందని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. సోమవారం ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆఈట్ 2023 నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేశామని ఇంటర్ విద్యార్హత కలిగిన ఇంటర్ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు రూ. 750 అపరాధ రుసుముతో ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మే 3వ తేదీన విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడపలో ఏర్పాటు చేసిన 30 పరీక్ష కేంద్రాలలో పరీక్షను నిర్వహించిన మే 5వ తేదీన ఫలితాలు విడుదల చేస్తామన్నారు. ఈ కోర్సులో చేరిన విద్యార్థులు నాలుగు సంవత్సరాల అనంతరం బిటెక్ డిగ్రీతో వెళ్లే అవకాశం ఉందన్నారు. విద్యార్థి కోరితే ఎంటెక్ కోర్సును సైతం పూర్తిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. ప్రస్తుత ఆఈట్ 2023 ద్వారా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో 360, ఇసిఈలో 60, మెకానికల్ జరుగుతుందన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు వెంటనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల నుంచి 1250కి పైగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ జరిగాయన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో అత్యధికంగా రూ. 84 లక్షల వేతనంతో ఒక విద్యార్థిని ఉపాధి అవకాశాన్ని సాధించిందన్నారు. సైన్స్ కళాశాల నుంచి 850మంది ఇప్పటికే ఉపాధి అవకాశాలు సాధించారని వీరికి త్వరలో ప్లేస్‌మెంట్ లెటర్స్ వారి తల్లిదండ్రుల సమక్షంలో అందించే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఏయూలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా వివరించారు. ఆ హబ్, ఏయూ డిజిటల్ జోన్ భవనం, ఏయూ ఫార్మశీ ఇంక్యుబేషన్ సెంటర్ ల ప్రత్యేకతలను వివరించారు. వీటికి సంబంధించిన సంక్షిప్త వీడియోలను ప్రదర్శించారు త్వరలో క్యాంపస్ విజిట్ ఏర్పాటు చేస్తామని, మీడియా మిత్రులు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రవేశాల సంచాలకులు ఆచార్య డిఏ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త, మరింత శక్తివంతమైన సూపర్ క్యారీని పరిచయం చేసిన మారుతి సుజుకీ

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ తమ అభివృద్ధి చేయబడిన లైట్ కమర్షియల్ వెహికల్ సూపర్ క్యారీ ఆరంభాన్ని ప్రకటించింది. నాణ్యత సామర్థ్యానికి విలువనిచ్చే వారి కోసం సూపర క్యారీని మారుతి సుజుకీ ఆధునిక 1.2లీ, కే-సీరిస్ డ్యూయల్ జెట్, డ్యూయల్ వీవీటి ఇంజన్ మద్దతు చేసో ్తంది. ఇది 4 సిలిండర్ ఇంజన్ మద్దతు ఇస్తుంది ఇప్పుడు అది పెట్రోల్ వేరియంట్‌లో 59.4 కెడబ్ల్యు ఎట్ దిరేట్ 6000ఆర్‌పిఎం. ఈ సందర్భంగా కొత్త సూపర్ క్యారీ ఆరంభోత్సవం గురించి మాట్లాడుతూ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి మార్కెటింగ్ సేల్స్ మారుతి శశాంక్. మారుతి సుజుకీ కస్టమర్ అంచాలను మించిన ఉత్పత్తులను అందించడంలో ఎల్లప్పుడూ విశ్వవిస్తుందన్నారు. సూపర్ క్యారీ ఎస్-సీఎన్టీ వేరియంట్ వలక్షణమైన 5లీ అత్యవసర పెట్రోల్ ట్యాంక్‌ను నిర్వహిస్తోంది. కస్టమర్స్‌కు మనశ్శాంతిని అందిస్తోంది. ఈకామర్స్ కొరియర్ ఎఫ్ఎంసీజీ సరుకులు పంపిణీ చేయడం వంటి పలు లక్ష్యాలు కోసం ఉపయోగించబడానికి ఉద్దేశ్యించబడింది.

## అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 37 ఫిర్యాదులు

అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాల యంలో ఏ ప్రిల్ 17న జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకొని సంబందిత పోలీసు అధికారులతో మాట్లాడి వారి సమస్యలకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

## పాండ్రంగి గ్రామ జట్లమ్మ తల్లి అమ్మవారు పండుగలో ప్రజాప్రతినిధుల జోక్యం తగదు

పద్మనాభం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, పాండ్రంగి పంచాయితీ ప్రజల ఇలవేల్పు శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారు పండుగలో నియోజకవర్గస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల జోక్యం తగదని పద్మనాభం మండలం సీనియర్ వైసీపీ నాయకులు పాండ్రంగి పంచాయితీ వాస్తవ్యులైన ఆర్ఎస్ సిఎల్ సన్యాసిరాజు తన నివాసంలో చెప్పారు. పాండ్రంగి గ్రామంలో 2022 సంవత్సరము మే నెలలో జట్లమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని పునర్ నిర్మించామని ఈ సంవత్సరంతో ఐదు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఈ సంవత్సరం ఉగాదినాడు పంచాంగ శ్రవణం సమయంలో చర్చించి 2023 మే రెండవ తేదీన అమ్మవారి సిరిమాను పండుగ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 2023 ఏప్రిల్ 8వ తేదీన పిన్నింటి వారి కల్లాల నుండి సిరిమాను తీసుకురావడానికి 2023 మే 2న అమ్మవారి పండుగ చేయడానికి నిర్ణయించుకున్నామన్నారు. సిరిమాను తేవడానికి మేమందరం సిద్ధంగా ఉంటుండగా ఈ మేరకు ఏప్రిల్ 7వ తేదీన రాత్రి 9 గంటలకు పద్మనాభం పోలీస్ స్టేషన్ సిఐ తనకు ఫోన్ చేసి సిరిమాను తీసుకురావడానికి వీలులేదని జట్లమ్మ తల్లి పండుగను నిలిపివేయాలని హుకుం జారీ చేశారు. గ్రామంలోని సర్పంచ్‌కు ఇతర పెద్దలతో పండగ విషయాలను చెప్పకపోవడంతో మీ ఇష్టానుసారం పండుగను ఏ విధంగా నిర్వహిస్తారని నిలుపుదల చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని తెలిపారని చెప్పారు. జట్లమ్మ తల్లి అమ్మవారి పండుగను గత మూడు వందల సంవత్సరముల నుండి తరతరాలుగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నామని అలాంటిది వైఎస్ఆర్సిపి పార్టీలోని కొందరు రాజకీయ నాయకులు రాజకీయం చేసి పండగ జరగకుండా నిలిపివేశారని వీరికి భీమిలి నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ ఇన్‌చార్జ్‌తో పాటు మండల నాయకులు కూడా పండుగ నిలుపుదలలో మద్దతుగా నిలిచారని ఈ సందర్భంగా తెలిపారు. గత మూడు వందల సంవత్సరాలుగా సాంప్రదాయ బద్ధంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుగుతున్న జట్లమ్మ తల్లి అమ్మవారి పండగను రాజకీయరంగుతో సాంప్రదాయానికి విరుద్ధంగా ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నిలిపివేయించడం చాలా దారుణమైన దుశ్చర్యని ఈ సందర్భంగా తెలియపరిచారు.

## ఆనందపురం కూడలి ట్రాఫిక్ సమస్యలపై ఆర్డీవో పరిశీలన

ఆనందపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ఆనందపురం కోడలిలో రోడ్డు విస్తరణలో భాగంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఫిర్యాదుపై సోమవారం ఆర్డిఓ భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ట్రాఫిక్ నివారణ చర్యలు ఏరకంగా చేపట్టాలి వ్యాపారస్తుల సమస్యలను ఏ రకంగా పరిష్కరించాలని తహశీల్దార్ రామారావు స్థానిక నాయకులు కోరాడ రాజబాబుతో పాటు పలు సంఘ నాయకులతో చర్చించారు. త్వరలో సరైన మార్గాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

### చిరు వ్యాపారస్తులకు తగిన న్యాయం చేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి...

భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆనందపురం మండలం వేములవలస కూడలిలో నేషనల్ హైవే వారు నిర్మించిన రోడ్డు, బ్రిడ్జి వల్ల స్థానికంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై అఖిలపక్షం సమావేశం నిర్వహించి ఆర్డిఓ స్థానిక తహశీల్దార్ ఎంపీడీవో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు స్థానిక నాయకులు సమావేశమై స్థానిక సమస్యలపై చర్చించారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి చిరు వ్యాపారులు వారి వ్యాపారాలను కొనసాగించుకోవడానికి వీలు పడే విధంగా కూడలిలో స్థల కేటాయింపు జరగాలని రోడ్డు ఇరువైపులా సిమెంట్ కాలువలు ఏర్పాటు చేయాలని సర్వీస్ రోడ్డు వెల్లంకి వరకు కలపాలని రోలింగ్ బస్సు కాంప్లెక్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని పలు డిమాండ్లను అధికారులు దృష్టికి కోరాడ రాజబాబు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘం నాయకులు వ్యాపారస్తులు చిల్లర వర్తకులు పాల్గొన్నారు.

## వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రజలకు విశ్వాసం కలిగేలా సిబిఐ పాత్ర

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మాజీ పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎట్టకేలకు నిందుతులను గుర్తించి అరెస్టులు చేస్తున్న సిబిఐ అధికారులకు నా ధన్యవాదములు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి ఐదు ఏళ్లుగా విచారణ చేస్తున్నప్పటికి ఎట్టకేలకు నిందితులను అరెస్టులు చేసి ప్రజల్లో ఉన్న అపోహలకు సిబిఐ తెరతీసిందని అన్నారు. సిబిఐ, న్యాయ వ్యవస్థ మీద ప్రజల్లో అపారమైన గౌరవం పెరిగేవిధంగా తుది తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం సిబిఐ అధికారులు వై.ఎస్.భాస్కర్ రెడ్డిని అరెస్టు చేయడం, అదేవిధంగా దర్యాప్తు దూకుడు పెంచడం శుభపరిణామమని అన్నారు. ఇంకా ఎంతమంది నిందితులు అయితే ఉన్నారో రాజకీయ వత్తిడులను పక్కనపెట్టి అందరికీ శిక్ష పడేవిధంగా దర్యాప్తు చేయాలని అప్పుడే హత్యకు గురైన వివేకానంద రెడ్డి ఆత్మకు శాంతి చేకూరుతుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించిన నిందితులు ఎవరో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు తెలిసి రావాలని గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ హత్యను చేయించారని, గుండెపోటుతో చనిపోయారని రకరకాలుగా వార్తలను సృష్టించిన మహా డ్రామా బాబులకు ఇప్పటికైనా తెలియవచ్చిందని అన్నారు. సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేస్తున్న సమయంలో సంబంధిత అధికారులపై కేసులు పెట్టడం, రాష్ట్రంలో ఉండే కార్యక్రమాలు అన్నింటిని వాయిదా వేసుకొని అర్జంటుగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలసి కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారని అన్నారు. నాడు హత్య ఉదాంతాన్ని వేరే వారిపై నెట్టినవారు నేడు ఎందుకు మౌనం వహిస్తూ ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. హత్యకు కారణమైన వారికి కఠినంగా శిక్ష అమలు చేయాలని, హత్యకు ఏ రాజకీయ నాయకుని ప్రమేయం ఉన్నా ఆత్మ పరిశీలన చేసుకొని తక్షణమే తన పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.

## గిరిజన ఎంపీ ఎమ్మెల్యేలు ఆదివాసీలుగా ఆలోచించండి

### ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే నోరు మెదపరేం? -ఆదివాసీల ఓట్లతో గెలిచి ఆదివాసీలకు వెన్నుపోటు పొడవడం బాధాకరం : ఆదివాసి జేఏసీ

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త




గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్‌లు ఆది వాసిలుగా ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు అన్నారు. ఎస్టీలకు ఇంత అన్యాయం జరుగుతుంటే గిరిజన ఎంపీ ఎమ్మెల్యేలు కనీసం స్పం దించకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని మండిపడ్డారు. ఆదివాసీల ఓట్లతో గెలిచి ఇప్పుడు ఆదివాసులకు వెన్నుపోటు పొడవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దమ్ముంటే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం దేవరాపల్లిలో జరపాలని దేవరాపల్లి సర్పంచ్ విసిరిన సవాల్‌ని స్వీకరించి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి 17వ తారీఖున తన పర్యటనను ఖరారు చేయగా ఎమ్మెల్యేను అడ్డుకోవడానికి పంచాయితీ ప్రజలతో పాటు ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు స్వగ్రామమైన దేవరాపల్లిలో ఎమ్మెల్యే రాక కోసం ఎదురుచూశారు కానీ ఎంతకీ ఎమ్మెల్యే రాకపోవడంతో వైఎస్సార్ సిపి స్టిక్కర్ గ్యాంగ్‌ను బహిష్కరిస్తున్నాం అనే ప్లెక్సీలను పట్టుకొని, బోయవాల్మీకులను, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గిరిజనుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న గొప్ప ప్రజా ప్రతినిధి నువ్వని సర్పంచ్‌ని హత్తుకొని అభినందించారు. గతంలో సిరిబాల బుజ్జిబాబు సర్పంచ్‌గా మొట్టడం రాజబాబు ఎంపీటీసీగా పని చేశారు. రాజబాబుని ఎంపీపీ చేయాలనుకున్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ అడ్డుపడ్డారు. ఆ తర్వాత ఎమ్మెల్యేగా ఒక్క రోజు కూడా దేవరాపల్లిలో అడుగు పెట్టనీయలేదు. రాజబాబు మాట్లాడుతూ బోయ వాల్మీకులను, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో కలపాలనే అసెంబ్లీ తీర్మానాన్ని సమర్ధించిన ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నామనే అహంకారంతో ఉన్నారని, పదవులు శాశ్వతం కాదని, జాతి ముఖ్యమని, పార్టీ కార్యక్రమాలు చేస్తూ జాతిని అవమానపర్చొద్దని అన్నారు. దారకొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చొద్దని ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడలేకపోతున్నారనీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తూబెరి కుమారి, మాజీ ఎంపీటీసీ ముక్కలి రమేష్, సాగిన కాంతమ్మ, సాగిన గంగాభవానీ, మొట్టడంరామక్రిష్ణ, బోండ్ల చిరంజీవి, వంతల చంటిబాబు, పాతున లక్ష్మణరావు, సాగిన రంగారావు, తగ్గి శ్రీరాములు, ఇంగువ రామరావు, వడేల పాండురాజులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## జీకేవీధి సచివాలయంలో గ్రామసభ నిర్వహణ

### పలు ప్రభుత్వ పథకాలపై వివరించిన సర్పంచ్ సుభద్ర

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండలంలో జీకేవీధి పంచాయితీ సచివాలయంలో సోమవారం స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీలో నూతనంగా ఎన్ఆర్ఈజీఎస్‌లో పనుల గురించి, నూతన గృహాల నిర్మాణాలపై చర్చించారు. గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరైన నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని యంత్ర సేవ పథకంలో రైతులందరూ వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సాంకేతిక సమస్యలతో లబ్ధి చేకూరని ప్రజలు సచివాలయ సిబ్బందిని సంప్రదించి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కే.రాంబాబు, ఎంపీటీసీ రాజులమ్మ, వార్డు మెంబర్, కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు




ఎస్.రాయవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు జగనన్న వల్లే సాధ్యమవుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని గుడివాడ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో ఇంటింటికి ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు వాటి పనితీరుపై పలువురు లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైనవారు ఉండి పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే అధికారులను సంప్రదిస్తే పరిశీలించి సకాలంలో సమస్యలు పరిష్కరించి వెంటనే అందేలా చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో మరల జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలని గ్రామస్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి, ఎంపీపీ లోవలక్ష్మి, వైస్ ఎంపీపీ అప్పన్న, పార్టీ సీనియర్ శ్రీపతిరాజు, చేకూరి శ్రీరామ రాజు, పోలిశెట్టి పెద ఈశ్వర్రావు, నూకి నాయుడు, కొణతాల శ్రీనివాసరావు, మాతా గురునాథరావు, కొర్ని రాజా రమేష్, మల్లె లోవరాజు, ప్రసాద్, మామిడి చంటి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యాధిపై అవగాహనా ర్యాలీ



ఎస్.రాయవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఎస్.రాయవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ విద్యార్థులతో కోవిడ్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మలేరియా ఇన్‌చార్జి నోడల్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, సామాజిక దూరం పాటించాలని, శానిటైజర్‌తో చేతులను తుడుచుకోవాలని, ఇటువంటి పలు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కరోనా మహమ్మారిని మన గ్రామం నుండే కాక మన దేశం నుండి కూడా తరిమేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటిద్దాం పాటిద్దాం సామాజిక దూరం పాటిద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.వాసంతి, ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వర్రావు, హెల్త్ ఆఫీసర్లు కొండబాబు, వై.అనూష, సచివాలయం హెల్త్ సెక్రటరీలు నూకరత్నం, శ్రీరాములు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కీటక జనిత వ్యాధులు నియంత్రణా కార్యక్రమం

### కలిసి అడుగు ముందుకు వేయండి.... మలేరియా నుంచి విముక్తి పొందండి : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త

కీటక జనిత వ్యాధుల నియంత్రణకు, మలేరియా నియంత్రణకు మొదటి విడత దోమలమందు (ఏసిఎం- 5%) స్ప్రేయింగ్ ప్రతి ఇంట్లో పక్కాగా జరగాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం పాడేరు మండలం కే.కుమ్మరిపుట్టు వీధిలో మలేరియా నియంత్రణ స్ప్రేయింగ్‌ను కలక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ అందరం కలసి ముందు అడుగు వేద్దామని తద్వారా మలేరియా నుండి విముక్తి పొందుదామని పిలుపునిచ్చారు. జిల్లాలోని 59 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల సుమారు 79 వేల ఇళ్ళల్లో స్ప్రేయింగ్ జరుగుతోందని, ప్రతి మండలంలో రెండు స్ప్రేయర్లు, నాలుగు బృందాలతో 45 రోజులలో స్ప్రేయింగ్ పూర్తి కావాలని, తదనుగుణంగా ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంట్లో స్ప్రేయింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాలలో చేసి మొత్తం చేసినట్లు నివేదికలు అందిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక సర్పంచ్, వాలంటీర్, ఆశ కార్యకర్తల సహకారం తీసుకొని శతశాతం స్ప్రేయంగ్ నిర్వహించాలన్నారు. మలేరియా నియంత్రణ పట్ల ప్రజలలో విస్తృత ప్రచారం గావించాలన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది ఎదురైన సమస్యలపై ఆరా తీసిన కలక్టర్ ఆ సమస్యలను ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్ప్రేయింగ్‌కు ముందు రోజు కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, హెల్త్ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించి తగు సూచనలు జారీ చేయాలని, గ్రామాల వారీగా సూక్ష్మ ప్రణాళిక రూపొందించి వైద్యాధికారి ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. స్ప్రేయింగ్ సిబ్బందికి ప్రతి పది రోజులు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, డి.ఎం.హెచ్.ఓ డా.జమాల్ బాషా, టిబి నియంత్రణాధికారి డా.విశ్వేశ్వర నాయుడు, జిల్లా మలేరియా నియంత్రణాధికారి సాంబమూర్తి, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ, మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డా.గోపాలకృష్ణ, శేషయ్య దొర, స్థానిక హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, కృష్ణవేణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## యూనియన్ సభ్యుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



పాడేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

శ్రీ మోద ఉమానీలకంఠేశ్వర ఎలక్ట్రీషియన్, ప్లంబర్స్ అసోసియేషన్ సభ్యులైన ఒలిబిరి సతీష్, తల్లి పెద్దఖర్మ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, అధ్యక్షులు పొత్తూరి బబ్లూ, ఉపాధ్యక్షులు సరమండ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి సందరి దామోదరం, మధు, సత్యారావు, సింహాద్రి, శేఖర్, సన్యాసి రావు, బాలరాజు, సతీష్, కుమార్ పాల్గొని యూనియన్ తరుపున ఆర్థిక సహాయం రూ.3వేలు, వ్యక్తిగతంగా మరో రూ.3వేలు మొత్తం రూ.6వేలు ఆర్థిక సహాయం చేశారు.

## వృద్ధురాలికి నిత్యావసర వస్తువుల అందజేత



భీమునిపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

భీమిలి, జీవీఎంసీ 3వ వార్డు గొల్లవీధి వాస్తవ్యులు కుప్ప నర్సయ్యమ్మ వృద్ధురాలికి అందరి సహాయ సహకారాలతో నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డి, జి.పోలిరాజు పాల్గొన్నారు.

## కార్మికుల కష్టాన్ని చెల్లించని జ్యూట్ యాజమాన్యానికి బుద్ధి చెప్పాలి



భీమునిపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

చిట్టివలస జ్యూట్ కార్మికులు కష్టాన్ని చెల్లించకుండా బాధ పెడుతున్న జ్యూట్ యాజమాన్యానికి బుద్ది చెప్పాలని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. 19న ఛలో లేబర్ కమిషనర్ కార్యాలయానికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. చిట్టివలస జ్యూట్ కార్మికులకు చెల్లింపులు చేయకుండా స్థలం అమ్మకం చేసుకోవడం అడ్డుకోవాలన్నారు. ఎ.ఐ.టి.యు.సి. యూనియన్ నాయకులు అల్లు బాబురావు, కొండపు ఈశ్వరరావు, కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు ఎం.ఆదినారాయణ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, టిఎన్‌టియుసి నాయకులు ఎం.దేవుళ్ళు, నరవ రామారావు చిట్టివలస జ్యూట్ ప్రాంగణంలో కార్మికుల పరిస్థితులపై చర్చించారు. మార్చి 31 నాటికే మొత్తం చెల్లింపులు పూర్తి చేస్తామని ప్రకటించిన చిట్టివలస జ్యూట్ యాజమాన్యం చాలామంది కార్మికులకు డబ్బులు చెల్లించకుండా, చెల్లింపులు పూర్తి చేశామని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుతో చెప్పడం తీవ్రమైన విషయంగా కార్మిక సంఘాలు మండిపడ్డాయి. ఎఐటియుసి నాయకులు అల్లు బాబురావు మాట్లాడుతూ కార్మికుల కష్టాన్ని దోచుకొని జ్యూట్ యాజమాన్యం ఏం బావుపడుతుందని అన్నారు. పదే పదే కార్మిక డబ్బులు చెల్లించమని అడిగిన కార్మిక సంఘాల నాయకులు మామూలు కోసం అరుస్తున్నారని అనడం దుర్మార్గమని అన్నారు. ఏ నాయకుడికి యాజమాన్యం డబ్బులు ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 19న లేబర్ కమిషనర్ కార్యాలయానికి చెల్లింపులు రాని కార్మికులు హాజరై యాజమాన్యం దుర్మార్గం బయట పెట్టాలన్నారు. అన్ని కాగితాలు సమర్పించిన పి.ఎఫ్.లు చెల్లింపులు జరపలేదని చెప్పారు. పదవి విరమణ పొందిన కార్మికులు పెన్షన్ అప్లికేషన్లు చేశారని అన్నారు. ఫ్యాక్టరీలో ఎల్.ఐ.సి.లు, ఫిక్సెడ్ డిపాజిట్లు మొదట అసలు చెల్లిస్తామని చెప్పి, వడ్డీ ఇవ్వమని చెప్పి ఫిక్సెడ్ డిపాజిట్ ఒరిజినల్ సర్టిఫికెట్లు గుమస్తాల నాయకులు ద్వారా సేకరించిన యాజమాన్యం అసలు కూడా చెల్లించమని మొండిగా వ్యవహరించడంపై కార్మిక సంఘాలు తగిన బుద్ది చెప్పాలన్నారు. కొండపు ఈశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీలో మారు పేర్లతో పని చేసిన కార్మికులు డబ్బులు న్యాయపరంగా సాధించాలన్నారు. కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు దల్లి అప్పల రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు కలిసి కార్మికుల చెల్లింపుల కోసం ఆయన యాజమాన్యంతో మాట్లాడి అందరికి చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారన్నారు. టిఎన్‌టియుసి నాయకులు ఎం.దేవుళ్ళు మాట్లాడుతూ చిట్టివలస జ్యూట్ కార్మికులకు అన్యాయం జరుగుతున్నారు. కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై ఆందోళన తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్ల ఆదిరెడ్డి, రాంపెడి తదితరులు పాల్గొన్నారు.



డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రైల్వే డీఆర్ఎం అనూప్ సత్పతి (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## స్పందనలో నాలుగు అర్జీలు



భీమునిపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 04 అర్జీలు వచ్చినట్లు కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-01, ఇంజనీరింగ్ విభాగానికి-02, రెవెన్యూ విభాగం-01 వచ్చాయని తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని తెలిపారు.

## వాగ్వివాదాల మధ్య విజయవంతంగా ముగిసిన ఆర్అండ్ఆర్ గ్రామ సభలు



కూనవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

కూనవరం, టేకులబోరు గ్రామాలకు సంబంధించి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గ్రామసభ వాగ్వివాదాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఆర్అండ్ఆర్ (రిహాబిటేషన్ రీ సెటిల్మెంట్)కు సంబంధించిన లిస్టులో వచ్చిన అపోహలను తొలగించడానికి ఈ గ్రామ సభలను సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఆర్ అండ్ ఆర్ లిస్టులో అర్హులు కాని వారు ఎవరైనా ఉంటే కంప్లయింట్ బాక్సులో తెలుపవచ్చునని, ఇందుకు సంబంధించిన కంప్లైంట్ల బాక్సులు సచివాలయం, తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. అలాగే చనిపోయిన వారి పేర్లు తొలగించడం, అర్హులైన వారి పేర్లు నమోదు చేయడం జరుగుతుందని, ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగదని తహశీల్దార్ అనసూయ తెలిపారు. అర్హులైన వారందర్నీ నమోదు చేసి ఫైనల్ లిస్ట్ తయారుచేసి మళ్లీ గ్రామసభను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు స్థానిక తహశీల్దార్‌తో పాటు వీఆర్‌పురం తహశీల్దార్ శ్రీధర్, జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ, ఎంపీటీసీలు కొమ్మాని అనంతలక్ష్మి, బండారు సాంబశివ, స్థానిక సర్పంచ్ కట్టం రాజమ్మ, గ్రామ కార్యదర్శి సురేష్, వీఆర్వో వెంకన్న, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై వెంకట్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రచార భేరి గోడపత్రిక విడుదల



అరకులోయ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

నరేంద్ర మోడీని గద్దె దించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఎం, సిపిఐ పార్టీ ప్రచారభేరిలో భాగంగా ముద్రించిన గోడపత్రికను సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ దేశంలో మతోన్మాధ శక్తులు పెట్రేగిపోయి దళిత, గిరిజన మైనారిటీలపై ప్రత్యక్ష దాడులకు బిజెపి దిగుతున్న తరుణంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ, స్వతంత్ర ఫలాలు అందరికీ అందే విధంగా మరో స్వతంత్ర పోరాటానికి ప్రతి ఒక్కరు పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, నిత్యావసర సరుకులు విపరీతంగా రేట్లు పెంచి పేదల జీవితంలో గుదిబండగా మారిన బిజెపిని వెంటనే గద్దె దించాలని ప్రచారం జరుగుతుందన్నారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే ప్రాంతం, ఒకే భాష అంటూ రాజకీయ ప్రయోజనం కోసం దేశ ఐక్యతను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు ఐక్యం కావాలని సిపిఎం పిలుపు నిచ్చిందన్నారు. గిరిజన హక్కులు, చట్టాలను తుంగలో తొక్కుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బోయలను ఎస్టీ జాబితాలో కలపాలన్న తీర్మానం వెంటనే వెనక్కి తీసుకోవాలని, నూతన అడవి పాలసీ విధానం, నూతన ఎడ్యుకేషన్ పాలసీ విధానం రద్దు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ అరకు వేలి మండల కేంద్రంలో ఈనెల 25న జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం పార్టీ నాయకులు కొర్రా మగ్గన్న టి.హరి, జి.గాసి, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల అద్దెలు తగ్గించాలని వినతి



అరకులోయ ఏప్రిల్ 17, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన మ్యూజియం సమీపంలో నిర్మించిన ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాల అద్దెలను తగ్గించాలని కోరుతూ సోమవారం గిరిజన వ్యాపారస్తులు స్థానిక తహశీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగుల కొరకు నిర్మించిన ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాల అద్దెలను తగ్గించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చామన్నారు. ప్రస్తుతం ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్రతి దుకాణానికి లక్ష రూపాయలు డిపాజిట్ తో పాటు కింద ఉన్న దుకాణాలకు రూ.8 వేల అద్దె గాను, పైన ఉన్న దుకాణాలకు రూ.6 వేల అద్దె గాను నిర్ణయించినట్లు వారు తెలిపారు. అయితే ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో అనుకున్నంత రీతిలో వ్యాపారాలు లేవని, దీనివల్ల గిరిజన వ్యాపారస్తులంతా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు చెప్పారు. ఈ నేపథ్యంలో గిరిజన నిరుద్యోగుల ఆర్థిక అభివృద్ధి కొరకు నిర్మించిన ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల అద్దెలను తగ్గించేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. వాణిజ్య సముదాయంలో పైన ఉన్న దుకాణాలకు రూ.2 వేలు చొప్పున అలాగే కింద ఉన్న దుకాణాలకు రూ.3 వేల చొప్పున అద్దెను నిర్ణయించాలని వారు విజ్ఞప్తి చేశారు. కాగా వినతిపత్రం అందించిన వారిలో పాంగి మోహనరావు, చట్టు మోహన్ డిజె బాలకృష్ణ, రమేష్, సదా, సాంబయ్య, భవాని, లక్ష్మీ, ఉషా రాణి, గంగాధర్, ప్రసన్న సాగర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



మాడుగుల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మాడుగులలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్, డిఎన్ఎస్ డయాగ్నస్టిక్ సెంటర్ సంయుక్త నిర్వహణలో విశాఖపట్నం ఆరిలోవకు ఒక చెందిన హెచ్.సి.జి. క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పాలకేంద్రం వద్ద సోమవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావులు ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి క్యాన్సర్ సంబంధించిన రోగులు హాజరు కాగా వారిని హెచ్.సి.జి. వైద్యులు జి.ఇందిర వారి సిబ్బంది క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం అయినవారికి విశాఖ హెచ్.సి.జి.ఆసుపత్రిలో మరి కొన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు ఇందిర తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జి క్యూటివ్ నారాయణమూర్తి, భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ప్రతినిధులు జి.మహేష్ కుమార్, జాగాని ఈశ్వరరావు, పేలూరి కృష్ణారావు, చందు, ఎం.మణికంఠ, సిహెచ్ మధు, గండి జోగినాయుడు, యాదగిరి గోవిందా, హెచ్.సి.జి.ఎస్ సిబ్బంది కె.భవాని. కే.సుందరి పాల్గొన్నారు.

## జ్యోతిర్మయి ట్రస్ట్‌కి జిల్లాలో ఎక్కడా బ్రాంచీలు లేవు



చోడవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలంలోని అమరపురి (కోమల్లపూడి) శ్రీ జ్యోతిర్మయ బాబా ట్రస్ట్‌కు జిల్లాలో ఎక్కడ బ్రాంచీలు లేవని ఇదే ప్రధానమైన కార్యాలయం అని ట్రస్ట్ అధ్యక్షులు దేవళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గొన్నా సాయిబాబు, కార్య దర్శి వైజి వెంకయ్యలు తెలిపారు. సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో వివిధ చోట్ల బ్రాంచ్ ఆఫీసులు ఉన్నాయని చెప్పి, ఎవరైన భక్తులు దగ్గర డబ్బులు వసూలుచేసి, మోసాలకు పాల్పడిన యెడలా, ఆ వ్యక్తులకు శ్రీ జ్యోతిర్మయి ట్రస్ట్‌కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గత కొంతకాలం భక్తుల సహాయ సహకారాలతోనే ఆశ్రమం అభివృద్ధి చేస్తు న్నామన్నారు. జ్యోతిర్మయి బాబా ఇక్కడే కాలం చేసి సమాధి అయినందున ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేశామన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ డైరీ, స్థానిక సర్పంచ్ గేదెల వెంకయ్యమ్మ, డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశా మన్నారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ సహకారంతో అనకాపల్లి ఎంపీ బీవీ సత్యవతి తన ఎంపీ గ్రాంట్ నుండి రూ.20 లక్షలు మంజూరు చేశారని ఈ నిదులతో కొండపై వంటశాల నిర్మిస్తామన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం, వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. వందలాది ఔషధ మొక్కలతో సంజీ వని వనాన్ని పెంచుతున్నట్లు తెలిపారు. బాబా రచించిన దివ్య గ్రంధాన్ని ఇంగ్లీషులోకి తర్జుమా చేసి వెబ్సైట్లో అప్లోడ్ చేసి విశ్వవ్యాప్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వెంకట కృష్ణయ్య చౌదరి, శరకాన బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మెట్టలో ఘనంగా గైరమ్మ సారే ఊరేగింపు



చోడవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

బుచ్చియ్యపేట మండలంలోని బంగారు మెట్టలో సోమవారం సాయంత్రం గౌరమ్మకు సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఏడు సంవత్సరాల తర్వాత బంగారుమెట్ట, ఎల్బిపురం గ్రామస్తులు సంయుక్తంగా ఈనెల 24న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళ వాయిద్యాలతో పలు రకాల పిండి వంటలు, పండ్లు, చీర,జాకెట్టు, పసుపు, కుంకుమలతో సారె ఊరేగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గత ఏడాది అక్టోబర్ 28 నాగుల చవితిన గౌరీ పరమేశ్వరుల నిలుపు ఉత్సవం ప్రారంభించారు. నాటి నుండి గౌరీ పరమేశ్వరులకు నిత్యపూజలు చేస్తున్నారు. ఈనెల 24న అనుపోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ జడ్పిటిసి దొండ రాంబాబు వైస్ ఎంపీపీ దొండ లలిత నారాయణమూర్తి కొలిమల అచ్చం నాయుడు స్థానిక పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## మోతుగూడెం పంచాయితీలో మా నమ్మకం నీవే జగనన్నా



మోతుగూడెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మోతుగూడెం పంచాయితీ పరిధిలో వడియా క్యాంపు ఇంతులురు వాగు ఫోర్ బే క్యాంపు నందు జగన్ నువ్వే మా నమ్మకం కార్యక్రమం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నాలు పథకాలు కోసం వివరించారు. మన ప్రభుత్వం పాలన కోసం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అకేటి సీత ఉపసర్పంచ్ మీనా సుజాత మహిళా కార్యదర్శి పారుపల్లి పార్వతి వార్డ్ సభ్యులు మల్లూరి రమాదేవి వైస్సార్సీపీ నాయకులు పేపకాయల శ్రీను వేగి రాజా మంచినిశెట్టి కృష్ణ మడ్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

## 18న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మంగళవారం 18న ఉదయం 7:30గం.కు ముంచంగిపుట్టు మండల పరిధిలో దారేల సచివాలయం పెద్దపేట గ్రామంలో అరకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అధ్యక్షతన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల డైరెక్టర్లు, సోషల్ మీడియా ప్రతినిధులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, పాత్రికేయ మిత్రులు, అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా తెలియజేసుకుంటున్నామని వైఎస్ఆర్సిపి మండలి అధ్యక్షులు పాంగి మల్లికార్జున రావు అన్నారు.

## మత్స్యకార గ్రామాల్లో పూర్తిస్థాయిలో విచారణ



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలోని డివల్ పురం రాజయ్య పేట గ్రామాలతోపాటు అన్ని మత్స్యకార గ్రామాల్లో వేట నిషేధం కారణంగా పరిహారం విషయమై ఎఫ్‌డిఓ సచివాలయం సిబ్బంది సంయుక్తంగా వేట చేసే మత్స్యకారులు రిజిస్ట్రేషన్ వివరాల ప్రకారం తీర ప్రాంతంలో నివేదికలు తయారు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం లబ్ధిదారుల విషయమై పరిహారం కోసం వివరాలు సేకరించే పనిలో నిమగ్నం అయ్యారు. ఆ గ్రామాల్లో సొసైటీలతోపాటు మత్స్యకారుల నాయకుల తో కలిసి బోట్లను వారి సమక్షంలోనే పరిశీలిస్తున్నారు. ప్రతి మత్స్యకారునికి సుమారు పదివేలు ప్రభుత్వం పరిహారం చెల్లించేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ముందుగా మత్స్యకారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు వాసుపల్లి శివ, పిక్కి సత్తియ్య, యాజ్జల లోవరాజు, దైలపల్లి సూరిబాబు, ముడి సోమేష్, పిక్కి కొండ, పిక్కి తాతిలు, గరికిన సింహాద్రి ఆయా సొసైటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## జి.జగన్నాధపురంలో విషాదం....

### రైతు నాయకుడు కరణం చిన్న కృష్ణమూర్తి మృతి... పలువురు సంతాపం...



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలోని జి.జగన్నాధపురంకు చెందిన రైతు నాయకుడు, మాజీ సర్పంచ్ చిన్న కృష్ణమూర్తి (85) సోమవారం మృతి చెందారు. కృష్ణమూర్తికి గత రెండు రోజులు నుంచి తీవ్ర అస్వస్థత గురి కావడంతో విశాఖపట్నంలోని ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందు కృష్ణమూర్తి సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే తనసొంత గ్రామమైన జి.జగన్నాధపురంలో విషాదఛాయలు అలముకున్నాయి. కృష్ణమూర్తి మెరక ప్రాంతంలోని అనేకమైన సమస్యల పైన వాటి పరిష్కారం కోసం పనిచేసిన వ్యక్తి చీడిక రిజర్వాయర్ చైర్మన్‌గా ఆ ప్రాంతంలో రైతులకు ఎంతో ఉపకారిగా ఉన్నదని ఇదే కాకుండా బిగ్ హెల్ప్ సంస్థ ద్వారా మెరక ప్రాంతంలోని ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించిన కృష్ణమూర్తి లేరన్న విషయం ఆ ప్రాంతవాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. కరణం చిన్న కృష్ణమూర్తి మృతి పట్ల పాయకరావుపేట నియోజకవర్గం చెందిన పలు రాజకీయ ప్రముఖులు అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.

## కొప్పిశెట్టిని పరామర్శించిన టిడిపి ఎన్నికల పరిశీలకులు అల్లాడ



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌ను పాయకరావుపేట నియోజక వర్గపు ఎన్నికల పరిశీలకులు అల్లాడ భాస్కర్ సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు రాష్ట్ర టిడి పి మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత వెంకటేష్‌ను పరామర్శించారు. వారితో పాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు ఉన్నారు.

## అమలాపురంలో నువ్వే మా నమ్మకం జగనన్న



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ ప్రతిష్టాత్మంగా గ్రామాల్లో సచివాలయాల వారిగా నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం మండలంలోని అమలాపురంలో సోమవారం నిర్వహించారు. పిఎసిఎస్ వేంపాడు అధ్యక్షురాలు సొరకాసుల రామలక్ష్మి, వైకాపా నాయకులు గోవిందుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు వివరించి వారి అభిప్రాయం మేరకు ఇళ్లకు స్టిక్కర్లు అంటించి వారిద్వారా ఫోన్ కాల్ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుల తాతారావు, వంక కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామి తీర్థానికి రాయపరెడ్డి విరాళం



మాడుగుల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం ఎం.కోటపాడు గ్రామంలో 18న జరగనున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవానికి మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపు రెడ్డి కృష్ణ సోమవారం సాయంత్రం రూ.10,116లను ఆలయ ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్సలకు 35 మంది తరలింపు



మాడుగుల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మాడుగుల మండలం డి.గోటివాడలో ఈనెల 16న జరిగిన ఉచిత వైద్య శిబిరంలో తనిఖీ చేసి శస్త్ర చికిత్సలు అవసరం అయిన వారిని సోమవారం విశాఖ సంఘివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వారి బస్సులో డి.గోటివాడ, శ్రీరాంపురం, వంటర్లపాలెం, కేజే పురం గ్రామాలకు చెందిన 35 మందిని తరలించి నట్టు భానోదయ సోసైటీ చైర్మన్ రాపేటి రామ కొండరావు సోమవారం సాయంత్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పలనాయుడు, గ్రామ యువత రొబ్బరాజు, రొబ్బ శంకర్, వెంకటేష్, గెమ్మెల శ్రీను, అనపర్తి సత్తిబాబు, బొబ్బిలి హరికృష్ణ పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 61 ఫిర్యాదులు

### -స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీ స్ సమావేశ మందిరం లో పోలీస్ కమిషనర్ డా.సీఎం. త్రివిక్రమ వర్మ స్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఆయన డి.సి.పి(క్రైమ్స్) నాగన్న, ఏ.డి.సి.పి (అడ్మిన్) ఏమార్కే రాజు, ఏ.సి.పి (ఎస్బి) గోవిందరావుతో కలిసి సీపీ త్రివిక్రమ వర్మ నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసు కొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదు దారులు ఇచ్చిన 61 ఫిర్యాదు లలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

18-04Pg5:Layout 1 4/18/23 1:01 AM Page 1



# తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక

**తైపేయి, ఏప్రిల్ 17:** అమెరికా నావికాదళం యుద్ధనౌకలు యుఎస్ఎస్ మిలియస్ తైవాన్ జలసంధిగుండా ప్రయాణించింది. ఇప్పటికే తైవాన్‌పై యుద్ధానికి సన్నద్ధం అవుతున్న చైనా,



తైవాన్‌చుట్టూ విమానాల విన్యాసాలు, సైనిక చర్యలకు సిద్ధం అవుతున్నతరుణంలో అమెరికా యుద్ధనౌక తైవాన్‌జలసంధిగుండా ప్రయాణించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తైవాన్ తమ ప్రాదేశిక ప్రాంతమని చైనా వాదనలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంది. తైవాన్‌లో మూడురోజులపాటు విన్యాసాలుకూడా జరిపి దేశప్రజల్లో ఆందోళనలను రేకెత్తించింది. ద్వీపకల్పదేశాన్ని స్తంభింపచేసే లక్ష్యంతోనే చైనా యుద్ధ విన్యాసాలుచేస్తుందని అమెరికా ఇప్పటికీ ఆరోపిస్తూనే ఉంది. తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇన్‌వెన్ ఇటీవలే అమెరికాప్రతినిధులసభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్టీని కలిసి చర్చలుజరపడం కూడా చైనాకు సుతరామూ ఇష్టంలేదు. అయితే అమెరికా యుద్ధనౌక నిత్యం నిర్వహించే కసరత్తులో భాగంగానే తైవాన్ జలసంధిలోప్రయాణించిందని, అక్కడ లోతైన సముద్రం కావడంతో ఆప్రాంతం గుండా వెళుతుందని అంతర్జాతీయ చట్టాలకు లోబడే తమనౌక ఆప్రాంతంలో సంచరించిందని అమెరికా నావికాదళం ప్రకటించింది.

ఇండోపసిఫిక్‌ప్రాంతంలో స్వేచ్ఛా వాణిజ్య విస్తరణ, జలరవాణాకు ఆటంకాలు ఎదురుకాకుండాచూసేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికేప్రకటించింది. అందులోభాగంగానే ఇపుడు తైవాన్ జలసంధిగుండా యుద్ధనౌక ప్రయాణించిందని తైవాన్ పాలకులు పేర్కొంటున్నారు.

# బాంబుల తయారీదిట్ట 'గుడ్డుముస్లిం' పై యుపి పోలీస్ ఫోకస్

**లక్నో,ఏప్రిల్ 17:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ఆతిక్ అహ్మద్ సోదరుల హత్యతర్వాత ఆనాటి ఉమేష్‌పాల్ హత్యకేసుకు సంబంధించి గుడ్డుముస్లిం అనే వ్యక్తిపైనే ఇపుడు యుపి పోలీసులు ఫోకస్‌పెంచారు. గ్యాంగ్‌స్టర్ ఆతిక్ మహ్మద్‌కు కీలకంగా పనిచేసిన గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ ఎఫ్ఐఆర్‌లో ఉన్న నిందితులు పది మందిపేర్లలో ఈతని పేరుకూడా ఉంది. వారిలో ఆరుగురు చనిపోగా గుడ్డు ముస్లింతోపాటు నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఉమేష్‌పాల్‌ను ప్రయాగరాజ్‌లోనే కాల్చి చంపారు. సిసిటివి కేమేరాల్లో ఈ హత్య కూడా రికార్డు అయింది. రెండు రోజుల క్రితం ఆతిక్ సోదరులను హత్యచేసిన తర్వాత ఇపుడు గుడ్డుముస్లిం పేరు తెరపైకి వచ్చింది. ఆతిక్‌సోదరుడు అష్రాఫ్ అసలు బాంబుల తయారీ గుడ్డుముస్లిం అని చెపుతుండగానే ఆతనిపై బుల్లెట్ల వర్షం కురిసింది. ఇద్దరు చనిపోవడం ఆపై విచారణకమిటీ ఏర్పాటుచేయడం అంతా తెలిసిందే. అయితే వారినోట వినిపించిన గుడ్డుముస్లిం చిన్ననాటినుంచే నేరాల్లో ఆరితేరినట్లు తేలింది. 1977 బ్యాచ్ పోలీస్ అధికారి మాజీ డిజిపి బ్రిజ్‌లాల్ గుడ్డుముస్లిం చరిత్ర మొత్తం వెల్లడించారు. బాంబులు చేయడంలో సిద్ధహస్తుడు, బైక్‌పై వెళుతుండగానే అప్పటికప్పుడు బాంబులు తయారుచేసి గురిచూసి విసిరేయ గల సమర్థుడు. ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అనేక క్రిమినల్ గ్యాంగులతో సంబంధాలున్నాయి. ఆతిక్‌సోదరుల హత్యలో గుడ్డుఇపుడు స్థావరాలు మారుస్తున్నాడు. తాజాగా ఆతడు కర్ణాటకలో ఉన్నట్లు తేలింది. అలహాబాద్‌లో పుట్టిన గుడ్డు ముస్లిం లక్నోకు వెళ్లాడు. పిన్న వయసులోనే నేర గాళ్లతో సంబంధాలున్నాయి. 1997లో ఒక పిఇటిని హత్యచేసిన కేసులో అరెస్టు అయ్యాడు. అయితే సాక్ష్యాలు లేక విడుదలయ్యాడు. రకరకాల నేరాలతో సంబంధం ఉండటంతో గుడ్డూ బీహార్‌కు పరార్ అయ్యాడు. తర్వాత 2001లో పోలీసులు అరెస్టుచేసారు. జైలులో ఉన్న గుడ్డును ఆతిక్ అహ్మద్ విడిపించడంతో ఆతడికి విధేయుడిగా మారాడు. ఉమేష్‌పాల్ హత్యకేసులో కూడా గుడ్డుపాల్గొన్నాడు. గుడ్డు అనారోగ్యం పాలయిన కాలంలో ఆతిక్ ఆతడికి ఎనిమిది లక్షలుసాయంచేసాడు. ఆ సాయంతో మరువలేని కృతజ్ఞతను పెంచుకున్న గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ హత్యకు పేలుడు సామగ్రిని తయారుచేసి ఇచ్చాడు. గ్యాంగ్‌స్టర్ల వ్యూహాలు ఎలా ఉంటాయన్నది గుడ్డుకు మొత్తం తెలుసు. ఆతిక్‌కోసం మారణాయుధాలను పంజాబ్ మీదుగా రవాణాచేసి అందచేసే వాడని అంచనా. ఆతిక్ భార్య షైం ఋష్టాప్రవీణ్‌ను కూడా అరెస్టుచేసేందుకు యోచిస్తున్నారు. గుడ్డుముస్లింను అరెస్టుచేస్తే ఆతిక్ భార్య ఆచూకీ తెలుసుకోవచ్చుని అంచనా.



బాంబుల తయారీలో దిట్ట అయిన గుడ్డుముస్లిం బుల్లెట్లతో కాకుండా బాంబులు గురిపెట్టి విసిరి హత్యలు చేయడంలో అందేవేసిన చేయిగా మారాడు. అనేక మాఫియాడాన్లకోసం పనిచేసాడు. వారిలో ధనంజయ్‌సింగ్, అభయ్‌సింగ్; ముక్తార్ అన్సారిలకు కూడ ఆపనిచేసాడు. గడచిన పదేళ్లుగా ఆతిక్ అహ్మద్‌కు పనిచేస్తున్నాడు. లక్నోలో సంచలనం కలిగించిన పీటర్‌గోమ్స్ హత్యకేసులో కూడా గుడ్డుముస్లిం పేరు ఉంది. గత ఫిబ్రవరిలో జరిగిన ఉమేష్‌పాల్, ఆయన గన్‌మెన్ల హత్యకేసు తర్వాత రెండు నెలల్లోపే కేసులో నిందితులుగా ఉన్న ఆతిక్ గ్యాంగ్ మెజార్టీ సభ్యులు హతమయ్యారు. ఆతిక్ అహ్మద్, సోదరుడు అష్రాఫ్, కుమారుడు అసద్, సహచరులు అర్బాజ్, విజయ్‌చౌదరి అలియాస్ ఉస్మాన్, గులామ్ హసన్‌లు ఎన్‌కౌంటర్లలో హతులయిన సంగతి తెలిసిందే.



# ఆ నలుగురు జవాన్లను కాల్చింది సైనికుడే
## బఠిండా ఘటనలో నిందితుడి అరెస్టు

**ఛండీగఢ్, ఏప్రిల్ 17:** పంజాబ్‌లోని అత్యంత కీలకమైన బఠిండా సైనిక స్థావరంలో ఇటీవల చోటు చేసుకున్న కాల్పుల ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో దర్యాప్తు చేపట్టిన పంజాబ్ పోలీసులు, సోమవారం ఓ జవానును అరెస్టు చేశారు. ఈ మేరకు బఠిండా సీనియర్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గుల్నీత్ సింగ్ ఖురానా వెల్లడించారు. ఈ కేసులో తొలుత తమను తప్పుదోవ పట్టించిన సైనికుడే అసలు నిందితుడని, అతడే కాల్పులకు పాల్పడినట్లు ఖురానా తెలిపారు. ఈ మేరకు సైనిక స్థావరంలో గన్నర్‌గా విధులు నిర్వహిస్తున్న మోహన్ దేశాయ్ అనే సైనికుడిని ఈ కేసులో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వ్యక్తిగత కారణాలతోనే నిందితుడు ఈ కాల్పులకు పాల్పడ్డారు. మృతి చెందిన జవాన్లతో ఇతడికి వ్యక్తిగత వైరం ఉంది అని ఎస్ఎస్పీ పేర్కొన్నారు. ఏప్రిల్ 12వ తేదీ తెల్లవారుజామున బఠిండా సైనిక స్థావరంలో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో నలుగురు జవాన్ల ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ ఘటనపై పంజాబ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో సాక్షిగా ఉన్న మేజర్ అషుతోశ్ శుక్లా వాంగ్మూలం ఆధారంగా పంజాబ్ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నలుగురు అనుమానిత జవాన్లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈక్రమంలోనే మోహన్ దేశాయ్‌ను విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత తగాదాల కారణంగానే తన సహోద్యోగులను కాల్చినట్లు మోహన్ విచారణలో అంగీకరించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మిలిటరీ స్టేషన్‌లోని శతఘ్ని విభాగానికి చెందిన బ్యారెక్స్‌లో నలుగురు జవాన్లు నిద్రిస్తుండగా, ఈ కాల్పు ఘటన చోటు చేసుకుంది. కాగా కాల్పుల తర్వాత బ్యారెక్స్ నుంచి కుర్తా-పైజామా ధరించి, ముఖానికి మాస్కులు పెట్టుకుని ఇద్దరు వ్యక్తులు బయటకు వచ్చినట్లు చెప్పింది మోహనే. నిందితుల్లో ఒకరి చేతిలో ఇన్సాస్ రైఫిల్, మరొకరి చేతిలో గొడ్డలి ఉండడం తాను చూశానని మోహన్ ఆర్మీ అధికారులకు చెప్పడం విశేషం. ఈ కాల్పుల ఘటనలో సాగర్ బన్నె (25), కమలేశ్ (24), యోగేశ్ కుమార్.జె(24), సంతోష్ ఎం.నగరాల్(25) ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరిది కర్ణాటక కాగా, మరో ఇద్దరిది తమిళనాడు. బఠిండా స్థావరం దేశంలోనే అతిపెద్ద సైనిక స్థావరాల్లో ఒకటి. ఇక్కడ 10వ కోర్ కమాండ్‌కు చెందిన దళాలున్నాయి.

# ప్రపంచంలో అతి పొడవైన మహిళ
## ఐదు గిన్నిస్ రికార్డులు, వెబ్ డిజైనర్‌గా ఉద్యోగం

**అంకారా, ఏప్రిల్ 17:** టర్కీకి చెందిన రుమేసాగెల్గీ(26) ప్రపంచంలోనే అతి పొడవైన మహిళగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకున్నారు. టర్కీలోని సఫ్రన్‌బోలు జిల్లాలో 1997, జనవరి 1న జన్మించిన ఆమె ఎత్తు 7 అడుగుల 7 అంగుళాలు. కేవలం ఎత్తయిన మహిళగానే కాకుండా పొడవైన చేతులు, పొడవైన వేళ్లు, పొడవైన వెన్నె ముకలాంటి ఐదు ప్రపంచ రికార్డులు ఆమె పేరిట నమోదయ్యాయి. నాలుగు నెలల చిన్నారిగా ఉండగానే ఆమె వీవర్స్ సింద్రోమ్ బారిన పడ్డారు. ఈ జన్యుపరమైన సమస్య వల్ల ఆమె ఎముకల్లో విపరీతమైన పెరుగుదల కనిపించింది. ఈ సింద్రోమ్ బారిన పడ్డవారిలో ముఖం, పాదాలు ఎక్కువగా సాగిపోతాయి. గొంతు బొంగురుగా వినిపిస్తుంది.



మెదడుపైనా ప్రభావం చూపుతుంది. కండరాలు వదులుగా ఉంటాయి. రుమేసాకు ఆరేళ్లు వచ్చేసరికి 5.8 అడుగుల ఎత్తు పెరిగింది. ప్రపంచంలో ఈ వ్యాధిన పడినవారు 50మంది మాత్రమే ఉన్నారు. అధిక ఎత్తు కారణంగా రుమేసా వెన్నెముక ఓవైపు వంగిపోయింది. దాంతో, ఆమె నడవడం కూడా కష్టంగా మారింది. వైద్యులు ఆమెకు కొన్నిచోట్ల రాడ్లు, స్క్రూలు అమర్చారు. ఆమె విద్యాభ్యాసమంతా ఇంటి వద్దే సాగింది. దాంతో, స్నేహితులతో ఆడుకోలేకపోయింది. అయితే, ఆమె తన మంచితనంతో ఎందరినో స్నేహితులుగా చేసుకున్నారు. ఆమె ఎక్కువసేపు కూర్చోవడమూ ఇబ్బందికరమే. దాంతో, ఆమె కోసం ప్రత్యేకంగా ఓ వ్యాన్‌ను ఆమె కుటుంబసభ్యులు తయారు చేయించారు. అందులోనే పడక ఏర్పాట్లూ చేశారు. టర్కిష్ ఎయిర్‌లైన్స్ రుమేసా ప్రయాణం కోసం 6 సీట్లను ఓ స్ట్రెచర్‌లా తయారు చేసింది. ఆరోగ్య సమస్యలు ఎన్ని ఉన్నా రుమేసా తన చదువును నిర్లక్ష్యం చేయలేదు

# జనాభా సర్వేతో పాటు కులగణన కూడా తక్షణమే చేపట్టాలి





## ప్రధాని మోడీకి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే లేఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దశాబ్దానికి ఒకపర్యాయంజరిగే జనాభా సర్వేతోపాటు కులగణనను కూడా తక్షణమే నిర్వహించాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి లేఖరాసారు. ఇప్పటివరకూ కులగణన సర్వే జరక్కపోవడంతో క్షేత్రస్థాయికి ప్రభుత్వం అందించే వివిధ సామాజిక ఫలాలు చేరడంలేదని, అందువల్ల సామాజిక న్యాయం కూడా వారికి చేరువ కావడంలేదని ప్రత్యేకించి ఒబిసి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. కులాల వారీగా జనాభా వివరాలను అప్‌డేట్‌చేయాలని, అంతకుముందు ఉభయసభల్లో కూడా ఈ డిమాండ్‌ను లేవనెత్తానని ఆయన తన లేఖలో గుర్తుచేసారు. ఇతర విపక్ష పార్టీల నాయకులుసైతం ఈ అంశాన్ని ప్రస్తావించారని, కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో ఈ లేఖను రాస్తున్నట్లు ఖర్గే తెలిపారు. యుపి ప్రభుత్వం సామాజిక ఆర్థిక కుల గణను 2011: 12 సంవత్సరంలో నిర్వహించిందని,ఈ సర్వేలో 25 కోట్ల కుటుంబాలు లబ్దిపొందాయన్నారు. అనేక కారణాలకారణంగా ఈ కులాల జనాభా వివరాలను అధికారికంగా ప్రకటించలేక పోతున్నారని, కాంగ్రెస్, ఇతర ఎంపిలు కూడా ఈ జనాభా వివరాలను ప్రకటించాలని కోరుతున్నా ఇప్పటికీ వెలుగులోకి రాలేదన్నారు. 2014నుంచి కులగణన కులాల జనాభా వివరాలు వెలుగులోకి రావాలనిసూచించినట్లు తెలిపారు. సమగ్ర కుల జాబితాలవల్ల ప్రత్యేకించి ఒబిసిలకు ఎంతో మేలుజరుగుతుందని, ఈ సర్వే చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ఖర్గే గుర్తుచేసారు. అలాగే పదేళ్లకోసారి జరిగే జనాభాసర్వేను కూడా 2021లో నిర్వహించాల్సి ఉందని, అయినా ఇప్పటికీ నిర్వహించలేదన్నారు. వెంటనే సమగ్ర కుల సర్వేను నిర్వహించాలని, జనాభా సర్వేలో అంతర్భాగంగా ఈ సర్వేకూడా వెంటనే నిర్వహించాలనికోరారు.

అలాగే కోలార్‌లో రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో 2011లో నిర్వహించిన కుల సర్వే వివరాలనుకూడా వెల్లడించాలని, అలాగే రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని కూడా ఎత్తివేయాలని డిమాండ్‌చేసారు. 2011లో యుపి ప్రభుత్వం కులాల సర్వే నిర్వహించిందని అన్ని కులాలకు చెందిన వివరాలను సమీకరించిందని ఆయన చెపుతూ ఒబిసిలపై ప్రేమను ఒలకబోస్తున్న ప్రధాని మోడీ వెంటనే ఆ డేటాను బహిరంగపరచాలని డిమాండ్‌చేసారు. ఒబిసిలు ఎంతమంది ఉన్నారనేది దేశాలనికికూడా తెలియాని దళితులు, గిరిజనులు ఉన్నట్లే ఒబిసిలు ఎంతమంది ఉన్నారన్నది కూడా జాతిమొత్తానికి తెలియాల్సి ఉందన్నారు. కర్ణాటకకు సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ కోలార్‌నుంచే ప్రారంభించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9108, మృతులు 24
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,27,226

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్17: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,108కేసులు నమోదయ్యాయి. మృతి 24 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,27,226కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,35,772మంది కోలుకోగా 60,313మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,141కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,55,839కి చేరగా,80,01,444మంది వరకు కోలుకున్నారు.1,48,479మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,68,970కి చేరింది.అందులో 67,77,433మంది కోలుకున్నారు.71,689మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,067కి చేరింది.అందులో 40,39,656 మంది కోలుకున్నారు.40,335మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,02,215కి చేరింది.అందులో 35,60,964 మంది కోలుకున్నారు.

# దీదీకి మరోసారి షాకిచ్చిన సిబిఐ.. ఎమ్మెల్యే అరెస్ట్

**కోల్‌కతా, ఏప్రిల్ 17:** పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయం వేడెక్కింది. బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో సిబిఐ విచారణలో భాగంగా టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహాను అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు ముగ్గురు టిఎంసి నేతలు అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అరెస్ట్ ఘటన రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో సిబిఐ కేసు నమోదు చేసింది. ఈక్రమంలో బుర్వాన్‌లోని టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహా నివాసాలపై సిబిఐ ప్రత్యేక బృందం దాడులు చేసింది. అనంతరం జిబాన్‌ను సిబిఐ స్పెషల్ టీమ్ దాదాపు 65 గంటలు అంటే ఏప్రిల్ 14 నుంచి మూడు రోజుల పాటు విచారించింది. విచారణ తర్వాత జిబాన్ కృష్ణను అరెస్ట్ చేస్తున్నట్లు సిబిఐ స్పష్టం చేసింది. అయితే విచారణ సందర్భంగా జిబాన్ తమకు సహకరించలేదని అధికారులు తెలిపారు. అంతకుముందు కేంద్ర భద్రతా బలగాలతో పాటు సిబిఐ బృందం ముర్షిదాబాద్ జిల్లాలోని ఆయన నివాసానికి చేరుకుంది. అభ్యర్థుల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అనేక నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ప్రభుత్వ పాఠశాలల్లో రెండు సెక్షన్ల రిక్రూట్‌మెంట్ కోసం రాత పరీక్షల అడ్మిట్ కార్డులతో సహా అనేక నేరారోపణ పత్రాలను సిబిఐ అధికారులు సీజ్ చేశారు. దీనికి సంబంధించిన రికార్డులను కలిగి ఉన్న డైరీని కూడా స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, సిబిఐ దాడుల సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తన ఇంట్లో విచారణ సందర్భంగా జిబాన్ వాష్‌రూమ్‌కు వెళ్లడానికి అనుమతి తీసుకున్నాడు. తర్వాత అతను అకస్మాత్తుగా తన నివాసం పక్కనే ఉన్న చెరువు వైపునకు వెళ్లి తన ఫోన్లను అందులోకి విసిరేశాడు. దీంతో అధికారులు షాకయ్యారు. ఇక బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో ఇప్పటికే సిఎం మమతా బెనర్జీకి షాక్ తగిలింది. టిఎంసి నేతలు సాహ మాణిక్ భట్టాచార్య, పార్థా చటర్జీ అరెస్ట్ అయిన విషయం విదితమే. తాజాగా ఆ లిస్ట్‌లోకి మరో ఎమ్మెల్యే జిబాన్ కూడా చేరారు.





# 130 మంది ఉక్రెయిన్ యుద్ధఖైదీల విడుదల

**కీవ్, ఏప్రిల్ 17:** సంప్రదాయిక ఈస్టర్ పండుగను పురస్కరించుకొని 130మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధికారులు ధ్రువీకరించారు. వీరిలో చాలామంది బఖ్‌ముత్ ముట్టడి సందర్భంగా రష్యా సైన్యానికి చిక్కినవారే. ఇందుకు బదులుగా రష్యాకు చెందిన ఎంతమంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేసిందన్నది వెల్లడించలేదు.

కాగా, ఇటీవల జరిగిన యుద్ధ ఖైదీల మార్పిడిలో ఇదే భారీ సంఖ్య అంటున్నారు. గత వారం 106మంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేయగా, అందుకు బదులుగా 100మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది.

శుక్రవారం తమ సైన్యానికి చెందిన 82 మృతదేహాలను కూడా రష్యా అప్పగించిందని ఉక్రెయిన్ వెల్లడించింది.

# కాంగ్రెస్ గూటికి మాజీ సిఎం జగదీశ శెట్టర్

**బెంగళూరు, ఏప్రిల్ 17:** బిజెపి సీనియర్ నేత, కర్ణాటక మాజీ సిఎం జగదీశ్ శెట్టర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించలేదని బిజెపికి ఆదివారం రాజీనామా చేశారు. ఆ మరునాడే కాంగ్రెస్ తీర్థం పుచుకున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్, సిద్ధరామయ్య, రణ్‌దీప్ సుర్జేవాలా సమక్షంలో హస్తం కండువా కప్పుకున్నారు. బెంగళూరులో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతం కోసం చాలా ఏళ్లపాటు కృషి చేసిన తనకు, ఈ సారి టిక్కెట్ ఇవ్వకుండా దారుణంగా అవమానించడం షాక్‌కు గురిచేసిందిన జగదీశ్ శెట్టర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ సిఎం, పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన తాను కాంగ్రెస్‌లో చేరడం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. అలాగే తనను రాజీనామ చేయకుండా బిజెపిలో ఎవరూ బుజ్జగించే ప్రయత్నం కూడా చేయలేదని జగదీశ్ తెలిపారు. ఎలాంటి పదవి ఇస్తామని గానీ, పార్టీలో ఉండాలని గానీ ఏ స్థాయి నేత కూడా తనను సంప్రదించలేదని చెప్పారు. కాగా కర్ణాటకలో బిజెపికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. టిక్కెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నేతలు పార్టీకి రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్, జేడిఎస్‌లో చేరారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10న ఒకే విడతలో జరగనుంది. 13న కౌంటింగ్, ఫలితాలు ప్రకటిస్తారు.



# మెక్సికో రిసార్టులో కాల్పులు, ఏడుగురి మృతి

**మెక్సికో సిటీ, ఏప్రిల్ 17:** మెక్సికోలోని ఓ రిసార్టులో సాయుధ దుండగులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయారు. మృతుల్లో ఓ ఏడేళ్ల చిన్నారి, ముగ్గురు మహిళలున్నారు. మృతులంతా సెలవు రోజుల్ని సంతోషంగా గడిపేందుకు రిసార్టుకు వచ్చినవారే. సెంట్రల్ మెక్సికోలోని హువానాజువాటో రాష్ట్రం కోర్టాజార్‌లోని లాపాల్మా రిసార్టులో ఈ ఘటన జరిగింది. రిసార్టులోకి వచ్చినవారు సరదాగా గడుపుతుండగా.. తుపాకులతో ప్రవేశించిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మిగతావారు భయంతో అక్కడి నుంచి పరుగుతీశారు. దుండగులు రిసార్టులోని ఓ స్పా దుకాణాన్ని ధ్వంసం చేశారు. మెక్సికోలో అప్పుడప్పుడూ డ్రగ్స్ ముఠాల మధ్య ఆధిపత్యం కోసం కాల్పుల ఘటనలు జరగడం తెలిసిందే. తాజా ఘటనలో దుండగులు ఎవరు..? ఎందుకు ఈ కాల్పులకు పాల్పడ్డారన్నదానిపై స్పష్టత లేదు.

# ప్రపంచదేశాల్లో 68.57 కోట్లకు చేరిన వైరస్ కేసులు
## 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 17:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు ఇప్పటికీ నమోదవుతూనే ఉన్నాయి. ఓవక్క వ్యాక్సినేషన్‌కార్యాచరణ కొనసాగుతున్నా కొత్త కొత్తఉపవేరియంట్లుపుట్టుకువస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో సోమవారం నాటికి 68.57 కోట్లమందికి వైరస్ సోకి వారిలో 68.42 లక్షలమంది చనిపోయారు. మరో 39,547 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 65.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికికరోనాసోకి 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6410 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.87 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగామరో 26.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.60 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.23 లక్షలమంది చనిపోయారు. మరో 15,550 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# కరోనాతో చనిపోయాడనుకున్న వ్యక్తి రెండేళ్ల తర్వాత ఇంటికి!

**భోపాల్, ఏప్రిల్ 17:** మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాకు చెందిన కమలేశ్‌పాటిదార్(35) రెండేళ్ల క్రితం కరోనాతో చనిపోయినట్లు ఆస్పత్రిలోని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దాంతో, కుటుంబసభ్యులు ఆస్పత్రి నుంచి స్వీకరించిన మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. చనిపోయాడనుకున్న కమలేశ్ రెండేళ్ల తర్వాత తిరిగి ఇంటికి చేరుకున్నాడు. దాంతో, కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. 2021లో కరోనా రెండో ఉధృతి సమయంలో కమలేశ్ కరోనా బారిన పడటంతో ఆయణ్ని కుటుంబ సభ్యులు గుజరాత్‌లోని వడోదర ఆస్పత్రిలో చేర్చారు. ఆ తర్వాత కొన్నిరోజులకు కమలేశ్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారం మృతదేహానికి అక్కడే అంత్యక్రియలు నిర్వహించిన కుటుంబసభ్యులు.. ఆ తర్వాత తమ స్వస్థలానికి తిరిగి వెళ్లారు. ఈ సంఘటన జరిగిన రెండేళ్లకు కమలేశ్ తన సొంత గ్రామమైన కరోడ్క ఇంటికి వచ్చాడు.



# కల్తీమద్యం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలచొప్పన పరిహారం
## ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వెల్లడి

**పాట్నా,ఏప్రిల్ 17:** రాష్ట్రంలోని తూర్పు చంపారన్‌జిల్లా మోతిహారివద్ద జరిగిన కల్తీ మద్యం సేవించి చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నాలుగు లక్షల రూపాయలు చొప్పున పరిహారం చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారానికి ఈప్రాంతంలో మృతుల సంఖ్య 26కి పెరిగింది. వీరంతా కూడా ప్రమాదకరమైన కల్తీమద్యం సేవించినట్లు పోలీసులు తెలిపారు. గడచిన పదిగంటల్లోనే మరో నలుగురు మృతిచెందడంతో మృతులసంఖ్య 26కి పెరిగింది. ఈ ప్రాంత పరిధిలోని స్టేషన్ హౌస్ అధికారులను సస్పెండ్‌చేసినట్లు కూడా ప్రభుత్వంప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారే ఇలాంటి మరణాలకు లోనవుతున్నట్లు గుర్తించామని, ఇలాంటి కల్తీమద్యం సేవించకుండా ఉండేందుకే తాము మద్యనిషేధంప్రకటించినట్లు కుమార్ తెలిపారు. కుటుంబసభ్యులు లిఃతపూర్వకంగా అక్రమ మద్యంసేవించడంవల్లనే చనిపోయాడని జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖలు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే వారు ఈకల్తీమద్యం ఎక్కడినుంచి కొనుగోలుచేసారన్న సమాచారం కూడా అందచేయాల్సి ఉంటుందని నితీష్ వెల్లడించారు. అలాగే కుటుంబసభ్యులుకూడా తాము మద్యం సేవించకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా మద్యానికి బానిసలు కాకుండా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞచేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మద్యం తయారీ, వినియోగం రెండింటిపైనా 2016 ఏప్రిల్‌నుంచి నిషేధం అమలవుతోంది. ముఖ్యమంత్రి సహాయనిధినుంచి ఈ పరిహారాల మొత్తం చెల్లించడం జరుగుతుందని నితీష్‌కుమార్ తెలిపారు. అలాగే తూర్పుచంపారన్‌పోలీసులు కూడా ఇప్పటివరకూ అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి 80 మందిని అరెస్టుచేసినట్లుప్రకటించారు. అక్రమ మద్యం, సంబంధిత రసాయనాలను కూడా స్వాధీనంచేసుకుని ధ్వంసంచేసారు. మోతిహారి పరిసరాల్లోని 600 చోట్ల ఈ దాడులునిర్వహించారు. 370 లీటర్ల మద్యం, 50 లీటర్ల స్పిరిట్, 1150 లీటర్ల ఇతర రసాయనాలు స్వాధీనంచేసుకున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖప్రకటించింది.



# కారు బానెట్‌పై ఓ పోలీస్‌ను 20 కిలోమీటర్లు తీసుకెళ్లిన నిందితుడు, హత్యాయత్నం కింద అరెస్ట్

**ముంబయి, ఏప్రిల్ 17:** మాదకద్రవ్యాలు తీసుకున్నాడన్న అనుమానంతో పట్టుకునేందుకు యత్నించిన ఓ ట్రాఫిక్ పోలీస్‌ను ఓ డ్రైవర్ తన కారు బానెట్‌పై 20 కిలోమీటర్లు తీసుకెళ్లాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని నవీ ముంబయిలో జరిగింది. శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన సందర్భంగా పోలీసులు కోపర్‌ఖైరాణె..వాశీ మార్గంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ డ్రైవర్ డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం రావడంతో సిద్ధేశ్వర్‌మాలి(37) అనే ట్రాఫిక్ పోలీస్ మరో పోలీస్‌తో కలిసి ఓ కారును అడ్డుకునేందుకు యత్నించారు. డ్రైవర్ ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దాంతో, సిద్ధేశ్వర్‌మాలి కారు బానెట్‌పై పడిపోయారు. ఆ సమయంలో డ్రైవర్ కారు వేగం పెంచాడు. ట్రాఫిక్ పోలీస్ కారును గట్టిగా పట్టుకున్నారు. 20 కిలోమీటర్ల తర్వాత గవ్హాన్‌ఫాటా ప్రాంతంలో కింద పడిపోయారు. మరోవైపున ఆ కారును వెంబడిస్తూ వచ్చిన పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని 22 యేళ్ల ఆదిత్య బెంబ్డేగా గుర్తించారు. అతడు మాదకద్రవ్యాలు సేవించినట్లు వైద్య పరీక్షల్లో తేలిందని పోలీసులు తెలిపారు. హత్యాయత్నం, నిర్లక్ష్య డ్రైవింగ్, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద ఆదిత్యపై కేసు నమోదైంది.



# 'విడుదల పార్ట్ 1' సక్సెస్ ఆనందం



విలక్షణ దర్శకుడు వెట్రీ మారన్ దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'విడుతలై' మొదటి భాగం మార్చి 31న థియేటర్లలో తెలుగులో 'విడుదల' పేరుతో రిలీజైంది.. ఈసినిమా ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన టాక్‌ను అందుకుని విజయవంతంగా నడుస్తోంది. ఈ చిత్రం ఏప్రిల్ 15న తెలుగులో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల చేశారు. విజయ్ సేతుపతి, సూరి ప్రధానపాత్రలో నటించిన ఈచిత్రానికి అందరి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.. .తెలుగులో ఈసినిమాకు వచ్చిన స్పందన చూసిన తర్వాత తమిళ చిత్ర నిర్మాత ఎల్రెడ్‌కుమార్ తెలుగు వెర్షన్ నిర్మాత అల్లు అరవింద్‌ను కలిశారు.. ఈసినిమా రెండు భాషల్లో ఘన విజయం సాధించినందుకు వారిద్దరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ స్పందన రావటంతో మేకర్స్ సంతోషంగా ఉన్నారు. తెలుగు ప్రేక్షకులు ఈచిత్రాన్ని తమ సినిమాగా ఆదరించటం పట్ల ఎల్రెడ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.. ఈచిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు.

## ముత్తయ్య మురళీధరన్ బర్త్‌డే స్పెషల్
# '800' ఫస్ట్‌లుక్

16 అరుదైన ప్రపంచ రికార్డులతో, వరల్డ్ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేస్థానాన్ని సంపాదించుకున్న లెజెండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్.. ఈస్పిన్ మాంత్రికుడు 2002లో విస్డెన్స్ క్రికెటర్స్ అల్మా నాక్ చేత అత్యుత్తమ టెస్ట్ మ్యాచ్ బౌలర్‌గా పేరొందారు. 2017లో ఐసిసి క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించిన మొదటి శ్రీలంక క్రికెటర్ మురళీధరన్.. 800 లెజెండరీ స్పిన్నర్‌పై రూపొందుతున్న బయోపిక్ మూవీ.. ఈచిత్రానికి రచన, దర్శ కత్వం ఎంఎస్ శ్రీపతి, స్లమ్‌డాగ్ మిలియనీర్ మధుర్ మిట్టల్ స్పిన్ మాంత్రికుడి పాత్ర పోషిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. కెరీర్‌లో 800 టెస్ట్ వికెట్లు తీసిన ఏకైక ఆఫ్ స్పిన్నర్ బౌలర్‌గా అరుదైన రికార్డు మురళీధరన్ ఖాతాలో ఉంది.. అందుకే ఈచిత్రానికి '800' అనే టైటిల్‌ను పెట్టారు. ఏప్రిల్ 17న మురళీకి 51 ఏళ్లు నిండాయి.. ప్రత్యేక పుట్టినరోజు



కానుకగా, మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. మధుర్ మిట్టల్ మురళీ పాత్ర కోసం ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. . పొట్టి జుట్టు, ఫ్రెంచ్ గడ్డంతో మధుర్ మురళి లాగా కన్పిస్తున్నారు.. అతని ముఖంపై బెయిల్స్‌తో వికెట్ల ప్రతిబింభాన్ని మనం చూడవచ్చు... తాజాగా సోమవారం మోషన్ పోస్టర్‌ను కూడ ఆవిష్కరించారు.. ఈ స్పోర్ట్స్ డ్రామా సివిల్ వార్ నడుమ మురళీ చేసిన ప్రమాణం, అత్యంత విజయవంతమైన బౌలర్‌గా ఎదిగి, టెస్ట్ మ్యాచ్‌కు సగటున ఆరు వికెట్లు తీసిన అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జర్నీని ప్రజెంట్ చేయనుంది.. ఆసక్తికర విషయం ఏంటంటే.. మురళీకి తమిళనాడులో మూలాలు ఉన్నాయి.. అతని తాతలు భారతీయులు, బ్రిటీషువారు అక్కడ టీ తోటల్లో పనిచేయటానికి వారిని శ్రీలంకకు తీసుకెళ్లారు. శ్రీపతి ఈ చిత్రం గురించి చెబుతూ, 800 అనేది మురళీ క్రికెట్ కెరీర్ చుట్టూ ఉన్న కథ మాత్రమే కాదని, మానవ ధైర్య సాహసాల కథ అన్నారు. ఈ చిత్రం తన పట్టుదల, సంకల్పం ద్వారా అసమానతులకు వ్యతిరేకంగా నిలబడిన ఒక సాధారణ వ్యక్తి లెజెండ్‌గా మారిన స్ఫూర్తిదాయకమైన కథ అన్నారు. ఆస్కార్ విన్నింగ్ స్లమ్‌డాగ్ మిలియనీర్‌లో సలీమ్ మాలిక్ పాత్రలో తన నటనకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్న మధుర్ మిట్టల్ ఈ అవకాశం రావటంపై ఆనందం వ్యక్తం చేశారు. మురళీధరన్ లాంటి లెజెండ్ కథను తెరపైకి తీసుకురావటం గౌవరంగా భావిస్తున్నానని అన్నారు. అతను క్రికెటర్‌గా మనందరికీ తెలుసు కానీ, జీవితంలో విజయం సాధించటానికి అసమానతలను అధిగమించిన వ్యక్తిగా అతని గుఇరంచి సినిమాలో చాలా ఉన్నాయన్నారు.. ఇది దశాబ్దాలుగా తరతరాలుగా యువకులకు స్ఫూర్తిస్తుందని అన్నారు. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్, వివేక్ రంగాచారి నిర్మిస్తున్న ఈచిత్రం ఈఏడాదిలో విడుదల కానుంది.

**లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్ సినిమాల తర్వాత గోపీచంద్ , డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. వరుస విజయాలతో దూసుకుపోతున్న అగ్రనిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మే 5న థియేటర్లలో విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మీడియాతో మాట్లాడారు.**



**ఈ సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయి?**
ఒక మంచి సినిమా తీయాలనే ఆలోచనలతోనే ముందుకు వెళ్తున్నాం.. రామబాణం మూవీ అలాగే తీశాం.. శ్రీవాస్ గారు ఈ కథ చెప్పినపుడు ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుందని అన్పించింది.

## మంచి విజయాలతో సక్సెస్‌ఫుల్ సంస్థగా ఎదిగాం.

**లక్ష్యం, లౌక్యం తర్వాత గోపీచంద్-శ్రీఇవాస్ కాంబినేషన్‌లో వస్తున్నమూవీ కదా.. ఎలాంటి కృషి చేశారు?**
ప్రొడక్షన్ సైడ్ మేం చేయాల్సింది చేశాం.. మా పూర్తి సహకారం అందించాం.. శ్రీవాస్‌గారు దీన్ని ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించాలి అనుకున్నారు.. బ్రదర్ సెంటిమెంట్ మీద రన్ అవుతుంది.. ఈసినిమా లక్ష్యం, లౌక్యం సినిమాల తరహాలోనే యాక్షన్‌తోపాటు ఫ్యామిలీ సెంటిమెంట్ కూడ ఉంటుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో ఒకేసారి ఎక్కువ సంఖ్యలో సినిమాలు చేయటం ఎలా సాధ్యమవుతోంది?**
మేం ప్రొడక్షన్ స్టార్ట్ చేయటమే ఫ్యాక్టరీ మోడల్‌లో ప్రారంభించాం.. నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టటానికి ముందే ఫిల్మ్ ఇండస్ట్రీ గురించి చాలా రీసెర్చ్ చేశాం. మిగతా కొత్త నిర్మాతల్లాగా ఒకట్రెండు సినిమాలుకాకుండా, ఒకేసారి ఎక్కువ సినిమాలు తీస్తూ, ఒకటి కాకపోతే మరొకటి విజయం సాధిస్తుందనే నమ్మకంతో ముందుకు వెళ్తున్నాం.. మాకు ఇతర వ్యాపారాలు కూడ ఉన్నాయి. సినిమా రంగంలోకి కేవలం వ్యాపారం కోణంలో కాకుండా సినిమామీద ఉన్న ఇష్టంతో అడుగుపెట్టాం.. మంచి విజయాలతో విజయవంతమైన సంస్థగా ఎదిగాం.

**'రామబాణం' టైటిల్‌ను బాలకృష్ణ సూచించారని పెట్టారా?**
ఈసినిమా కోసం చాలా టైటిల్స్ పరిశీలించాం.. బాలకృష్ణగారు రామబాణం టైటిల్ సూచించారు. ఇది అన్నదమ్ముల కథ కావటంతో టైటిల్ సరిగ్గా సరిపోతుందన్న ఉద్దేశ్యంతో రామబాణం ఖరారు చేశాం.

**మీ వారసులను కూడ సినిమా రంగంలోకి తీసుకొస్తున్నారా?**
మా అబ్బాయి వ్యాపారం చూసుకుంటున్నాడు. మా అమ్మాయికి మాత్రం సినిమాపై ఆసక్తి ఉంది.. ప్రస్తుతం శర్వానంద్ గారితో చేస్తున్న ఒక సినిమా విషయంలో తన ప్రమేయం ఉంది..

**సినిమాల్లో రావటానికి మీకు స్ఫూర్తి ఎవరు?**
సినిమానే నాకు స్ఫూర్తి అండి..నేను సినిమా రంగంలోకి అడుగుపెట్టే సమయానికి చాలా నిర్మాణ సంస్థలున్నాయి.. వాటిలో మా ప్రత్యేకతను చాటుకోవటానికి ముందునుంచే పక్కా ప్రణాళికతో అడుగుపెట్టాం.



చెన్నై అన్నా వర్సిటీలో పొన్నియిన్ సెల్వన్ 2 వేడుకలో సంగీత దర్శకుడు ఏఆర్ రెహామాన్, నటీనటులు

# 'విరూపాక్ష' కచ్చితంగా హిట్ అవుతుంది: సాయిధరమ్ తేజ్

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా థ్రిల్లర్ 'విరూపాక్ష'.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఏలూరులోని సిఆర్‌రెడ్డి కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మా ఐ లవ్యూ.. ఈసినిమాను నీ కోసం వైష్ణవ్ కోసం చేశాను అమ్మా అంటూ పేర్కొన్నారు. 2009లో సినిమా జర్నీ స్టార్టయ్యిందని, ఐదేళ్ల తర్వాత నా తొలి సినిమా రిలీజ్ అయిందన్నారు. 2016 వరకు వెనక్కి చూసుకోవాల్సిన పనిలేదన్నారు. నన్ను యాక్సెప్ట్ చేసి, హిట్లు ఇచ్చారని, ఆ తర్వాత వరుసగా ఆరు ఫ్లాపులు వచ్చాయన్నారు. నన్ను నను రీ కనెక్ట చేసుకున్నానని, 2019 ఏప్రిల్ వరకు నేర్చుకుంటూనే ఉన్నానని అన్నారు. చిత్రలహరి మూవీతో బయటకు వచ్చానన్నారు. ఆసినిమాకు సుకుమార్‌గారు గెస్ట్‌గా వచ్చారని గుర్తుచేసు కున్నారు.. నేను ఎంత కష్టపడ్డా మీప్రేమను పొందుతూనే ఉన్నానని అన్నారు. మీరంతా కూడ కష్టపడి గొప్పవాళ్లు కావాలని కోరుకుంటున్నానని అన్నారు.. కాలర్ ఎగరేసేలా ఈసినిమా ఉండబోతోందని అన్నారు. మా ముగ్గురు మామయ్యల వలనే నేను ఈ రోజు స్టేజ్ మీద ఉన్నానని సాయిధరమ్‌తేజ్ పేర్కొన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, ఈచిత్రం గురించి చెప్పాలంటే చాలా




మాట్లాడాలని, ఓ మంచి కథతో వచ్చాడని అన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడని అన్నారు. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని చెప్పారు.. సాయిధరమ్‌తేజ్ సెట్‌లో ఒక్కొక్క అక్షరాన్ని పట్టిపట్టి నేర్చుకుంటున్నాడని, ఇది అయనకు నటుడిగానూ పునర్జన్మ లాంటిదన్నారు. ఆ ప్రమాదం జరిగిన తర్వాత సాయి నటించిన మొదటి సినిమా అన్నారు. ఇది పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బివిఎస్ఎన్‌ప్రసాద్ మాట్లాడుతూ, ఇదే గ్రౌండ్‌లో ఆటలు ఆడా మని, తాను ఇక్కడే చదువుకున్నానని అన్నారు. సుకుమార్‌గారితో ఈసినిమాను నిర్మించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా కోసం ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారని అన్నారు. ఇది మంచి చ్తిరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ దండు, సంయుక్త మీనన్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర, సాయిచంద్, అంబికా కృష్ణ, బాలకృష్ణరావు, కెమెరామెన్ శ్యాందత్, మహిబాబు, మాగంటి బాబు, చంటి తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: ప్రగ్యానయన్

# 'టక్కర్' కోసం సిద్ధార్థ్ సరికొత్త అవతార్

చార్మింగ్ హీరో సిద్ధార్ద్ తాజాగా టక్కర్ అనే సినిమాతో సరికొత్తగా అలరించటానికి రాబోతున్నారు. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ తెలుగులో



విడుదల చేస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 26న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విఉడదల కానుంది.. కాగా ఏప్రిల్ 17న సిద్ధార్ధ్ పుట్టినరోజు సందర్భంగా టక్కర్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు.. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన టక్కర్ టీజర్ ఆకట్టుకుంటోంది.. ఈ టీజర్‌లో సిద్ధార్ధ్ సరికొత్త మేకోవర్‌లోకన్పిస్తున్నారు. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను అలరించటం ఖాయమని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. ఈచిత్రంలో అభిమన్యుసింఘ్, యోగిబాబు, మునీశ్ కాంత్, ఆర్జే విజ్రేశ్ కాంత్ తదితరులు నటిస్తున్నారు.

# 'భారతీయులందరూ చూడాల్సిన సినిమా'


నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్, మహేందర్ బర్గాస్ హీరోలుగా, సమైరా నందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన ఇసినమా భారతీయన్స్.. భారత్-అమెరికన్ క్రియేషన్స్ పతాంకపై డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి నిర్మించారు. ప్రముఖ రచయిత, ప్రేమ కథా చిత్రాల స్పెషలిస్టు దీన్‌రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తాజాగా ప్రసాద్




ల్యాబ్స్‌లో వీక్షించారు.. ప్రీమియర్ అనంతరం చాలా మంచి సినిమా తీశారని యూనిట్‌ను ఆయన అభినందించారు. ప్రేక్షకులు తప్పకుండా చూడాల్సిన చిత్రాన్ని ప్రోత్సహించాలన్నారు. దేశ సమైక్యత, భారతీయ సైనికుల వీరగాధ గురించి ఇటువంటి మంచి దేశభక్తి సినిమా తీయంటం అభినందనీయమని అన్నారు. దర్శక, నిర్మాతలు యువతకు చక్కటి సినిమా అందిస్తున్నారని అన్నారు. చాలా సంతోషం అన్నారు. దేశభక్తి చిత్రాలను యువత, ప్రేక్షకులు చూడాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు ప్రముఖ దర్శకుడు, నటుడు కాశీ విశ్వనాథ్, నిర్మాత డాక్టర్ శంకర్‌నాయుడు అడుసుమిల్లి, దర్శకుడు దీనరాజ్, హీరోల్లో ఒకరైన నీరోజ్, హీరోయిన్లలో ఒకరైన సమైరా నందు తదితరులు మాట్లాడారు.

# 'హను-మాన్' షూటింగ్ కంప్లీట్


క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొలి చిత్రం 'హను- మాన్'. టాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటించిన ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈచిత్రం షూటింగ్ పూర్తయిందని మేకర్స్ ప్రకటించారు. షూటింగ్ చివరి రోజు అద్భుతమైన లొకేషన్‌ను చూపించే వీడియోను మేకర్స్ షేర్ చేశారు. ప్రొడక్షన్ పనులు పూర్తిచేయటానికి 130 వర్కింగ్ డేస్ పట్టిందని తెలిపారు. ఈచిత్రం భారతదేశం అంతటా చిత్రీకరించబడిందని అన్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయని తెలిపారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ తన చిత్రాలన్నింటి కంటే బెస్ట్ క్వాలిటీతో పాటు



ప్రేక్షకుల అంచాలను అందుకోవటం కోసం ఈ సినిమా పై ఎక్కువ సమయం కేటాయించారు. తెలుగు, హిందీ, మరాఠీ, కన్నడ, మల యాళం, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్.జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ మూవీగా విడుదల కానుంది.. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.. ఈచిత్రంలో తేజ సజ్జ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినయ్ రాయ్ విలన్‌గా, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు. శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

# రెడ్డి మల్టీప్లెక్స్ మూవీస్ చిత్రాలు ప్రారంభం

ప్రతిరోజు సినిమా ఇండస్ట్రీకి కోటి కలలతో వచ్చేవారు ఎంతో మంది ఉంటారు. ఆ కలలను సాకారం చేయటం కోసం రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ ప్రై.లి. ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించినట్టు యువ నిర్మాత విజయ్‌రెడ్డి తెలిపారు. లాంగ్ టర్మ్ ప్లానింగ్‌తో వరుస చిత్రాలు నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.



సోమవారం రామానాయుడు స్టూడియోస్ లో మూడు సినిమాలను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు.. రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ ప్రై.లి. సంస్థలోప్రొడక్షన్ నెంబర్1గా తెరకెక్కిస్తున్న సినిమా సోషల్ వర్కర్స్, ప్రసాద్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాలో 8మంది హీరోయిన్లు ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మహేందర్‌రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ మిత్ర మూవీస్ భాగస్వామ్యంతో రెడ్డీస్ మల్టీప్లెక్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా 'కోబలి'. ఇందులో మిత్ర ప్రధాన పాత్రధారి మరియు సహనిర్మాత.. ఈరెండు చిత్రాల పూజా కార్యక్రమాలకు ప్రముఖ నటుడు బాబూమోహన్, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి బాబూ మోహన్ క్లాప్ ఇచ్చారు. ఈ రెండు సినిమాలతోపాటు హ్యాపీ విమెన్స్‌డే సినిమాను రెడ్డీస్ సంస్థ ప్రకటించింది..

# అదానీకి దేశాన్ని తాకట్టు పెడుతున్న బిజెపిని తరిమికొడదాం

కొత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అదానీ లాంటి కార్పోరేట్లకు తాకట్టు పెట్టడం పట్ల సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బిజెపిని తరిమి కొడదామంటూ పిలుపునిచ్చారు. సోమవారం దేశవ్యాప్తంగా సిపిఐ, సిపిఎం ప్రచార భేరి ప్రచార యాత్రను కడుము, బలద, నివగాం, కొత్తూరు సమావేశాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో పరిపాలిస్తున్న నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్పోరేట్లకు దాసోహం చేస్తూ దేశాన్ని అదాని లాంటి వారికి తాకట్టు పెడుతున్నారని దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రధాని వారికే అప్పజెప్పడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నారని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పన్నులు కట్టి దేశంలో ఉన్నటువంటి ప్రజానీకానికి నరేంద్ర మోడీ ఎటువంటి ఉపయోగం లేకుండా చేస్తున్నారని, రాజ్యాంగానికి మూలస్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను ఈ ప్రభుత్వం కాల రాస్తోందని ఆయా జాతులు ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులు ఫెడరలిజం రూపంలో రాజ్యాంగంలో విడదీయరాని భాగంగా ఉన్నాయన్న సంగతిని గుర్తు చేశారు. వాటిని బిజెపి ప్రభుత్వం కాలరాసి ఒకే దేశం ఒకే భాష, ఒకే విద్య ఒకే పన్ను విధానాన్ని బలవంతంగా రుద్దుతుందని అన్నారు. చివరికి మనం తినే తిండి, మన వేషభాషలు, పండుగలు సైతం ఎలా ఉండాలో శాసిస్తుందని ఆరోపించారు. వినకుంటే అమాయకులపై దాడులు చేస్తున్నారని ఆక్షేపించారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్నటువంటి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో విచ్చలవిడిగా పన్నుల మీద పన్నులు వేస్తూ బ్రిటిష్ పాలనను తలపిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రచారభేరి కార్యక్రమంలో సిర్ల ప్రసాద్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# లొద్దభద్ర మత్స్యకార కుటుంబాల సమస్యలను పరిష్కరించాలి

పలాస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ఎప్పటి నుంచో పరిష్కారానికి నోచుకోని లొద్దభద్ర మత్స్యకార కుటుంబాల సమస్యలకు మంత్రి సీదిరి అప్పలరాజు చొరవతో మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధి అంబటి ఆనంద్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార ఆత్మీయ సమావేశం గ్రామపెద్దలు కొత్తపల్లి పద్మనాభాచారి (చిన్నాచారి), కుల పెద్ద దొండపాటి సింహాచలం సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ వారి సమస్యలను తెలియజేశారు. అంబటి ఆనందరావు మాట్లాడుతూ ప్రతి సమస్యను నాయకులు, అధికారులతో సమావేశమై కారణాలను తెలుసుకుని తగు పరిష్కారానికై కృషి చేస్తామని అవసరమైతే మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దృష్టిలో పెడతామని హామీ ఇచ్చారు.

# జగనన్న ద్వారానే సంక్షేమ పథకాలు

పాతపట్నం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండలం సరాళి, చంగుడి, అచ్యుతాపురం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించారు. సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి అభిప్రాయ సేకరణ చేశారు. జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిష్యత్తు అని ప్రజల ద్వారా వింటూ కార్యక్రమం సాగించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునుడు, సరాళి ఎంపీటీసీ పడాల గోపి, చంగుడి సర్పంచ్ కాంతారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, తూర్పు కాపు జిల్లా నాయకుడు టంకాల సుధాకర్, సచివాలయం కన్వీనర్లు మజి . వరదరాజు, మజ్జి తిరుపతిరావు, పి.తిరుపతిరావుతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాహిత్యంలో గుమ్మడి సేవలు ప్రశంసనీయం

మందస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



కళలు, సాహిత్యంలో సమాజం మేలు కొరకు కృషి చేసిన పాటలు సమాజం కోసం రాయడం పాడటంలో దిట్ట, సరిగమల పుట్ట అయినటువంటి ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు గుమ్మడి సాంబమూర్తికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కింది. సాంబమూర్తి తెలంగాణ సాహిత వేదిక ద్వారా సన్మాన ప్రశంసపత్రాలతో పాటు తెలంగాణ సామాజిక రచయితల వేదిక ప్రశంసపత్రాలను అందుకున్నారు. తాను రాసిన రచనలకు పత్రికల్లో ప్రచురణలు స్థానం దక్కిందని సాంబమూర్తి తెలిపారు. లలిత కళారంజని మరియు లయన్స్ క్లబ్ ద్వారా పలు సన్మానాలు గ్రహీతగా ప్రముఖ రాజకీయ నాయకులు మరియు అధికారులు మన్ననలను పొందారు. సాంబమూర్తి ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి సాటి చెప్పారు. సాంబమూర్తికి కొత్త అగ్రహారం గ్రామస్తులతో పాటు యువకులు గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

# బాధితులకు వి ఫర్ నీడీ ఆర్థికసాయం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధ పడుతున్న వడ్డివాడ గ్రామానికి చెందిన కేటీనాయుడుకు సోమవారం అమెరికాకు చెందిన వి ఫర్ నీడీ సంస్థ 10వేలు ఆర్థికసాయం అందించింది. అలాగే వల్లేవలస గ్రామానికి చెందిన నీలవేణికి కూడా 10వేలు ఆర్థికసాయం అందించింది. అలాగే వల్లేవలస గ్రామానికి చెందిన నీలవేణికి కూడా 10వేలు అందించింది. ఈ సాయాన్ని మనబడి అసోసియేషన్, వల్లేవలస ద్వారా అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వి ఫర్ నీడి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మన బడి అసోసియేషన్ ప్రతినిధులు మెండ రామినాయుడు మాస్టర్, రెడ్డి సూరిబాబు, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, రొక్కం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజులు పని కల్పించడం లేదని పీడీకి ఫిర్యాదు


సంతబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మా గ్రామంలో వేతనదారులకు ఇంత వరకు వంద రోజులు పని కల్పించలేదని మండలంలోని యర్నాగులపేట గ్రామానికి చెందిన పలువురు స్పందనలో పీడీ చిట్టిరాజుకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం వేతనదారులకు వంద రోజుల పని కల్పించాలని పదేపదే చెబుతున్నా మా గ్రామంలో సిబ్బంది నిర్లక్ష్యం వాళ్ల అమలు కావడం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవసాయ పనులు లేనందున పనులు కల్పించామని పలుమార్లు ఉపాధి క్షేత్ర సహాయకురాలు అనితకు పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నా ఆమె పట్టించుకోవడం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో అన్ని పంచాయతీలలో పనులు జగరుతున్నా మా గ్రామంలో ఇంత వరకు పనులే ఆరంభం కాలేదని మరి మాకు వంద రోజులు పని ఎప్పుడు దొరుకుతుందని వేతనదారులు ప్రశ్నించారు. ఇటు వ్యవసాయ పనులు లేక అటు వలసపోలేక ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయం పలుమార్లు ఉపాధి ఎపీఒ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌కు చెప్పినా ఫలితం లేకపోయిందని వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉపాధి పనులు ప్రారంభించి వేతనదారులకు పని కల్పించాలని వారు అందులో కోరారు.

# పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం తగదు


ఆమదాలవలస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గ పరిధి మండలాలైన ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర జ, పొందూరు గ్రామాల్లో నిర్దేశించిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం కోరారు. సోమవారం తన నివాసంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధిలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు భాగస్వామ్యం కావాల్సిందేనని స్పీకర్ తేల్చి చెప్పారు. పనులు జరుగుతున్న తీరును నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన కోరారు. దీనివలన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా, దీర్ఘకాలికంగా మన్నికగా నిలుస్తాయన్నారు. పనులు పురోగతిని అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పనులను అసంపూర్తిగా చేపట్టడం సరికాదన్నారు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారు సకాలంలో స్పందించకుంటే నోటీసు జారీ చేసి పనులు వేగవంతం అయ్యేలా చూడాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రోడ్లనిర్మాణం పట్ల జాప్యం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి పనుల్లో అధికారులు భాగస్వాములు కావాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటింటికి మంచి నీటి కొళాయి కల్పనలో భాగంగా పనులకు నియోజకవర్గంలో శంకుస్థాపన చేసిన పనులు ఏ మేరకు పూర్తయ్యాయో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలోనూ స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక చర్యలకు ఉపక్రమించిందన్నారు. వేసవి కాలం ప్రారంభం అయ్యిందని పనులు త్వరితగతిన పూర్తిచేసి అందించాలన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులకు ఉందన్నారు. ప్రారంభించిన పనులకు యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని అధికారులకు స్పీకర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ సూర్యనారాయణ, పిఆర్‌డి ఈ.చంద్రశేఖర్, నాలుగు మండలాల పి.ఆర్ అండ్ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు పాల్గొన్నారు.

# రావడపేటలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

ఆమదావలస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం రావడపేట గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో కళాజాతి కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన ప్రోగ్రాం జరుపబడింది. సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మెన్ టోల్‌ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాజాతి బృందం కె.శంకరరావు, కె.కృష్ణారావు, ఎం.లక్ష్మి సిబ్బంది నిర్వహించారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లలలో నిమగ్నమైన ప్రజాప్రతినిధులు, అధికారులు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండలం మూలపేట పోర్టుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19న శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మండలంలో ముందుగా మూలపేటలో పోర్టు శంకుస్థాపన పైలన్ ఆవిష్కరణ ఆయా గ్రామాల ప్రజలతో కొంత సమయం ముచ్చటించనున్నారు. అనంతరం నౌపడ పోర్టు నిర్వాసిత కాలనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ జరగనుంది. ఈ రెండు చోట్ల ఎక్కడ ఎలాంటి లోపం జరగకూడదనే ఉద్దేశ్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా నిమగ్నమయ్యారు. ఈ మేరకు మూలపేటలో శంకుస్థాపన, హెలిప్యాడ్‌లను నౌపడలో జరిగే బహిరంగ సభ, సభా ప్రాంగణాన్ని సోమవారం మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌లతో పాటు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాటకర్, ఎస్పి రాధిక, జేసీ నవీన్‌కుమార్, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి తదితరులు పరిశీలించారు. సిఎం పర్యటన ఏర్పాట్లును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే నౌపడకు, మూలపేట గ్రామాలలో భారీగా పోలీసు బలగాలు చేరుకున్నాయి. సిఎం పర్యటనలో పగడ్బందీగా భద్రత ఏర్పాట్లు చర్యల్లో భాగంగా పోలీసులు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎవరెవరు ఏఏ విధులు నిర్వహించాలో తదితర అంశాలపై పోలీసు ఉన్నతాధికారులు సూచనలు చేశారు. మూలపేటలో శంకుస్థాపన ప్రాంతంలో సముద్రం ఒడ్డు వరకు రోడ్డును కూడా ఏర్పాటు చేశారు. అలాగే నౌపడలో బహిరంగ సభ వేదిక నిర్మాణం కూడా జరిగింది. ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ఎలాంటి ధర్నాలు, నిరసనలపై ఆరా తీస్తూ భద్రతా చర్యల్లో భాగంగా నిఘా చర్యల్లో నిమగ్నమయ్యారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం ఎంపీపీ పాఠశాలలో స్వర్గీయ యందవ ఆదినారాయణ సతీమణి సుశీలమ్మ జ్ఞాపకార్థంగా విగ్రహదాతలు యందవ రవికుమార్ పాఠశాల కమిటీ వైస్‌చైర్మన్ సచివాలయం కన్వీనర్ మరియు వై.నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణ మరియు వర్ధంతి వేడుకలకు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హాజరయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఆమె ముచ్చటించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని నేటి బాలలే రేపటి పౌరులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ గోగుల వరప్రసాదరావునాయుడు, జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు, ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, వైకాపా సీనియర్ నాయకులు తోట కిరణ్‌కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, జెడ్పీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావులతో సహా పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు వైఎస్సార్ సీపీ పార్టీ సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, యువతీ యువకులు మరియు స్థానిక ప్రజానీకం పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అదుపులో లేని ధరలు

కోటబొమ్మాళి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ప్రస్తుత ప్రభుత్వంలో నిత్యావసర సరుకులతో పాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటాయని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావులు అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండలంలోని చౌడాం మరియు రేగులపాడు గ్రామాల్లో సోమవారం సాయంకాలం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని ఎప్పుడు ఎన్నికలు వస్తే తెలుగుదేశం పార్టీకి గెలిపించుకుందామని ప్రజలు చూస్తున్నారని వారు అన్నారు. అలాగే పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణలతో పాటు పట్ట సింహాచలం, సాసుమంతు ఆనందరావు, పైల తవిటయ్య, సిమ్మ సింహాచలం, సిమ్మ నారాయణరావు, గొండు లక్ష్మణరావు, నౌపడ రామారావు, రాంబాబు, దువ్వారపు సింహాచలం, జి.నర్సింగరావు, వెలమల రాము, పాల్గొన్నారు.

# ప్రయోగపూర్వకంగా అవగాహన

కోటబొమ్మాళి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి స్పృహ కోల్పోయినప్పుడు సిపిఆర్ ఎలా చేయాలో, పొగలు నిండిన గదుల నుంచి ఎలా తప్పించుకోవాలి, ఎలా ప్రమాదాల నుంచి బయట పడాలని అనే అంశాలపై స్థానిక అగ్నిమాపక కేంద్ర అధికారి మరియు సిబ్బంది కొత్తపేటలోని విక్టరీ ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం ప్రయోగపూర్వకంగా అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన స్థలాలు పరిశీలన

టెక్కలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి పర్యటన స్థలాలను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్‌పి జిఆర్‌రాధిక, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి సోమవారం పరిశీలించారు. టెక్కలి నియోజకవర్గ పరిధిలోని సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద నిర్మించనున్న పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19న వచ్చేస్తున్న సంగతి తెల్సిందే. అందులో భాగంగా తొలి కార్యక్రమమైన మూలపేట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. మూలపేటలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతంతో పాటు పైలాన్ ఆవిష్కరణ, భూమిపూజ మరియు సముద్రపు పూజ జరిగే ప్రాంతాలను కలెక్టర్ నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మూలపేట హెలిప్యాడ్ నుంచి పైలాన్ ఆవిష్కరణకు, భూమిపూజకు కొద్ది దూరం ఉన్నందున అందుకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం నౌపడ ప్రాంతానికి చేరుకున్న కలెక్టర్, ఎస్.పి. జెసి, సబ్‌కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ప్రధాన వేదిక వద్ద నిర్వహించబోయే కార్యక్రమాల గురించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. చుట్టుప్రక్కల మండలాల నుంచి సభా ప్రాంగణానికి విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ప్రధాన వేదిక వెలుపల తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు వంటి వాటిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్యక్రమం ముగిసే వరకు విద్యుత్‌కు అంతరాయం లేకుండా ఉండేందుకు అవసరమైన జనరేటర్లను ఏర్పాటు చేయాలని ఎపిఇపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈపర్యటనలో విశ్వసముద్రం ప్రతినిధి జయచంద్ర, రహదారులు, భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్లు, పంచాయతీ రాజ్ వైద్య ఆరోగ్యం, ఎపిఈపీడీసీఎల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొడౌన్ కూలీ కుటుంబాన్ని ఆదుకున్న లారీ, వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్

కొత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మన్యం పార్వతీపురం భామిని మండలంలోని భామినిలో గల ఎస్‌డబ్ల్యుసి గొడౌన్‌లో కొంత కాలంగా కళాశీగా పని చేస్తున్న గౌడు ఆనందరావు అనే వ్యక్తి పని చేస్తుండగా ఆకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి పోగా వెంటనే తోటి కళాసీలు పక్కనే ఉన్నటువంటి పిహెచ్‌సికి తీసుకుని వెళ్లారు. డ్యూటీ డాక్టర్ పరీక్ష చేసిన అనంతరం అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. ఇదిలా ఉండగా విషయాన్ని తెలుసుకున్న శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ లారీ అండ్ వ్యాన్ ఓనర్స్ ప్రెసిడెంట్ సంతోష్‌కుమార్ శాంత్రో మరియుసెక్రటరీ శివ మరియు పిన్నింటి ధర్మారావు, అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మృతుడు ఆనందరావు కుటుంబానికి సహా యార్థం రూ.10వేలు చెక్కును మృతుడు ఆనందరావు కుమారుడు మరియు గొడౌన్ మేస్త్రి బాలకు అందజేశారు.

# గిరి శిఖర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు-మానమ్మకం నువ్వే జగన్

కొత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండలం అడ్డంగి గ్రామ పంచాయతీలోని అడ్డంగి, దిగువ మల్లెలగూడ, ఎగువ మల్లెలగూడ, బాపనగూడ, అబలాసింగి గిరిశిఖర గూడలలో జగనన్నే మా భవిష్యత్తు-మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆమె కొత్తూరు మండల స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో కలిసి ఆమె కార్యక్రమాన్ని చేపడుతూ ఇంటింటికి తిరుగుతూ మన జగనన్న పాలనలో జరుగుతున్న మంచిని వివరిస్తూ గత ప్రభుత్వ పాలకుల వైఫల్యాలను వివరిస్తూ వారి పాలనకు మరియు ప్రస్తుత మన జగనన్న సంక్షేమ పాలనపై వ్యత్యాసంను తెలుపుతూ జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, కొత్తూరు జెడ్పీటిసి కామక భాగ్యవతి, కామక త్రినాధరావు, బూర్లె శ్రీనివాసరావు, వరాహలింగం, గ్రామస్తులు, వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కన్నెరవాడలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండలం కిన్నెరవాడలో 115వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్, మరియు రాష్ట్ర వైఎస్సార్ సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పంచిరెడ్డి సింహాచలం, వైసీపీ నాయకులు గెల్లంకి వెంకటరావు, కొండాల దేవేంద్రరావు, బాడాన కృష్ణారావు, జి.ఢిల్లీరావు, ఎన్.తులసీదాస్, పి.తేజేశ్వరరావు, మండలంలో గల పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలస్థాయి వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25



# ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



పురుషోత్తపురం పుష్పగిరి షిరిడీసాయిబాబా ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాగడ హారతి, సుప్రభాతసేవ, పంచామృత అభిషేకాలు, అలంకారం, అర్చన నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే బెందాళం అశోక్ పాల్గొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పూజలకు హాజరయ్యారు.

# పచ్చిరొట్ట విత్తనాలపై అవగాహన కల్పించండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



గ్రామాల్లో పచ్చిరొట్ట విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారి పి.శ్రీదేవి చెప్పారు. వ్యవసాయ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌కు రైతులను సమాయత్తం చేయాలని అన్నారు. మట్టినమూనాల సేకరణ, ఖరీఫ్‌కు అవసరమైన వరివిత్తనాలు ఇండెంట్‌ను రైతుల వారీగా సిద్ధం చేయాలని చెప్పారు.

# తమ భూమికి పట్టా జారీ చేయండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ఈదుపురంనకు చెందిన దళిత కుటుంబం వారసత్వంగా సంక్రమించిన తమ భూమికి సబ్‌డివిజన్ చేసి అడంగల్ 1బితో పట్టాదారు పాస్‌పుస్తకం ఇప్పించాలని కోరింది. ఈ మేరకు జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన స్పందన కార్యక్రమంలో అనపాన షన్ముఖరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్మీలో పదవీవిరమణ పొందిన బంగారు పాపయ్య, ల్యాండ్ సీలింగ్ భూమికి వారసత్వపు హక్కు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థులు మెలకువలు తెలుసుకోవాలి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అగ్నిప్రమాదాలు సంభవించేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు మెళకువలు తెలుసుకోవాలని అగ్నిమాపక అధికారి సూర్యారావు చెప్పారు. పురుషోత్తపురం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ప్రదర్శన ఇచ్చి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీలాచలం, ప్రసాద్, భీమారావు, ఎన్‌డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది ఉదారత

కవిటి,ఏప్రెల్17ప్రభాతవార్త:



తమతోటి సచివాలయ సిబ ్బంది(ఎనర్జీ అస్టెంట్)విధ్యుత్ ప్రమాదంలో మృతి చెందిన సంఘటన.దీంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సచివాలయ సిబ్బంది తమ ఉదారతను చాటారు.కవిటిమండలం కపాస్కుద్ది పంచాయితీ సిహెచ్ కపాస్కుద్ది గ్రామానికి చెందిన సచివాలయ సిబ్ ్బంది మండలం బెజ్జిపుట్టుగ పంచాయితీలో ఎనర్జీ అస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వాసు పెద్దకర్రివానిపాలెం గ్రామములో విధ్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మృతిచెందాడు.దీంతో ఆ కుటుంబం రోద్దునపడింది.దీంతో తోటి సచివాలయ సిబ్బంది తమ ఉదారతను చాటారు.సోమవారంనాడు స్ధానిక సర్పంచ్ వాసుపల్లి దమయంతి బీమషేను సమక ్షంలో ఎంపిడిఒ సూర్యనారయణ చేతుల మీదుగా వాసు కుటుంబానికి 46వేల601రూపాయిల ఆర్ధిక సహాకారాన్ని అందించారు. ఈ కార్యక్రమములో సచివాలయ ప్రతినిధులు పొల్లాయి ఆశోక్,వీరభద్రం, మన్మధరావు,కోటేశ్వరరావు,పందిరి రమేష్,భూషతి,సతీష్,మన్మధరావు,మాజీ సర్పంచ్ పులకల శ్రీరాములు,ఎంపిటిసి పార్వతి,గ్రామపెద్దలు తోట ధర్మరాజులతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# జగనన్నే మన సర్వస్వం,నమ్మకం

కవిటి,ఏప్రెల్17ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే మన సర్వస్వం,నమ్మకం అంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు.ఈమేరకు సోమవారంనాడు మండలం లండారిపుట్టుగ పంచాయితీ కొత్తపుట్టుగ గ్రామములో ఇంటింటికి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమములో పాలొ ్గని ప్రజలకు ప్రభుత్వ పథకాలును వివరించారు.ఈ సందర్భముగా ఎంఎల్‌సి నర్తు రామారావు మాట్లాడుతూ రాజకీయాకతీతం నిజమైన అర్హులకు ప్రభుత్వపధకాలు అందించే ఘనంగా ముఖ్యమంత్రి జగనన్నకే చెల్లుతుందని ఘంటాపధంగా తెలిపారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంపిపిలు నర్తు చామంతి,పిఎం తిలక్‌లతోపాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాతపట్నంలో పటిష్టమైన పోలీస్ విధులు

పాతపట్నం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ఆంధ్ర, ఒడిశా బోర్డర్‌లో ఉన్న పాతపట్నం మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో కమాండో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం నిఘా నేత్రాలు పనితీరుపై పర్యవేక్షణ పోలీసులకు ఉంటుందని ఎస్సై ఎన్.కామేశ్వరరావు మీడియాకు తెలిపారు. నిఘా నేత్రాల ద్వారా నేరాలు గుర్తించి, నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే నాణ్యమైన సీసీ కెమెరాలను దీనికి సంబంధించిన ఆధునీకరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని తొలిసారి పాతపట్నంలో ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. తద్వారా కంట్రోల్ రూం నుంచి ఆపరేటింగ్ చేస్తున్నప్పుడు సరిహద్దు ఒడిశా బోర్డర్ నుంచి జాతీయ రహదారి పాతపట్నం అంతటా సీసీ కెమెరాల్లో ప్రతి ఒక్క వ్యక్తి నడవడిక గుర్తించడం జరుగుతుందని, పోలీస్ విధి నిర్వహణ సులువు అయిందని ఆయన తెలిపారు. అక్రమ రవాణాలు అరికట్టడం, వేగవంతమైన ప్రయాణాలు గుర్తించడం, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహణదారుల ప్రయాణాలు గమనించడం, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులను గుర్తించడం, యువకులు, ఆకతాయిలు, చిల్లర వ్యవహారాలు చేస్తున్నవి గమనించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, ట్రిబుల్ రైడింగ్ చేయడం గమనించి ఆ వాహనదారుడికి కంట్రోల్ రూం నుంచే జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

సిఐ, ఎస్సైలకు ఎస్పీ అభినందన:

ఇటీవల పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో కంట్రోల్ రూం ప్రారంభోత్సవానికి వచ్చి జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక సీసీ కెమెరాలు ప్రారంభిస్తూ సాంకేతికపరంగా ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల పనితీరు గుర్తించి సిఐ ఎం.వినోద్‌బాబుకు, ఎస్సై ఎన్.కామేశ్వరరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే విధంగా జిల్లాని డివిజన్ కేంద్రాల్లోనూ, అన్ని మండలాల్లోనూ యుద్ధప్రాతిపదికన కంట్రోల్ ఏర్పాటు చేసి శాంతిభద్రతలు జిల్లా మొత్తం పెంపొందిస్తామని ఆమె అన్నారు.

**CHANGE OF NAME**

I, Service No.**JC-331909Y** Sub, **Suresh Kumar Yadav** of Unit Director General, Naval Project, Naval Base Post, Visakhapatnam-14, have changed my both daughters name from **ARPANA** to **ARPANA YADAV** & from **SAPANA YADAV** to **SAPNA YADAV** made affidavits separately both Date **17th February, 2023** sworn before notary Ajeet Kumar Mathur at Lucknow.




# ఈ కెప్టెన్ల జిడ్డు బ్యాటింగ్ జట్టుపై ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ:** ఏఫార్మాట్ అయినా క్రికెట్‌లో కెప్టెన్ పాత్ర కీలకంగా ఉంటుంది. కొందరుకెప్టెన్లతమ చెత్త ఆటతీరుతో జట్టు మొత్తాన్ని ప్రభావితంచేస్తున్నారు. ఈ ఐపిఎల్‌లోకూడా కొందరు కెప్టెన్లు జిడ్డుగా తమ జట్టుకు భారంగా మారారు. వారివల్లనే జట్టు తడబడుతున్నాయని కామెంటేటర్లుసైతం వ్యాఖ్యలుచేస్తున్నారు. ఐపిఎల్‌లో ఆరెంజ్‌క్యాప్‌కోసం పోటీపడుతున్నవారిలో డేవిడ్ వార్నర్ ఒకడు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన ఆతడు 234 పరుగులతో ఉన్నాడు. అయితే ఈ పరుగులకు 116 స్ట్రైకరేట్‌తో చేసాడు. ఎంతభారీ స్కోరు ఛేజ్‌చేయాలన్నా ప్రత్యర్థిముందు భారీ స్కోరు పెట్టాలన్నా ఓపెనర్‌గా వచ్చే వార్నర్ కీలకం. కానీ ఆతడు మాత్రం జిడ్డుబ్యాటింగ్‌తో ఢిల్లీకేపిటల్స్‌కు తలనొప్పిగా మారాడు. ఇక లక్నోసూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్‌రాహుల్‌సైతం ఈ ఏడాదిజట్టు భారంగా ఉన్నాడు. టి20 వరల్డ్‌కప్‌లో చెత్తబ్యాటింగ్‌పై విమర్శలు ఎదుర్కొన్న ఆతడు భారత తరఫున ఒక్క టి20 మ్యాచ్‌కూడా ఆడలేదు. ఈ ఐపిఎల్‌లోరాణించి మళ్లీ భారత టి20 జట్టులోకి పునరాగమనం చేయడం ఆతని లక్ష్యంగా ఉండాలి. కానీ ఐపిఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో 155పరుగులుచేసాడు. దానికితోడు ఈ రన్స్‌ను 113 స్ట్రైకరేట్‌తో చేసాడు. మరీ ఇంత తక్కువ రేట్‌తో ఎవ్వరూలేరు. మిలిగిన బ్యాటర్ల రాణింపుతోనే లక్నోజట్టు బయటపడుతోంది. ఇక గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకూడా పెద్దగా ఫామ్‌లోకి రాలేకపోతున్నాడు. గత ఏడాది ట్రోఫీ నెగ్గిన జట్టు ఇపుడు ఐదు మ్యాచ్‌ల్లోకలిపి 49 పరుగులే పాండ్యాచేసాడు. పది ఓవర్లుబౌలింగ్‌చేసినా ఒకే ఒక్క వికెట్ తీసాడు. గత ఏడాది ఆసియాకప్‌నుంచి హార్దిక్ పెర్ఫార్మెన్స్ క్షీణించింది. గతంలోలా ఆతడు భారీ షాట్లతో ఇన్నింగ్స్ ముగించలేకపోతున్నాడు. దీనితో ఆతని ఆటపై ప్రతికూల ప్రభావంచూపిస్తోంది.

## ముంబయి ఆడ్‌హాక్ కెప్టెన్‌కు 12 లక్షల జరిమానా




**ముంబయి:** వాంఖడే స్టేడియంలో కోల్‌కత్తా, ముంబయిజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ముంబయి జట్టు ఐదు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో కొన్ని ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. తాత్కాలిక కెప్టెన్‌గా సూర్యకుమార్‌యాదవ్ వ్యవహరించాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కెప్టెన్ రోహిత్ రావడం అందరినీ విస్మయపరిచింది. అలాగే స్లో ఓవర్‌రేట్‌కారణంగా కెప్టెన్ సూర్యకు 12 లక్షల జరిమానా పడింది. ఈ సీజన్‌లో ముంబయి కెప్టెన్‌కు స్లోఓవర్‌రేట్‌కారణంగా పెనాల్టీ పడటం ఇదే తొలిసారి. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా రావడంవల్ల ఫీల్డింగ్‌చేయకుండా విశ్రాంతి అవకాశం రోహిత్‌కు దక్కితే సూర్యకుమార్‌కు కెప్టెన్సీ ఛాన్స్ తొలిసారి లభించింది. తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన తొలిమ్యాచ్‌లోనే సూర్య మ్యాచ్‌ను గెలిపించాడు. అయితే స్లో ఓవర్‌రేట్‌కారణంగా 12 లక్షల జరిమానాను భరించాల్సి వచ్చింది. ఇప్పటికేఐపిఎల్ సీజన్‌లో పలువురు కెప్టెన్లకు స్లో ఓవర్‌రేట్‌కారణంగానే జరిమానాలు విధించారు. ఇపుడు ఆజాబితాలో సూర్యకూడా చేరాడు. మ్యాచ్‌విజయంపై కెప్టెన్ మాట్లాడాడు. 180 పరుగుల లక్ష్యం ఛేదన పెద్ద కష్టం కాదని మొదటి ఆరేడుబంతులకు టైమ్ తీసుకున్నాననీ, తర్వాత తన సహజశైలిలో ఆడేస్తూ వెళ్లానని చెప్పాడు. తాను పది ఓవర్ల పాటు స్ట్రైక్‌గా ఆడటమే ముఖ్యమన్నాడు. బిసిసిఐ తీసుకొచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్‌రూల్‌ప్రకారం ప్రత్యామ్నాయ ఆటగాడు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌చేయగలడు. కానీ జట్టుకు కెప్టెన్‌గాఉండలేడు. రోహిత్‌ముంబయి ఇండియన్స్‌కు రెగ్యులర్ కెప్టెన్ అయినా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కోల్‌కత్తాపై ఆడటంతో ఈమ్యాచ్ సెకండ్ ఫేజ్‌కూడా సూర్యకుమార్ కెప్టెన్‌గా ఉండాల్సి వచ్చింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ముంబయి తర్వాత రెండు విజయాలతో ట్రాక్‌లోకి వచ్చింది.

## ముంబయి ఇండియన్స్‌తో ఆరెంజ్ ఆర్మీ అమీతుమీ!

### నేడు ఉప్పల్‌లో 25వ ఐపిఎల్ మ్యాచ్

కోల్‌కత్తా: ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండు విజయాలతో జోరుమీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. ఉప్పల్ స్టేడియంలోముంబయి ఇండియన్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వరుస ఓటములతో టోర్నీని ప్రారంభించిన ఆరెంజ్ ఆర్మీ తర్వాత పంజాబ్‌కింగ్స్, కెకెఆర్‌జట్లను ఓడించింది. హ్యారీబ్రూక్ వంటివారు ఫామ్‌లోకి రావడంతో సన్‌రైజర్స్ పటిష్టం అయింది. ముంబై సైతం సన్‌రైజర్స్ తరహాలోనే తొలిరెండు మ్యాచ్‌లు ఓడి తర్వాత మ్యాచ్‌ల్లో వరుస విజయాలుతో జోరుమీద ఉంది. ఇరుజట్లమధ్య ఇపుడు హోరాహోరీపోరు అనివార్యం అవుతోంది. సన్‌రైజర్స్ జట్టులో ఆటగాళ్లంతా ఫామ్‌లోకి రావడం కలిసొచ్చే అంశం. వెల్లఫీల్డింగ్ ఫ్యాన్స్‌ను కలవరపరుస్తోంది. కెకెఆర్‌తో మ్యాచ్లప ఐదు క్యాచ్‌లను ఆటగాళ్లు వదిలేసారు.



స్టార్ ఓపెనర్ మయాంక్ అగర్వాల్ ఫామ్ కూడా జట్టును కలవరపెడుతోంది. నాలుగు ఇన్నింగ్స్‌లో ఆతడు 30 పరుగులుకూడా చేయలేదు. ఈజట్టుపైంచి ఉప్పల్‌మ్యాచ్‌కు ఆతడిపై వేటుపడే అవకాశం ఉంది. 8.5 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన మయాంక్ అగర్వాల్‌కు టీమ్‌మేనేజ్‌మెంట్ అండ ఉంది. హ్యారీబ్రూక్‌తరహాలోనే ఆతడికి మద్దతు ఇస్తుంది. పక్కనపెట్టాలనుకుంటే అభిషేక్‌శర్మ ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. అబ్దుల్‌సమద్ తుదిజట్టులోకి వస్తాడు. వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడతారు. హ్యారీబ్రూక్‌తోపాటు రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్ కూడాఫుల్‌జోష్‌లో ఉన్నారు. మయాంక్ తప్‌లోకి వస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు తిరుగుండదు. బౌలింగ్‌లో మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ మార్కండే చెలరేగుతున్నారు. నటరాజన్, ఉమ్రాన్‌మాలిక్ తమ మార్క్ చూపించకోవాలి. ఇక జట్లుపరంగా మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్‌రమ్, అభిషేక్‌శర్మ, హెన్రిచ్‌క్లాసెన్, మార్కోజాన్సెన్, మయాంక్ మార్కండే, భువ నేశ్వర్‌కుమార్; ఉమ్రాన్‌మాలిక్, టి నటరాజన్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్‌సమద్, వాషింగ్టన్‌సుందర్‌లుంటారని అంచనా.

## 2జట్లలో ఇద్దరికి మ్యాచ్ ఫీజులో కోత

**ముంబయి:** ఐపిఎల్ సీజన్‌లో క్రమశిక్షణ తప్పిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్ నితీష్‌రాణా,ముంబయి ఇండియన్స్ స్పిన్నర్ హృతిక్ షౌకీన్‌కు శిక్షపడింది. వాంఖడే వేదికగా ముంబయి, కోల్‌కత్తామధ్య జరిగినమ్యాచ్‌లో నితీష్‌రాణా వికెట్‌తీసిన హృతిక్ తొలుత నోరుజారాడు.దాంతో పెవిలియన్‌కు వెళుతున్న రాణా వెనక్కివచ్చి మరీ గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య ముంబయి ఇండియన్స్ కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్, సీనియర్ స్పిన్నర్ పియూష్ చావ్లా సర్దిచెప్పి పంపించారు. రాణా, హృతిక్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీజట్టుకు ఆడుతున్నారు. నియమావళి ఉల్లంఘించి స్లెడ్జింగ్‌కు పాల్పడిన అభియోగాలపై మ్యాచ్ రెఫరీ ఇద్దరికీ నితీష్‌రాణా,హృతిక్‌షౌకీన్ మ్యాచ్ ఫీజులో కోతవిధించారు. తొలుత నోరుజారిన హృతిక్‌కు పదిశాతం కోతవిధించారు. గొడవను పెద్దదిచేసిన నితీష్‌రాణా మ్యాచ్‌ఫీజులో 25%కోతవిధించారు. వివరకుఈమ్యాచ్‌లో ముంబయిఇండియన్స్ 5వికెట్లతేడాతో గెలిచింది.





## పాండ్యా చెత్తకెప్టెన్సీవల్లనే గుజరాత్ ఓటమి: సెహ్వాగ్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ మరో ఓటమికి హార్దిక్ పాండ్యా చెత్తకెప్టెన్సీయే కారణమని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్రసెహ్వాగ్ అన్నారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ మూడు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. చివరి ఓవర్‌వరకూ ఉత్కంఠంగా సాగిన ఈమ్యాచ్‌లో షిమ్రాన్ హెట్‌మెయిర్ విధ్వంసకర బ్యాటింగ్‌తో రాయల్స్ గెలిచింది. ఓటమిపై స్పందించిన సెహ్వాగ్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ నిర్ణయాలు తప్పు అన్నాడు. కట్టడిగా బౌలింగ్‌చేసిన సీనియర్ బౌలర్, గత మ్యాచ్ విన్నర్ మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇవ్వకపోవడమే గుజరాత్ టైటాన్స్ విజయావకాశాలను దెబ్బతీసిందన్నాడు. మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇచ్చుకున్నటు గుజరాత్ టైటాన్స్ ఓటమిని శాసించింది. పేసర్లకంటే స్పిన్నర్లు రాజస్థాన్ బ్యాటర్లను కట్టడిచేయగలరని గుజరాత్ టీమ్ నమ్మింది. మోహిత్‌శర్మకంటే స్పిన్నర్లు రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్ వికెట్లు తీస్తారన్న అంచనాలు తప్పు అయ్యాయి. గుజరాత్ తనకు ఉన్న సీనియర్‌బౌలర్ మోహిత్‌శర్మను నమ్మలేదని, రెండు ఓవర్లలో ఏడుపరుగులే ఇచ్చిన మోహిత్‌కు కనీసం మరో ఓవర్ అయినా ఇవ్వాలని, పైగా గతమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కూడా వచ్చిన అంశాన్ని సెహ్వాగ్ గుర్తుచేసాడు. రెండు ఓవర్లే ఇచ్చిన పాండ్యా మళ్లీ ఛాన్స్ ఇవ్వలేదని, నూర్ అహ్మద్‌ను ఇంపాక్ట్‌గా బరిలోకి దించి ఛాన్స్ ఇస్తే కీలక వికెట్‌తో చేక్కొట్టి, తోటరంగస్తో ఉపయోగపడ్డాడని, కనీ మరో ఎండ్‌నుంచి పేసర్లు విపరీతంగాపరుగులు ఇవ్వరని అందువల్లనే గుజరాత్‌కు ఓటమితప్పలేదని సెహ్వాగ్ అన్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో గుజరాత్ మూడు గెలిచి రెండు ఓడింది. ఈ రెండుమ్యాచ్‌ల్లోకూడా గుజరాత్ తనలక్ష్యాలు కాపాడుకోలేకపోయింది.

## పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ టాప్!




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో పాల్గొంటున్న పదిజట్ల బలాబలాలు మారుతున్నాయి. గెలుపు ఓటముల ఆధారంగా పాయింట్ల పట్టిక కూడా మారిపోతోంది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగినమ్యాచ్‌లోమూడు వికెట్ల తేడాతో గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఐపిఎల్ పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌కు వెళ్లింది. ఈమ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ ఏడు వికెట్ల నష్టానికి 177 పరుగులుచేసింది. కెప్టెన్ సంజూశాంసన్ 32 బంతుల్లో 60 పరుగులు షిమ్రాన్ హెట్‌మేయర్ 26 బంతుల్లో 56 పరుగులు చేయడంతో రాజస్థాన్ 19.2 ఓవర్లలో లక్ష్యంఛేదించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ నాలుగు విజయాలుసాధించింది. 8పాయింట్లతో జట్టుపాయింట్ పట్టికలో అగ్రస్థానంలో ఉంది. లక్నోసూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్‌కింగ్స్ జట్లు ఐదేసి మ్యాచ్‌లు ఆడి తలోమూడు విక్టరీలు సాధించాయి. ఈ 3జట్ల ఖాతాలో ఆరుపాయింట్లు ఉన్నాయి. పాయింట్లు ఉన్నప్పటికీ నెట్‌రన్‌రేట్ ఉన్న లక్నో రెండో ప్లేస్‌లోకి వచ్చింది.గుజరాత్‌మూడు, పంజాబ్ నాలుగోస్థానంలో నిలిచాయి. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించిన ముంబయి ఇండియన్స్‌జట్టు ఒకస్థానం మెరుగుపరచుకుని 8వ స్థానానికి చేరింది. సన్‌రైజర్స్ తొమ్మిదో స్థానంలో ఉంటే ఢిల్లీకేపిటల్స్ చివరిస్థానంలో ఉంది.ముంబయితో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా జట్టు బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ సెంచరీచేసాడు. 51 బంతుల్లో 104 పరుగులుచేసిన ఆయ్యర్ ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. శిఖర్‌ధవన్ నాలుగు ఇన్నింగ్స్‌లో 233పరుగులుచేయగా ఐదు ఇన్నింగ్స్‌లో 234 పరుగులుచేసిన ఆయ్యర్ ఆరెంజ్‌క్యాప్‌ను సాధించాడు. శుభమన్‌గిల్ 228 పరుగులతో మూడోస్థానంలో ఉంటే డేవిడ్ వార్నర్‌కూడా 228 పరుగులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. విరాట్‌కోహ్లీ 214 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు.

# వాణిజ్యం

## స్టార్టప్ కంపెనీల్లో కోకాకోలా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దేశంలోని స్టార్టప్ కంపెనీలు గత కొంత కాలంగా నిధుల కొరతతో సతమతమవుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ శీతలపానీయాల దిగ్గజం కోకాకోలా ఫుడ్ డెలివరీ రంగంలోని స్టార్టప్ కంపెనీలో తొలిసారిగా పెట్టుబడులు పెట్టింది. ఫుడ్ డెలివరీ స్టార్టప్ ఇన్వెస్ట్‌మెంట్ కావడం విశేషం. ఇప్పటి వరకు మెక్ డొనాల్డ్ వంటి ఫ్రాంఛైజీలతో ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీ, ఉత్పత్తులను వినియోగదారులకు చేర్చే పూర్వంలో భారంగా ఆహారంతో జత చేయడాన్ని ముందుకు తెస్తుంది. కోకాకోలా సెప్టెంబరు 2021లో భారత దేశంలో తన గ్లోబల్ మీల్స్ ప్లాట్‌ఫామ్ 'కోక్ ఈజ్ కుకింగ్'ని కూడా ప్రారంభించింది. రెస్టారెంట్ల నుంచి ఆహారంతో పాటు తన శీతలపానీయాలను కూడా ఆర్డర్ చేసేలా కస్టమర్లను ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఈ క్రమంలో జొమాటో, స్విగ్గీ వంటి దిగ్గజాలకు పోటీగా అదే రంగంలో ఉన్న థ్రైవ్‌కు మద్దతు ఇచ్చి, వారి ఫుడ్ డెలివరీ ఛానెల్ ద్వారా వినియోగదారులతో సన్నిహితంగా ఉండడానికి కంపెనీ ఇప్పుడు కొత్త ప్లాన్‌ను రూపొందించడానికి సిద్ధంగా ఉంది. తాజా పెట్టుబడి ద్వారా కస్టమర్లు థ్రైవ్ యాప్‌లో ఆహారాన్ని ఆర్డర్ చేసే సమయంలో కేవలం కోకాకోలా బ్రాండ్ కూల్ డ్రింక్స్ మాత్రమే కొనేందుకు వీలు ఉంటుంది. పైగా ప్యాకేజీ డీల్స్, మీల్ కాంబినేషన్లను కంపెనీ డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పరోక్షంగా రెస్టారెంట్లకు కోకాకోలాను దగ్గర చేస్తుంది.




రంగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ప్లాట్‌ఫామ్ థ్రైవ్‌లో మైనార్టీ వాటాను శీతలపానీయాల దిగ్గజం కోకాకోలా కైవసం చేసుకుంది. ఈ కంపెనీ దేశంలో మొదటి

## ఇన్ఫోసిస్ షేర్ల పతనంతో ఎల్‌ఐసికి భారీ నష్టం..

**ముంబై, ఏప్రిల్ 17:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార, ఆర్థిక పరిస్థితులు ఎవ్వరూ ఊహించని స్థాయిలో దిగజారాయి. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యాపార వాతావరణంలో కంపెనీల విలీనాలు, ఆక్విజిషన్ల గురించి మాట్లాడారు. తమ దగ్గర మంచి డేటా కూడా ఉందని అన్నారు. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ మంచి కొనుగోళ్ల కోసం అన్ని వేళలా చూడడంలో ఉందని, దీనికి సరైన వ్యాపార వాతావరణం ప్రస్తుతం ఉండటంలా పరేఖ్ అన్నారు. ప్రస్తుతం కంపెనీ బలమైన బ్యాలెన్స్ షీట్‌కలిగి ఉందని స్పష్టం చేశారు. పూర్తిశక్తి కంగా, సాంస్కృతికంగా కూడా సరిపోయే కంపెనీ లేదా ఎంటిటీని కనుగొంటే దానిని కొనుగోలు చేసే మార్గాన్ని పరిశీలిస్తామంటూ వెల్లడించారు. ఇన్ఫోసిస్ సిఇఒ పరేఖ్ చేసిన ఈ వ్యాఖ్యలతో సోమవారం మార్కెట్ల ప్రారంభం నుంచి షేర్లు భారీగా పతనమయ్యాయి. ప్రస్తుతం గందరగోళ ఆర్థిక ఆస్థిరతలు కొనసాగుతున్న వేళ చేసిన వ్యాఖ్యలు షేర్లపై ప్రతికూలంగా ప్రభావం చేశాయి. ఈ క్రమంలో అమ్మకాల విధ్వంసాన్ని సృష్టించిన ఇన్ఫోసిస్ స్టాక్ ఏకంగా 12శాతం వరకు క్షీణించింది. వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. అమెరికాలో బలహీనమైన స్థూల ఆర్థిక వాతావరణం, ప్రపంచ ఆస్థిరత విలీనాలు కొనుగోళ్లకు లాభదాయకమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయా అనే ప్రశ్నకు పరేఖ్ బదులిస్తూ పై కామెంట్స్ చేశారు. దీనికి ముందు గతవారాంతంలో ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. అయితే ఊహించిన దానికంటే తక్కువ లాభాలను నివేదించడంతో మార్కెట్ వర్గాలు నిరాశకు గురయ్యాయి. అనేక మంది పాలసీదారుల నుంచి సేకరించిన సొమ్మును ఎల్‌ఐసి పెట్టుబడుల రూపంలో పెడుతుందని మనందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్‌ఐసి భారీ నష్టాలను చవిచూసింది. సోమవారం మార్కెట్లలో ఐటి షేర్ల పతనం కల్లోలాన్ని నింపింది.ఈ సెగ సామాన్య రిటైల్ ఇన్వెస్టర్లకు మాత్రమే కాకుండా, అతిపెద్ద పెట్టుబడిదారైన ఎల్‌ఐసిని కూడా తాకింది. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు మార్కెట్లో దాదాపు 12 శాతం మేర పతనం కావడంతో వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఈ క్రమంలో ట్రేడింగ్ ప్రారంభమైన కొన్ని సెకన్లలోనే ఎల్‌ఐసి భారీ నష్టాన్ని చవిచూసింది. అందుబాటులో ఉన్న సమాచారంప్రకారం డిసెంబర్ త్రైమాసికం చివరి నాటికి ఎల్‌ఐసి ఇన్ఫోసిస్ సంస్థలో 7.71 శాతం వాటా అంటే 28,13,85,267 షేర్లను కలిగి ఉంది. గురువారం మార్కెట్లు ముగిసే సమయానికి వీటి విలువ రూ.39,073 కోట్లుగా ఉంది. అయితే ఇన్ఫోసిస్ షేరు 10శాతం మేర పతనం కారణంగా సెకన్లలోనే రూ.3,907కోట్ల సంపద ఆవిరైంది. ఇన్ఫోసిస్ షేర్ల పతనం కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబంపై కూడా భాగానే పడింది. కంపెనీలో ఆయన కుమారుడు రోహన్ మూర్తి వాటా రూ.8,444.47 కోట్లుగా ఉంది. అలాగే సంస్థలో కుమార్తె అక్షతా మూర్తికి రూ.5,409.58 కోట్ల పెట్టుబడులున్నాయి. ఇక సుధా మూర్తికి కంపెనీలో రూ.4,797.69 కోట్ల విలువైన వాటాలున్నాయి.




## 29 నెలల కనిష్టానికి టోకు ద్రవ్యోల్బణం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం మార్చిలో 1.34 శాతానికి దిగివచ్చింది. ఇది 29 నెలల కనిష్టస్థాయి. ఇంధనం, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడం ఇందుకు కారణం. వరుసగా పదోనెలా టఫ్యూపిఐ దిగివచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 3.85 శాతంగా, 2022 మార్చిలో 14.63 శాతంగా నమోదైంది. మార్చిలో ఆహార వస్తువుల మాత్రం పరిణత ఖరీద య్యాయి. ఈ విభాగంలో ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో ఇది 3.81 శాతంగా ఉంది. 'బేసిక్ మెటల్స్, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ఖనిజాలు, రబ్బర్-ప్లాస్టిక్ ఉత్పత్తులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, పేపర్, పేపర్ ఉత్పత్తుల ధరలు తగ్గడం వల్ల



మార్చిలో ద్రవ్యోల్బణం దిగొచ్చింది' అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. గోధుమల ద్రవ్యోల్బణం 9.16 శాతం, పప్పు దినుసుల ద్రవ్యోల్బణం 3.03 శాతంగా నమోదైంది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణ రేటు 8.96 శాతానికి, తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణ రేటు 0.77శాతానికి దిగివచ్చింది. కూరగాయల ద్రవ్యోల్బణ రేటు 2.22 శాతంగా, నూనె గింజల ద్రవ్యోల్బణం 15.05శాతంగా నమోదైంది. మార్చిలో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం కూడా 5.66శాతం వద్ద 15 నెలల కనిష్టానికి చేరిన విషయం విదితమే. ఫిబ్రవరిలో ఇది 6.44 శాతంగా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ద్రవ్యోల్బణానికి రానున్న రోజుల్లో సవాల్ విసిరే అవకాశం ఉందని ఆర్‌బిఐ ఎజిఎమ్ సమీక్షలో పేర్కొంది.

## బంగారం లేటెస్ట్ ధరలు ఇవిగో..

**ముంబై, ఏప్రిల్ 17:** అక్షయ తృతీయ దగ్గరికి వస్తోంది. అక్షయ తృతీయకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు బంగారం ధరలు తగ్గుతాయా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే బంగారం ధరలు మాత్రం తగ్గేలా కనిపించడం లేదు. ప్రస్తుతం 62వేల రూపాయలుగా ఉన్న ధర రానున్న రోజుల్లో 70వేల రూపాయలకు చేరుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక తాజాగా దేశంలో బంగారం ధరల విషయానికి వస్తే సోమవారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,940గా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.61,030గా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,090గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.61,180గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,940గా ఉండగా, 24 క్యారెట్ల రూ.61,030గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,990గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,080గా ఉంది. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,940 రూపాయలుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర 61,030 రూపాయలుగా కొనసాగుతోంది.



## భారత్‌లో టైర్ల తయారీపై 'మిషిలిన్' దృష్టి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత మార్కెట్లో ప్యాసింజర్ వాహనాల టైర్ల ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు ప్రముఖ ఫ్రెంచ్ టైర్ తయారీ దిగ్గజం మిషిలిన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రస్తుతానికి దానికి సంబంధించి పరిశీలనలు జరుగుతున్నాయని, భారత్‌ను వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా చూస్తున్నామని కంపెనీ సిఇఒ ఫ్లోరెంట్ మెనెగాక్స్ చెప్పారు. దేశంలో ప్యాసింజర్ వాహనాల టైర్ల స్థానిక ఉత్పత్తికి అవసరమైన పెట్టుబడులు, అందుకు కావాల్సిన చర్యలపై దృష్టిసారిస్తామని ఆయన పేర్కొన్నారు. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో పెట్టుబడులు పెట్టింది. భారత్‌లో స్థానిక ఉత్పత్తికి కొంత ఆలస్యం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నామని ఫ్లోరెంట్ తెలిపారు. సరైన మౌలిక సదుపాయాలతో భారత్ మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఈ తరుణంలో దేశీయంగా తయారీని చేపట్టే ప్రక్రియను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. కాగా ఫ్రెంచ్‌కు చెందిన టైర్ తయారీ దిగ్గజం 175 దేశాల్లో 67 ప్లాంట్లను కలిగి ఉంది. ప్రస్తుతం భారత్‌లో పెద్ద సైజ్ టైర్లను మాత్రమే విక్రయిస్తోంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేసి, సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లకు ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. దేశీయ టెక్ రంగంలోని షేర్లలో వచ్చిన అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు నెట్టాయి. దీంతో గత తొమ్మిది సెషన్ల వరుస ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కీలక షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. చివరికి సెన్సెక్స్ 520.25 పాయింట్లు క్షీణించి 59,910.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121.15 పాయింట్లు క్షీణించి 17,706.85 పాయింట్ల వద్ద నిలిచింది.



మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి 81.98 రూపాయల వద్ద నిలిచింది. హిందుస్తాన్ యూనిలీవర్, ఐటిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్ ఫార్మా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విదేశీ కరెన్సీ నిధుల నిల్వలపై నిర్ణయం తీసుకునేందుకు బ్యాంకు ఆఫ్ జపాన్ బోర్డు ఏప్రిల్ 21న భేటీ కానుంది. దీంతో బ్యాంకు షేరు సోమవారం 2.92శాతం పెరిగి 176.30రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.